www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

ప్రకాశం

16

ఆదివారం 20, ఆగస్టు 2017



వరుణ యాగం

మార్కాపురంలో వర్షాల కోసం చేపట్టిన వరుణ యాగం రెండో రోజైన శనివారం కూడా కొనసాగింది. కంచి, శృంగేరి పీఠాలకు చెందిన మనోహర శర్మ ఆధ్వర్యంలో వేద పండితుల మత్రోచ్ఛారణల మధ్య ఈ క్రతువును నిర్వహించారు. : సెంటర్ స్ప్రెడ్‌లో

ఆ నలు'గురి' ఎటు?




ఓ వేడుకకు హాజరై ప్రజలతో మాట్లాడుతున్న మహీధర్‌రెడ్డి



ఓ కార్యక్రమం వద్ద మహిళలతో మాట్లాడుతున్న ఉగ్ర నరసింహారెడ్డి

జిల్లాలో రాజకీయంగా చక్రం తిప్పి గత ఎన్నికల అనంతరం సైలెంట్ అయిన నలుగురు మాజీ శాసనసభ్యుల వ్యవహార శైలి ప్రస్తుతం చర్చనీయాంశమైంది. నిన్నమొన్నటి వరకూ వ్యక్తిగత పనులు, వ్యాపారాల్లో నిమగ్నమైన వారు ఇప్పుడు జనం బాట పడుతున్నారు. శుభకార్యాలు, వేడుకలకు హాజరవుతున్నారు. తాము వచ్చే ఎన్నికల నాటికి రంగం లోకి వస్తామంటూ అనుచరులు, గ్రామాల వారీ పరిచయమున్న నేతలకు సిగ్నల్స్ ఇస్తున్నారు. ఈ నలుగురు మాజీల్లో ఒక్కరు మాత్రమే వైసీపీలో ఉండగా, మిగిలిన ముగ్గురు ప్రస్తుతం ఏ పార్టీలోనూ లేరు. ఇప్పుడు వారి గురి ఎటువైపు అన్నదానిపై ప్రజల్లో చర్చ సాగుతోంది.









ఆంధ్రజ్యోతి ప్రతినిధి, ఒంగోలు

ఒకప్పుడు టీడీపీలో చక్రం తిప్పి అనంతరం వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వంలో తిరిగి శాసనసభకు ఎన్నికైన మాజీ మంత్రి డాక్టర్ దగ్గుబాటి వెంకటేశ్వరరావు మళ్లీ క్రియాశీలక రాజకీయాల్లోకి వస్తారన్న ప్రచారం జరుగుతోంది. కందుకూరు నుంచి మూడు సార్లు శాసనసభకు ఎన్నికై కిరణ్‌కుమార్ రెడ్డి మంత్రివర్గంలో పనిచేసిన మానుగుంట మహీధర్‌రెడ్డి నియోజకవర్గంపై దృష్టి సారించారు. కనిగిరి నుంచి మూడు సార్లు శాసనసభకు ఎన్నికవడంతోపాటు, జడ్పీ చైర్మన్‌గా, కొద్దికాలం మంత్రిగానూ పని చేసిన ముక్కు కాశిరెడ్డి, అదే నియోజకవర్గం నుంచి గతంలో ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించిన డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తదితరుల పోకడ మళ్లీ

మిగతా 15వ పేజీలో

స్పీడు పెంచిన మాజీలు

నిన్నటి వరకూ వ్యక్తిగత పనులు, వ్యాపారాల్లో బిజీ

ఇప్పుడు జనం బాట

ఫంక్షన్‌లు, వేడుకలకు హాజరు

మళ్లీ రంగంలోకి వస్తామంటూ అనుచరులకు సిగ్నల్స్

పట్టు బిగిస్తే ఏదో పార్టీ నుంచి పిలుపు వస్తుందని ధీమా ప్రయత్నాలు ముమ్మరం చేసిన ఇద్దరు



పూజల్లో కాశిరెడ్డి దంపతులు

22న బ్యాంకు ఉద్యోగుల సమ్మె

- సన్నాహాలలో ఉద్యోగ సంఘాల నేతలు
- బెఫి ప్రతినిధులతో రాష్ట్ర అధ్యక్షుడు శోభన్‌బాబు భేటీ 16లో
- తొమ్మిది ఉద్యోగ సంఘాల ఐక్య ఆందోళన



సమావేశంలో మాట్లాడుతున్న శోభన్‌బాబు

అసంపూర్తిగా ఉన్న పాలేటిపల్లి రిజర్వాయరు



పాలేటుపల్లి

15లో

పాలేటిపల్లి రిజర్వాయర్ పనుల ప్రారంభంతో ఆ ప్రాంత రైతులు ఆనందించారు. తమ భూములు సస్యశ్యామలమవుతాయని సంబర పడ్డారు. కానీ 2013లో చేపట్టిన పనులు నేటికీ పూర్తి కాలేదు. నిధుల సమస్యతో మూడేళ్లుగా నిలిచిపోయాయి. నాలుగు నెలల క్రితం ప్రభుత్వం రూ. 9 కోట్లు మంజూరు చేసినా కదలిక కరువైంది. ఇప్పటి వరకూ కాలువల పనులు ప్రారంభం కాకపోగా అందుకు అవసరమైన భూసేకరణ ప్రక్రియ అడుగు ముందుకు పడని పరిస్థితి నెలకొంది. దీంతో రైతులు తీవ్ర నిరాశ చెందుతున్నారు.

- నిధులున్నా అధికారుల నిర్లక్ష్యం
- ముందుకు కదలని పనులు
- ప్రారంభం కాని కాలువల తవ్వకం
- భూసేకరణపై తాత్సారం
- రైతులకు తప్పని ఎదురు చూపులు

రేపు కేంద్ర మంత్రి సుజనా రాక

- వచ్చే ఐదేళ్లలో భారత్ స్థానంపై వర్క్‌షాపునకు హాజరు 15లో
- ఏర్పాట్లలో జిల్లా అధికారులు



జొన్నతో ఆరోగ్యం పదిలం



అద్దంకి టౌన్ : పాస్ట్ ఫుడ్ సెంటర్లు పట్టణాలలోనే కాకుండా గ్రామాలలో కూడా వెలుస్తున్నాయి. ఒకప్పుడు జొన్నలు, రాగులు వంటి తృణ ధాన్యాలు అంటే పేదలు తినే తిండిగా భావించేవారు. ప్రస్తుతం రోజులలో మార్పులు వచ్చాయి. ప్రజలు మోజుతో పాస్ట్ ఫుడ్స్, ఆయిల్ ఫుడ్స్, బిర్యానీలు వంటివి తినడంతో కొవ్వు పెరిగి బీపీ, షుగర్ వంటి ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. దీంతో వైద్యులు కూడా జొన్న రొట్టెలు వంటి తృణ ధాన్యాలకు సంబంధించినవి తినాలని సూచిస్తుండంతో జొన్న రొట్టెలపై దృష్టి సారిస్తున్నారు. పోషక పదార్థాలు ఎక్కువగా ఉండి శరీర దృఢత్వానికి జొన్న రొట్టెలు ఎంతగానో దోహదపడతాయి. పిజ్జా, బర్గర్, కట్‌లెట్స్, పానీపూరి లాంటి జంక్ ఫుడ్‌కు అలవాటు పడిన జనం ప్రస్తుతం తృణధాన్యాలతో కూడిన ఆహార పదార్థాల వైపు పరుగెడుతున్నారు. వీటిలో ముఖ్యంగా జొన్నలతో తయారు చేసిన వాటినే ఇష్టపడుతున్నారు. వైద్యులు సైతం మధుమేహం, బీపీ, అధిక బరువు, నరాల బలహీనత వంటి ఇతర సమస్యలు ఉన్నవారు కచ్చితంగా జొన్న రొట్టెలు తినాలని సూచిస్తుండడంతో ప్రస్తుతం అందరి దృష్టి వాటిపైనే పడింది. బరువు తగ్గించుకునేందుకు కూడా ఇది దోహద పడుతుండడంతో జొన్న రొట్టెలకు ఆదరణ పెరుగుతుంది.

జొన్నలో పోషక పదార్థాలు ఇవి..

జొన్నలో ప్రొటీన్లు, కొవ్వు, కార్బోహైడ్రేట్స్, కాల్షియం, మెగ్నీషియం, క్లోరిన్, సైమన్, నియాఫిన్, విటమిన్ -ఈ ఎంజైమ్‌లు ఉంటాయి. జొన్న రొట్టెలు వ్యాధి నిరోధక శక్తిని కూడా పెంపొందిస్తుంది. దాంతో పాటు బరువును అదుపులో ఉంచుతుంది. మానసిక రుగ్మతలను దూరం చేస్తుంది. పీచు పదార్థాలు అధికంగా ఉంటాయి.

వ్యాధినిరోధక శక్తి పెంపు

జొన్న రొట్టెలు వ్యాధి నిరోధక శక్తిని పెంచుతుంది. జొన్నలో బి కాంప్లెక్స్‌కు సంబంధించిన అనేక రకాల విటమిన్లు ఉంటాయి. అందువలనే జొన్న రొట్టె, జొన్నతో చేసిన పదార్థాలను తింటే శరీరాన్ని రోగాల బారి నుంచి రక్షించుకోవచ్చు.

శరీర దృఢత్వం

జొన్నలో ఉండే పోషకాల కారణంగా శరీరం దృఢంగా, గట్టిగా తయారు అవుతుంది. అలాగే శరీర కండరాలు బలంగా తయారు అవుతాయి. వ్యాధుల నివారణకు జొన్నరొట్టె ఒక సంజీవని. జొన్న రొట్టెను క్రమం తప్పకుండా తినడంతో శరీరంలో చెడు కొలెస్ట్రాల్ పెరగకుండా దోహదపడుతుంది.

మధుమేహం అదుపు

జొన్న రొట్టెలు షుగర్ వ్యాధిగ్రస్తులకు ఎంతో మంచిది. ఈ వ్యాధి ఉన్నవారు క్రమం తప్పకుండా తినడం వల్ల రక్తంలో చక్కెర లెవెల్స్ పెరగకుండా ఉంటాయి. అందుకే మధుమేహ వ్యాధిగ్రస్తులు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి జొన్న రొట్టెలను నిత్యం ఆహారంగా తీసుకుంటారు.

- ◆ బీపీ, మధుమేహం రోగులకు మేలు
- ◆ అధిక బరువు అదుపులోకి..
- ◆ శరీర దృఢత్వానికి ఉపయోగం
- ◆ పోషక పదార్థాలు అధికం

ఇతర లాభాలు

జొన్నల వాడకం ఈనాటిది కాదు. క్రీ.పూ మూడు వేల ఏళ్ల కిందట నుంచే జొన్న ప్రధాన ఆహారం. బియ్యం, గోధుమలతో పోల్చితే అధిక కాల్షియంతో పాటు, ఇనుము, ప్రొటీన్లు, పీచు పదార్థం వంటి పోషకాలు ఉంటాయి. పలు దేశాలలో చేపట్టిన వైద్య పరిశోధనలలో గుండె జబ్బు ను అరికట్టే గుణం జొన్నకు ఉందని తేలింది. ఆరోగ్యానికి యాంటీ ఆక్సిడెంట్లు ఎంతో అవసరం. జొన్నలో అవి పుష్కలంగా ఉంటాయి. ఇందులో మేలు చేసే ఫోలిఫెనిక్ అధికం.

ఎముకలు బలిష్టంగా ఉండేందుకు పాస్పరస్ అవరసరం. ఒక కప్పు జొన్నలలో 550 మిల్లి గ్రాముల పాస్పరస్ ఉంటుంది. జొన్నలలో నరల బలహీనతను తగ్గించే గుణం ఉంటుంది. మరీ ముఖ్యంగా విటమిన్ బి ఫ్యామిలీకి చెందిన విటమిన్లు దొరుకుతాయి. వయస్సు పెరిగే కొద్ది మతిమరుపు, కంటి చూపు మందగించడం సహజం. ఈ రెండు సమస్యలు తొందరగా రాకూడదనుకుంటే జొన్న రొట్టె ఎక్కువగా తినాలి.



బీడీ కార్మికుల పిల్లలకు ఉపకార వేతనాలు

- ◆ ప్రాథమిక విద్య నుంచి ఉన్నత విద్య వరకు మంజూరు
- ◆ అర్హుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

వేటపాలెం: జిల్లాలో బీడీ కార్మికులుగా పనిచేస్తున్న వారి పిల్లల కోసం కేంద్ర కార్మిక సంక్షేమ శాఖ ఉపకార వేతనాలు మంజూరు చేస్తోంది. ఈ విద్యా సంవత్సరంలో అర్హులైన కార్మికుల పిల్లల నుంచి ఉపకార వేతనాల కోసం దరఖాస్తులు ఆహ్వానించింది. ఆన్‌లైన్‌లో మాత్రమే చేయాల్సి ఉంటుంది. విద్యార్థులు రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు పొందిన ప్రభుత్వం ప్రైవేట్ పాఠశాలల, కళాశాల, యూనివర్సిటీలో చదివిన విద్యార్థులు అర్హులని బీడీ కార్మిక సంక్షమ వైద్యశాల వైద్యాధికారి ఎండీ అబ్దుల్ జమీర్ తెలిపారు.



వేటపాలెంలోని బీడీ కార్మిక సంక్షేమ వైద్యశాల

దరఖాస్తు చేయడానికి కావలసినవి...

దరఖాస్తుదారుల తల్లి లేక తండ్రి బీడీ కార్మికుల గుర్తింపు కార్డు కలిగి ఉండాలి. కార్మికులుగా బీడీ పరిశ్రమలో కనీసం ఆరు నెలలు క్రమం తప్పకుండా పనిచేస్తూ ఉండాలి, కుటుంబ ఆదాయం రూ.10 వేల లోపు ఉండాలి. గత సంవత్సరం ఉత్తీర్ణత సర్టిఫికెట్, ప్రస్తుతం చదువుతున్న పాఠశాల ధ్రువీకరణ పత్రం, పాస్‌పోర్టు ఫొటోలు, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా పాస్‌బుక్ కలిగి ఉండాలి.

ఉపకార వేతనాల వివరాలు...

- 1 నుంచి 5వ తరగతి వరకు బాల, బాలికలు.....రూ.250
- 5 నుంచి 8వ తరగతి వరకు బాలికలకు రూ. 940, బాలురకు రూ.500
- 9వ తరగతి బాలికలకు రూ.1140, బాలురకు రూ.700
- 10 తరగతి విద్యార్థులు బాలికలకు రూ. 1,840, బాలురకు రూ.1,400
- ఇంటర్‌మీడియట్ బాలికలకు రూ.2,400, బాలురకు రూ. 2,000
- డిప్లమా, డిగ్రీ, పీజీ కోర్సులు బాలికలకు రూ. 3,000, బాలురకు రూ.3,000
- ఐటీఐ చదిన వారికి బాలికలకు రూ. 10,000, బాలురకు రూ.10,000
- పీజీ కోర్సులు చదివిన బాలికలకు రూ.15,000, బాలురకు రూ.15,000
- 1 నుంచి పదోతరగతి వరకు చదువుకున్న వారు సెప్టెంబర్ 30వ తేదీలోపు ఉపకార వేతనాల కోసం దరఖాస్తులు చేసుకోవడానికి అఖరు తేదీగా నిర్ణయించారు. ఇంటర్‌మీడియన్ నుంచి పోస్టు గ్రాడ్యుయేషన్ విద్యార్థులకు అక్టోబర్ 31వ తేదీ దరఖాస్తులకు ఆఖరు తేదీగా నిర్ణయించారు.

పూర్తి వివరాలకు కార్మిక సంక్షేమ కార్యాలయం ఫోన్ నెంబర్ 040-24568026కి చేసి సమాచారం తెలుసుకోవచ్చు. వేటపాలెంలోని కార్మిక సంక్షేమ ఆసుపత్రిలో సమాచారం పొందవచ్చునని వైద్యాధికారి తెలిపారు.

న్యాయమూర్తులకు శిక్షణ శిబిరం

ఒంగోలు లీగల్: జిల్లాలోని న్యాయమూర్తులకు ఒక రోజు శిక్షణ శిబిరాన్ని జిల్లా కోర్టు ఆవరణలోని సమావేశ మందిరంలో హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా పరిపాలనా న్యాయమూర్తి జస్టిస్ ఎం.రామలింగేశ్వరరావు శనివారం ప్రారంభించారు. శిక్షణలో ఆయన మాట్లాడుతూ కుటుంబ వివాదాల పరిష్కారానికి ఎక్కువ ప్రాధాన్యతనిచ్చి త్వరగా పరిష్కరించేందుకు న్యాయమూర్తులు కృషి చేయాలని కోరారు. ఆచార్య నాగార్జున యూనివర్శిటీ ప్రొఫెసర్ ఎల్.జయశ్రీ, విశ్రాంత జిల్లా జడ్జి టి.సూర్యనారాయణ, సీనియర్ న్యాయవాది మేకల రామమూర్తిలు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.జి.ప్రియదర్శిని, అదనపు జిల్లా జడ్జిలు ఆర్.జె.విశ్వనాథం, ఎన్.రామకృష్ణ, సీనియర్ సివిల్ జడ్జిలు ఎస్.రమేష్, ఆర్.శరత్‌బాబు, టి.రాజావెంకటాద్రి, జిల్లాలోని అన్ని కోర్టుల న్యాయమూర్తులు పాల్గొన్నారు.



శిక్షణలో మాట్లాడుతున్న హైకోర్టు న్యాయమూర్తి

అక్రమ విద్యుత్ వినియోగదారులపై కేసులు

రూ.6.68 లక్షల అపరాధ రుసుం

ఒంగోలు కలెక్టరేట్ : జిల్లాలో అక్రమ విద్యుత్ వినియోగిస్తున్న 307 మందిపై కేసులు నమోదు చేసి రూ.6.68 లక్షల అపరాధ రుసుం విధించినట్లు ఏపీఎస్‌పీడీసీఎల్ పర్యవేక్షక ఇంజనీర్ ఎన్.వి.ఎస్.సుబ్బరాజు తెలిపారు. ఏపీ ట్రాన్స్‌కో జేఎండీ విజిలెన్స్ ఉమాపతి, సీఎండీ వై.దొర ఆదేశాల మేరకు శనివారం ఆకస్మి కంగా తనిఖీలు చేసినట్లు పేర్కొన్నారు. ఒంగోలు సర్కిల్ పరిధిలోని ఒంగోలు, కందుకూరు, చీరాల, అద్దంకి, కనిగిరి, మార్కాపురం డివిజన్ల నుంచి వచ్చిన 140 మంది అధికారులు, సిబ్బంది 70 గ్రూపులుగా ఏర్పడి అక్రమ విద్యుత్ వినియోగదారులపై విస్తృత దాడులు చేసినట్లు తెలిపారు. విద్యుత్ వైరుకు కొక్కెం తగిలించి మీటరు లేకుండా వాడుకుంటున్న 96 మంది, మీటర్ నుంచి బైపాస్ చేసిన తొమ్మిది మంది, ఒక కేటగిరిలో ఉండి మరో కేటగిరిలో విద్యుత్ వాడుకుంటున్న ముగ్గురు, అదనపు లోడు విద్యుత్ వాడుకునే 199 మందిపై కేసులు నమోదు చేసి అపరాధ రుసుం విధించినట్లు తెలిపారు. ఆకస్మిక దాడులు విస్తృతం చేయనున్నట్లు తెలిపారు. ఒకే వ్యక్తి రెండోసారి విద్యుత్ చౌర్యం కింద కేసు నమోదు అయితే వారిని సెకండ్ అఫెన్స్ కింద అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. విద్యుత్ వినియోగదారులు విద్యుత్ కనెక్షన్ సక్రమైన పద్ధతిలో పొంది వినియోగించుకోవాలని కోరారు.

ముగ్గురు బెల్ట్‌షాప్ నిర్వాహకుల అరెస్ట్

39 మద్యం సీసాలు స్వాధీనం


పట్టుబడిన బెల్ట్‌షాప్ నిర్వాహకులు

గిద్దలూరు : బేస్తవారిపేట మండలంలోని వివిధ ప్రాంతాలలో శనివారం ఉదయం ఎక్సైజ్ పోలీసులు దాడులు నిర్వహించి ముగ్గురు బెల్ట్‌షాప్ నిర్వాహకులను అరెస్ట్ చేశారు. వారి నుంచి 39 మద్యం సీసాలను స్వాదీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ ఎస్ఐ పి.రాజేంద్రప్రసాద్ తెలిపారు. బేస్తవారిపేట శివార్లలో ఎస్.ఖాదర్‌బాషాను అరెస్ట్ చేసి 12 మద్యం సీసాలను, జంక్షన్‌లో బి.నారాయణను అరెస్ట్ చేసి 11 మద్యం సీసాలను, చిన్న ఓబినేనిపల్లిలో పి.పుల్లయ్యను అరెస్ట్ చేసి 16 మద్యం సీసాలను స్వాదీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. దాడుల్లో ఎక్సైజ్ పోలీసులు శ్రీపతి, మీరావలి, బాషా, వెంకటేశ్వర్లు, వెంకటరావ్, ఎ.శ్రీనివాసులు పాల్గొన్నట్లు ఎస్ఐ తెలిపారు.


పోలీసుల అదుపులో నిందితురాళ్లు

చోరీ కేసులో నలుగురి అరెస్ట్

చీరాలటౌన్ : బంగారు దుకాణంలో వెండి ఆభరణాలు చోరీ కేసులో నరసరావుపేటకు చెందిన కె.కోటమ్మ, ఆదిమ్మ, సత్తెనపల్లికి చెందిన వెంకాయమ్మ, టి.అంజమ్మను శుక్రవారం అరెస్ట్ చేసినట్లు చీరాల వన్‌టౌన్ సీఐ వి.సూర్యనారాయణ తెలిపారు. ఈ నెల 17న గుడిమెట్ల కృష్ణమోహన్‌కు చెందిన బంగారంషాపులో వెండి వస్తువులు చోరీకి ప్రయత్నించారు. శనివారం చీరాల అడిషనల్ జూనియర్ సివిల్‌జడ్జి కోర్టులో హాజరుపరచినట్లు సీఐ తెలిపారు.

గుడిసె దగ్ధం


మంటల్లో కాలిపోయిన గుడిసె

కొమరోలు : గుడిసె దగ్ధమైన ఘటన కొమరోలు మండలంలోని తాటిచెర్లమోటులో శనివారం తెల్లవారుజామున జరిగింది. మండలంలోని తాటిచెర్లమోటులో నివాసం ఉంటున్న ఏసురత్నం గుడిసె శనివారం దగ్ధమైంది. ఆ సమయంలో కుటుంబ సభ్యులు ఆరుబయట పడుకున్నారు. ఆ సమయంలో గుడిసె దగ్ధం కావడంతో సామాను, నగదు కాలిపోయింది. మొత్తం రూ.60వేల నష్టం జరిగినట్లు బాధితుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. గిద్దలూరు అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేసినా అప్పటికే గుడిసె కాలిపోయింది.

రైలు ఢీకొని మహిళా కూలీ మృతి


మృతి చెందిన సత్యాదేవి

చీరాలఅర్బన్ : ప్రమాదవశాత్తూ రైలు ఢీకొని మహిళా కూలీ మృతి చెందిన సంఘటన స్థానిక ఫైర్‌స్టేషన్ రైల్వేగేటు సమీపంలో రైల్వేప్లాట్‌ఫారం దగ్గరలో శనివారం జరిగింది. మృతురాలిని కారంచేడు మండలం కొడవలివారిపాలెంకు చెందిన ఎం.సత్యాదేవి(51)గా గుర్తించామని జీఆర్పీ ఎస్ఐ జి.రామిరెడ్డి తెలిపారు. పొలంలో కూలీ పనుల నిమిత్తం తెనాలి వెళ్లేందుకు గాను ఫైర్‌స్టేషన్ రైల్వేగేటు వైపు నుంచి రైల్వేప్లాట్‌ఫారం వైపు వచ్చేందుకు రైలు పట్టాలు దాటుతుండగా ప్ర మాదం జరిగిందన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చీ రాల ఏరియా వైద్యశాలకు తరలిం చి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు

రేషన్‌బియ్యం పట్టివేత


రేషన్ బియ్యంతో పట్టుబడిన నిందితులు

పీసీపల్లి : పీసీపల్లి మండలంలోని గుంటుపల్లిలో అక్రమంగా తరలిస్తున్న నాల్గున్నర క్వింటా రేషన్ బియ్యాన్ని స్థానిక పోలీసులు శనివారం పట్టుకున్నారు. ఎస్‌హెచ్‌వో షేక్ గౌస్‌బాషా తెలిపిన వివరాల మేరకు గుంటుపల్లిలో రేషన్‌బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నారంటూ అజ్ఞాత వ్యక్తి నుం చి అందిన సమాచారం మేరకు సిబ్బందితో గుంటుపల్లి వెళ్ళ గా ఆటోలో 9 బస్తాలు (నాల్గున్నర క్వింటా) రేషన్ బియ్యా న్ని ఇద్దరు వ్యక్తులు తరలిస్తుండగా అడ్డుకొని పీసీపల్లి స్టేషన్‌కు తరలించారు. ఆటోతోపాటు బియ్యం బస్తాలను, ఇద్దరు వ్యక్తులు మధు, రామయ్యలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కేసునమోదు చేసి వీఆర్వోకు బియ్యాన్ని అప్ప గించినట్లు తెలిపారు. కాగా బాతులకు ఆహారం కోసం కేజీ రూ.8ల లెక్కల గ్రామస్తుల నుంచి కొన్నామని, యువకులు తెలిపారు.

కారు ఢీకొని మహిళకు గాయాలు

చీరాలటౌన్ : కారు రివర్స్ చేస్తుండగా బైక్‌ను ఢీకొనడంతో ఒక మహిళ గాయపడిన సంఘటన చీరాల-కారంచేడు రహదారిలో చీరాల ఆర్చి సమీపంలో శనివారం జ రిగింది. గుంటూరు జిల్లా పెదనందిపాడు కు చెందిన శ్రీనివాస్, పోలేరు దంపతులు కుమారుడితో కలిసి బైక్‌పై చీరాల వచ్చి తి రిగి పర్చూరు వైపు వెళ్తుండగా, చింతచెట్టు వద్ద కారు రివర్స్‌లో వచ్చి బైకును ఢీకొనడంతో పోలేరు కిందపడి గాయపడ్డారు. 108 వాహనంలో ఏరియా వైద్యశాలకు తరలించారు..

లారీ ఢీకొని వ్యక్తి మృతి

భవాని సెంటర్(అద్దంకిటౌన్): లారీ ఢీకొని ద్విచక్రవాహన దారుడు మృతి చెందిన ఘటన శనివారం రాత్రి అద్దంకి పట్టణంలోని భవాని సెంటర్ సమీపంలో జరిగింది. నగర పంచాయితీ పరిధిలోని నర్రావారిపాలెంకు చెందిన మారాసు సుబ్బారావు (38) శనివార భవాని సెంటర్ నుంచి శింగరకొండ రోడ్డులోని మసీదు వైపు తన ద్విచక్రవాహనంపై వెళ్తుండగా వెనుక నుంచి వస్తున్న ఉత్తరాకాండ్‌కు చెందిన కంటైనర్ లారీ ద్విచక్రవాహనాన్ని ఢీకొంది. దీంతో సుబ్బారావు కింద పడగా తనపై నుంచి లారీ వెళ్లింది. లారీని శింగరకొండ సమీపంలో పట్టుకున్నట్లు ఎస్ఐ సుబ్బరాజు తెలిపారు. మృతుని వివరాలు బంధువులు అడిగి తెలుసుకున్నారు. అతనికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి


మృతి చెందిన కోటయ్య

కంభం : ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్రవాహనాలు ఢీకొట్టగా ద్విచక్రవాహనం నడుపుతున్న ఓ వ్యక్తి తీవ్ర గాయపడి మృతి సం ఘటన కంభంలో జరిగింది. వివరాలలోకి వెళితే కంభం మండలం రావిపాడు గ్రామానికి చెందిన చిట్టెంశెట్టి పెద్దకోటయ్య (50) కంభం నుంచి రావిపాడుకు ద్విచక్రవాహనంపై వెళ్తుండగా ఎదురుగా గుర్తు తెలియని మరో ద్విచక్రవాహనదారుడు ఢీ కొనడంతో పెద్దకోటయ్య తీవ్రంగా గాయపడ్డారు. అతనిని కంభం ప్రభుత్వ వైద్యశాలలో చేర్పించి ప్రాథమిక చికిత్స చేసిన అనంతరం పరిస్థితి ప్రమాదకరంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం ఒం గోలు తరలించగా మార్గమధ్యంలో మరణించినట్లు ఎస్ఐ రామానాయక్ తెలిపారు. సంఘటనా స్థలాన్ని ఎస్ఐ పరిశీలించారు. కేసు నమోదు చేసి, ప్రమాదానికి కారణమైన ద్విచక్రవాహనాన్ని గుర్తించే పనిలో ఉన్నారు.

భార్యాభర్తలకు గాయాలు

త్రిపురాంతకం : రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలకు తీవ్ర గాయాలైన సంఘటన త్రిపురాంతకంలో శనివారం జరిగింది. బాలా త్రిపుర సుందరీ ఆలయం వద్ద దుకాణం నిర్వహించుకుంటున్న మండ్లా రామయ్య, ఓబులు టీవీఎస్ వాహనంపై సరుకులను తీసుకొని రోడ్డు దాటుతుండగా వినుకొండ నుంచికుంట వైపు వేగంగా వెళ్తున్న ఆటో ఢీకొట్టింది. భార్యాభర్తలకు గాయాలకు కాగా, స్థానిక వైద్యశాలలోచికిత్స చికిత్స అనంతరం గుంటూరుకు తరలించారు.

పింఛన్లకు దరఖాస్తు చేసుకోవాలి

గిద్దలూరు : అర్హులైన వృద్ధ బ్రాహ్మణులు కశ్యప పింఛన్ కోసం దరఖాస్తు చేసుకోవాలని బ్రాహ్మణ కార్పొరేషన్ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ యద్దనపూడి ఉమామహేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. 2017 జూలై 31వ తేదీకి 60 సంవత్సరాలు నిండిన వారు ఆన్‌లైన్‌లో తగిన సర్టిఫికెట్స్ పొందుపరచి దరఖాస్తు చేయాలన్నారు. వివరాలకు 9885212147 నెంబర్‌లో సంప్రదించాలన్నారు.

‘బెల్టు’ తీయాల్సిందే..

- సీఎం నిర్ణయాన్ని అమలుచేయాలంటున్న మహిళలు
- నివాసాలకు దూరంగా ఏర్పాటు చేయాలని వినతి

గిద్దలూరు టౌన్ : గ్రామాల్లో బెల్టుషాపులు రద్దు చేస్తున్నట్లు సీఎం చంద్రబాబు ప్రకటనపై మహిళలతోపాటు వివిధ వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అధికారిక మద్యం షాపునకు అనుబంధంగా వందల సంఖ్యలో కూల్‌డ్రింక్ షాపుల నుంచి బంకుల వరకు బెల్టు దుకాణాలు ఏర్పడ్డాయి. తాజాగా సుప్రీంకోర్టు నిర్ణయంతో హైవే దిగాల్సి రావడంతో మద్యం వ్యాపారులు నివాస ప్రాంతాల్లో దుకాణాల ఏర్పాటుకు సిద్ధమవుతుండడంపై మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల ప్రభుత్వం ఐవీఆర్ఎస్ సర్వే నిర్ణయించగా బెల్టు దుకాణాలపై వారు కన్నెర్ర చేశారు. దీంతో ముఖ్యమంత్రి బెల్టు దుకాణాలు తొలగించాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో మహిళలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. బెల్టుషాపులతో ఇళ్లు, ఒళ్లు గుళ్ల అవుతున్నాయని, ఆర్థికంగా నష్టపోవడంతోపాటు అనారోగ్యం బారినపడి కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సీఎం నిర్ణయాన్ని అధికారులు చిత్తశుద్ధితో అములచేయాలని కోరుతున్నారు.

హర్షణీయం..



బెల్టు షాపులను తొలగిస్తామని ప్రకటించడం హర్షణీయం. ఎక్సైజ్ శాఖ అధికారులు ఆ దిశగా కృషి చేస్తారో, లేదో అన్న అనుమానాలు ఉన్నాయి. **- లక్ష్మీదేవి, గృహిణి**

కుటుంబాలు బాగు పడతాయి..



బెల్టుషాపులు తొలగిస్తే అనేక కుటుంబాలు బాగు పడతాయి. మహిళలు సంతోషంగా ఉంటారు. పిల్లలను చక్కగా చదివించుకోవచ్చు. **- మల్లేశ్వరి, ప్రయివేటు స్కూల్ టీచర్**

శుభపరిణామం..



మద్యం బారినపడి కుటుంబాలను నాశనం చేసుకుంటున్నారు. బెల్టుషాపులను తొలగిస్తామనడం శుభపరిణామం. **- రమాదేవి, పూల వ్యాపారిణి**

అందరూ సంతోషంగా ఉంటారు..



అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. ముఖ్యమంత్రి ఆదేశించినట్లు బెల్టుషాపులను తొలగిస్తే అందరూ సంతోషంగా ఉంటారు. **- సరస్వతి, గృహిణి**

సీఎంకు రుణపడి ఉంటాం..



బెల్టుషాపులు సామాన్య కుటుంబాలను గుళ్ల చేస్తున్నాయి. వాటిని తొలగించేందుకు సీఎం తీసుకున్న నిర్ణయానికి రుణపడి ఉంటాం. **- పద్మావతి, టీస్టాల్ వ్యాపారిణి**

నంద్యాల ప్రచారంలో ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి



ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

గిద్దలూరు : నంద్యాల ఉప ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి రెండవ రోజు శనివారం కూడా పాల్గొన్నారు. నంద్యాల పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం చేపట్టారు. టీడీపీ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. కొన్ని వీధుల్లో మంత్రులు జవహర్, ఆదినారాయణరెడ్డిలతో కలిసి ప్రచారం చేశారు. అశోక్‌రెడ్డి వెంట స్థానిక టీడీపీ నాయకులు రెడ్డి కాశిరెడ్డి, బీవీ కృష్ణారెడ్డి, సూరా స్వామిరంగారెడ్డి, సూరా పాండురంగారెడ్డి, సిరిగిరి లింగయ్య, కేతం శ్రీనివాసులు, నారు అశోక్‌రెడ్డి, సర్పంచ్‌లు శ్రీనివాసులు, బి.గోపాలకృష్ణ , పిక్కిలి ఆదినారాయణ, రామసుబ్బారెడ్డి, బి.రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

బస్సులను సక్రమంగానే నడుపుతున్నాం

కంభం : కంభం నుంచి బేస్తవారిపేట మండలం, అర్ధవీడు మండల లోయలకు ఆర్టీసీ బస్సులను సక్రమంగానే నడుపుతున్నామని గిద్దలూరు డిపో మేనేజర్ విజయ్‌కుమార్ తెలిపారు. శనివారం ఆంధ్రజ్యోతి మినీలో ‘ఆర్టీసీ బస్సులను సక్రమంగా నడపాలి’ శీర్షికన వచ్చిన కథనానికి ఆయన స్పందించారు. జెన్నివారిపల్లెకు ప్రతిరోజు బుస్సు 5 ట్రిప్పులు తిరుగుతుందన్నారు. ప్రతి శనివారం సాయంత్రం 4వ ట్రిప్పుకు ప్యాసింజర్‌లు లేకపోవడం, కలెక్షన్ తక్కువగా వస్తుందన్నందున 5వ ట్రిప్పు అరగంట ఆలస్యంగా వెళుతుందని చెప్పినా విద్యార్థులు ఆందోళన చేశారని వివరించారు.

పరిహారం పత్రాల పంపిణీ

బేస్తవారపేట : మండలంలోని చెట్టిచెర్ల గ్రామంలో శనివారం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద కంది పంట నష్ట పరిహార చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ తిగిరెడ్డి భూపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రైతులకు పత్రాలు పంపిణీ చేస్తున్న సర్పంచ్ భూపాల్‌రెడ్డి

నాలుగో రోజుకు తపాలా ఉద్యోగుల సమ్మె

గిద్దలూరు : డిమాండ్ల సాధన కోసం గ్రామీణ తపాలా ఉద్యోగులు చేపడుతున్న సమ్మె శనివారం నాలుగో రోజుకు చేరుకుంది. స్థానిక హెడ్ పోస్టాఫీస్ ఎదుట ధర్నా చేసి రిలే నిరాహార దీక్ష చేపట్టారు. తపాల ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు పఠాన్ అబ్దుల్ ఆజాద్‌ఖాన్ మాట్లాడుతూ జీడీఎస్ కమిటీ రిపోర్టులో సవరణలు చేపట్టాలని, 8 గంటల పని విధానం అమలుచేయాలని, రెగ్యులర్ చేసి పింఛన్ సౌకర్యం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ఆర్.మల్లిఖార్జునరావు, నరవ స్వామి, రాచర్ల శ్రీనివాసులు, ఎన్.సుబ్రమణ్యం, బడే సాహెబ్, అబ్దుల్ సత్తార్, తదితరులు పాల్గొన్నారు. కాగా ఈ సమ్మెకు సీపీఎం నాయకులు షేక్ పాచ్ఛామియా, యువకేర్ సేవా సంస్థ అధ్యక్షుడు షేక్ ఆరీఫ్‌ఉద్దీన్ మద్దతు ప్రకటించారు.



రిలే దీక్షలు చేపట్టిన తపాలా ఉద్యోగులు

ఆటో బోల్తా.. 8 మందికి గాయాలు

కంభం : వేగంగా వస్తున్న ఆటో ముందు టైర్ పేలడంతో అదుపుతప్పి బోల్తాపడిన సంఘటనలో ఆటోలో ప్రయాణిస్తున్న 8మందికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని రావిపాడు విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపంలో జరిగింది. బాధితుల కథనం ప్రకారం బేస్తవారిపేట మండలం పెద్ద ఓబినేనిపల్లి గ్రామానికి చెందినవారు కంభం వచ్చేందుకు ఆటోలో బయలుదేరారు. కంభం మండలం రావిపాడు విద్యుత్‌సబ్‌స్టేషన్ సమీపంలోకి రాగానే టైర్‌పేలడంతో డ్రైవర్ ఆటోను కంట్రోల్ చేయలేకపోవడంతో ఈ ప్రమాదం జరిగింది. రెట్లపల్లి గ్రామానికి చెందిన నాలిపెద్దన్నకు కాలు విరగా, పెద్దఓబినేనిపల్లి గ్రామానికి చెందిన నాగం మహాలక్ష్మమ్మకు తల, నడుముకు గాయాలయ్యాయి.

రోలుగుంపాడుకు చెందిన సూరబోయిన రామయ్య, మాధవరావు, కనుమర్ల కాశయ్య, తిరుపాలు, ఆవులక్క, బాలకోటయ్య, చిన్నసుబ్బయ్యకు గాయాలు కాగా 108లో క్షతగాత్రులను కంభం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కంభం ఎస్ఐ రామానాయక్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మందుబాబుల వీరంగం

- పలువురిపై దాడి

గిద్దలూరు : గిద్దలూరులో మందుబాబుల వీరాంగం పెచ్చరిల్లుతున్నది. మద్యం దుకాణాలు ఊరి బయటకు వెళ్లగా ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. కానీ మందుబాబులు నుంచి రక్షణ లేకుండాపోయింది. శనివారం సాయంత్రం పట్టణంలోని నరవ రోడ్డులో ముగ్గురు యువకులు మద్యం మత్తులో మహిళపై దాడి చేశారు. చిరువ్యాపారి రంగమ్మ వద్ద వెళ్లి సిగరెట్ కొన్నారు. డబ్బులు ఇవ్వమని అడుగగా ముగ్గురూ కలిసి ఆమెను రక్తం వచ్చేటట్లు కొట్టారు. సమీపంలో ఉన్న గంటా తిరుమల రెడ్డి ఇదేంటని అడ్డుకొనే ప్రయత్నం చేయగా అతనిని కూడా వెంటపడి దాడిచేశారు. రోడ్డుపై ఉన్న రాళ్లను తీసి కొట్టేందుకు ప్రయత్నించారు. అటుగా వెళుతున్న కొందరు గమనించి ముగ్గురికి దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు.

దాడికి పాల్పడిన ఆకవీడుకు చెందిన సూరా ప్రసాద రెడ్డి, కొమరోలుకు చెందిన బోయిళ్ల వెంకటరామిరెడ్డి, ఉప్పలపాడుకు చెందిన ఎర్రం అంకిరెడ్డి పై బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఆరోగ్య రక్ష పథకంతో మహిళకు ప్రాణభిక్ష

కంభం : గర్భసంచి జారిపోయి, హైపర్ థైరాయిడ్‌తో బాధపడుతున్న ఓ మహిళకు తాము ఆపరేషన్ చేయలేమని పలు కార్పొరేట్ వైద్యశాల సిబ్బంది చేతులెత్తేశారు. కానీ కంభం ప్రభుత్వ వైద్యశాల ద్వారా ఆరోగ్యరక్ష పథకం కింద ఒంగోలులోని ప్రకాశం మల్టీస్పెషాలిటీ వైద్యశాలలో ద్విగ్విజయంగా ఆపరేషన్ చేసి ఆ మహిళకు ప్రాణభిక్ష పెట్టారు.

బేస్తవారిపేటకు చెందిన పోతిరెడ్డి పద్మావతి శనివారం కంభం ప్రభుత్వవైద్యశాలలో ఆరోగ్యపరిక్షలు చేయించుకునేందుకు వచ్చింది. ఈ సందర్భంగా ఆమె ఆపరేషన్‌కు సబంధించిన వివరాలను తెలిపింది. తనకు గర్భసంచి జారిపోవడంతో పలు కార్పొరేట్ వైద్యశాలల్లో పరీక్షలు చేయించుకున్నానని, ఆపరేషన్ ఖచ్చితంగా చేయాలని చెప్పారని, అయితే ఆపరేషన్ తాము చేయలేమని పైగా థైరాయిడ్ సమస్య కూడా ఉందని చేతులెత్తేశారని పేర్కొంది. కంభం ప్రభుత్వ వైద్యశాలకు రాగా తనను పరీక్షించిన వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ రంగారావు ఆరోగ్యశ్రీకి సిఫారసు చేశారని, అది వర్తించకపోవడంతో చివరకు ఆరోగ్య రక్ష పథకం ద్వారా ఒంగోలులోని ప్రకాశం మల్టీస్పెషాలిటీ వైద్యుడు డాక్టర్ రాకేష్ ఆపరేషన్‌ను విజయవంతంగా ముగించారని, అక్టోబర్ తర్వాత థైరాయిడ్ ఆపరేషన్ కూడా చేస్తామని వారు తెలిపారని చెప్పింది. తనకు సహాయపడిన డాక్టర్ రంగారావుకు, ఆరోగ్యమిత్ర రామాంజనేయులుకు కృతజ్ఞతలు తెలిపింది.



పద్మావతిని పరిక్షీస్తున్న వైద్యుడు

మాజీ సైనికుల సంక్షేమమే ధ్యేయం

గిద్దలూరు : మాజీ సైనికుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి ఎం.రజనీకుమారి తెలిపారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో శనివారం జరిగిన మాజీ సైనికుల అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ ఎలాంటి పింఛన్ లేని మాజీ సైనికులకు నెలకు రూ. 400 చొప్పున 5 ఏళ్లపాటు ఇస్తామన్నారు. రెండవ ప్రపంచ యుద్ధవీరులకు, మాజీ సైనికులకు, వితంతువులకు రూ. 5 వేల పింఛన్ అందజేస్తామన్నారు. మాజీ సైనికుల పిల్లలకు స్కాలర్‌షిప్‌లు, మ్యారేజీ గ్రాంట్ కల్పిస్తామన్నారు. అర్హులు దరఖాస్తు చేసుకుంటే సత్వరమే సహకారం అందిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ సైనిక సంక్షేమ సంఘ ప్రతినిధులు సుబ్బారెడ్డి, సత్యానందం, ఆనందరావు, రమణయ్య, గురుప్రసాద్ పాల్గొన్నారు.

అన్నప్రాసన

వెల్లుపల్లి (గిద్దలూరు): మండలంలోని వెల్లుపల్లి అంగన్ వాడీ కేంద్రంలో శనివారం అన్న ప్రాసన, సీమంతం కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ పి.హరినాథరెడ్డి, అంగన్‌వాడీ సిబ్బంది సరస్వతీ బాయి, భ్రమరాంబ, గ్రామ పెద్ద ఐ.జగన్నాథరెడ్డి పాల్గొన్నారు.

బాలయ్యకు నివాళులు

వెంగళరెడ్డిపల్లి (గిద్దలూరు) : వెంగళరెడ్డిపల్లి గ్రామానికి చెందిన పార్శా బాలయ్య మృతి చెందగా శనివారం ఆయన మృత దేహాన్ని మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు సందర్శించారు. పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబీకులకు సానుభూతి తెలిపారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆర్‌డీ రామకృష్ణారావు, సెంట్రల్ బ్యాంక్ డైరక్టర్ కొత్తకోట మురహరి, మాజీ సర్పంచ్ బత్తుల చంద్రశేఖర్, టీడీపీ నాయకులు నారాయణ రెడ్డి, శ్రీనాథ్ కాంగ్రెస్ నాయకులు పగడాల రంగస్వామి తదితరులు నివాళులు అర్పించారు.

నేడు లయన్స్ క్లబ్ వార్షికోత్సవం

బేస్తవారపేట : బేస్తవారపేట మండల మ లయన్స్ క్లబ్ 4వ వార్షికోత్సవం ఆదివారం సాయంత్రం 6 గంటలకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరుగుతుందని లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ పి.హుస్సేనయ్య తెలిపారు. మండల లయన్స్‌క్లబ్ మెంబర్లు తప్పక హాజరు కావాలని కోరారు.

సినిమాలు

గిద్దలూరు

కృష్ణ	- నేనే రాజు నేనే మంత్రి
శ్రీనివాస	- ఫిదా
వెంకటేశ్వర	- లై
నటరాజ్	- జయ జానకి నాయక

సుదీర్ఘకాలంగా వర్షాభావ పరిస్థితులు వెంటాడుతుండటంతో మెట్టభూములు ఎడారిగా మారుతున్నాయి. ఉద్యాన పంటలు నోరెళ్ళబెడుతుంటే ఇతర పంటలు మొలకెత్తనంటున్నాయి. ఇటువంటి విపత్కర పరిస్థితుల్లో ఉన్న కొద్ది నీటిని సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత రైతులపై ఉంది. భూగర్భజలాల పరిస్థితి మరింత ఆందోళన కరంగా ఉంది. సూక్ష్మసేద్యంపై దృష్టి పెట్టాలని అధికారులు సూచిస్తుండటంతో పశ్చిమ ప్రాంతంలో రైతన్నలు బిందు సేద్యం అమలుతో సత్ఫలితాలు సాధిస్తున్నారు.

రైతు బంధువుగా...

బిందు సేద్యం

- సూక్ష్మ సేద్యంలో రాణిస్తున్న రైతులు
- పశ్చిమ ప్రాంతంలో పెరుగుతున్న ఆదరణ


షేడ్ నెట్‌లో స్పింక్లర్లు, బిందు సేద్యం ద్వారా పెంచిన నారుమళ్ళు

మార్కాపురం: అన్నదాతల ఆలోచనలు మారుతున్నాయి. గడిచిన నాలుగేళ్ళుగా మెట్టలో ఉద్యాన రైతులు భిన్న పద్ధతుల్లో బిందు సేద్యం చేస్తూ మంచి ఫలితాలు పొందుతున్నారు. 2003-04 సంవత్సరంలో ప్రభుత్వం ప్రారంభించిన బిందు సేద్యాన్ని ఏడాదికేడాది వినియోగిస్తున్న రైతుల సంఖ్య పెరుగుతుంది.

ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా 2016-17 సంవత్సరానికి గాను 43 వేల 200 హెక్టారులలో బిందు సేద్యం సాగులో ఉంది. 2017-18లో 22 వేల హెక్టార్ల సాగుకు అధికారులు లక్ష్యాన్ని నిర్దేశించుకున్నారు. మార్కాపురం నియోజకవర్గంలో 2016 సంవత్సరంలో 1128 హెక్టార్లకు గాను 1112 మంది రైతులు బిందు సేద్యాన్ని అమలు చేస్తున్నారు. వీటిలో 77 హెక్టార్లలో స్పింకర్లను వినియోగిస్తున్నారు. ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో 2016 సంవత్సరంలో 3927 హెక్టార్లకు గాను 3514 మంది రైతులు సద్వినియోగం చేసుకుంటున్నారు. సాధారణంగా 15 ఎకరాలలో సాగు చేయాలంటే రెండు బోర్లు, రోజుకు 7 గంటలు విద్యుత్, నీటిని మళ్ళించేందుకు కూలీలు, ఎన్నో ప్రయాసలు పడాల్సి వస్తుంది. ప్రస్తుతం బిందు సేద్యం ద్వారా ఒక బోరుతో 5 గంటల విద్యుత్, ఇద్దరు కూలీలతో పంటను సాగు చేస్తున్నారు.

వందశాతం నీటి వినియోగం

దోర్నాల మండలం పెద్ద బొమ్మలాపురంలో రైతులు ఎక్కువ శాతం పండ్లతోటలు, ఇతర వాణిజ్య పంటలను అత్యధికంగా సాగు చేస్తున్నారు. ఈ గ్రామంలో గాలి నారాయణరెడ్డి


బిందు సేద్యంలో సాగుచేస్తున్న పత్తి

గత నాలుగు సంవత్సరాలుగా దానిమ్మ, మామిడి పంటలకు బిందు సేద్యం చేస్తున్నారు. 2013లో దానిమ్మ, మామిడి తోటలతోపాటు పత్తి, మిరప పంటలకు కూడా సూక్ష్మ సేద్య పరికరాలను ఏర్పాటుచేశారు. వీటి ద్వారా తక్కువ నీటిని వినియోగిస్తూ ఎక్కువ ఫలితాలు సాధించటంతో గ్రామంలో ఎక్కువ మంది రైతులు ఈ పద్ధతినే అమలు చేస్తున్నారు. అరటి, దానిమ్మ, మిరప, పత్తి ఇతర పంటలకు ఈ పద్ధతినే అవలంబిస్తున్నారు. దీంతో రైతులు సులభ పద్ధతిలో నీటి తడులు అందిస్తుండటంతో గతంలో రెండు ఎకరాలు సాగుచేసే రైతు ప్రస్తుతం ఏడెనిమిది ఎకరాల వరకు సాగు చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఈ పద్ధతి లేకపోతే రాత్రింబవళ్ళు తేడా లేకుండా పొలంలోనే నీటి తడులు ఇచ్చేందుకు నిరీక్షించాల్సి వచ్చేది. కూలీల ఖర్చు, బోర్లు ఎక్కువగా పెట్టుకోవాల్సిన అవసరం ఉండేది. ఉద్యాన పంటలకు సూక్ష్మసేద్యం చేయటంవల్ల వంద శాతం నీరు


బిందు సేద్యంలో శ్రీగంధం సాగు

అందించగలుగుతున్నామని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

బిందు సేద్యంతో బహుళ పంటలు

సూక్ష్మ పద్ధతిలో విభిన్న పంటలు పండిస్తూ రైతులు మూడేళ్ళుగా పంటలను సాగు చేస్తున్నారు. నీటి కొరత ఉన్నప్పుడు, కరువు సమయంలో ఇబ్బందులు లేకుండా ఉండేందుకు సేద్యపు కుంటల్లో నీటిని నిల్వ చేసుకొని సాగులో నూతన పద్ధతులు అవలంభిస్తూ నష్టాలు రాకుండా కొంత ఫలితాలు సాధిస్తున్నారు. నూతన పద్ధతులను అవలంభిస్తూ వ్యవసాయాధికారుల సూచనలతో అత్యధికంగా నీరు అవసరమైన వరి పంటలోనూ బిందు సేద్యాన్ని అమలు చేయవచ్చంటున్నారు.

ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో త్రిపురాంతకం, ఎర్రగొండపాలెం, దోర్నాల, పెద్దారవీడు మండలాల్లో అత్యధికంగా రైతులు నర్సరీలు, పండ్లతోటలు ఇతర వాణిజ్య పంటలకు బిందు సేద్యం ద్వారానే వ్యవసాయం చేస్తున్నారు. ఈ ప్రాంతంలో కరువు పరిస్థితులు అధికమించేందుకు అధికారుల సూచనల మేరకు స్పింకర్లు, బిందు సేద్యం, షేడ్‌నెట్‌లలో నారుమళ్ళు పెంచుతూ అధిక లాభాలు అర్జిస్తున్నారు. ఈ ఏడాది ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో 6500 హెక్టార్లలో బిందు సేద్యం అమలుచేసేందుకు లక్ష్యాన్ని నిర్దేశించుకోగా ఇప్పటికే 3696 మంది రైతులకు గాను 4243.7 హెక్టార్లలో డ్రిప్ ఏర్పాటు చేసుకున్నారు.

అవగాహన లోపమే సమస్య

మురళీ, ఏపీడీ మైక్రో ఇరిగేషన్

బిందు సేద్యం అమలులో ఉన్న ప్రతి రైతు మంచి ఫలితాలు సాధిస్తున్నారు. ఈ ఏడాది వంద శాతం విజయవంతంగా ఉన్న బిందు సేద్యం సాగులో జిల్లా ముందంజలో ఉంది. గతంలో రైతులకు అవగాహన లేకపోవటం, సకాలంలో సరఫరా లేకపోవటం ఇబ్బందులు ఎదురయ్యాయి. 2015-16 సంవత్సరంలో లక్ష్యాలకు మించి రైతులను బిందు సేద్యానికి అలవాటు చేశాం. ఈ ఏడాది 22 వేల హెక్టార్లకుగాను 10869 హెక్టార్లకు బయోమెట్రిక్ ద్వారా రైతులను గుర్తించి రిజిస్ట్రేషన్లు చేశాం. మైక్రో ఇరిగేషన్ సిబ్బంది ఆధ్వర్యంలో రైతుల ఇళ్ళ వద్దకే వెళ్ళి అవగాహన కల్పించి బిందు సేద్యాన్ని అవలంబించేలా చర్యలు తీసుకుంటున్నాం. జిల్లాలో ఉన్న మెట్ట భూమిని సాగులోకి తీసుకొచ్చి బిందు సేద్యం అమలు చేసేలా ప్రత్యేకంగా రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. ఈ విషయమై ప్రణాళికలు రూపొందించి లక్ష్యాలకు అనుగుణంగా పని చేస్తున్నాం.

రైతుల ప్రయోజనాలు దెబ్బతీసే విధానాలను ఉపసంహరించుకోవాలి

ఒంగోలు కలెక్టరేట్: సుబాబుల్, జామాయిల్ రైతుల ప్రయోజనాలు దెబ్బతీసే విధంగా ఉన్న జీవో నెంబరు 143లోని (జె) క్లాస్‌ను రద్దు చేయాలని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని రైతు సంఘాల నాయకులు నిర్ణయించారు. శనివారం స్థానిక మల్లయ్య లింగం భవన్‌లో సుబాబుల్, జామాయిల్ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై జరిగిన సమావేశంలో జిల్లా అభివృద్ధి వేదిక అధ్యక్షుడు చుండూరి రంగారావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రదాన కార్యదర్శి వడ్డె హనుమారెడ్డి, ఆచార్య రంగ కిసాన్ సంస్థ కార్యదర్శి చుంచు శేషయ్య, వైసీపీ రైతు విభాగం అధ్యక్షుడు మారెడ్డి సుబ్బారెడ్డి, రైతు సంఘం నాయకుడు టీవీ.శేషయ్య, పౌర సమాజం నాయకుడు జి.నరసింహారావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఇటీవల జారీ చేసి 493 జీవోలో ట్రేడింగ్ కంపెనీలను అనుమతించడం మినహా మిగిలిన సమస్యలను పరిష్కరించలేదని అభిప్రాయం వ్యక్తం చేశారు. జిల్లాలో ప్రకటించిన ఒప్పందంలో జామాయిల్ కర్రకు రైతులే తాట తీసి సరఫరా చేయాలనే నిబంధనను తొలగించాలని, వ్యవసాయ మార్కెట్ కమిటీల ద్వారానే కొనుగోళ్ళు చేయాలని, 1999 మాదిరిగా రివాల్వింగ్ ఫండ్‌ను మార్కెట్ కమిటీలకు ఇవ్వాలని, గత 17ఏళ్ళుగా అమలవుతున్న రాష్ట్ర వ్యాప్త ధరల విధానాన్ని తిరిగి పునరుద్ధరించాలని డిమాండ్‌చేశారు.


సమావేశంలో మాట్లాడుతున్న చుండూరి రంగారావు

ఈ అంశాలపై ఈనెల 22న కలెక్టర్‌ను కలిసి సమస్యను వివరించాలని నిర్ణయించారు. ఈనెల 22నుంచి 24లోగా గుంటూరులో కమిషనర్, డైరెక్టర్‌ను కలవాలని నిర్ణయించారు. అప్పటికూడా సమస్యను పరిష్కరించకపోతే సెప్టెంబరు 2వ వారంలో రిలే దీక్షలు చేపట్టాలని సమావేశంలో నిర్ణయించినట్లు జిల్లా అభివృద్ధి వేదిక అధ్యక్షుడు చుండూరి రంగారావు తెలిపారు.

పశుగ్రాసం కొరత రానివ్వం

పశు సంవర్ధక శాఖ జేడీ రవీంద్రనాథ్ ఠాగూర్

మార్కాపురం: రైతులకు పశుగ్రాసం కొరత రాకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకుంటుందని పశు సంవర్ధక శాఖ జేడీ రవీంద్రనాథ్ ఠాగూర్ అన్నారు. స్థానిక పశు సంవర్ధక శాఖ కార్యాలయంలో శనివారం జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాలలో పశుగ్రాస క్షేత్రాలను ఏర్పాటుచేసి కొరత లేకుండా చూస్తామన్నారు. జిల్లాలో 5140 ఎకరాలలో పశుగ్రాసం పెంచేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. దీనికిగాను ఇప్పటికే భూమిని గుర్తించి 4600 ఎకరాలలో గడ్డి పెంచేందుకు రైతులతో ఒప్పందం కుదుర్చుకున్నామన్నారు. మార్కాపురం డివిజన్‌లోని 15 మండలాల్లో 1830 ఎకరాలను గుర్తించి ఒక్కో రైతుకు ఎకరా చొప్పున సంవత్సరం పాటు లీజు కింద రూ.20 వేలు చెల్లిస్తామన్నారు. తర్లుపాడు మండలం చెన్నారెడ్డిపల్లిలో ఓ రైతు


వి లేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న జేడీ రవీంద్రనాథ్ ఠాగూర్

నుంచి రెండున్నర ఎకరాల్లో పశుగ్రాస క్షేత్రాన్ని ఏర్పాటు చేసేందుకు ఏడాదికి రూ.50 వేలు చెల్లించేందుకు ఒప్పందం కుదుర్చుకున్నామన్నారు. గడ్డి వేసిన 60 రోజుల్లో మొదట దశ కోతకు వస్తుంది. రెండున్నర ఎకరాల భూమిలో ఎకరాకు 20 మెట్రిక్ టన్నులు దిగుబడి వస్తుందన్నారు. గడ్డిని కిలో రూపాయి చొప్పున అమ్మిన రూ.50 వేలు వస్తాయి. ఏడాదిలో 15 సార్లు కోత కోసే అవకాశం ఉందన్నారు.

సమావేశంలో ఇన్‌చార్జి డిప్యూటీ డైరెక్టర్ మహేశ్వరుడు, ఏడీ రామారావు, పశువైద్యాధికారులు విజయభాస్కరరెడ్డి, వీరనారాయణ రెడ్డి, చినబాటునాయక్ పాల్గొన్నారు.

ఉత్తమ అవార్డులకు ప్రతిపాదనలు

ఒంగోలు విద్య: గురుపూజోత్సవం సందర్భంగా సెప్టెంబరు 5న ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు ప్రదానం చేసేందుకు ఈనెల 24 లోపు ప్రతిపాదనలు పంపించాలని డీఈవో బి.విజయభాస్కర్ ఉప విద్యాధికారులను, మండల విద్యాధికారులను ఆదేశించారు. ప్రతి మండల పరిధిలో నలుగురు హైస్కూలు ప్రధానోపాధ్యాయులతో కమిటీని ఏర్పాటు చేసి మండలంలో అన్ని కేటగిరిలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల్లో ముగ్గురిని ఎంపిక చేసి వారి వివరాలను డీఈవో కార్యాలయానికి పంపాలని కోరారు.

సబ్‌ప్లాన్‌పై సమావేశానికి కలెక్టర్ హామీ

ఒంగోలు కలెక్టరేట్: ఎస్సీ, ఎస్టీ ఆట్రాసిటీ, సబ్ ప్లాన్ సమావేశాన్ని త్వరలో నిర్వహిస్తామని కలెక్టర్ వి.వినయ్‌చంద్ హామీ ఇచ్చారని దళిత హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు తెలిపారు. శనివారం కలెక్టర్‌ను కలిసి పలు సమస్యలను వివరించినట్లు తెలిపారు. ప్రతి నెలా 30న మండలంలోని గ్రామాల్లో తహసీల్దార్‌తో పాటు వివిధ శాఖల అధికారులు కలిసి పౌరహక్కుల దినోత్సవం నిర్వహించాల్సి ఉన్నా 50 మండలాల్లో జరగడం లేదని ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ సమావేశం రెండు నెలలకు ఒకసారి నిర్వహించాల్సి ఉన్నా అమలు జరగడం లేదని తెలిపినట్టు ఆయన పేర్కొన్నారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు కొండమూరి ప్రకాష్, జిల్లా అధ్యక్షుడు దారా అంజయ్య, ఎం.ఆదినారాయణ, మేకల హరిబాబు, పిన్ని ప్రసాద్ తదితరులు ఉన్నారు.

మద్యం తాగి వాహనాలు నడపొద్దు: ఎస్పీ

ఒంగోలు క్రైం: మద్యం తాగి వాహనాలు నడిపి ప్రాణాలు పోగొట్టుకోవద్దని ఎస్పీ బి.సత్యఏసుబాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత రెండు నెలల్లో మద్యం సేవించి వాహనాలు నడిపిన 161 మందిపై కేసులు నమోదు చేసి కోర్టుకు హాజరుపరిచినట్టు చెప్పారు. తద్వారా ప్రమాదాల సంఖ్య తగ్గిందని తెలిపారు. జిల్లా ప్రజలు మద్యం సేవించి వాహనాలు నడపవద్దని హితవు పలికారు. ప్రమాదాల బారిన పడి ప్రాణాలు పోగొట్టుకోవద్దని తెలిపారు. జిల్లాలోని అన్ని పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో నిత్యం డ్రంక్ అండ్ డ్రైవ్‌పై తనిఖీలు జరుగుతున్నాయని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం మూలంగా ప్రమాదాలు బారిని పడి ప్రాణాలు పోగొట్టుకోవడంతో పాటు తమ కుటుంబాలు జీవనాధారం కోల్పోతాయని ఆయన పేర్కొన్నారు.

సుదీర్ఘకాలంగా వర్షాభావ పరిస్థితులు వెంటాడుతుండటంతో మెట్టభూములు ఎడారిగా మారుతున్నాయి. ఉద్యాన పంటలు నోరెళ్ళబెడుతుంటే ఇతర పంటలు మొలకెత్తనంటున్నాయి. ఇటువంటి విపత్కర పరిస్థితుల్లో ఉన్న కొద్ది నీటిని సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత రైతులపై ఉంది. భూగర్భజలాల పరిస్థితి మరింత ఆందోళన కరంగా ఉంది. సూక్ష్మసేద్యంపై దృష్టి పెట్టాలని అధికారులు సూచిస్తుండటంతో పశ్చిమ ప్రాంతంలో రైతన్నలు బిందు సేద్యం అమలుతో సత్ఫలితాలు సాధిస్తున్నారు.

రైతు బంధువుగా...

బిందు సేద్యం

- సూక్ష్మ సేద్యంలో రాణిస్తున్న రైతులు
- పశ్చిమ ప్రాంతంలో పెరుగుతున్న ఆదరణ


షేడ్ నెట్‌లో స్ప్రింక్లర్లు, బిందు సేద్యం ద్వారా పెంచిన నారుమళ్ళు

మార్కాపురం: అన్నదాతల ఆలోచనలు మారుతున్నాయి. గడిచిన నాలుగేళ్ళుగా మెట్టలో ఉద్యాన రైతులు భిన్న పద్ధతుల్లో బిందు సేద్యం చేస్తూ మంచి ఫలితాలు పొందుతున్నారు. 2003-04 సంవత్సరంలో ప్రభుత్వం ప్రారంభించిన బిందు సేద్యాన్ని ఏడాదికేడాది వినియోగిస్తున్న రైతుల సంఖ్య పెరుగుతుంది.

ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా 2016-17 సంవత్సరానికి గాను 43 వేల 200 హెక్టారులలో బిందు సేద్యం సాగులో ఉంది. 2017-18లో 22 వేల హెక్టార్ల సాగుకు అధికారులు లక్ష్యాన్ని నిర్దేశించుకున్నారు. మార్కాపురం నియోజకవర్గంలో 2016 సంవత్సరంలో 1128 హెక్టార్లకు గాను 1112 మంది రైతులు బిందు సేద్యాన్ని అమలు చేస్తున్నారు. వీటిలో 77 హెక్టార్లలో స్ప్రింకర్లను వినియోగిస్తున్నారు. ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో 2016 సంవత్సరంలో 3927 హెక్టార్లకు గాను 3514 మంది రైతులు సద్వినియోగం చేసుకుంటున్నారు. సాధారణంగా 15 ఎకరాలలో సాగు చేయాలంటే రెండు బోర్లు, రోజుకు 7 గంటలు విద్యుత్, నీటిని మళ్ళించేందుకు కూలీలు, ఎన్నో ప్రయాసలు పడాల్సి వస్తుంది. ప్రస్తుతం బిందు సేద్యం ద్వారా ఒక బోరుతో 5 గంటల విద్యుత్, ఇద్దరు కూలీలతో పంటను సాగు చేస్తున్నారు.

వందశాతం నీటి వినియోగం

దోర్నాల మండలం పెద్ద బొమ్మలాపురంలో రైతులు ఎక్కువ శాతం పండ్లతోటలు, ఇతర వాణిజ్య పంటలను అత్యధికంగా సాగు చేస్తున్నారు. ఈ గ్రామంలో గాలి నారాయణరెడ్డి


బిందు సేద్యంలో సాగుచేస్తున్న పత్తి

గత నాలుగు సంవత్సరాలుగా దానిమ్మ, మామిడి పంటలకు బిందు సేద్యం చేస్తున్నారు. 2013లో దానిమ్మ, మామిడి తోటలతోపాటు పత్తి, మిరప పంటలకు కూడా సూక్ష్మ సేద్య పరికరాలను ఏర్పాటుచేశారు. వీటి ద్వారా తక్కువ నీటిని వినియోగిస్తూ ఎక్కువ ఫలితాలు సాధించటంతో గ్రామంలో ఎక్కువ మంది రైతులు ఈ పద్ధతినే అమలు చేస్తున్నారు. అరటి, దానిమ్మ, మిరప, పత్తి ఇతర పంటలకు ఈ పద్ధతినే అవలంభిస్తున్నారు. దీంతో రైతులు సులభ పద్ధతిలో నీటి తడులు అందిస్తుండటంతో గతంలో రెండు ఎకరాలు సాగుచేసే రైతు ప్రస్తుతం ఏడెనిమిది ఎకరాల వరకు సాగు చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఈ పద్ధతి లేకపోతే రాత్రింబవళ్ళు తేడా లేకుండా పొలంలోనే నీటి తడులు ఇచ్చేందుకు నిరీక్షించాల్సి వచ్చేది. కూలీల ఖర్చు, బోర్లు ఎక్కువగా పెట్టుకోవాల్సిన అవసరం ఉండేది. ఉద్యాన పంటలకు సూక్ష్మసేద్యం చేయటంవల్ల వంద శాతం నీరు


బిందు సేద్యంలో శ్రీగంధం సాగు

అందించగలుగుతున్నామని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

బిందు సేద్యంతో బహుళ పంటలు

సూక్ష్మ పద్ధతిలో విభిన్న పంటలు పండిస్తూ రైతులు మూడేళ్ళుగా పంటలను సాగు చేస్తున్నారు. నీటి కొరత ఉన్నప్పుడు, కరువు సమయంలో ఇబ్బందులు లేకుండా ఉండేందుకు సేద్యపు కుంటల్లో నీటిని నిల్వ చేసుకొని సాగులో నూతన పద్ధతులు అవలంభిస్తూ నష్టాలు రాకుండా కొంత ఫలితాలు సాధిస్తున్నారు. నూతన పద్ధతులను అవలంభిస్తూ వ్యవసాయాధికారుల సూచనలతో అత్యధికంగా నీరు అవసరమైన వరి పంటలోనూ బిందు సేద్యాన్ని అమలు చేయవచ్చంటున్నారు.

ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో త్రిపురాంతకం, ఎర్రగొండపాలెం, దోర్నాల, పెద్దారవీడు మండలాల్లో అత్యధికంగా రైతులు నర్సరీలు, పండ్లతోటలు ఇతర వాణిజ్య పంటలకు బిందు సేద్యం ద్వారానే వ్యవసాయం చేస్తున్నారు. ఈ ప్రాంతంలో కరువు పరిస్థితులు అధికమించేందుకు అధికారుల సూచనల మేరకు స్ప్రింకర్లు, బిందు సేద్యం, షేడ్‌నెట్‌లలో నారుమళ్ళు పెంచుతూ అధిక లాభాలు అర్జిస్తున్నారు. ఈ ఏడాది ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో 6500 హెక్టార్లలో బిందు సేద్యం అమలుచేసేందుకు లక్ష్యాన్ని నిర్దేశించుకోగా ఇప్పటికే 3696 మంది రైతులకు గాను 4243.7 హెక్టార్లలో డ్రిప్ ఏర్పాటు చేసుకున్నారు.

అవగాహన లోపమే సమస్య

మురళీ, ఏపీడీ మైక్రో ఇరిగేషన్

బిందు సేద్యం అమలులో ఉన్న ప్రతి రైతు మంచి ఫలితాలు సాధిస్తున్నారు. ఈ ఏడాది వంద శాతం విజయవంతంగా ఉన్న బిందు సేద్యం సాగులో జిల్లా ముందంజలో ఉంది. గతంలో రైతులకు అవగాహన లేకపోవటం, సకాలంలో సరఫరా లేకపోవటం ఇబ్బందులు ఎదురయ్యాయి. 2015-16 సంవత్సరంలో లక్ష్యాలకు మించి రైతులను బిందు సేద్యానికి అలవాటు చేశాం. ఈ ఏడాది 22 వేల హెక్టార్లకుగాను 10869 హెక్టార్లకు బయోమెట్రిక్ ద్వారా రైతులను గుర్తించి రిజిస్ట్రేషన్లు చేశాం. మైక్రో ఇరిగేషన్ సిబ్బంది ఆధ్వర్యంలో రైతుల ఇళ్ళ వద్దకే వెళ్ళి అవగాహన కల్పించి బిందు సేద్యాన్ని అవలంభించేలా చర్యలు తీసుకుంటున్నాం. జిల్లాలో ఉన్న మెట్ట భూమిని సాగులోకి తీసుకొచ్చి బిందు సేద్యం అమలు చేసేలా ప్రత్యేకంగా రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. ఈ విషయమై ప్రణాళికలు రూపొందించి లక్ష్యాలకు అనుగుణంగా పని చేస్తున్నాం.

రైతుల ప్రయోజనాలు దెబ్బతీసే విధానాలను ఉపసంహరించుకోవాలి

ఒంగోలు కలెక్టరేట్: సుబాబుల్, జామాయిల్ రైతుల ప్రయోజనాలు దెబ్బతీసే విధంగా ఉన్న జీవో నెంబరు 143లోని (జె) క్లాజ్‌ను రద్దు చేయాలని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని రైతు సంఘాల నాయకులు నిర్ణయించారు. శనివారం స్థానిక మల్లయ్య లింగం భవన్‌లో సుబాబుల్, జామాయిల్ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై జరిగిన సమావేశంలో జిల్లా అభివృద్ధి వేదిక అధ్య


సమావేశంలో మాట్లాడుతున్న చుండూరి రంగారావు

క్షుడు చుండూరి రంగారావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రదాన కార్యదర్శి వడ్డె హనుమారెడ్డి, ఆచార్య రంగ కిసాన్ సంస్థ కార్యదర్శి చుంచు శేషయ్య, వైసీపీ రైతు విభాగం అధ్యక్షుడు మారెడ్డి సుబ్బారెడ్డి, రైతు సంఘం నాయకుడు టీవీ.శేషయ్య, పౌర సమాజం నాయకుడు జి.నరసింహారావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఇటీవల జారీ చేసి 493 జీవోలో ట్రేడింగ్ కంపెనీలను అనుమతించడం మినహా మిగిలిన సమస్యలను పరిష్కరించలేదని అభిప్రాయం వ్యక్తం చేశారు. జిల్లాలో ప్రకటించిన ఒప్పందంలో జామాయిల్ కర్రకు రైతులే తాట తీసి సరఫరా చేయాలనే నిబంధనను తొలగించాలని, వ్యవసాయ మార్కెట్ కమిటీల ద్వారానే కొనుగోళ్ళు చేయాలని, 1999 మాదిరిగా రివాల్వింగ్ ఫండ్‌ను మార్కెట్ కమిటీలకు ఇవ్వాలని, గత 17ఏళ్ళుగా అమలవుతున్న రాష్ట్ర వ్యాప్త ధరల విధానాన్ని తిరిగి పునరుద్ధరించాలని డిమాండ్‌చేశారు.

ఈ అంశాలపై ఈనెల 22న కలెక్టర్‌ను కలిసి సమస్యను వివరించాలని నిర్ణయించారు. ఈనెల 22నుంచి 24లోగా గుంటూరులో కమిషనర్, డైరెక్టర్‌ను కలవాలని నిర్ణయించారు. అప్పటికూడా సమస్యను పరిష్కరించకపోతే సెప్టెంబరు 2వ వారంలో రిలే దీక్షలు చేపట్టాలని సమావేశంలో నిర్ణయించినట్లు జిల్లా అభివృద్ధి వేదిక అధ్యక్షుడు చుండూరి రంగారావు తెలిపారు.

పశుగ్రాసం కొరత రానివ్వం

పశు సంవర్ధక శాఖ జేడీ రవీంద్రనాధ్ ఠాగూర్

మార్కాపురం: రైతులకు పశుగ్రాసం కొరత రాకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకుంటుందని పశు సంవర్ధక శాఖ జేడీ రవీంద్రనాధ్ ఠాగూర్ అన్నారు. స్థానిక పశు సంవర్ధక శాఖ కార్యాలయంలో శనివారం జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాలలో పశుగ్రాస క్షేత్రాలను ఏర్పాటుచేసి కొరత లేకుండా చూస్తామన్నారు. జిల్లాలో 5140 ఎకరాలలో పశుగ్రాసం పెంచేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. దీనికిగాను ఇప్పటికే భూమిని గుర్తించి 4600 ఎకరాలలో గడ్డి పెంచేందుకు రైతులతో ఒప్పందం కుదుర్చుకున్నామన్నారు. మార్కాపురం డివిజన్‌లోని 15 మండలాల్లో 1830 ఎకరాలను గుర్తించి ఒక్కో రైతుకు ఎకరా చొప్పున సంవత్సరం పాటు లీజు కింద రూ.20 వేలు చెల్లిస్తామన్నారు. తర్లుపాడు మండలం చెన్నారెడ్డిపల్లిలో ఓ రైతు


వి లేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న జేడీ రవీంద్రనాధ్ ఠాగూర్

నుంచి రెండున్నర ఎకరాల్లో పశుగ్రాస క్షేత్రాన్ని ఏర్పాటు చేసేందుకు ఏడాదికి రూ.50 వేలు చెల్లించేందుకు ఒప్పందం కుదుర్చుకున్నామన్నారు. గడ్డి వేసిన 60 రోజుల్లో మొదట దశ కోతకు వస్తుంది. రెండున్నర ఎకరాల భూమిలో ఎకరాకు 20 మెట్రిక్ టన్నులు దిగుబడి వస్తుందన్నారు. గడ్డిని కిలో రూపాయి చొప్పున అమ్మిన రూ.50 వేలు వస్తాయి. ఏడాదిలో 15 సార్లు కోత కోసే అవకాశం ఉందన్నారు.

సమావేశంలో ఇన్‌చార్జి డిప్యూటీ డైరెక్టర్ మహేశ్వరుడు, ఏడీ రామారావు, పశువైద్యాధికారులు విజయభాస్కరరెడ్డి, వీరనారాయణ రెడ్డి, చినబాటునాయక్ పాల్గొన్నారు.

ఉత్తమ అవార్డులకు ప్రతిపాదనలు

ఒంగోలు విద్య: గురుపూజోత్సవం సందర్భంగా సెప్టెంబరు 5న ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు ప్రదానం చేసేందుకు ఈనెల 24 లోపు ప్రతిపాదనలు పంపించాలని డీఈవో బి.విజయభాస్కర్ ఉప విద్యాధికారులను, మండల విద్యాధికారులను ఆదేశించారు. ప్రతి మండల పరిధిలో నలుగురు హైస్కూలు ప్రధానోపాధ్యాయులతో కమిటీని ఏర్పాటు చేసి మండలంలో అన్ని కేటగిరిలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల్లో ముగ్గురిని ఎంపిక చేసి వారి వివరాలను డీఈవో కార్యాలయానికి పంపాలని కోరారు.

సబ్‌ప్లాన్‌పై సమావేశానికి కలెక్టర్ హామీ

ఒంగోలు కలెక్టరేట్: ఎస్సీ, ఎస్టీ ఆట్రాసిటీ, సబ్ ప్లాన్ సమావేశాన్ని త్వరలో నిర్వహిస్తామని కలెక్టర్ వి.వినయ్‌చంద్ హామీ ఇచ్చారని దళిత హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు తెలిపారు. శనివారం కలెక్టర్‌ను కలిసి పలు సమస్యలను వివరించినట్లు తెలిపారు. ప్రతి నెలా 30న మండలంలోని గ్రామాల్లో తహసీల్దార్‌తో పాటు వివిధ శాఖల అధికారులు కలిసి పౌరహక్కుల దినోత్సవం నిర్వహించాల్సి ఉన్నా 50 మండలాల్లో జరగడం లేదని ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ సమావేశం రెండు నెలలకు ఒకసారి నిర్వహించాల్సి ఉన్నా అమలు జరగడం లేదని తెలిపినట్టు ఆయన పేర్కొన్నారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు కొండమూరి ప్రకాష్, జిల్లా అధ్యక్షుడు దారా అంజయ్య, ఎం.ఆదినారాయణ, మేకల హరిబాబు, పిన్ని ప్రసాద్ తదితరులు ఉన్నారు.

మద్యం తాగి వాహనాలు నడపొద్దు: ఎస్పీ

ఒంగోలు క్రైం: మద్యం తాగి వాహనాలు నడిపి ప్రాణాలు పోగొట్టుకోవద్దని ఎస్పీ బి.సత్యఏసుబాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత రెండు నెలల్లో మద్యం సేవించి వాహనాలు నడిపిన 161 మందిపై కేసులు నమోదు చేసి కోర్టుకు హాజరుపరిచినట్టు చెప్పారు. తద్వారా ప్రమాదాల సంఖ్య తగ్గిందని తెలిపారు. జిల్లా ప్రజలు మద్యం సేవించి వాహనాలు నడపవద్దని హితవు పలికారు. ప్రమాదాల బారిన పడి ప్రాణాలు పోగొట్టుకోవద్దని తెలిపారు. జిల్లాలోని అన్ని పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో నిత్యం డ్రంక్ అండ్ డ్రైవ్‌పై తనిఖీలు జరుగుతున్నాయని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం మూలంగా ప్రమాదాలు బారిని పడి ప్రాణాలు పోగొట్టుకోవడంతో పాటు తమ కుటుంబాలు జీవనాధారం కోల్పోతాయని ఆయన పేర్కొన్నారు.

తూర్పుపాలెంలో పైపులైన్ నిర్మాణం చేస్తాం

● ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ సంజీవరెడ్డి

మేదరమెట్ల: తూర్పుపాలెం గ్రామానికి సంబంధించి తాగునీటికి పైపులైన్ మరమ్మతులు చేసి వెంటనే తాగునీరు అందిస్తామని ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ సంజీవరెడ్డి తెలిపారు. శనివారం కొరిశపాడు, తూర్పుపాలెం గ్రామాల్లో ఎస్ఈ సంజీవరెడ్డి, డీఈ లతీఫ్, ఏఈ బ్రహ్మయ్యలు ఉపాధి హామీ పీడీ పోలప్ప, ఏపీడీ మీరావలిలు పర్యటించారు. గ్రామస్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. తూర్పుపాలెంకు తాగునీరు అందించడానికి ఉన్న అడ్డంకులు గురించి స్థానిక ఏఈ బ్రహ్మయ్యతో మాట్లాడి పైపులైన్‌లు పరిశీలించారు. అవసరమైన చోట కొత్త పైపులైన్ వేసి తాగునీరు అందించడానికి అంచనాలు తయారు చేసి సోమవారానికి కలెక్టర్‌కు అందజేస్తామని తెలిపారు. ఉపాధి హామి పథకంలో రాష్ట్ర వ్యాప్తంగా సమస్యలు ఉన్నాయని, రెండు నెలలుగా కొంతమందికి బ్యాంకులలో నగదు పడటం లేదని పీడీ పోలప్ప తెలిపారు. బ్యాంకర్లతో మాట్లాడి ఆధార్ అనుసంధానం సక్రమంగా చేసి కూలీలకు డబ్బులు అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో గాయత్రిలక్ష్మి, గ్రామస్థులు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న పీడీ పోలప్ప

'వడలి'కి గిడుగు రామ్మూర్తి పురస్కారం

చీరాలటౌన్ : చీరాలకు చెందిన ప్రముఖ కథా రచయిత వడలి రాధాకృష్ణ గిడుగు రామ్మూర్తి సాహితీ సేవా పురస్కారానికి ఎంపికయ్యారు. ఈ మేరకు హైదరాబాద్ గిడుగు రామ్మూర్తి ట్రస్ట్ చైర్మన్ కాంతి కృష్ణ, అధ్యక్షుడు బిక్క కృష్ణ నుంచి సమాచారం అందింది. వడలి రాధాకృష్ణ ఇప్పటి వరకు 500కి పైగా కథలు రచించి సాహితీలోకంలో గుర్తింపు పొందారు. చీకటి పున్నయ్య, మనసుమూలాల్లోకి, దోసిలిసందిట, జలఖడ్గం, శశిరచిత్రాలు, వట్టి వేళ్ల కథాపురి వంటి గ్రంథాలు వెలువరించారు. పలు సాహితీ సంకలనాలకు ఆయన సంపాదకత్వం వహించారు. వడలి రచనలపై పలు విశ్వవిద్యాలయాల్లో పరిశోధనలు జరగటం విశేషం. ఈ నెల 29వ తేదీ తెలుగు మాతృభాషాదినోత్సవం సందర్భంగా 2017 సంవత్సరానికి సంబంధించి వడలికి హైదరాబాద్‌లో పురస్కారంతో పాటు నగదు బహుమతి అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అవార్డుకు ఎంపికైన రాధాకృష్ణమూర్తికి పలు సాహితీ సంఘాల ప్రతినిధులు అభినందనలు తెలియజేశారు.



వడలి రాధాకృష్ణ

ఎంఆర్ వ్యాక్సిన్ వికటించి బాలిక మృతి ?

మేదరమెట్ల: కొరిశపాడు మండలం తమ్మవరం గ్రామానికి చెందిన మానస (10)కు ఎంఆర్ వ్యాక్సిన్ వేయడంతో వికటించి మృతి చెందినట్లు ఆమె తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. శనివారం వేకువజామున మానస మృతి చెందింది. శుక్రవారం ఆమెకు ఎంఆర్ వ్యాక్సిన్ వేసినట్లు తల్లిదండ్రులు తెలిపారు. సాయంత్రానికి పాప కడుపు నొప్పి అని బాధపడిందని, అనంతరం మేదరమెట్ల ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లగా అక్కడ వైద్యులు ఒంగోలులోని సూపర్‌స్పెషాల్టీ హాస్పటల్‌కు సూచించారు. అప్పటికే పాప శరీరం పచ్చగా మారడం, నల్లటి మచ్చలు రావడం, నోటి నుంచి నురగ వచ్చి మార్గమధ్యలోనే మానస మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. ఎంఆర్ వ్యాక్సిన్ వేయడం వల్లే తమ పాప మృతి చెందిందని మృతురాలి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

పేదల వైద్యం కోసం సీఎం సహాయ నిధి దోహదం

● ఎమ్మెల్యే రవికుమార్

అద్దంకి: అనారోగ్యంతో బాధ పడుతూ కార్పొరేట్ వైద్యశాలలో చికిత్సలు పొందేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో దోహదపడుతుందని ఎమ్మెల్యే రవికుమార్ పేర్కొన్నారు. శనివారం నియోజకవర్గంలోని 12 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ముందస్తు వైద్యం కోసం మంజూరైన ఎల్‌ఓసీ పత్రాలను ఎమ్మెల్యే రవికుమార్ అద్దంకి మండల పరిషత్ కార్యాలయంలో అందజేశారు. శంకవరప్పాడుకు చెందిన కొమ్మాలపాటి రమణమ్మకు రూ.60వేలు, పరిటాలవారిపాలెంకు చెందిన కొల్లిపర పాండు రంగారావుకు రూ.2లక్షలు, మామిళ్లపల్లికి చెందిన కొండేటి శ్రీనివాసరావుకు రూ.1.20లక్షలు, ధేనువకొండకు చెందిన పల్లపు అంకమ్మకు రూ.30వేలు, రావినూతలకు చెందిన కొండ్రు రుక్మిణమ్మకు రూ.3లక్షలు, కలవకూరుకు చెందిన కుంచాల పోతు రాజుకు రూ.3.5లక్షలు, అలవలపాడుకు చెందిన షేక్ జుబేదాకు రూ.3.20లక్షలు, అద్దంకిలోని కాకానిపాలెంకు చెందిన ధూళిపాళ్ల శివలీలకు రూ.3లక్షలు, ధర్మవరం గ్రామానికి చెందిన తవ్వా శ్రీరామాంజనేయులుకు రూ.3.20లక్షలు, శంకవరప్పాడుకు చెందిన కోట వెంకట సుబ్బులుకు రూ.3లక్షలు, పసుమర్తిపాలెంకు చెందిన ఇక్కుర్తి శ్రీనివాసరావుకు రూ.4లక్షలు, దైవాలరావూరుకు చెందిన మద్దినేని శ్రీలక్ష్మికి రూ.3 లక్షల ఎల్‌వోసీ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో కరి పరమేష్, కరి వెంకటసుబ్బారావు, సందిరెడ్డి శ్రీనివాసరావు, చాగంటి రాజేంద్ర, శివాజి, నర్రా నాగేశ్వరరావు, ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.



ఎల్‌వోసీలను అందజేస్తున్న ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్

పేద విద్యార్థులకు స్కూల్‌బ్యాగ్స్, పుస్తకాల పంపిణీ

చీరాలఅర్బన్ : జాండ్రపేట బీవీఅండ్‌బీఎన్ హైస్కూల్‌లో శనివారం విద్యార్థులకు పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో స్కూల్‌బ్యాగ్స్, పుస్తకాలను పంపిణీ చేశారు. ట్యూషన్ ఫీజును కూడా అందజేస్తామన్నారు. జామెట్రీబాక్సులు, పెన్నులు, పెన్సిళ్లు తదితర వస్తువులున్న స్కూల్‌బ్యాగ్‌ను వంద మందికి పైగా అందజేశారు. కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు పుల్లెల నాగేశ్వరరావు, పన్నెం మల్లిఖార్జునబాబు, మారుటూరి రాఘవేంద్రరావు, హెచ్‌ఎం వెంకట్రావు, పన్నెం వెంకటేశ్వరరావు మాస్టారు పాల్గొన్నారు.



స్కూల్‌బ్యాగ్స్, కిట్స్ పంపిణీ చేస్తున్న ప్రతినిధులు

వృద్ధులకు పండ్లు పంపిణీ

చీరాలటౌన్ : చీరాల ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం శనివారం స్వచ్ఛభారత్‌లో భాగంగా చీరాల పట్టణ పరిధిలోని పలు అనాథఆశ్రమాలు, ప్రభుత్వవైద్యశాలల్లో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టింది. వృద్ధులు, రోగులు, పిల్లలను కలుసుకుని వారికి పండ్లు, ప్లేట్లు, ఇతర అవసరమైన వస్తువులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల సంయుక్తకార్యదర్శి తేళ్ళ అశోక్, ప్రిన్సిపాల్ సయ్యద్ కమాలుద్దీన్, ఎన్ఎస్ఎస్ ప్రాజెక్టు అధికారి ప్రగడ సురేష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్లేటు అందించడం అభినందనీయం

బల్లికురవ: ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల అవసరాలను తీర్చడం అభినందనీయమని ఎంఈవో వీరరాఘవులు అన్నారు. శనివారం కొణిదెన ఉన్నత పాఠశాలలో ఎస్ఎంసీ చైర్మన్ మధ్యాహ్న భోజన తినేందుకు విద్యార్థులకు 220 ప్లేట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ పాఠశాలల్లో అన్ని మౌళిక వసతులను ప్రభుత్వ కల్పిస్తుందన్నారు. అనంతరం మధ్యాహ్న భోజనం పథకాన్ని తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బోయిన కోటేశ్వరరావు పాల్గొన్నారు.



ప్లేట్లును అందజేస్తున్న ఎంఈవో, దాత

ఓపెన్ బోర్లను గుర్తించి మూతలు వేయించండి

సంతమాగులూరు: మండలంలోని అన్ని గ్రామాల్లోని పొలాలు, ఇళ్ల మధ్యలో బోర్లలో నీరు పడగా ఓపెన్ వున్న బోర్లను గుర్తించాలని తహసీల్దార్ కాంతారావు ఆదేశించారు. శనివారం సంతమాగులూరు తహసీల్దార్ కార్యాలయంలో ఆయన వీఆర్వోలతో మాట్లాడుతూ పొలాల్లో ఖాళీగా వున్న బోర్లను గుర్తించి రైతులతో మాట్లాడి వెంటనే మూయించాలన్నారు. బోరుబావులలో చిన్నారులు పడుతున్న వైనాన్ని తెలియజేయాలని కోరారు. అర్హులైన పేదలందరికీ ప్రభుత్వం ఎన్టీఆర్ ఇళ్లను మంజూరు చేస్తుందని ఆయన తెలిపారు.

శింగరకొండలో భక్తుల ప్రత్యేక పూజలు

శింగరకొండ(అద్దంకిరూరల్): శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి, లక్ష్మీనృసింహస్వామి వార్ల దేవాలయాల్లో శనివారం అధిక సంఖ్యలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణమాసంలో ఆఖరి శనివారం కావడంతో భక్తులు భారీగా తరలివచ్చారు. దీంతో ఆలయ ప్రాంగణమంతా రద్దీ వాతావరణం నెలకొంది. స్వామివారి దర్శనం కోసం భక్తులు క్యూలైన్ లో బారులు తీరారు. ఆకుపూజల కోసం, వాహన పూజలలో పాల్గొన్నారు. ఆలయానికి వచ్చిన 150 మంది భక్తులకు ఆలయ నిర్వాహకులు అన్నదానం చేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా జూనియర్ అసిస్టెంట్ చావా వెంకటేశ్వర్లు, ఆలయ సిబ్బంది ఏర్పాట్లు పర్యవేక్షించారు.



ఆకు పూజలు నిర్వహిస్తున్న భక్తులు

వనం మనంతో హరిత పట్టణం కావాలి : కమిషనర్



మొక్కను నాటుతున్న కమిషనర్ నారాయణరావు

అద్దంకిటౌన్: వనం-మనంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అయ్యి అద్దంకిని హరిత పట్టణంగా మార్చాలని నగర పంచాయతీ కమిషనర్ నారాయణరావు తెలిపారు. శనివారం కాకానిపాలెంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. చిన్నారులు విద్యార్థి దశ నుంచే మొక్కలు నాటే అలవాటు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ బషీర్, బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్ పూర్ణ పాల్గొన్నారు.

వెల్లలచెరువుకు 2 ఉపాధ్యాయ పోస్టులు

సంతమాగులూరు: వెల్లలచెరువు హైస్కూలుకు 2 ఉపాధ్యాయ పోస్టులను ఇస్తున్నట్లు ఎంఈవో కోటేశ్వరరావు తెలిపారు. గత రెండు రోజులుగా ఇంగ్లీషు మీడియం కావాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హైస్కూలుకు తాళాలు వేసి రాస్తారోకో చేసిన నేపథ్యంలో ఎట్టకేలకు విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పందించారు. సోమవారం నుంచి ఇద్దరు ఉపాధ్యాయులు, మరికొద్దిరోజులలో మరో ఇద్దరిని హైస్కూలుకు కేటాయిస్తామని ఎంఈవో తెలిపారు. డీఈవో ఇదే సమస్యపై కలవగా ఆయన స్పందించి ఉపాధ్యాయులను కేటాయించారు. సోమవారం నుంచి హైస్కూలులో ఇంగ్లీషు మీడియం బోధించటం జరుగుతుందని హెచ్‌ఎం బాలయ్య తెలిపారు.

వ్యవసాయ రుణాల మంజూరుకు అధిక ప్రాధాన్యత

అద్దంకిటౌన్: సిండికేట్ బ్యాంక్‌లో తక్కువ వడ్డీతో తక్కువ సమయంలో రుణాలు మంజూరు చేస్తున్నట్లు ఆ బ్యాంక్ మేనేజర్ ఆర్.సాంబశివరావు తెలిపారు. శనివారం అద్దంకి సిండికేట్ బ్యాంక్‌లో ఖాతాదారులు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో రిటైల్, యంఎస్‌యంఈతో పాటు వ్యవసాయ రుణాల మంజూరుకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. గృహ, వాహన, విద్యా రుణాలకు సంబంధించి తక్కువ వడ్డీతో ఎటువంటి ప్రాసెసింగ్, డాక్యుమెంటేషన్ చార్జీలు లేకుండా రుణాలు ఇస్తామని చెప్పారు. రైతులు వ్యవసాయ పంట, బంగారు రుణాలు రూ.3లక్షల వరకు 4 శాతం వడ్డీతో అందజేస్తున్నట్లు వివరించారు. అసిస్టెంట్ మేనేజర్ ఆదిలక్ష్మి, విజయలక్ష్మి, సాయితేజశ్రీ, బ్రహ్మం, శ్రావ్య, ఖాతాదారులు వెలనాటి శ్రీనివాసరావు, అడుసుమల్లి సాంబశివరావు, మధు, నార్నె కోటేశ్వరరావు, న్యాయవాది పీఎల్ఎన్.ప్రసాద్, కంభంపాటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బ్యాంక్ మేనేజర్ సాంబశివరావు

పారిశుధ్య నిర్వహణపై ఆర్డీవో సమీక్ష

అద్దంకి రూరల్: అద్దంకి ఎంపీడీవో కార్యాలయంలో నియోజకవర్గంలోని మండలస్థాయి అధికారులతో ఆర్డీవో శ్రీనివాసరావు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో పారిశుధ్య పనులు, మొక్కలు నాటే కార్యక్రమాలపై పలు సూచనలు చేశారు.

బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయురాలికి సత్కారం

అద్దంకిరూరల్: శింగరకొండపాలెం ఎస్టీ పాఠశాల నుంచి బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయురాలు కె.హెచ్.సబితకు సన్మాన కార్యక్రమం హెచ్‌ఎం పి.సమాధానకుమార్ అధ్యక్షన శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో నూనె విజయకుమార్ ముఖ్యఅతిథిగా హాజరై సబిత సేవలను కొనియాడారు. అనంతరం ఉపాధ్యాయురాలు సబితను శాలువలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం బొడ్డు పద్మ, ఉపాధ్యాయులు అల్లరి ప్రసన్నవాణి, కోటేశ్వరరావు, పి.ఆత్మలింగం, జాషువా తదితరులు పాల్గొన్నారు.


వరుణ జపాలు చేస్తున్న వేదపండితులు

వరుణ యాగం

● రెండో రోజు హోమం, విరాట పర్వ పారాయణాలు
● వరుణ జపం చేసిన వేద పండితులు

మార్కాపురం వన్‌టౌన్: మార్కాపురం పట్టణంలోని 12వ వార్డు చెన్నరాయునిపల్లి సమీపంలో చెరువులో వరుణ యాగం శనివారం రెండవ రోజు శాస్త్రోక్తంగా వేద మంత్రాల నడుమ జరిగాయి. మార్కాపురం ప్రాంతంలో నెలకొన్న తీవ్ర కరువు పరిస్థితుల నుంచి గట్టెక్కాలని, వర్షాలు కురవాలని సంకల్పంతో త్రయానిక దీక్షతో లోక కల్యాణార్థం మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఈ బృహత్తర కార్యక్రమానికి నడుం బాగించారు. మూడు రోజుల పాటు నిర్వహించే ఈ యాగంలో కంచి, శృంగేరి పీఠాలకు చెందిన మనోహర శర్మ ఆధ్వర్యంలో వేద పండితులు పలు కార్యక్రమాలు నిర్వహించారు. మంటప దేవతా పూజలు, మహామంత్ర అనుష్టానములు, వారుణ అనువాక పారాయణం, విరాట పర్వం పారాయణం, రుద్రాభిషేకం, మంగళహారతి, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వితరణ నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ వక్కలగడ్డ మల్లికార్జున్, చెన్నకేశవ స్వామి ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ యక్కలి కాశీవిశ్వనాథం, మార్కండేశ్వర స్వామి ఆలయ చైర్మన్ కాశం రాజు శ్యాం సుందర్, పలువురు ధర్మకర్తలు, పుర ప్రముఖులు, పురోహితులు, భక్తులు పాల్గొన్నారు.

చెరువులో చెన్నకేశవుని శిలావిగ్రహం

మార్కాపురం చెరువులో చెన్నకేశవుని శిలా విగ్రహం నిరాకారంగా, అనాధిగా పూజలు అందుకుంటుంది. శ్రీకృష్ణ దేవరాయల కాలంలో కరువు కాటకాలు సంభవించినప్పుడు మార్కాపురం చెరువులో వర్షాల కోసం పూజలు చేసి యాగాలు నిర్వహించే వారని, ఆ సమయంలో వర్షాలు కురిసేవని నానుడి. చెన్నకేశవ స్వామి ఆలయ అర్చకులు నంద్యాల తిరుమలాచార్యులు, శ్రీపతి అప్పనాచార్యులు మాట్లాడుతూ మారిక మారయ్యల కుమారుడు చెన్నకేశవ స్వామి అంశ అయిన చెన్నరాయుని పేరు మీదుగా చెన్నరాయునిపల్లి ఏర్పడిందని చెన్నకేశవుడు శిలా రూపంలో ప్రతిష్ఠితమయ్యాడని తెలిపారు.

నేడు వనభోజనాలు

మార్కాపురం చెరువులో రెండు రోజులుగా నిర్వహిస్తున్న వరుణయాగం ఆదివారం ముగియనుంది. ఈ సందర్భంగా సామూహిక వనభోజనాల కార్యక్రమం నిర్వహించనున్నారు. మహన్యాస పారాయణం, సహస్ర జల ఘటాభిషేకం, వరుణ మహా మంత్ర అనుష్టానాలు, వరుణహోమం, పూర్ణాహుతి నిర్వహించనున్నారు. అనంతరం సర్వమత ప్రార్థనలు వర్షాలు కురవాలని చేయనున్నారు.

స్వచ్ఛందంగా మద్యం, మాంసం దుకాణాల బంద్

వరుణ యాగం సందర్భంగా అత్యంత నియమ నిష్టలు పాటించాల్సి ఉన్నందున మార్కాపురం పట్టణంలో ఆదివారం మద్యం, మాంసం వ్యాపారులు దుకాణాలు మూసివేయాలన్నారు. మాంసాహారులు కూడా ఈ నిష్టను పాటించి వరుణ యాగంలోపాల్గొనాలని యాగ నిర్వాహకులు తెలిపారు.


కలశ పూజలు నిర్వహిస్తున్న వేద పండితులు


చెన్నరాయునికి పూజలు నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి


పంగులూరు పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న హైకోర్టు న్యాయమూర్తి ఎ. రామలింగేశ్వరరావు

బాధ్యతగా మొక్కల పెంపకం

- హైకోర్టు న్యాయమూర్తి రామలింగేశ్వరరావు సూచన
- పంగులూరు జడ్పీ పాఠశాలలో ఉపాధ్యాయులతో సమావేశం
- సమాజంలో విలువలు అంతరిస్తున్నాయని ఆవేదన
- భీమలింగేశ్వర ఆలయంలో పూజలు


మొక్క నాటుతున్న హైకోర్టు న్యాయమూర్తి రామలింగేశ్వరరావు

పంగులూరు: మొక్కలు పెంచడం సమాజంలోని ప్రతి వ్యక్తి తన గురుతర బాధ్యతగా భావించాలని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి ఎ. రామలింగేశ్వరరావు అన్నారు. మండలంలోని పంగులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో శనివారం చేపట్టిన మొక్కలు నాటే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సీనియర్ న్యాయవాది ఘంటా రామారావు అధ్యక్షతన పాఠశాలలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. నగర వాతావరణం కన్నా గ్రామీణ వాతావరణం ఎంతో ఆహ్లాదకరంగా ఉంటుందన్నారు. ప్రస్తుత సమాజంలో వ్యక్తులలో సామాజిక స్పృహ తగ్గి నేరపూరిత ప్రవృత్తి పెరిగే పరిస్థితులు ఏర్పడ్డాయని, ఇది ఎంతో బాధాకరమని అన్నారు. మానవ సంబంధాలు, ఆత్మీయ అనుబంధం, విలువలు అంతరిస్తున్న నేపథ్యాన్ని గుర్తు చేశారు. పట్టణ, నగర ప్రాంతాల్లో కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలల్లో చదివేవారికన్నా గ్రామీణ నేపథ్యం ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో చదివే బాల బాలికలలో తెలివి తేటలు అధికంగా ఉన్నాయన్నారు. కార్పొరేట్ విద్యతో సాఫ్ట్‌వేర్ ఉద్యోగాల వైపు అడుగులు వేస్తున్న యువతలో ప్రభుత్వ పాలనా వ్యవస్థ, సామాజిక స్థితి గతులు గురించి తెలియని పరిస్థితి నెలకొందన్నారు.

పాఠశాలలో నాటిన మొక్కే నామూడో కుమార్తె

శనివారం పంగులూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి మామిడి మొక్కను నాటారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులతో మమేకమై మాట్లాడుతూ నేను పాఠశాలలో నాటిన మామిడి మొక్కను నా మూడవ కుమార్తెగా భావిస్తున్నానన్నారు. నాటిన మామిడి మొక్క ఆలనా పాలనా పాఠశాల ఉపాధ్యాయులు బాధ్యతగా తీసుకోవాలన్నారు. వీటి పెంపకంపై నిరంతరం చర్చిస్తుంటానని ఉపాధ్యాయులతో అన్నారు.

భీమలింగేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

పంగులూరులో ఎంతో ప్రాచుర్యం పొందిన శ్రీ భీమలింగేశ్వర స్వామి ఆలయానికి చేరుకున్న న్యాయమూర్తి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ఈవో రజనీకుమారి, ట్రస్టు బోర్డు చైర్మన్ కుర్రా వెంకటరావు నేతృత్వంలో వేద పండితులు న్యాయమూర్తికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. శనివారం పంగులూరు చేరుకున్న హైకోర్టు న్యాయమూర్తి రామలింగేశ్వరరావుకు హైకోర్టు బార్ అసోసియేషన్ కార్యదర్శి బాచిన హనుమంతరావు నేతృత్వంలో ఎంపీడీవో ఎం. శ్యామ్ ప్రసాద్, మండల తహసీల్దార్ పి. పార్వతి, ఇంకొల్లు సీఐ ఎం. శ్రీనివాసరావు, డిప్యూటీ ఈవో సాల్మన్ రాజు, రోటరీ క్లబ్ ప్రతినిధులు, తదితరులు ఘన స్వాగతం పలికారు. పాఠశాల ఎన్‌సీసీ విద్యార్థులు శ్రీనివాసరావు నేతృత్వంలో కవాతు నిర్వహించి స్వాగతం పలికారు. వివిధ రంగాల్లో సేవలందించిన పలువురు వ్యక్తులను న్యాయమూర్తి రామలింగేశ్వరరావు సత్కరించి మెమోంటోలు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కర్రసాము, పర్యావరణం గురించి బాలికలు ప్రదర్శించిన నృత్య రూపకం అలరించాయి. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి ప్రియదర్శిని, హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ధనుంజయ్, ఆనందశేషు, కార్యదర్శి జ్యోతి ప్రసాద్, బి. హనుమంతరావు, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.


భీమలింగేశ్వరుడిని దర్శించుకుంటున్న హైకోర్టు న్యాయమూర్తి

జీవో నం.40ని రద్దు చేయాలి

- ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్
- రాళ్లపాడు ఆయకట్టు రైతుల రిలే దీక్షలకు పలువురి సంఘీభావం
- సమస్య పరిష్కారానికి ఆర్డీఓ హామీతో దీక్షల విరమణ


నిమ్మరసం ఇచ్చి దీక్షలు విరమింపజేస్తున్న ఆర్డీవో మల్లిఖార్జునరావు

కందుకూరు : నెల్లూరు జిల్లా చింతలదీవి వద్ద ఏర్పాటు చేస్తున్న కామధేను క్షేత్రానికి అవసరమైన నీటిని రాళ్లపాడు రిజర్వాయరు నుంచి తీసుకునేందుకు ఎత్తిపోతల పథకం ఏర్పాటుకు అనుమతిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం. 40ను తక్షణం రద్దు చేయాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాదు డిమాండ్ చేశారు. ఎత్తిపోతల ఏర్పాటైతే రాళ్లపాడు రిజర్వాయరు ఆధారంగా 50 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసి ఉన్న మంచినీటి పథకాలు నిరుపయోగంగా మారటంతో పాటు రాళ్లపాడు ఆయకట్టుకి తీరని నష్టం జరుగుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కామధేను క్షేత్రానికి నీటి అవసరాలకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లకు అవకాశం ఉన్నప్పటికీ ప్రభుత్వం ఎత్తిపోతల ఏర్పాటుకి అర్ధరహితంగా జీవో జారీ చేసిందని ఆయన విమర్శించారు. ఎత్తిపోతల ఏర్పాటు జీవో రద్దు చేయాలని, పథకం నిర్మాణ పనులను తక్షణం నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ రాళ్లపాడు ఆయకట్టు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో కందుకూరు ఆర్డీఓ కార్యాలయం వద్ద రైతులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలను రెండవరోజు శనివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం అనాలోచితంగా జారీ చేసిన జీవో తక్షణం రద్దు చేయటంతో పాటు రాళ్లపాడు రిజర్వాయరుకి సోమశిల జలాలు వచ్చే పనులు తక్షణం పూర్తి చేయించేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని డిమాండ్ చేశారు. జీఓ నెం. 40 రద్దయ్యేవరకు తాము కూడా ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

కందుకూరు మాజీఎమ్మెల్యే దివి శివరాం మాట్లాడుతూ ఇరిగేషన్ శాఖామంత్రికి అధికారులు సరైన సమాచారం ఇవ్వనందున జీవో నెం. 40 జారీ అయిందని, మంత్రి ఉమాని కలిసి ఎత్తిపోతల వల్ల తలెత్తే అనర్థాన్ని వివరించాక ఆయన అర్థం చేసుకున్నారని, ఎత్తిపోతల పథకం ఏర్పాటును నిలిపివేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. రెండవ రోజు దీక్షా శిబిరాన్ని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు, సీపీఎం సీనియర్ నాయకుడు ముప్పరాజు కోటయ్య, పెదపవని సర్పంచ్ నాయబ్ రసూల్, పట్టాభి తదితరులు సందర్శించి సంఘీభావం ప్రకటించారు. శనివారం సాయంత్రం కందుకూరు ఆర్డీఓ జి.మల్లిఖార్జునరావు సందర్శించి దీక్షలు చేస్తున్న రైతు సంఘం నాయకులకు నిమ్మరసం ఇచ్చి దీక్షలను విరమింపజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల ఆందోళనను జిల్లా కలెక్టరు ద్వారా ప్రభుత్వానికి నివేదించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ ఆందోళనలో కాకుమాని మాధవరావుతో పాటు రాళ్లపాడు ఆయకట్టు కమిటీ మాజీ అధ్యక్షుడు గనిపినేని నరసింహారావు, రైతు సంఘాల నాయకులు కుర్రా వీరారెడ్డి, దుగ్గినేని గోపినాథ్, రాళ్లపాడు ఆయకట్టు గ్రామాల రైతులు పాల్గొన్నారు.


రైతుల దీక్షల నుద్దేశించి మాట్లాడుతున్న కేవీవీ ప్రసాద్

అంగరంగ వైభవంగా నీలంకరేశ్వర స్వామి ధ్వజ ప్రతిష్ఠ

వల్లీ సమేత నాగేంద్రస్వామి విగ్రహ ప్రతిష్ఠ

తర్లుపాడు: తర్లుపాడులో వెలసి ఉన్న శ్రీ గంగా పార్వతి సమేత శ్రీ నీలకంఠేశ్వర స్వామి దేవాలయంలో నూతన ధ్వజ ప్రతిష్ఠ, వల్లీ దేవత నాగేంద్ర స్వామి విగ్రహ ప్రతిష్ఠ, మహాకుంభాభిషేకాలు శనివారం అత్యంత వైభవంగా జరిగాయి. వేద పండితులు బ్రహ్మశ్రీ ఓరుగంటి సీతారామ శర్మ ఆధ్వర్యంలో ప్రతిష్ఠా కార్యక్రమం జరిగింది. స్వామిని ప్రత్యేక అలంకరణలో అర్చకులు దేవులపల్లి పవన్ కుమార్ శర్మ సర్వాంగసుందరంగా తీర్చిదిద్దారు. శ్రావణ బహుళ త్రయోదశి ఉదయం 8 గంటలకు పునర్వసు నక్షత్ర యుక్త కన్యా లగ్న పుష్కరాంశమందు స్మార్త, వైదిక, శైవ, త్రయాహ్నిక దీక్షా పరస్పరంగా కార్యక్రమాలను శిష్య బృందంచే నిర్వహించారు. ఉదయం ప్రతిష్ఠ హోమాలు, శాంతి పౌష్టికాహోమాలు, గర్తపూజ, యంత్ర ప్రతిష్ఠ, విగ్రహ ప్రతిష్ఠ, ప్రాణ ప్రతిష్ఠ, గోపుర ,శిఖర, కలశ ప్రతిష్ఠ, మహాకుంభాభిషేకం, ధ్వజ ప్రతిష్ఠ, బింబ కళాన్యాసము, పూర్ణాహుతి కార్యక్రమాలలో ఆలయ కార్య నిర్వహణాధికారి ఈదుల చెన్నకేశవ రెడ్డి, ధర్మకర్త నేరెళ్ల శంకర్, ధ్వజ ఉభయదాత గాయం నారాయణరెడ్డిలచే సీతారామశర్మ శాస్త్రోక్తంగా నిర్వహించారు. ధ్వజ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని తిలకించేందుకు చుట్టు పక్కల గ్రామాల నుంచి వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. దీంతో ఆలయం శివ నామస్మరణలతో మారుమోగింది. ఈ సందర్భంగా భారీగా అన్నదానం నిర్వహించారు. మాజీ సర్పంచ్ సూరెడ్డి రామసుబ్బారెడ్డి, కాళంగి శ్రీనివాసులు, డిప్యూటీ తహసీల్దార్ అంజిరెడ్డి, ఎస్ఐ లక్ష్మారెడ్డి, భక్తులు పాల్గొన్నారు.




ప్రతిష్ఠించిన వల్లీ దేవసేన సమేత నాగేంద్రస్వామి విగ్రహాలు

ఉప్పు పంటకు విరామం


వర్షాలకు చినగంజాం ప్రాంతంలోని ఉప్పుమడుల్లో చేరిన నీరు

చినగంజాం : వరుసగా వర్షాలు కురుస్తుండటంతో ఉప్పు పంటకి విరామం కలిగింది. వర్షాలతో ఎండ తీవ్రత తగ్గితే మడులలో చల్లదనం వచ్చి ఉప్పు కల్లు ఏర్పడదు. చినగంజాం ప్రాంతంలో ఉన్న ఎక్కువ మంది ప్రజలు ఉప్పు కొఠారులపై ఆధారపడి జీవనం చేస్తున్నారు. ఉప్పు తీత, మోత, కట్టుబడి, లోడింగ్ తదితర పనులకు గాను కూలీలకు ఆదాయం చేకూరుతుంది. వరుసగా వర్షాలు కురుస్తుండటం వలన కొఠారు పనులకు ఆటంకం కలిగింది. ఈ ఏడాది ఉప్పు వచ్చే అవకాశం లేకపోవటంతో కొఠారులలో ఉన్న విద్యుత్ మోటారులను రైతులు తమ ఇళ్లకు తరలించారు. తిరిగి ఉప్పు కొఠారులకు వాతావరణం అనుకూలిస్తే డిసెంబర్ నెలలో ప్రారంభం కావచ్చు. అప్పటి వరకు కొఠారులపై జీవించే కూలీలకు ఆర్థికంగా ఇబ్బందులు ఎదురవుతాయి. వ్యవసాయానికి సరిపడేంత వర్షం పడకపోవటం వలన వ్యవసాయపనులు కూడా పూర్తిగా ప్రారంభం కాలేదు. ప్రస్తుతం ఉప్పు నిల్వలు తక్కువగానే ఉన్నాయి. ఎక్కువ మంది రైతులు నష్టాలు వచ్చినట్లు చెబుతున్నారు. ఉప్పు ధరలు పెరిగితే తప్ప వచ్చే ఏడాది ఉప్పు కొఠారుపనులు చేసేందుకు రైతులు ముందుకు వచ్చే పరిస్థితి లేదు. రైతులకు గత కొన్నేళ్లుగా ఉప్పు దిగుబడులు తగ్గటంతో పాటు గిట్టుబాటు ధరలు లేకపోవటంతో నష్టాలు చవిచూస్తున్నారు. కొఠారులలో వర్షం నీరు నిలిచి మడులు పాచిపట్టి ఉన్నాయి. అందువలన ఉప్పు కొఠారులకు ఈ ఏడాది విరామం ఇవ్వక తప్పదని రైతులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



వర్షాలే కారణం

నష్టాలలో రైతు

ఎ. శ్రీనివాసరావు

ఉప్పు కొఠారులలో దిగుబడి తగ్గటంతో పాటు, ధరలు తక్కువగా ఉండటంతో రైతులు నష్టాలలో ఉన్నారు. రెండు నెలలుగా చిరుజల్లులు పడటంతో ఉప్పు పంటకు ఆటంకం కలిగింది. దీని వలన కూడా రైతులు నష్ట పోతున్నారు.


ఆదివారం కలర్ ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్



పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

- మేనేజర్



కనపర్తి భూముల అక్రమాలపై
ఆర్డీవో విచారణ



విచారణకు హాజరైన సర్పంచ్, రైతులు

నాగులుప్పలపాడు: కనపర్తి రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబరు 1565 నుంచి 1576 వరకు ఉన్న 70 ఎకరాల ప్రభుత్వ భూములను గత తహసీల్దార్ రమణారావు, సర్పంచ్ చాట్ల నారాయణ రేపల్లెకు చెందిన సింగమనేని గోపినాథ్‌కు అమ్మిన ఫిర్యాదుపై శనివారం సాయంత్రం ఒంగోలులో ఆర్డీవో కె.శ్రీనివాసరావు ఎదుట విచారణకు హాజరయ్యారు. తాను ప్రభుత్వ భూములు ఆమ్మజూపాననే ఆరోపణలు అవాస్తవమని, ఫిర్యాదుదారులు పేర్కొన్న సదరు సర్వే నెంబర్లు వివాదాస్పదంగా ఉన్నాయని గుర్తించి ఆన్‌లైన్‌లో మార్కు చేశామని తహసీల్దార్ రమణారావు పేర్కొన్నారు. లాండ్ రెవెన్యూ డిప్యూటీ తహసీల్దారు వెంకటేశ్వరరావుకు తన వాంగ్మూలాన్ని లిఖిత పూర్వకంగా తెలియజేశారు. రాజకీయకారణాలతో ఉద్దేశపూర్వకంగా నాపై ఓ సంఘానికి చెందిన కొందరు ఆరోపణలు చేశారని సర్పంచ్ నారాయణ పేర్కొన్నారు. ఆ భూముల అమ్మకాలలో తన ప్రమేయం లేదని తెలిపారు. ప్రభుత్వ భూములు కొన్నారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న సింగమనేని గోపినాథ్ విచారణకు గైర్హాజరయ్యారు.

కాగా, ఈ సర్వే నెంబర్లలోని భూములను తమకు తెలియకుండా ఆమ్మేరని రాజనీడి రాములు మరికొందరు ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. తమ భూములు ఇప్పించాలని వారు కోరారు. ఆదేసమయలో మరికొందరు ఆ సంఘానికి చెందిన వారు ఈ భూములపై ఫిర్యాదు చేసిన వారికి హక్కులు లేవని పేర్కొన్నారు. రాజకీయంగా ఇటువంటి ఆరోపణలు చేస్తున్నారని ఆర్డీవోకు తమ వాదనలు వినిపించారు. ఇదేసమంలో దళిత సర్పంచ్‌నైన తనపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని నారాయణ ఆవేదన వ్యక్తం చేశారు.

అనైతిక కార్యకలాపాలతోనే హత్య

కందుకూరు: కందుకూరు పట్టణంలోని ఏకలవ్య నగర్ కాలనీ సమీపంలో ఈనెల 11న రాత్రి హత్యకు గురైన ఇత్తడి మరియమ్మ అనైతిక కార్యకలాపాలే ఆమె హత్యకు దారితీశాయని కందుకూరు పోలీసులు వెల్లడించారు. ఆమెను హత్య చేసిన కుందుర్తి లక్ష్మణను పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా హత్యకు దారితీసిన పరిస్థితులను డీఎస్పీ కె.ప్రకాశరావు, సీఐ కె.నరసింగరావు వివరించారు.

హత్యకు గురైన మరియమ్మను పదకొండేళ్ల క్రితం జరుగుమల్లి మండలం నందనవనంకు చెందిన ఇత్తడి రవికిచ్చి వివాహం చేయగా మూడేళ్లు కాపురం చేశాక ఇరువురు విడిపోయారు. వారికి జన్మించిన కార్తీక్ అనే బాబుని మృతురాలి తల్లి పోషిస్తుండగా మరియమ్మ కందుకూరులో కాపురం పెట్టి ఒంటరిగా జీవిస్తోంది. కేసరిగుంట కాలనీలో ఉంటూ కొన్నేళ్లపాటు ఊళ్లపాలెంకు చెందిన కోటేశ్వరరావుతో సహజీవనం చేసిన ఆమె పలువురితో సంబంధాలు కలిగి ఉండేదని వారు వెల్లడించారు. నెలరోజుల క్రితం కేసరిగుంట కాలనీ నుండి జనార్ధన కాలనీకి మకాం మార్చిన మరియమ్మకు అక్కడ బండిపై దుస్తులు ఇస్త్రీ చేసుకుని జీవించే ముద్దాయి లక్ష్మణ్ ఈనెల 11న రూ.2వేలు ఇచ్చాడు.

ఆరోజు ఏకలవ్యనగర్ కాలనీ సమీపంలోని గులక రోడ్డులోకి ఇద్దరూ వెళ్లి అక్కడ మద్యం సేవించారు. ఈ సందర్భంలో ఇద్దరూ గొడవ పడగా మద్యం మత్తులో లక్ష్మణ్ ఆమె తలను నేలకేసి బాదటంతో మృతిచెందిందని తెలిపారు. అనంతరం ఆమె సెల్‌ఫోన్‌ని కూడా తీసుకుని లక్ష్మణ్ పరారయ్యాడని తెలిపారు. విచారణలో లక్ష్మణ్‌పై అనుమానం రాగా శనివారం చెర్లోపాలెం బస్టాండ్ సమీపంలో అతనిని అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని అంగీకరించాడని తెలిపారు.







దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 1, 8

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): చిన్నారులు, ప్రియతముల వైఖరి ఆవేదన కలిగిస్తుంది. షాపింగ్‌కు అనుకూలం. వేడుకల్లో పాల్గొంటారు. ఖర్చులు అంచనాలు మించుతాయి. పొదుపు పథకాల్లో ఆచితూచి వ్యవహరించాలి.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): బదిలీలు, మార్పులు అసౌకర్యం కలిగిస్తాయి. తల్లి, మాతృవర్గీయులకు సంబంధించిన వ్యవహారాలు ఆవేదన కలిగిస్తాయి. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారు ఆచితూచి వ్యవహరించాలి.

మిథునరాశి: (మే21-జూన్21): చర్చలు, ప్రయాణాల్లో నిదానం అవసరం. సోదరీసోదరుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. సన్నిహితుల నుంచి ముఖ్యమైన మెయిల్స్, ఫోన్ సందేశాలు అందుకుంటారు. ఇంటర్వ్యూలలో నిరాశ తప్పకపోవచ్చు.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): పెట్టుబడుల్లో ఆచితూచి వ్యవహరించాలి. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. షాపింగ్‌లో ఖర్చులు అధికం. విలువైన వస్తువుల కొనుగోలు విషయంలో నాణ్యత గమనించాలి.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): కొత్త పనుల ప్రారంభానికి అనుకూల సమయం కాదు. వ్యక్తిగత వ్యవహారాలకు సంబంధించిన ఆలోచనలు కొలిక్కి వస్తాయి. సంకల్ప సాధనకు అధికంగా శ్రమించాల్సి ఉంటుంది.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): వినోదం, ఫొటోగ్రఫీ, రచనా రంగాల వారికి అనుకూలం. సినీ, రాజకీయ, న్యాయ, బోధన రంగాల వారు లక్ష్య సాధనకు అధికంగా శ్రమించాలి. ఒక సమాచారం కలవరం కలిగిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): సహకార సంఘాలు, యూనియన్ కార్యకలాపాలకు అనుకూలం. బృందకార్యక్రమాల్లో అసౌకర్యం కలిగే అవకాశం వుంది. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): పెద్దల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. వృత్తి వ్యాపారాల్లో లక్ష్య సాధనకు అధికంగా శ్రమించాలి. పెద్దలు, ప్రముఖులను కలుసుకుంటారు. గౌరవ, మన్ననలు అందుకుంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): న్యాయ, బోధన, రక్షణ, రవాణా రంగాల వారు ఆచితూచి వ్యవహరించాలి. భవిష్యత్ ప్రణాళికలు రూపొందించుకుంటారు. డ్రైవింగ్, చర్చల్లో నిదానం పాటించండి. చిన్నారులు, ప్రియతముల ఆరోగ్యం మెరుగుపడుతుంది.

మకరరాశి:(డిసెంబర్22-జనవరి21): ఆర్థిక విషయాల్లో కొంత నిరుత్సాహకరంగా ఉంటుంది. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. సంస్మరణల్లో పాల్గొంటారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు. వాయిదా పద్ధతులపై వస్తువులు కొనుగోలు చేస్తారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పందాలు, పోటీల్లో నిదానం పాటించండి. శ్రీవారు, శ్రీమతి వ్యవహారాలు మనస్తాపం కలిగిస్తాయి. వేడుకల్లో పాల్గొంటారు. బృందకార్యక్రమాల్లో కీలకపాత్ర పోషిస్తారు. జనసంబంధాలు విస్తరిస్తాయి.

మీనరాశి:(ఫిబ్రవరి19-మార్చి20): ఆస్పత్రులు, హోటల్, క్యాటరింగ్ రంగాల వారికి కొంత నిరుత్సాహకరంగా వుంటుంది. విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి. సహోద్యోగుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

పీడీసీసీ బ్యాంకుపై
కొనసాగుతున్న వేధింపులు

- ఐసీడీపీలో అవినీతి జరిగిందంటూ ఫిర్యాదులు
- ఆగమేఘాలమీద విచారణకు ఆదేశం
- హైదరాబాద్ నుంచి విచారణాధికారి రాక
- అన్నిశాఖలకు ఫిర్యాదు కాపీలు



అధికారులతో మాట్లాడుతున్న విచారణాధికారి తేజోవతి

ఒంగోలు విద్య: పీడీసీసీ బ్యాంకుపై వేధింపుల పర్వం కొనసాగుతోంది. తాజాగా ఐసీడీపీలో అవినీతి జరిగిందంటూ వివిధ శాఖలకు ఫిర్యాదులు వెళ్ళాయి. బ్యాంకు ఉద్యోగుల పేర్లు మార్చి వారే ఫిర్యాదు చేసినట్లుగా ఫిర్యాదు కాపీలు సహకార శాఖలోని ఉన్నతాధికారులందరికి వెళ్ళాయి. ఈ ఫిర్యాదులపై స్పందించిన సహకార శాఖ ఉన్నతాధికారులు ఆగమేఘాల మీద విచారణకు ఆదేశించారు. ఎన్‌సీడీసీ అదనపు రిజిస్ట్రార్ తేజోవతిని విచారణాధికారిగా నియమించారు. శుక్రవారం ఆమె జిల్లాకు వచ్చి ఇంకొల్లు, పర్చూరు ప్రాంతాలలోని సొసైటీలను ప్రత్యక్షంగా పరిశీలించారు. శనివారం స్థానిక జిల్లా సహకారాధికారి కార్యాలయంలో పీడీసీసీ బ్యాంకు నుంచి ఐసీడీపీకి సంబంధించిన రికార్డులను తెప్పించుకొని పరిశీలించారు. సంబంధిత అధికారులను విచారించి వారి నుంచి వ్రాతపూర్వకంగా వివరణ తీసుకున్నారు.

మళ్లీ విచారణ

పీడీసీసీ బ్యాంకుపై మళ్ళీ విచారణ పర్వం ప్రారంభమైంది. బ్యాంకు చైర్మన్ పాలకవర్గంపై ఆర్‌సీఎస్ మురళి ఆగ్రహంతో ఉన్నారు. బ్యాంకులో గతంలో ఓఎస్‌డీగా పనిచేసిన సీతారామయ్యను, వీరభద్రాపురం సొసైటీ అధ్యక్షుడిని పీడీసీసీ బ్యాంకులో జరుగుతున్న అవినీతి, చైర్మన్ వ్యవహారశైలిపై పిటీషన్లు పెట్టమని ప్రోత్సహించారని బ్యాంకు చైర్మన్ ఈదర మోహన్‌బాబు ఇప్పటికే ఆరోపించి ఉన్నారు. ఈ నేపథ్యంలో బ్యాంకు ఐసీడీపీలో అవినీతిపై వివిధ ప్రభుత్వ శాఖల అధికారులకు, ఆర్‌బీఐకి ఫిర్యాదులు వెళ్ళాయి. ఆర్‌సీఎస్ ప్రోత్సాహంతోనే ఈ ఫిర్యాదులు వెళ్ళాయన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

విచారణ ఇలా..

సమగ్ర సహకార అభివృద్ధి పథకం(ఐసీడీపీ) నిధుల దుర్వినియోగంపై వచ్చిన ఫిర్యాదుపై విచారణాధికారి తేజోవతి జిల్లా సహకారాధికారి శ్రీకాంత్ సహకారంతో క్షేత్ర స్థాయి సొసైటీల్లో ఐసీడీపీ నిధుల వినియోగాన్ని పరిశీలించారు. మంజూరైన నిధులు సక్రమంగా వినియోగించారో లేదా అన్న విషయాన్ని కూడా క్షుణ్ణంగా పరిశీలించారు. సొసైటీ రికార్డులు పరిశీలించిన ఆమె నిధులు వినియోగంపై సంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఆ సొసైటీ గోడౌన్‌ను కూడా విచారణాధికారి పరిశీలించారు. అదే ప్రాంతంలోని సొసైటీల రికార్డులు తెప్పించుకొని పరిశీలించారు. శనివారం స్థానిక డీసీవో కార్యాలయంలో బ్యాంకు నుంచి ఐసీడీపీ నిధుల మంజూరు, విడుదల, వినియోగానికి సంబంధించిన రికార్డులను పరిశీలించారు. నెలవారీ వడ్డీలు ఎంత వస్తున్నాయో కూడా రికార్డులు పరిశీలించి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా బ్యాంకు పరిపాలనాధికారి ఎన్.ఇందిరాదేవి, ఐసీడీపీ మేనేజర్ శ్రీనివాస్, ఇతర అధికారుల నుంచి వ్రాతపూర్వకంగా వివరణ తీసుకున్నారు. రికార్డులను పరిశీలించిన విచారణాధికారి నిధుల వినియోగంపై సంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిసింది. విచారణ అనంతరం ఆమె జిల్లా కలెక్టర్‌ను కూడా కలిసినట్లు తెలిసింది.

ఫిర్యాదులోని అంశాలు..

పీడీసీసీ బ్యాంకు అధ్వర్యంలో అమలు జరిగిన ఐసీడీపీలో భారీగా అవినీతి జరిగిందని సహకార శాఖలోని ఉన్నతాధికారులకు పంపిన ఫిర్యాదులో పేర్కొన్నారు. కోట్లది రూపాయలు దుర్వినియోగం అయ్యాయని ఆరోపించారు. నకిలీ డాక్యుమెంట్లతో రూ.25 కోట్ల రుణాలు మంజూరుచేసి చైర్మన్ దోచుకున్నారని ఆరోపించారు. నకిలీ బంగారు ఆభరణాల రుణాల విషయంలో జరిగిన విచారణలో కూడా చైర్మన్ అవినీతి పాల్పడ్డారని పేర్కొన్నారు. ఐసీడీపీ నిధులు కూడా చైర్మన్ దోచుకున్నారని ఆ ఫిర్యాదులోని సారంశం. బ్యాంకు ఉద్యోగుల పేర్లతో ఇంగ్లీషులో రాసిన ఈ ఫిర్యాదు కాపీలను రాష్ట్ర సహకార సంఘాల రిజిస్ట్రార్ (ఆర్‌సీఎస్), హైదరాబాదు, ముంబైలోని నాబార్డు అధికారులకు, ఆప్కాబ్‌కు, రిజర్వుబ్యాంక్‌ఆఫ్ ఇండియాకు, రాష్ట్ర ముఖ్యమంత్రికి , సహకారశాఖ ముఖ్య కార్యదర్శికి , ఎన్‌సీడీసీ అధికారులకు పంపించారు. ఈ ఫిర్యాదులపై స్పందించిన అధికారులు విచారణకు ఆదేశించారు. విచారణాధికారిగా ఎన్‌సీడీఎస్ అడిషనల్ రిజిస్ట్రార్ తేజోవతిని నియమించారు. ఆమె వెంటనే రంగంలోకి దిగి విచారణ ప్రారంభించారు.



లండన్ వైద్యుడు ఫిలిప్‌ను సన్మానించిన సంఘమిత్ర ఎండీ తిరుమలరెడ్డి , తదితరులు

అంతర్జాతీయ ప్రమాణాలతో సౌకర్యాలు

సంఘమిత్ర ఎండీని అభినందించిన లండన్ వైద్యుడు ఫిలిప్

ఒంగోలు కలెక్టరేట్: ఒంగోలులోని సంఘమిత్ర హాస్పటల్‌లో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన సౌకర్యాలు ఉన్నాయని లండన్ నుంచి వచ్చిన కీళ్ళమార్పిడి శస్త్ర చికిత్స వైద్యులు డాక్టర్ ఫిలిప్ హిరెస్ట్ కొనియాడారు. శనివారం ఆయన సంఘమిత్ర వైద్యశాలను సందర్శించారు. వైద్యశాలలో కీళ్ళమార్పిడి శస్త్ర చికిత్స విభాగాన్ని పరిశీలించిన ఆయన ఆ వైద్యశాల ఎండీ డాక్టర్ దుంపా తిరుమల రెడ్డిని అభినందించారు.

ఈ సందర్భంగా డాక్టర్ ఫిలిప్ మాట్లాడుతూ సంఘమిత్ర వైద్యశాలలో ఇటువంటి సౌకర్యాలు ఉంటాయని తాను ఊహించలేదన్నారు. ఇటువంటి సౌకర్యాలు ఉన్న ఆస్పత్రులు జిల్లా స్థాయిలో అరుదుగా ఉంటాయని తెలిపారు. సంఘమిత్రవైద్యశాలలో సౌకర్యాలు కల్పించిన హాస్పటల్ ఎండీ తిరుమలరెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. సంఘమిత్ర హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ డి. తిరుమలరెడ్డి మాట్లాడుతూ లండన్ వైద్యుడు ఫిలిప్ తమ హాస్పటల్‌ను సందర్శించడం అభినందనీయమన్నారు. డాక్టర్ ఫిలిప్ ఇచ్చిన సూచనలు, సలహాలను తమ వైద్యశాల తప్పనిసరిగా పాటిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ ఆర్.అమర్‌నాద్ రెడ్డి, డాక్టర్ ఐ.వెంకటేశ్వర్‌రెడ్డిలు పాల్గొన్నారు. అనంతరం లండన్ వైద్యులు ఫిలిప్‌ను సంఘమిత్ర ఎండీ తిరుమలరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.

మెదడువాపు వ్యాధితో బాలుడి మృతి

పడమరవీరాయపాలెం(కురిచేడు): స్థానిక గుంజా జ్యోతిరావు కుమారుడు మహేష్(4) మెదడు వాపు వ్యాధితో శనివారం గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాలలో మృతి చెందాడు. పడమర వీరాయపాలెం గ్రామానికి చెందిన జ్యోతి రావు కుటుంబం పనుల కోసం గుంటూరుకు వలస వెళ్ళారు. ఈనెల 12న జ్యోతిరావు కుటుంబం పెళ్లిలో పాల్గొనేందుకు పడమర వీరాయపాలెం వచ్చారు. అదేరోజు బాలుడు మహేష్‌కు జ్వరం వచ్చింది. ఇక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం బాలుడిని గుంటూరు ప్రభుత్వ వైద్యశాలలో చేర్పించారు. వైద్యులు మెదడువాపు వ్యాధి నిర్ధారించి చికిత్స చేశారు. అయినా బాలుడు కోలుకోలేక శనివారం వైద్యశాలలోనే మృతి చెందాడు. బాలుడు మృతితో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

బాలుడు మహేష్ మెదడువాపు వ్యాధితో మృతి చెందిన విషయమై కురిచేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ప్రవీణ్ కుమార్‌ను వివరణ కోరగా.. బాలుడు ఎక్కువ రోజులు కురిచేడు మండలం పడమర వీరాయపాలెం గ్రామంలో ఉండలేదన్నారు. గుంటూరులోనే వ్యాధికారక క్రిములు బాలుడు శరీరంలోకి చేరి ఉండవచ్చునని అనుమానం వ్యక్తం చేశారు. ఇక్కడ వ్యాధి బారిన పడితే గ్రామంలో ఇంకా ఎవరికైనా ఆ లక్షణాలు ఉన్నాయేమోనని పరిశీలన చేయిస్తామన్నారు. పడమర వీరాయపాలెం గ్రామంలో పారిశుధ్యం బాగాలేక దోమలు ఎక్కువగా ఉండి ఇలా జరుగుతున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

సింగరాయకొండ: జాతీయ రహదారిపై కనుమళ్ళ చెక్‌పోస్టుకు వంద మీటర్ల దూరంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒకరు దుర్మరణం చెందాడు. గుర్తు తెలియన వ్యక్తి రోడ్డు దాటుతుండగా ఈ ప్రమాదం జరిగిందని ఎస్ఐ హజరత్తయ్య తెలిపారు. శవపరీక్ష నిమిత్తం మృతదేహన్ని కందుకూరు ఏరియా వైద్యశాలకు తరలించి కేసు నమోదు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

మంటలు అంటుకొని మహిళ మృతి

లింగసముద్రం: ప్రమాదవశాత్తు గ్యాస్ స్టౌ మంటలు అంటుకొని ఓ మహిళ మృతి చెందిన సంఘటన లింగసముద్రం పంచాయతీలోని జంగంరెడ్డిపాలెం గ్రామంలో శనివారం ఉదయం జరిగింది. గ్రామానికి చెందిన అచ్చయాయల లక్ష్మీదేవి(33) ఉదయం 5 గంటల సమయంలో టీ పెట్టేందుకు గ్యాస్‌స్టౌ వెలిగించింది. మంటలు పెద్దగా వ్యాపించి లక్ష్మీదేవి చీరకు అంటుకొన్నాయి. దీంతో మంటలు పెద్దవై లక్ష్మీదేవి ఈ సంఘటనలో చనిపోయినట్లు ఇన్‌చార్జ్ ఎస్‌హెచ్‌ఓ కేవీ.మోహన్‌రావు తెలిపారు.

ఈ మేరకు లక్ష్మీదేవి సోదరుడు కె.వెంకటనరసయ్య లింగసముద్రం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. లక్ష్మీదేవి మృతదేహానికి పంచనామా నిర్వహించిన అనంతరం పోస్టుమార్టం కోసం కందుకూరులోని ఏరియా ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. చనిపోయిన లక్ష్మీదేవికి ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. మూడు సంవత్సరాల క్రితం భర్త శ్రీను చనిపోయాడు.

డబ్ల్యూహెచ్ఓ రాయబారి మిల్కాసింగ్

కరెంట్ అఫైర్స్



రామచంద్రారెడ్డి ఉప్పుల

అంతర్జాతీయం

పోలియో రహిత దేశంగా సోమాలియా

ప్రపంచ ఆరోగ్య సంస్థ సోమాలియాను పోలియో రహిత దేశంగా ఆగస్టు 13న ప్రకటించింది. మూడేళ్లగా సోమాలియాలో ఒక్క పోలియో కేసు కూడా నమోదు కాలేదు. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఆఫ్ఘనిస్థాన్, నైజీరియా, పాకిస్థాన్‌లలో మాత్రమే పోలియో కేసులు నమోదవుతున్నాయి. సోమాలియాలో చివరిగా 2014లో పోలియో కేసు నమోదైంది. సోమాలియాను పోలియో రహిత దేశంగా ప్రకటించినా వ్యాధికి గురయ్యే అవకాశాలు ఉన్నందువల్ల టీకాలను నిరంతరం అందించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించింది.

బార్సిలోనాలో ఉగ్రదాడి



స్పెయిన్‌లోని బార్సిలోనాలో ఆగస్టు 17న ఉగ్రవాదులు జరిపిన దాడిలో 13 మంది మరణించారు. బార్సిలోనాలోని లస్ రంబ్లస్ రహదారిలో ఉగ్రవాదులు వ్యానుతో పాదచారుల పైకి దూసుకెళ్లడంతో పలువురు గాయపడ్డారు. దాడి తమ పనేనని ఐసిస్ ఉగ్రవాద సంస్థ ప్రకటించింది. పోలీసులు ఐదుగురు ఉగ్రవాదులను కాల్చి చంపారు. పర్యాటకులు, జనసంచారంతో ఉండే ఈ దారిని దాడికి ఉగ్రవాదులు ఎన్నుకొన్నారు. 2004లో స్పెయిన్‌లోని మాడ్రిడ్‌లో అల్‌ఖైదా ప్రేరేపిత ఉగ్రవాదులు రైళ్లలో పేలుళ్లకు పాల్పడటంతో 191 మంది మరణించారు.

అమెరికా ఉగ్ర జాబితాలో 'హిజ్బుల్ ముజాహిదీన్'

కశ్మీర్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న హిజ్బుల్ ముజాహిదీన్‌ను విదేశీ ఉగ్రవాద సంస్థగా అమెరికా ప్రకటించింది. హిజ్బుల్ అధిపతి సయ్యద్ సలావుద్దీన్‌ను రెండు నెలల క్రితం అంతర్జాతీయ ఉగ్రవాదిగా అమెరికా ప్రకటించింది. 1989లో ఏర్పాటైన హిజ్బుల్ కశ్మీర్‌లో పెద్ద ఉగ్రవాద సంస్థల్లో ఒకటి. తాజా ప్రకటనతో ఆ సంస్థకు నిధుల సమీకరణ కష్టతరం కానుంది. ఆంక్షల కారణంగా హిజ్బుల్‌పై చట్టపరమైన సంస్థలు చర్యలు చేపట్టడానికి వీలుంటుంది.

జాతీయం

రికార్డు స్థాయిలో ఆహార ధాన్యాల దిగుబడి

దేశంలో ఆహార ధాన్యాల దిగుబడి 2016-17 సంవత్సరంలో రికార్డు స్థాయిలో నమోదైంది. 2016-17 మొత్తం 27.56 కోట్ల టన్నుల ఆహార ధాన్యాలు ఉత్పత్తి అయినట్లు కేంద్రం ఆగస్టు 16న ప్రకటించింది. 2015-16లో 25.17 కోట్ల టన్నుల ఆహార ధాన్యాల దిగుబడి వచ్చింది. వరి దిగుబడి 10.41 కోట్ల టన్నుల నుంచి 11.01 కోట్ల టన్నులకు పెరిగింది. గోధుమలు 9.29 కోట్ల టన్నుల నుంచి 9.83 కోట్ల టన్నులకు, పప్పు ధాన్యాలు 1.63 కోట్ల టన్నుల నుంచి 2.29 కోట్ల టన్నులకు పెరిగింది. చెరకు ఉత్పత్తి 11.98 శాతం మేర పడిపోయింది. పత్తి ఉత్పత్తి 3.01 కోట్ల బేళ్ల నుంచి 3.30 కోట్ల బేళ్లకు పెరిగింది.

ఇన్ఫోసిస్ సీఈవో విశాల్ సిక్కా రాజీనామా



ఇన్ఫోసిస్ సీఈవో విశాల్ సిక్కా తన పదవికి ఆగస్టు 18న రాజీనామా చేశారు. సీఈవోగా తప్పుకొన్న సిక్కాను కంపెనీ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్‌గా నియమించారు. తాత్కాలిక సీఈవో & ఎండీగా యూబీ ప్రవీణ్ రావును నియమించారు. 2014 జూన్ 12న సిక్కా ఇన్ఫోసిస్ సీఈవో & ఎండీగా బాధ్యతలు చేపట్టారు. 1986లో ఇన్ఫోసిస్‌లో చేరిన ఆయన ప్రస్తుతం చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. సీఐఐ నేషనల్ కౌన్సిల్, నాస్కామ్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లో ప్రవీణ్ సభ్యుడిగా ఉన్నారు. ఇన్ఫోసిస్ బీపీవోకు కూడా ప్రవీణ్ చైర్మన్.

డబ్ల్యూహెచ్ఓ రాయబారి మిల్కాసింగ్

పరుగుల వీరుడు మిల్కాసింగ్ ప్రపంచ ఆరోగ్య సంస్థ సౌహార్ద రాయబారిగా నియమితులయ్యారు. దక్షిణాసియా ప్రాంతంలో శారీరక శ్రమ పెంపుదల ఆవశ్యకతపై ప్రచారం చేయడానికి మిల్కాను ప్రపంచ ఆరోగ్య సంస్థ ఎంపిక చేసింది. ఈ ప్రాంతంలో 2025 నాటికి శారీరక శ్రమ 90 శాతం ఉండేలా, అంటువ్యాధులు కాని రోగాల విస్తృతిని 25 శాతానికి పరిమితం చేసేలా డబ్ల్యూహెచ్ఓ కార్యాచరణ రూపొందించింది. దీనికి ప్రచారకర్తగా మిల్కాను నియమించింది.

పురస్కారం

శంకర్‌రావుకు రాష్ట్రపతి పోలీస్ శౌర్య పతకం

ఛత్తీస్‌గఢ్ పోలీస్ జవానుకు ఈ ఏడాది అత్యున్నత పోలీస్ పురస్కారం లభించింది. కమాండర్ శంకర్‌రావుకు మరణానంతరం 'రాష్ట్రపతి పోలీస్ శౌర్య' పతకాన్ని ప్రకటించారు. 2015లో నక్సల్స్‌తో జరిగిన పోరులో ఛత్తీస్‌గఢ్ పోలీస్ ప్లటూన్ కమాండర్ శంకర్‌రావు ప్రాణాలు కోల్పోయారు. పోలీస్ విభాగంలో అత్యున్నత పురస్కారంగా భావించే రాష్ట్రపతి పోలీస్ శౌర్య పతకాన్ని పొందారు.

ఐదుగురికి 'కీర్తిచక్ర'

శాంతి సమయంలో సైనికులకు ఇచ్చే రెండో అత్యున్నత పురస్కారం 'కీర్తిచక్ర'కి ఈ సారి ఐదుగురిని ఎంపిక చేశారు. వీరిలో ముగ్గురికి మరణానంతరం ప్రకటించారు. వారిలో గూర్ఖా రైఫిల్స్‌కి చెందిన హవాల్దార్ గిరిస్ గురుంగ్, నాగా రెజిమెంట్‌కు చెందిన మేజర్ డేవిడ్ మన్లుం, సీఆర్పీఎఫ్ 49వ బెటాలియన్ కమాండెంట్ ప్రమోద్ కుమార్ ఉన్నారు. గార్వారా రైఫిల్స్‌కు చెందిన మేజర్ ప్రీతం సింగ్, సీఆర్పీఎఫ్ సీనియర్ అధికారి చేతన్‌కుమార్ చీతా కీర్తిచక్ర పొందిన మిగిలిన ఇద్దరు.

క్రీడలు

బల్గేరియా ఓపెన్ విజేత లక్ష్యసేన్



బల్గేరియా ఓపెన్ బ్యాడ్మింటన్ పురుషుల సింగిల్స్ టైటిల్ విజేతగా భారత యువ క్రీడాకారుడు లక్ష్యసేన్ నిలిచాడు. బల్గేరియా రాజధాని సోఫియాలో జరిగిన టోర్నీ పురుషుల సింగిల్స్ ఫైనల్లో లక్ష్యసేన్ 18-21, 21-12, 21-17తో క్రోయేషియాకు చెందిన రెండో సీడ్ డురకిన్ జాక్‌పై గెలిచి టైటిల్ సొంతం చేసుకొన్నాడు. లక్ష్యకు ఇది రెండో అంతర్జాతీయ టైటిల్. గతేడాది ఇండియా ఇంటర్నేషనల్ సిరీస్ టైటిల్‌ను గెలుచుకొన్నాడు. ప్రస్తుతం జూనియర్ ప్రపంచ నెంబర్ వన్‌గా ఉన్న లక్ష్యసేన్‌కు సీనియర్ విభాగంలో ఇది రెండో అంతర్జాతీయ టైటిల్.

శ్రీలంకతో టెస్ట్ సిరీస్ క్లీన్‌స్వీప్



శ్రీలంకతో జరిగిన మూడు టెస్టుల సిరీస్‌ను భారత్ 3-0తో క్లీన్‌స్వీప్ చేసింది. విదేశీ గడ్డపై మూడు టెస్టుల సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసిన తొలి భారత జట్టుగా కోహ్లీ సేన ఘనత సాధించింది. 'మ్యాన్ ఆఫ్ ద సిరీస్' శిఖర్ ధావన్‌కు, 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు హర్దిక్ పాండ్యకు లభించింది. చివరి టెస్టులో భారత ఇన్నింగ్స్ 171 పరుగులతో విజయం సాధించింది. తాజా విజయంతో టెస్టు ర్యాంకింగ్‌లో భారత్ 125 పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతోంది.

రోజర్స్ కప్ విజేత అలెగ్జాండర్

వింబుల్డన్ గెలిచి మంచి ఫామ్‌లో ఉన్న రోజర్ ఫెదరర్‌ను రోజర్స్ కప్ ఫైనల్లో జర్మనీ యువ ఆటగాడు అలెగ్జాండర్ జ్వెరెవ్ ఓడించాడు. మాంట్రియాల్‌లో జరిగిన ఫైనల్లో జ్వెరెన్ 6-3, 6-4 తేడాతో ఫెదరర్‌ను ఓడించి కప్ గెలుచుకొన్నాడు. ఈ విజయంతో అలెగ్జాండర్ ప్రపంచ టెన్నిస్ ర్యాంకింగ్స్‌లో ఏడో స్థానానికి చేరుకొన్నాడు.

స్వయం ఉపాధి



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

కారప్పూస, బూందీ, మురుకులు, మిక్చర్ వంటి సంప్రదాయ చిరు ఆహార పదార్థాలు; ఆలు చిప్స్, ఫ్రెంచి ఫ్రైస్, కుర్‌కురే, ఫ్రెయూమ్స్ వంటి ఆధునిక టైంపాస్ స్నాక్స్ గురించి మనందరికీ తెలుసు. వీటిలో కొన్ని వంటనూనెలో ఫ్రై చేసినవి కాగా మరికొన్ని ఎక్స్‌ట్రూడెడ్ ఆహార పదార్థాలు. మధ్యాహ్న సమయంలో టీ తోపాటు స్నాక్స్‌గా/ టైంపాస్ స్నాక్స్‌గా వీటిని ఎక్కువగా తింటుంటారు. ఈ ఆహార పదార్థాలు రుచిగా ఉన్నప్పటికీ కొన్ని రకాల అనారోగ్యాలకు కారణమౌతున్నాయి. అందుకే వీటికి ప్రత్యామ్నాయంగా సహజమైన గింజలను లేదా నట్స్‌ను తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది. జీడిపప్పు, వేరుశనగ గింజలు, బఠాణీలు వంటివి మంచి బలవర్థకమైన

మిక్స్‌డ్ నట్స్ స్నాక్స్



పోషకవిలువలు ఉన్న నట్స్/ గింజలుగా పరిగణించవచ్చు. వీటిలో తక్కువ కార్బొహైడ్రేట్స్, అధిక పీచు పదార్థం, అధిక కేలరీల శక్తితోపాటు అధికంగా అన్‌శాచురేటెడ్ కొవ్వు ఉంటాయి. అందుకే ఇవి శరీరాన్ని ఆరోగ్యంగా పుష్టిగా ఉంచేందుకు తోడ్పడతాయి. వేరు శనగ గింజల్లో ఉండే మోనోశాచురేటెడ్ ఫాటీ యాసిడ్స్, రక్తంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్‌ను పెంచడానికి తోడ్పడుతున్నట్లు పరిశోధనల్లో వెల్లడయింది. అంతేకాకుండా వీటిలో పుష్కలంగా ఖనిజాలు, విటమిన్లు ఉండటం వల్ల ప్రతిరోజూ పిడికెడు వేరుశనగ గింజలను తినడం ఆరోగ్యానికి మంచిదని న్యూట్రిషనిస్టులు చెబుతున్నారు. జీడిపప్పులో అధిక అన్‌శాచురేటెడ్ కొవ్వు, విటమిన్ ఇ, మెగ్నీషియం, జింక్ ఖనిజాలు అధికంగా ఉంటాయి. జీడిపప్పును తినడం వల్ల గుండె సంబంధ వ్యాధులు రాకుండా నివారించవచ్చని, మధుమేహాన్ని కూడా రానివ్వదని పరిశోధకులు తెలియజేస్తున్నారు. బఠానీల్లో ఎముకల వృద్ధికి తోడ్పడే విటమిన్ కె, మాంగనీస్ ఖనిజాలు అధికంగా ఉంటాయి.

రెడీ టు ఈట్ స్నాక్స్ మార్కెట్: ఇటీవల మనదేశంలో ప్యాక్‌డ్ ఫుడ్ వినియోగం గణనీయంగా పెరుగుతూ వచ్చింది. ప్రస్తుతం రెడీ - టు - ఈట్ స్నాక్స్, నమ్‌కిన్స్ మార్కెట్ రూ.50,000 కోట్లకు పైగా ఉంది. 2014 - 19 కాలంలో సగటున ఏడాదికి 22 శాతం వృద్ధి ఉండవచ్చని పరిశ్రమ వర్గాల అంచనా. పల్లెలు, పట్టణాలు, నగరాల్లో మారుతున్న జీవన సరళి; నూతన ఉత్పత్తుల ఆవిష్కరణపై పెరుగుతున్న ఆసక్తి; పెరుగుతున్న రిటైలింగ్ ; ప్రభుత్వ ప్రోత్సాహకాల కల్పన వంటి కారణాల వల్ల రెడీ టు ఈట్ స్నాక్స్ మార్కెట్ రోజురోజుకీ వృద్ధి చెందుతోంది.

మిక్స్‌డ్ నట్స్ స్నాక్స్: పలు ఆరోగ్య అనుకూల లక్షణాలు ఉన్న అన్ని రకాల గింజలను కలిపి తినడం ద్వారా శరీరానికి మెరుగైన పలు పోషకాలు లభించడానికి అవకాశం ఉంటుంది. బఠాణీలు, జీడిపప్పు, వేరుశనగ వంటివాటిని నేరుగా తినడానికి వీలుగా ఉండేలా తయారుజేసి నిర్ణీత నిష్పత్తిలో వాటిని కలిపి ప్రత్యేకమైన ఒక ప్యాకెట్ ద్వారా అందివ్వడమే మిక్స్‌డ్ నట్స్ స్నాక్స్ యూనిట్ పని.

అవసరమైన యంత్ర పరికరాలు: ● ట్రే డ్రయ్యర్ ● రోస్టర్ ● ఫ్రయ్యింగ్ పాన్ ● కోటింగ్ పాన్ ● ప్యాకింగ్ మిషన్ ● తూనిక యంత్రాలు తదితరాలు

ముడి పదార్థాలు: ● జీడిపప్పు ● వేరుశనగ గింజలు ● డ్రై బఠాణీలు ● వంట నూనె ● ఉప్పు ● మసాలా దినుసులు ● ప్లాస్టిక్ ప్యాకింగ్ ఫిల్మ్ ● అట్టపెట్టెలు

తయారీ విధానం: బఠాణీలను ముందుగా 8 గంటలపాటు నీటిలో నానబెట్టి తరవాత నీరు తీసివేసి రోస్టింగ్ చేయాలి. బఠాణీల పై పొర తీసివేయాలి. వేరు శనగ గింజలను కూడా రోస్టింగ్ చేసి పైపొట్టు తీసివేయాలి. నాణ్యమైన జీడిపప్పును కూడా రోస్టింగ్ చేయాలి. ఈ మూడింటిని నిర్ణీత నిష్పత్తిలో కలిపి ఉప్పు చేర్చి రెడీ టు ఈట్ స్నాక్స్‌గా ప్యాక్ చేయాలి. వీటికి కొంత పరిమాణంలో మసాలా దినుసుల పొడి కలిపి మసాలా నట్స్‌గా కూడా తయారుచేయవచ్చు. మార్కెటింగ్ అవసరాల మేరకు 35గ్రా, 100గ్రా, 250గ్రా, 500గ్రా, 1 కిలో పరిమాణాల్లో ప్యాకెట్లను రూపొందించుకోవచ్చు. ఎక్కువగా 35గ్రా, 50గ్రా ప్యాకెట్స్ వినియోగదారులకు అనుకూలంగా ఉంటాయి.

మార్కెటింగ్: వినియోగదారుల సౌలభ్యం మేరకు అన్ని రకాల రిటైల్ దుకాణాల్లో, సూపర్ మార్కెట్లలో రెడి టు ఈట్ స్నాక్ ప్యాకెట్స్ అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేయాలి. బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్లలో, బార్ & రెస్టారెంట్లలో వీటికి డిమాండ్ అధికంగా ఉంటుంది.

పరిశ్రమ వివరాలు:

ఉత్పత్తి సామర్థ్యం: 250 కేజీలు(ఒక రోజు - ఒక షిఫ్ట్‌కు)

పరిశ్రమ వ్యయం: రూ.25 లక్షలు

What are the total marks scored...

QUANTITATIVE APTITUDE



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching
Centre, Guntur.

RRB, PO's & Clerks Special

Direction (1-5) : What value should come in place of the question mark (?) in the following questions?

1. $\frac{\sqrt{4356}\times\sqrt{?}}{\sqrt{6084}}=11$
   (1) 196 (2) 125 (3) 169 (4) 225 (5) 81
2. $4\frac{1}{2}+\left(1\div2\frac{8}{9}\right)-3\frac{1}{13}=?$
   (1) $\frac{23}{13}$ (2) $\frac{13}{23}$ (3) $\frac{25}{13}$ (4) $\frac{25}{26}$
   (5) None of these
3. $\left\{(441)^{\frac{1}{2}}\times207\times(343)^{\frac{1}{3}}\right\}\div\left\{(14)^2\times(529)^{\frac{1}{2}}\right\}=?$
   (1) 5.75 (2) 6.75 (3) 7.75 (4) 6.25 (5) 6.50
4. –676.76 + 1237 + 897.34 – ? = 1294.25
   (1) 168.2 (2) 164.2 (3) 154.2 (4) 164.8
   (5) None of these
5. $\frac{(22\times5+8^2+4^2)^2}{12\times25\times6\div36\times2}+\frac{85\times240\times750}{51\times8\times100}+\frac{800\times289}{17\times25}=?$
   (1) 1360 (2) 1177 (3) 1470 (4) 1280 (5) 1170

Direction (6-10): Study the following table carefully and answer the given questions. Table shows the percentage of marks scored by five different students in six different subjects.

Student→ Marks ↓	Math (150)	English (120)	Reasoning (50)	Computer (50)	Marketing (100)	GS (200)
Lucky	64%	65%	52%	60%	77%	49.5%
Priti	70%	50%	56%	58%	57%	54.5%
Kumkum	65%	75%	70%	54%	63%	57%
Alka	48%	55%	64%	56%	71%	61%
Poonam	56%	40%	48%	46%	53%	52.5%

6. What are the total marks scored by Priti in all the six subjects together?
   (1) 378 (2) 386 (3) 388 (4) 398 (5) None of these
7. What is the average marks scored in Reasoning by all the students?
   (1) 26 (2) 27 (3) 28 (4) 29 (5) None of these
8. Marks scored by Kumkum in Computer is **approximately** what percentage of marks scored by Alka in English?
   (1) 42% (2) 41% (3) 40% (4) 39%
   (5) None of these
9. What is the difference between the total marks scored by Lucky in Reasoning and Kumkum in GS and total marks scored by Priti in Reasoning and Alka in Math?
   (1) 80 (2) 100 (3) 90 (4) 120 (5) None of these
10. What is the aggregate **approx** percentage of Poonam considering all the six subjects?
    (1) 47% (2) 54% (3) 57% (4) 50%
    (5) None of these

Direction (11-15) : What will come in place of question mark (?) in the following number series.

11. 3 11 ? 115 567 3411
    (1) 25 (2) 27 (3) 42 (4) 37 (5) 33
12. 326.34375 219.0625 90.125 29.25 11 ?
    (1) 9 (2) 8 (3) 5.5 (4) 7.5 (5) 6.5
13. 5 4 23 7 3 24 9 2 ? 11 1 14
    (1) 29 (2) 31 (3) 20 (4) 21 (5) 25
14. 19 35 89 217 ? 899
    (1) 429 (2) 431 (3) 420 (4) 421 (5) 467
15. 19 29 47 77 125 ?
    (1) 235 (2) 283 (3) 200 (4) 220 (5) 225
16. A tank is fitted with 8 pipes, some of them that fill the tank and other pipes are meant to empty the tank. Each pipe that fills the tank can fill it in 8 hours, while each of those that empty the tank can empty it in 6 hours. All the pipes are kept open. When the tank is full, it will take exactly 6 hours for the tank to empty. How many pipes are filling the tank?
    (1) 4 (2) 3 (3) 6 (4) 2 (5) None of these
17. Wheels of diameters 7 cm and 14 cm start rolling simultaneously form X and Y, 1980 cm apart, towards each other in opposite directions. Both of them make same number of revolutions per second. If both of them meet after 10 second, then find the speed of the smaller wheel.
    (1) 32 cm/s (2) 42 cm/s (3) 56 cm/s
    (4) 66 cm/s (5) 44 cm/s
18. There is a ring road connecting points P, Q, R and S. The road is in a complete circular form but having several approach roads leading to the centre. Exactly in the centre of the ring road there is a tree which is 20 Km from Point P on the circular road. You have taken a round of circular road starting from point P and finish at the point after touching points Q, R and S. You then drive 20 km interior towards the tree from point P and from there, reach somewhere in between Q and R on the ring road. How much distance do you have to travel from the tree to reach the point between Q and R on the ring road?
    (1) 35 km (2) 42 km (3) 20 km (4) 25 km
    (5) None of these

Answers With Explanation

(1-5) :


1. (3) $\frac{\sqrt{4356}\times\sqrt{?}}{\sqrt{6084}}=11$
   $\Rightarrow \frac{66\times\sqrt{?}}{78}=11$
   $\Rightarrow \sqrt{?}=\frac{78\times11}{66}=13$
   $\therefore$? = 169
2. (1) $4\frac{1}{2}+\left(1\div2\frac{8}{9}\right)-3\frac{1}{13}=?$
   $=\frac{9}{2}+\left(1\times\frac{9}{26}\right)-\frac{40}{13}$
   $=\frac{9}{2}+\frac{9}{26}-\frac{40}{13}$
   $=\frac{117+9-80}{26}$
   $=\frac{46}{26}=\frac{23}{13}$
3. (2) $\left[(441)^{\frac{1}{2}}\times207\times(343)^{\frac{1}{3}}\right]\div\left[(14)^2\times(529)^{\frac{1}{2}}\right]$
   = (21 × 207 × 7) ÷ (196 × 23)
   $=\frac{21\times207\times7}{196\times23}=6.75$
4. (5) – 676.76 + 1237 + 897.34 – ? = 1294.25
   ⇒ 1457.58 – ? = 1294.25
   ⇒ ? = 1457.58 – 1294.25
   = 163.33
5. (4) $\frac{(22\times5+8^2+4^2)^2}{12\times25\times6\div36\times2}+\frac{85\times240\times750}{51\times8\times100}+\frac{800\times289}{17\times25}$
   $=\frac{(110+64+16)^2}{100}+375+544$
   $=\frac{36100}{100}+919$
   = 919 + 361 = 1280

(6-10) :

6. (3) Required total
   $=150\times\frac{70}{100}+120\times\frac{50}{100}+50\times\frac{56}{100}+50\times\frac{58}{100}+100\times\frac{57}{100}+200\times\frac{54.5}{100}$
   = 105 + 60 + 28 + 29 + 57 + 109
   = 388
7. (4) Required average
   $=\frac{50}{5\times100}\times(52+56+70+64+48)$
   $=\frac{1}{10}\times290$
   = 29
8. (2) Required percentage (%)
   $=\left[\frac{50\times\frac{54}{100}}{120\times\frac{55}{100}}\times100\right]\%$
   $=\left(\frac{27}{66}\times100\right)\%$
   = 40.90% ≈ 41%
9. (5) Required difference
   $=\left(50\times\frac{52}{100}+200\times\frac{57}{100}\right)-\left(50\times\frac{56}{100}+150\times\frac{48}{100}\right)$
   = (26 + 114) – (28 + 72)
   = 140 – 100 = 40
10. (4) Total marks obtained by Poonam
    $=150\times\frac{56}{100}+120\times\frac{40}{100}+50\times\frac{48}{100}+50\times\frac{46}{100}+100\times\frac{53}{100}+200\times\frac{52.5}{100}$
    = 84 + 48 + 24 + 23 + 53 + 105
    = 337
    $\therefore$ Required % $=\left(\frac{337}{670}\times100\right)\%$
    = 50.29 %
    ≈ 50%

(11-15) :

11. (2) The number series is as follows:
    3 × 2 + 5 = 11
    11 × 3 – 6 = **27**
    27 × 4 + 7 = 115
    115 × 5 – 8 = 567
    567 × 6 + 9 = 3411
12. (4) The number series is as follows:
    326.34375 ÷ 1.5 + 1.5 = 219.0625
    219.0625 ÷ 2.5 + 2.5 = 90.125
    90.125 ÷ 3.5 + 3.5 = 29.25
    29.25 ÷ 4.5 + 4.5 = 11
    11 ÷ 5.5 + 5.5 = **7.5**
13. (4) The number series is as follows:
    5 × 4 + 3 = 23
    7 × 3 + 3 = 24
    9 × 2 + 3 = **21**
    11 × 1 + 3 = 14
14. (5) The number series is as follows :
    $19+2\times2^3=35$
    $35+2\times3^3=89$
    $89+2\times4^3=217$
    $217+2\times5^3=$ **467**
    $467+2\times6^3=899$
15. (3) The number series is as follows:
    19 29 47 77 125 **200**
    +10 +18 +30 +48 +75
    +8 +12 +18 +27
    ×1.5 ×1.5 ×1.5
16. (1) Let the no. of filler pipe = x
    $\therefore$ No. of empty pipe = $8-x$
    ATQ, $\frac{8-x}{6}-\frac{x}{8}=\frac{1}{6}$
    $\Rightarrow \frac{4(8-x)-3x}{24}=\frac{1}{6}$
    $\Rightarrow 32-4x-3x=4$
    $\Rightarrow 7x=28$
    $\Rightarrow x=4$
17. (4) Let the speed of smaller wheel = x c.m/s
    In 10 sec, it will cover $10x$ cm.
    $\therefore$ Distance covered by the smaller wheel in one revolution
    $=2\times\frac{22}{7}\times3.5=22$ cm
    $\therefore$ No. of revolutions made by smaller wheel in 10 sec
    $=\frac{10x}{22}=\frac{5x}{11}$ .... (i)
    Distance covered by bigger wheel in 10 sec = $(1980-10x)$ cm
    $\therefore$ No. of revolutions made by bigger wheel in 10 sec = $\frac{1980-10x}{44}$ ....(ii)
    ATQ,
    $\frac{5x}{11}=\frac{1980-10x}{44}$
    $\Rightarrow 20x+10x=1980$
    $\Rightarrow 30x=1980$
    $\Rightarrow x=\frac{1980}{30}=66$ cm/sec.
18. (3)



Clearly, radius of the circle is 20 km.
Hence, One has to cover a distance of 20 km to reach a point between Q and R.

ఉద్యోగాలు

ఒఎన్‌జిసి

ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఒఎన్‌జిసి) - నెట్ 2017 ద్వారా **ఇ 1 లెవెల్ ఎగ్జిక్యూటివ్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
మొత్తం ఖాళీలు: 27
హ్యూమన్ రిసోర్స్ ఎగ్జిక్యూటివ్ ఖాళీలు: 20
అర్హత: 60 శాతం మార్కులతో ఎంబిఏ(పర్సనల్ మేనేజ్‌మెంట్/ హెచ్‌ఆర్‌డి/ హెచ్‌ఆర్‌ఎం)/ పీజీ (పర్సనల్ మేనేజ్‌మెంట్/ ఐఆర్/ లేబర్ వెల్ఫేర్)/ రెండేళ్ల పీజీ డిప్లొమా(పిఎం/ ఐఆర్/ లేబర్ వెల్ఫేర్) ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: జనవరి 1 నాటికి 30 ఏళ్లు మించరాదు
యుజిసి నెట్ సబ్జెక్ట్: లేబర్ వెల్ఫేర్/ పర్సనల్ మేనేజ్‌మెంట్/ ఇండస్ట్రియల్ రిలేషన్స్/ లేబర్ అండ్ సోషల్ వెల్ఫేర్/ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ (సబ్జెక్ట్ కోడ్ 55)/ మేనేజ్‌మెంట్(సబ్జెక్ట్ కోడ్ 17)
ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఆఫీసర్ ఖాళీలు: 5
అర్హత: 60 శాతం మార్కులతో ఎంబిఏ(ఫైనాన్స్) పూర్తిచేసి ఉండాలి
వయసు: జనవరి 1 నాటికి 30 ఏళ్లు మించరాదు
యుజిసి నెట్ సబ్జెక్ట్: మేనేజ్‌మెంట్(సబ్జెక్ట్ కోడ్ 17)
అఫీషియల్ లాంగ్వేజ్ ఆఫీసర్ ఖాళీలు: 2
అర్హత: 60 శాతం మార్కులతో పీజీ(హిందీ) పూర్తి చేసి ఉండాలి. డిగ్రీలో ఇంగ్లీష్ ఒక సబ్జెక్టుగా చదివి ఉండాలి. ట్రాన్స్‌లేషన్ వర్క్‌లో అనుభవం ఉండాలి.
వయసు: జనవరి 1 నాటికి 40 ఏళ్లు మించరాదు
యుజిసి నెట్ సబ్జెక్ట్: హిందీ(సబ్జెక్ట్ కోడ్ 20)
ఎంపిక: యుజిసి నెట్(నవంబర్ 2017) స్కోరు, అకడమిక్ మెరిట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థులు ముందుగా యుజిసి నెట్ 2017కు దరఖాస్తు చేసుకొని రిజిస్ట్రేషన్/ రోల్ నెం వచ్చిన తరవాతనే ఒఎన్‌జిసికి అప్లయ్ చేసుకోవాలి
యుజిసి నెట్ 2017 ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
యుజిసి నెట్ 2017 : నవంబరు 5
యుజిసి నెట్ వెబ్‌సైట్ : http://cbsenet.nic.in
ఒఎన్‌జిసి దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 21 నుంచి
ఒఎన్‌జిసి ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 19
ఒఎన్‌జిసి ఇంటర్వ్యూలు: 2018 జనవరిలో
వెబ్‌సైట్: www.ongcindia.com

ఎన్‌ఎఫ్‌ఎల్

నేషనల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్(ఎన్‌ఎఫ్‌ఎల్)- **మేనేజ్‌మెంట్ ట్రైనీస్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 36**
విభాగాలవారీ ఖాళీలు: హెచ్‌ఆర్ 12, మార్కెటింగ్ 24
వయసు: ఆగస్టు 31 నాటికి 29 ఏళ్లు మించరాదు
అర్హత: 60 శాతం మార్కులతో (ఎంబిఏ/ పీజీ డిగ్రీ/ డిప్లొమా) (పర్సనల్ మేనేజ్‌మెంట్ & ఇండస్ట్రియల్ రిలేషన్స్/ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్/ హెచ్ ఆర్)/ ఎమ్మెస్సీ(అగ్రికల్చర్)/ (ఎంబిఏ/ పీజీడిబిఎం) (మార్కెటింగ్/ అగ్రి బిజినెస్ మార్కెటింగ్ / ఇంటర్నేషనల్ మార్కెటింగ్ / రూరల్ మేనేజ్‌మెంట్) ఉత్తీర్ణులై ఉండాలి.
ఎంపిక: ఆన్‌లైన్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ టెస్ట్: సెప్టెంబరు 23న
పరీక్ష కేంద్రం: హైదరాబాద్ తదితర ప్రధాన నగరాలు
దరఖాస్తు ఫీజు: రూ.735(ఎస్సీ/ ఎస్టీ/ ఎక్స్ సర్వీస్‌మెన్/ దివ్యాంగులు/ డిపార్టుమెంటల్ అభ్యర్థులకు ఫీజు మినహాయింపు ఉంది)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 6
వెబ్‌సైట్: www.nationalfertilizers.com

అడ్మిషన్స్

ఎన్‌ఎల్‌ఎస్ఐయు

నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ (ఎన్‌ఎల్‌ఎస్‌ఐయు)- కింది **డిస్టెన్స్ ఎడ్యుకేషన్** కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సులు: రెండేళ్ల మాస్టర్ ఆఫ్ బిజినెస్ లాస్ (ఎంబిఎల్) ప్రోగ్రామ్, ఏడాది పీజీ డిప్లొమా (హ్యూమన్ రైట్స్ లా/ మెడికల్ లా & ఎథిక్స్/ ఎన్విరాన్‌మెంటల్ లా/ ఇంట లెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ లా/ చైల్డ్ రైట్స్ లా/ కన్స్యూమర్ లా & ప్రాక్టీస్/ సైబర్ లా& సైబర్ ఫోరెన్సిక్) **అర్హత:** డిగ్రీ పూర్తిచేసి ఉండాలి
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: http://ded.nls.ac.in

23 పాఠశాలలకు గ్యాస్ కనెక్షన్ల పంపిణీ

పుల్లలచెరువు : మండలంలోని 56 ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వండేందుకు గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేస్తున్నట్లు ఎంఈవో జె.రాంసింగ్ నాయక్ తెలిపారు. శనివారం ఎమ్మార్సీలో 23 గ్యాస్ కనెక్షన్లను శ్రీనివాస గ్యాస్ ఏజెన్సీ ద్వారా పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. సోమవారం అన్ని పాఠశాలకు కనెక్షన్లు అందజేస్తామని, ఇకపై గ్యాస్ స్టౌతోనే వంటలు చేయాలని ఆయన తెలిపారు.

వర్షంతో రోడ్లు అధ్వానం



బురదమయమైన సోమేపల్లి రోడ్డు

త్రిపురాంతకం: ఎండూరివారిపాలెం నుంచి సంగంతాండ, కేజీ రోడ్డు నుంచి వెంగాయపాలెం, దూపాడు నుంచి హసానాపురం, కేజీరోడ్డు నుంచి సోమేపల్లికి వెళ్లే రోడ్లు కొద్ది రోజులుగా కురిసిన వానలతో నడిచేందుకు వీలు లేకుండా అధ్వానంగా మారాయి. సంగం తాండాకు వెళ్లాలంటే ఎండూరివారిపాలెం నుంచి 5 కిలోమీటర్లు గుంతలమయంగా మారింది. కేజీ రోడ్డు నుంచి సోమేపల్లి గ్రామానికి సుమారు 3 కిలోమీటర్లపైనే ఉండగా ఎప్పుడో ఏళ్ల నాడు వేసిన కంకర, మట్టి రోడ్డు గుంతలు పడింది. దీంతో చినుకు పడితే రోడ్డంతా బురదమయమవ్వై చెరువలను, కుంటలను తలపిస్తుంది. ప్రజలు నడిచేందుకు సైతం వీలులేకుండా ఉంది. రహదారులు బాగుచేయాలని మొరపెట్టుకుంటున్నా పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



నగదును అందజేస్తున్న బీమామిత్ర

చంద్రన్న బీమా పంపిణీ

త్రిపురాంతకం: చంద్రన్న బీమాలో పేరు నమోదు చేసుకొని అనారోగ్యంతో మృతి చెందిన మేడపి గ్రామానికి చెందిన బేతం యలమంద కుటుంబ సభ్యులకు బీమా మిత్ర గురవమ్మ శనివారం వెలుగు ఆధ్వర్యంలో రూ.5 వేల నగదును అందజేశారు. మిగిలిన నగదును త్వరలోనే అందజేస్తామని గురవమ్మ తెలిపారు.

ఈవోఆర్డీకి సన్మానం



వెంకటరెడ్డికి సత్కరిస్తున్న అధికారులు

పుల్లలచెరువు : స్వాతంత్ర్య దినోత్సవంలో భాగంగా కలెక్టరు వినయ్‌చంద్ చేతుల మీదుగా ఉత్తమ ఈవోఆర్డీగా అవార్డు అందుకున్న వెంకటరెడ్డిని ఎంపీడీవో మాణిక్యరావు, సిబ్బంది శనివారం అతనిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఉత్తమ సేవలకు ఉత్తమ అధికారిగా అవార్డు దక్కడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో సూపరింటెండెంట్ గంగాధరరావు, పీఆర్ ఏఈ భాస్కర్‌రావు, సీనియరు, జూనియరు అసిస్టెంట్‌లు ప్రసాద్, మల్లికార్జున, సిబ్బంది వున్నారు.

అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం



అంబేద్కర్‌కు క్షీరాభిషేకం చేస్తున్న నేతలు

ఎర్రగొండపాలెం : మంత్రి పి.ఆదినారాయణరెడ్డి వ్యాఖ్యలను ఖండిస్తూ వైసీపీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి బి.చెన్నయ్య ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం నిర్వహించారు. అంతకు ముందు జరిగిన సమావేశంలో చెన్నయ్య మాట్లాడుతూ దళితుల పట్ల చులకనగా మాట్లాడిన మంత్రిని పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో దళితనాయకులు కె.గురవయ్య, టి. చెన్నకేశవులు, చేదూరి గంగయ్య, టి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కార్పొరేషన్ రుణాల మంజూరుకు ఎంపికలు

త్రిపురాంతకం: 2018-18 సంవత్సరానికి వివిధ కార్పొరేషన్‌ల నుంచి రుణాలు పొందేందుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నవారికి ఈనెల 23, 24, 28 తేదీల్లో మండలపరిషత్ కార్యాలయంలో ఎంపికలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో కొమ్మూలపాటి మాణిక్యరావు తెలిపారు. ఎస్టీ, ముస్లిం, క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ లబ్ధిదారులకు ఈనెల 23న, బీసీ, కాపు కార్పొరేషన్ లబ్ధిదారులకు 24న, ఎస్సీ కార్పొరేషన్ లబ్ధిదారులకు 28న మండలానికి కేటాయించిన లక్ష్యం మేరకు స్క్రీనింగ్, సెలక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఎంపికలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో తెలిపారు. దరఖాస్తుదారులు ఓబీఎంఎంఎస్ ఆన్‌లైన్ దరఖాస్తును, రేషన్, ఆధార్, కుల, నివాస, ఆదాయ ధృవీకరణ పత్రాల నకళ్లను వెంట తీసుకురావాలని తెలిపారు. మొత్తం 385 యూనిట్లు లక్ష్యంగా ఎస్టీ 3, ముస్లిం 7, క్రిస్టియన్ 1, బీసీ 50, కాపు 150, ఎస్సీ 174 యూనిట్లకు లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందన్నారు.

నేడు వయోజనులకు పరీక్ష

పెద్దారవీడు: మండలంలోని అన్ని గ్రామాల సాక్షరభారత్ సమన్వయకర్తల సమావేశం ఎంపీడీవో కార్యాలయంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మండల కో ఆర్డినేటర్ కందుల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మార్చిలో జరిగిన ఎన్ఐఎస్ పరీక్షలు రాసిన సి గ్రేడ్ వచ్చిన వారికి ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష నిర్వహిస్తామని ఆయన అన్నారు. ఈ సమావేశాన్ని సమన్వయకర్తలు విజయవంతం చేయాలని ఆయన కోరారు. అనంతరం సమన్వయకర్తల సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ సురేష్, సమన్వయకర్తలు పాల్గొన్నారు.

హెచ్‌వీడీఎస్ ద్వారా విద్యుత్ సరఫరా

- రైతులు వ్యవసాయ కనెక్షన్లు రెగ్యులర్ చేసుకోవాలి
- డివిజన్ ఎలక్ట్రికల్ డీఈ వెంకటేశ్వరరావు



మాట్లాడుతున్న వెంకటేశ్వరరావు

ఎర్రగొండపాలెం : ఎర్రగొండపాలెం ఎస్‌పీడీసీఎల్ సబ్ డివిజన్‌లోని ఎర్రగొండపాలెం, పుల్లలచెరువు మండలాల్లో రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేయడానికి హెచ్‌వీడీఎస్ స్కీం (హై ఓల్టేజీ డిస్ట్రిబ్యూషన్) మంజూరైందని మార్కాపురం డివిజన్ ఎలక్ట్రికల్ డీఈ వెంకటేశ్వరరావు విలేకరుల సమావేశంలో శనివారం తెలిపారు. ఈ సందరంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ బోర్లు ఎక్కువగా ఉన్నందున విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా త్రీఫేస్ విద్యుత్ సరఫరాకు ఈ స్కీం ద్వారా అందజేస్తామన్నారు. రైతులు కనెక్షన్లు రెగ్యులర్ చేయించుకోవాలని సూచించారు. కొత్త బోర్లకు 1 హెచ్‌పీకి రూ.1000 చెల్లిస్తే సరిపోతుందని తెలిపారు. 7.5 హెచ్‌పీ, 8 హెచ్‌పీకి రూ.7520 చెల్లించాలన్నారు. హెచ్‌వీడీఎస్ స్కీంలో 3 బోర్లుకు కలిపి ఒక 25 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ల స్థానంలో 25కేవీ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటుచేస్తామని ఆయన తెలిపారు.

ఎస్సీ, ఎస్టీలకు 50యూనిట్లు ఉచితం

దీనదయాల్ గ్రామ యోజన పథకం కింద ఎస్సీ, ఎస్టీ గృహ లబ్ధిదారులు కుల ధృవీకరణ పత్రం కార్యాలయంలో అందజేస్తే 50 యూనిట్ల వరకు విద్యుత్ ఉచితంగా అందజేస్తారని వెంకటేశ్వరరావు తెలిపారు. ఆయనతో పాటు ఇన్‌చార్జి అల్లూరయ్య, సబ్ ఇంజనీర్లు ఉన్నారు.

ప్రతి ఇంటా మొక్కలు నాటాలి



ర్యాలీ నిర్వహిస్తున్న ఫారెస్టు అధికారులు

ఎర్రగొండపాలెం : ప్రతి ఇంటా మొక్కలు నాటి వాటిని పెంచి పర్యావరణాన్ని కాపాడాలని ఫారెస్టు రేంజరు జ్ఞానప్రకాశరావు అన్నారు. శనివారం పట్టణంలో వనం-మనం కార్యక్రమంపై విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఎర్ర గొండపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్దనుంచి పుల్లల చెరువు బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వం వన మహోత్సవం కింద పొలం గట్లపై, ప్రభుత్వ పాఠశాలల ఆవరణలో మొక్కలు నాటుకోవడానికి సోషల్ ఫారెస్టు ద్వారా ఉచితంగా మొక్కలు పంపిణీ చేస్తున్నారని అన్నారు. ప్రతి ఇంటి పరిసరాల్లో మొక్కలు పెంచాలని అన్నారు. చెట్లు పెంపకంతోనే బావితరాలకు గాలి, నీరు అందుతుందని అన్నారు. సామాజిక వనాల పెంపకం తోనే వాతావరణ సమతుల్యం ఏర్పడి వర్షాలు అధికంగా కురుస్తాయని అన్నారు. 68 వనమహోత్సవ భాగంగా ప్రతి పాఠశాలలో మొక్కలు నాటుతున్నామని అన్నారు. నియోజకవర్గంలో వనం మనంలో భాగంగా లక్ష మొక్కలు నాటాలన్నది ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్లు రామానాయక్, దిరుపా, బీట్ ఆఫీసర్ నాగరాజారావు, విద్యార్థులు పాల్గొన్నారు.

వసతులు లేని బస్టాండ్

పుల్లలచెరువు : పుల్లలచెరువు బస్టాండ్ వేళ్ళ తరబడి అభివృద్ధికి నోచుకోక కనీస వసతులు లేక ప్రయాణీకులు ఇబ్బందులు పడుతున్నారు.నిత్యం మండల కేంద్రమైన పుల్లలచెరువులో బస్టాండు నుంచి గుంటూరు, ఎర్రగొండపాలెం, వినుకొండ, మార్కాపురం తదితర పట్టణాలకు వేళ్లే ప్రయాణికులు బస్టాండ్ శుభ్రత లేకపోవటంతో చెత్తా చెదారంతో అధ్వానంగా వుండటంతో ఆర్టీసీ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బస్టాండులో క్యాంటీన్ సౌకర్యం కూడా అందుబాటులో లేదు. బస్టాండు ప్రాంగణం అంతా గుంటలు పడి దుమ్ము లేయడంతో బస్సులు వచ్చినప్పుడు ప్రయాణికులపై దూళి పడడంతో ఇబ్బంది పడుతున్నారు. టాయిలెట్‌కు నీరు, డోర్లు లేకపోవటంతో మహిళా ప్రయాణీకులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఆర్టీసీ అధికారులు స్పందించి బస్టాండులో వసతులు కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

త్రిపురాంతకం: వెల్లంపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పని చేస్తూ బదిలీపై వెళ్లిన ఆవుల వెంకటేశ్వర్లును, మరో ఉపాధ్యాయుడు శ్రీనివాసరావును గ్రామస్తులు శనివారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి అత్యంత ఉత్తమమైనదని అన్నారు. మంచి సమాజాన్ని సృష్టించగల సత్తా ఉపాధ్యాయులదేనని అన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల అందించిన సేవలను పలువురు కొనియాడారు. అనంతరం శాలువాలు కప్పి, పూల దండలతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శైలజ, సర్పంచ్ కె.వెంకట నాయుడు, ఎస్ఎంసీ ఛైర్మన్ శ్రీనివాసులు, గ్రామ పెద్దలు రంగనాయకులు, సహచర ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయులను సత్కరిస్తున్న ఎంఈవో

గౌరవ వేతనాల మంజూరుపై హర్షం

తర్లుపాడు : రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మసీదుల్లో పనిచేస్తున్న ఇమాంలకు, మోజాన్‌లకు ప్రభుత్వం గౌరవ వేతనాలు మంజూరు చేయడంపై ఎంపీటీసీ సభ్యుడు షేక్ అక్బర్ వలి, పలువురు ముస్లిం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన వారు మాట్లాడుతూ ఇమాంలకు రూ. 5 వేలు, మోజాన్‌లకు రూ. 3 వేల గౌరవ వేతనాలు మంజూరు చేసినట్లు తెలిపారు.

చెన్నకేశవ స్వామికి ప్రత్యేక పూజలు

మార్కాపురం వన్‌టౌన్ : పట్టణంలో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో శనివారం స్వామి వారు, రాజ్యలక్ష్మీ వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు శ్రీపతి ఆప్పనాచార్యులు, నంద్యాల తిరుమలాచార్యులు చెన్నకేశవ స్వామి మూల విరాట్‌కు సుప్రభాతసేవ, విశేష పూజలు, అలంకరణ చేశారు. మహా నైవేద్యం సమర్పించారు. రాయలసీమ జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి, అమ్మవార్లను దర్శించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ యక్కలి కాశి విశ్వనాథం, ధర్మకర్తల ఆధ్వర్యంలో సిబ్బంది భక్తులకు సౌకర్యాలు కల్పించారు.

ఐటీఐ విద్యార్థులకు ఉద్యోగాలు

మార్కాపురం : పారిశ్రామిక వాడలోని ఆర్‌జీఎం ఐటీఐ కళాశాలలో తోషిబా కంపెనీ నిర్వహించిన ఉద్యోగ మేళాలో పలు ఐటీఐ కళాశాలలకు చెందిన 52 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు కంపెనీ ప్రతినిధి తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన తోషిబా కంపెనీ నిర్వహించిన ఉద్యోగ మేళాకు 84 మంది హాజరయ్యారు. రాత, మౌలిక పరీక్షలు నిర్వహించి ప్రతిభ కనబరచిన విద్యార్థులను ఎంపిక చేశారు. వీరికి శిక్షణ కాలంలో నెలకు రూ. 10 వేల వేతనం, నైపుణ్యతను బట్టి అదనపు జీతాలు ఉంటాయని కంపెనీ మేనేజింగ్ పార్టనర్ నారదమౌళి తెలిపారు.

సెల్‌ఫోన్ల అందజేత

తర్లుపాడు : ప్రభుత్వం అందిస్తున్న నిత్యావసర వస్తువులను నగదు రహిత లావాదేవీలు ద్వారా పొందిన వారికి అధికారులు సెల్‌ఫోన్‌లను శనివారం అందజేశారు. కార్యక్రమంలో డీటీ అంజిరెడ్డి, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ భూపతి తదితరులు పాల్గొన్నారు.

నవోదయలో 11 మందికి ప్రవేశాలు

తర్లుపాడు : మండలంలోని కలుజువ్వలపాడు నవోదయ విద్యాలయం-2లో 6వ తరగతిలో రెండవ విడత ప్రవేశానికి 11 మంది విద్యార్థులకు అవకాశం కల్పించినట్లు ప్రిన్సిపాల్ కె.పూర్ణచంద్రరావు తెలిపారు.



ప్రధాన రహదారిలో నిలిచిన వర్షపు నీరు



కాలేజ్ రోడ్డులో గుంతల్లో నిల్వ ఉన్న నీరు

రోడ్లా.. చెరువులా!

అధ్వానంగా రహదారులు

మురుగు, వర్షపు నీరు నిల్వ

డ్రైనేజీ లేకపోవడమే కారణం

పొదిలి : కొద్దిపాటి వర్షానికే పట్టణంలో పలు రహదారులు చెరువులను తలపిస్తున్నాయి. డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో ఎక్కడికక్కడ మురుగునీరు నిలిచిపోతుంది. దీనికి తోడు ప్రధాన రహదారులు చిత్తడిగా మారి రాకపోకలకు ఇబ్బందిగా మారుతోంది. పొదిలి పేరుకు మేజర్ పంచాయతీ అయినప్పటికీ రహదారుల అభివృద్ధిపై పాలకవర్గం దృష్టి సారించడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. నిత్యం జనసాంద్రతతో ఉండే జూనియర్ కళాశాల రహదారి అధ్వానంగా తయారైంది. 3వ లైన్ నుంచి కాలేజీ వరకు రోడ్డు గోతులమయం కావడంతో నీరు నిలిచి వాహనచోదకులకు అసౌకర్యం కలుగుతోంది. ఈ ప్రాంతంలో నిత్యం వందలాది మంది విద్యార్థులు రాకపోకలు సాగిస్తుంటారు. ఎల్‌కేజీ నుంచి పీజీ వరకు పలు విద్యాసంస్థలు ఉన్నాయి. మురుగు నీటిలో వాహనాలు వెళ్లడం వల్ల నీరు కదిలి దుర్వాసన భరించలేకపోతున్నామని స్థానికులు వాపోతున్నారు. దీనికి తోడు కాలువను ఆక్రమించడంతో మురుగునీరు పోయే మార్గం లేక రోడ్లపైనే ప్రవహిస్తోంది. దోమలు అధికమవడంతో రాత్రిపూట కంటి మీద కునుకు ఉండడం లేదని స్థానికులు చెబుతున్నారు. విశ్వనాథపురం ఆర్‌టీసీ డిపో నుంచి మార్కాపురం అడ్డరోడ్డు వరకు ఇరువైపులా డ్రైనేజీ కాలువలు లేక వర్షపునీరు నిలిచిపోతుంది. కాలువల నిర్మాణాలకు ప్రతిపాదనలు కాగితాలకే పరిమితమయ్యాయి. మున్సిపల్ స్థాయికి ఎదుగుతున్న పొదిలి పంచాయతీలో రహదారులు అధ్వానంగా ఉండడంపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

పాఠశాలల్లో నాణ్యమైన భోజనం అందించాలి

● ఆర్‌డీవో కిశోర్

మార్కాపురం వన్‌టౌన్ : పాఠశాలలకు ఇస్తున్న గ్యాస్ కనెక్షన్లు పొంది విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఆర్‌డీవో పి.కిశోర్ మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులకు సూచించారు. స్థానిక సుధాగ్యాస్ ఏజెన్సీలో మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా 86 పాఠశాలలకు గ్యాస్ కనెక్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా డీఎస్‌వో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పాఠశాలల్లో కట్టెల పొయ్యి మీద వంట చేస్తుండటం వల్ల ఆహారంలో నాణ్యత లోపిస్తుందని, వర్షాకాలంలో కూడా అనేక ఇబ్బందులు పడుతున్నారని వీటిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం గ్యాస్ కనెక్షన్లు పంపిణీకి ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. స్థానిక సుధాగ్యాస్ ఏజెన్సీస్, భారత్ గ్యాస్ ఏజెన్సీస్, పీఎల్‌పీ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీల్లో అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు కనెక్షన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఎస్‌వో ఖాదర్ మస్తాన్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ ఎస్.చంద్రశేఖర్, ఎంఈవో బి.రాందాస్ నాయక్, సుధాగ్యాస్ ఏజెన్సీస్ అధినేత దేవిశెట్టి సుబ్రమణ్యం, భారత్ గ్యాస్ ఏజెన్సీస్ డీలర్ ఎస్.పరమేశ్వరరెడ్డి, పీఎల్‌పీ ఇండేన్ గ్యాస్ డీలర్ పీఎల్‌పీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేస్తున్న ఆర్‌డీవో కిశోర్



విద్యార్థులకు హోమియో మందులు వేస్తున్న డాక్టర్ గిరిధర్

హోమియోతో డెంగ్యూ నుంచి రక్షణ

మార్కాపురం వన్‌టౌన్ : డెంగ్యూ నుంచి రక్షణ పొందేందుకు హోమియో మందులు ఎంతో ఉపయోగపడతాయని ఏరియా వైద్యశాల హోమియో వైద్యుడు పి.గిరిధర్ తెలిపారు. స్థానిక సాయిబాలాజీ మోడల్ పాఠశాలలో శనివారం వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 2 వేల మంది విద్యార్థులకు డెంగ్యూ నివారణ మాత్రలు వేశారు. డెంగ్యూ రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కె.రంగయ్య, ఇన్‌చార్జి సుబ్బారావు, ఏరియా వైద్యశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు చక్కా మాలకొండ నరసింహారావు, డి. ఆర్‌యూసీసీ సభ్యుడు ఆర్‌కేజీ నరసింహులు, పారా మెడికల్ సిబ్బంది షేక్ అబ్దుల్ ఖుద్దూస్, అబ్దుల్లాఖాన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఫొటోగ్రఫీ డే

మార్కాపురం వన్‌టౌన్ : ప్రపంచ ఫొటోగ్రఫీ డే ను మార్కాపురంలో ఫొటోగ్రాఫర్ల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ ఎల్.రవీంద్రనాథ్ చేతుల మీదుగా రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చిరకాలం గుర్తుండేలా జరిగిన సంఘటనలు, సమావేశాలు, ఆత్మీయత, అనురాగాలు ఫొటోలతోనే దృశ్య రూపంలో నిలుస్తాయన్నారు. కార్యక్రమంలో ఫొటోగ్రాఫర్లు పల్లా ఓబయ్య, దొంతా వెంకటేశ్వర్లు గౌడ్, దారివేముల శరత్ కుమార్(బాబి), జి.సురేష్ కుమార్, ఆర్.శ్రీనివాసులు, ఇ.పుల్లారావు, ఆర్. వెంకటేశ్వర్లు, జి.మధుబాబు పాల్గొన్నారు.



రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న డాక్టర్ రవీంద్రనాథ్

మొక్కల పెంపకాన్ని ఉద్యమంలా చేపట్టాలి

పొదిలి : మొక్కల పెంపకాన్ని ఉద్యమంలా చేపట్టాలని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయుడు వీఎం మోహన్‌కృష్ణ పిలుపునిచ్చారు. శనివారం వనం-మనం కార్యక్రమంలో భాగంగా పాఠశాల నుంచి చిన్న బస్టాండ్, పెద బస్టాండ్ మీదుగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు చెట్లను పెంచవలసిన అవసరం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలను నాటడడంతో పాటు వాటి రక్షణ బాధ్యతలను తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ కేవీ రమణారెడ్డి, ఉపాధ్యాయులు పీవీ సుబ్బారావు, యశోద పాల్గొన్నారు.



ర్యాలీలో నిర్వహిస్తున్న దృశ్యం

• సినిమాలు

మార్కాపురం

జగదీశ్వరీ	- జయజానకి నాయక
విజయా	- రారండోయ్
శ్రీనివాస	- నేనేరాజు నేనే మంత్రి
రాధాకృష్ణ	- ఆనందోబ్రహ్మ
సాయిబాలాజీ	- ఫిదా
విశ్వేశ్వర	- లై

పొదిలి

వెంకటేశ్వర	- లై
హరికృష్ణ	- నేనే రాజు నేనే మంత్రి
రామచేంద్ర	- జయ జానకి నాయక

సూక్తి

మనిషి
ఔన్నత్యానికి
కొలబద్ద మేధస్సు
కాదు హృదయం
- మదర్ థెరిసా

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. వియంన ▸ ....
2. రకొత ▸ ....
3. రంశిబి ▸ ....
4. కివాలి ▸ ....

టంగ్ ట్విస్టర్స్



1. If you're keen on stunning kites and cunning stunts,buy a cunning stunning stunt kite.
2. Two tiny tigers take two taxis to town.

ఔనా!

ఆస్ట్రేలియాలో 10 వేల బీచ్‌లు ఉన్నాయి. రోజుకో బీచ్‌ను సందర్శించినా 27 ఏళ్లు పడుతుంది.





ఎవరైనా పిల్లలు బాగా హుషారుగా ఉంటే అబ్బో ఈ అబ్బాయికి తెలివి అంతా ఇంతా కాదు అని అంటుంటారు. మరి నిజంగా తెలివిని పరీక్షించాలంటే? ఓ వ్యక్తిని మేధావిగా గుర్తించాలంటే? అవి తెలుసుకోవడానికే ఓ పరీక్ష ఉంది.. అదే - 'ఐక్యూ(Intelligence Quotient) టెస్ట్. మహామహులే ఆ పరీక్షలో నెగ్గాలంటే తలలు పట్టుకుంటారు. అలాంటిది తెలివితేటల్లో ప్రఖ్యాత శాస్త్రవేత్తలు అల్బర్ట్ ఐన్‌స్టీన్, స్టీఫెన్ హాకింగ్‌ల స్థాయిని దాటేశాడు ఓ తెలుగు కుర్రాడు. అతడే బండి యశ్వంత్.

ఐక్యూ 162.. భాషలు 5

తెలివితేటలకు తూకం వేయాలంటే.. 'ఐక్యూ'(ఇంటెలిజెన్స్ కోషంట్) పరీక్షలో సత్తా చాటాల్సిందే. అందులో నెగ్గితే.. ప్రపంచ మేధావుల జాబితాలో ఒకరిగా పేరు పొందొచ్చు. బ్రిటన్‌లో ఈమధ్యే జరిగిన ఐక్యూ టెస్ట్‌లో మన తెలుగు అబ్బాయి మెరిశాడు. పన్నెండేళ్ల 'బండి యశ్వంత్' 162 మార్కులు గానూ, 162 సాధించి(ఐక్యూ పరీక్షలో అత్యధిక మార్కులు) ఔరా అనిపించాడు. వృత్తిరీత్యా యశ్వంత్ కుటుంబం లండన్‌లోని 'రీడింగ్'లో నివాసముంటుంది. యశ్వంత్ తండ్రి కృష్ణమోహన్, తల్లి మాధవి లత సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా చేస్తున్నారు. కృష్ణమోహన్ స్వస్థలం తెనాలి(గుంటూర్)లోని కొలకలూరు కావడం విశేషం.

బ్రిటన్‌లో ఉన్న 'మెన్సా' క్లబ్ ఐక్యూను పరీక్షించడంలో ఎంతో ప్రఖ్యాతి చెందింది. ప్రపంచంలోనే అతి పురాతనమైన ఐక్యూ క్లబ్ ఇదే కావడం విశేషం. 1964లో రోలాండ్ బెరిల్, డాక్టర్ లాన్స్‌వేర్ కలిసి దీన్ని ప్రారంభించారు.



'నేను ఈ విజయాన్ని నమ్మలేకపోతున్నాను. ఎంతో ఆనందంగా ఉంది. నాకు పజిళ్లు పూర్తి చేయడమంటే భలే సరదా. రూబిక్ క్యూబ్ సాల్వ్ చేసేదాకా పట్టు వదలను. త్వరలోనే ముంబైలో జరిగే 'ప్రపంచ రూబిక్ క్యూబ్ టోర్నమెంట్'లో పాల్గొనబోతున్నాను. నాకు ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టులంటే చాలా ఇష్టం. భవిష్యత్తులో మంచి వ్యాపారవేత్తను కావాలని అనుకుంటున్నాను. కాల్పనిక కథలు చదువుతుంటాను. కొత్త టెక్నాలజీ గురించి ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవుతుంటాను. కరాటేలో బ్లాక్ బెల్ట్ సాధించాను. క్రికెట్ నా ఫేవరేట్ గేమ్. జర్మనీ, ఫ్రెంచి, స్పానిష్ భాషల్లో కూడా మాట్లాడగలను. ప్రస్తుతం లాటిన్, రష్యన్ భాషలను నేర్చుకుంటున్నాను. 'ఆస్ట్రానమీ క్లబ్'లో నేను ఓ మెంబర్‌ని కూడా. నాకు ఇష్టమైన పనిని, మనసు పెట్టి చేస్తాను'.

- యశ్వంత్

ఐక్యూ టెస్ట్ పరీక్ష ఎలా ఉంటుందంటే..

- ఇందులో రెండు పేపర్లు ఉంటాయి. ఒకటి 'కెటెల్ 3బీ పేపర్'. రెండోది 'కల్చర్ ఫెయిర్ స్కేల్'. ఈ రెండూ కలిపి రెండున్నర గంటల పరీక్ష ఇది. మొదటి పేపర్లో 42 ప్రశ్నలుంటే, రెండో దాంట్లో 250 ప్రశ్నలు ఉంటాయి.
- ఇందులో కష్టమైన ఇంగ్లీష్ పదాలకు అర్థాలు, వ్యతిరేక పదాలతో పాటు, బంధుత్వ ప్రశ్నలు, చిక్కులెక్కలు, మెదడు స్థాయిని పరీక్షించే తార్కిక ప్రశ్నలుంటాయి.

నవ్వుల్ నవ్వుల్



ఇద్దరు మేధావుల మాటలు..

మిస్టర్ మేధావి లింగం : ఒరేయ్! నువ్వు గేదె మీద వెళ్తున్నావు కదా. నిన్ను పోలీసులు పట్టుకుంటారు.
మిస్టర్ మేధావి గంగ : ఎందుకురా?
మిస్టర్ మేధావి లింగం : నువ్వు హెల్మెట్ పెట్టుకోలేదు కదా!
మిస్టర్ మేధావి గంగ : ఒరేయ్ ఇది ఫోర్ వీలర్. అందుకే బెల్టు పెట్టుకున్నా చూడు.
మిస్టర్ మేధావి లింగం : !!!!!!!!

చెప్పగలరా?

ఉరిలో ఉన్నా
కానీ గురిలో లేను

మేడలో ఉన్నా
కానీ మేనులో లేను

రాతలో ఉన్నా
కానీ రాయిలో లేను

అయితే ఇంతకీ
నేనెవర్నో
చెప్పగలరా?



రంగులు అద్దండి



జవాబులు


చెప్పగలరా? : ఉడత
జంతర్‌మంతర్ : 1. వినయం 2. కొరత
3. శిబిరం 4. వాకిలి
జంబ్లింగ్ వర్డ్స్ : 1.COLD 2.SOFT
3.RIDE 4.LIKE

జంబ్లింగ్ వర్డ్స్


ఈ కింది పదాలను సరిచేయండి

1. LCOD ▸ ....
2. STOF ▸ ....
3. DERI ▸ ....
4. KELI ▸ ....

దారి కనుక్కోండి



బొమ్మ గీయండి



ఆ నలు'గురి' ఎటు?

(మొదటి పేజీ తరువాయి)

వారు క్రియాశీలక రాజకీయాల్లోకి వచ్చే అవకాశం ఉందన్న విషయాన్ని తేటతెల్లం చేస్తున్నాయి. నిజానికి ఈ నలుగురిలో డాక్టర్ ఉగ్ర మినహా మిగిలిన ముగ్గురూ గత ఎన్నికల్లో పోటీ చేయలేదు. ఉగ్ర కాంగ్రెస్ తరపున బరిలోకి దిగినప్పటికీ చివరి క్షణంలో తప్పుకున్నారు. ఎన్నికల తర్వాత వారంతా సొంత పనులు, వ్యాపారాలపై దృష్టి కేంద్రీకరించారు. అయితే తాజాగా మళ్లీ వారు రాజకీయంగా చురకవుతున్నట్లు ఇటీవల జరుగుతున్న పరిణామాలను బట్టి అర్థమవుతుంది.

నియోజకవర్గానికి రాకపోకలు పెంచిన డాక్టర్ దగ్గుబాటి

దివంగత ఎన్టీఆర్ అల్లుడిగా టీడీపీ ఆవిర్భావం అనంతరం రాజకీయ అరంగేట్రం చేసిన డాక్టర్ దగ్గుబాటి వెంకటేశ్వరరావు 1994 వరకు ఆ పార్టీలో చక్రం తిప్పారు. టీడీపీలో సంక్షోభ సమయంలో చంద్రబాబుకు మద్దతు నిచ్చిన ఆయన అనంతరం ఎన్టీఆర్ టీడీపీలో, ఆ తర్వాత బీజేపీలో పనిచేసి తదనంతరం కొంతకాలం క్రియాశీల రాజకీయాలకు దూరంగా ఉన్నారు. తిరిగి 2004లో కాంగ్రెస్‌లో చేరి పర్చూరు ఎమ్మెల్యేగా గెలుపొందారు. అదే సమయంలో తన సతీమణి పురందేశ్వరిని కూడా రాజకీయాల్లోకి తీసుకువచ్చి బాపట్ల పార్లమెంట్ సెగ్మెంట్ నుంచి పోటీ చేయించగా ఆమె కూడా విజయం సాధించారు. 2009 ఎన్నికల్లోనూ ఆయన పర్చూరు నుంచి గెలుపొందారు. గత ఎన్నికల సమయంలో దగ్గుబాటి క్రియాశీలక రాజకీయాలకు దూరమయ్యారు. ప్రస్తుతం ఆయన సతీమణి పురందేశ్వరి బీజేపీలో ఉన్నప్పటికీ వెంకటేశ్వరరావు ఇటీవల తన సొంత నియోజకవర్గమైన పర్చూరు వైపు దృష్టి సారించినట్లు కనిపిస్తోంది. పిలిచిందే తడవుగా ఏదో సందర్భంలో ఆహ్వానితుల ఇంటికి వెళ్లి పలకరించి రావడం ప్రారంభమైంది. ఆయన కుమారుడి రాకపోకలు కూడా పెరిగాయి. చీరాల నియోజకవర్గంలోని తీరప్రాంతంలో వారు హేచరీని కూడా ప్రారంభించారు. మరోవైపు పురందేశ్వరి బీజేపీలో చురుగ్గా ఉన్నారు. ఆమె కేంద్ర మంత్రిగా, అంతకుముందు బాపట్ల ఎంపీగా ఉన్న సమయంలో కూడా వెళ్లని జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలోని చిన్న పట్టణాలకు సైతం వెళ్లి బీజేపీ సమావేశాల్లో పాల్గొంటున్నారు. నిన్న మొన్నటి వరకూ వ్యాపారపరమైన అంశాలపై ప్రధాన దృష్టి కేంద్రీకరించిన దగ్గుబాటి ఇటీవల నియోజకవర్గానికి రాకపోకలు పెంచడం చర్చనీయాంశమైంది. దీంతో ఆయన రాజకీయ భవితవ్యంపై ఊహాగానాలు పెరిగాయి.

అనుచరులకు మహీధర్ సిగ్నల్స్

కందుకూరు నియోజకవర్గంలో గ్రూపు రాజకీయాల్లో ఆరితేరిన మాజీ మంత్రి మానుగుంట మహీధర్‌రెడ్డి కూడా రాజకీయంగా మళ్లీ చురుకవుతున్న వాతావరణం కన్పిస్తోంది. తండ్రి ఆదినారాయణరెడ్డి మరణానంతరం రాజకీయ రంగ ప్రవేశం చేసిన ఆయన మూడు పర్యాయాలు కందుకూరు నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రిగా పని చేశారు. నియోజకవర్గంలో తనకంటూ ఒక గ్రూపును కొనసాగిస్తున్న ఆయన రాష్ట్ర విభజన అనంతరం తొలిసారి జరిగిన గత ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉన్నారు. ఆ తర్వాత ఏడాది పాటు బహిరంగ కార్యక్రమాల్లో ఎక్కడా కన్పించలేదు. స్వగ్రామమైన మాచవరంలో తనకు ఉన్న మామిడితోటలను అభివృద్ధి చేయడంపై కొంతకాలం దృష్టి సారించారు. వివాహమైన ఇద్దరి కుమార్తెల్లో ఒకరు అమెరికాలో ఉండగా, గత మూడేళ్లలో రెండు పర్యాయాలు వెళ్లి వచ్చారు. అలాంటిది ఇటీవల ఆయన నియోజకవర్గంలో పర్యటనలు పెంచారు. గతంలో పని ఒత్తిడి వలన కొన్ని శుభకార్యాలకు దూరంగా ఉండిపోయారు. అలాగే దశదిన కర్మలకు వీలైనంత వరకు హాజరయ్యే వారు కాదు. ఒక వేళ వెళ్లినా అక్కడ భోజనం చేసేవారు కాదు. అలాంటి ఆయన ప్రస్తుతం నియోజకవర్గానికే పరిమితమయ్యారు. ప్రతి కార్యక్రమానికీ హాజరవుతున్నారు. ఉదయం 8 గంటల ఉంచి మాచవరంలోని తన ఇంటి వద్ద ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు. ఆయా కార్యక్రమాలకు వెళ్లినప్పుడు అక్కడి నుంచి వెంటనే వెనుదిరగకుండా ప్రజలతో మమేకమవుతున్నారు. వీటన్నింటికీ తోడు వచ్చే ఎన్నికల్లో తిరిగి రంగంలోకి వస్తానన్న సంకేతాన్ని ఇప్పటికే ఇచ్చారు. ఆయన ప్రధాన పార్టీల్లో ఏదో ఒక పార్టీ తరపున రంగంలోకి రావాలన్న ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఆయన విషయంలో టీడీపీ, వైసీపీ అధిష్ఠానాలు సానుకూలంగా ఉన్నట్లు సమాచారం. అయితే ఆయా పార్టీల్లో నెలకొన్న కొన్ని పరిస్థితుల దృష్ట్యా మహీధర్‌రెడ్డి చివరకు ఏ పార్టీ పక్షాన చేరతారు? 1994లో మాదిరిగా ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తారా? అనేది చూడాల్సి ఉంది.

వేగం పెంచుతున్న కాశిరెడ్డి

కనిగిరి శాసనసభ్యుడిగా మూడు పర్యాయాలు గెలుపొందడంతోపాటు రాష్ట్ర మంత్రిగా, జడ్పీ చైర్మన్‌గా పని చేసిన ముక్కు కాశిరెడ్డి ప్రస్తుతం స్పీడు పెంచారు. గత ఎన్నికల్లో వైసీపీ నుంచి పోటీ చేసేందుకు సిద్ధమై అన్ని ఏర్పాట్లు చేసుకున్న ఆయనకు చివరి క్షణంలో టిక్కెట్ ఇవ్వకుండా ఆ పార్టీ అధిష్ఠానం షాక్ ఇచ్చింది. దీంతో తీవ్ర నిరాశకు గురైన ఆయన అప్పటి నుంచి రాజకీయాలకు కొంత దూరంగా ఉన్నారు. అదేసమయంలో గ్రానైట్, రియల్ ఎస్టేట్ వ్యాపారాలపై దృష్టి సారించి ఆర్థికంగా స్థిరపడ్డారు. షిర్డీ సాయిబాబా భక్తుడిగా దైవ కార్యక్రమాలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నారు. కాశిరెడ్డి, కుటుంబ సభ్యులు నిర్వహించే బాబా పూజా కార్యక్రమాలను చూస్తే ఇంతకన్నా బాబాకు బలమైన భక్తులు ఉండరేమోనని అనిపిస్తుంది. అలాగే వ్యాపారపరమైన వ్యవహారాలకు కూడా ప్రాధాన్యం ఇచ్చారు. ఇప్పుడు స్పీడు పెంచారు. కొద్దిరోజులు కనిగిరిలో ఉంటే మరికొద్ది రోజులు ఒంగోలు, కొన్ని రోజులు కుమార్తెల వద్ద ఉంటున్నారు. ఇప్పటికీ తనను అనుసరించే ప్రజలతో సంబంధాలను కొనసాగిస్తూనే ఉన్నారు. ప్రత్యేకించి ఇటీవల నియోజకవర్గంలో తనను ఆహ్వానించిన కార్యక్రమాలన్నింటికీ హాజరై అక్కడికి వచ్చిన వారితో గత జ్ఞాపకాలను జ్ఞప్తికి తెచ్చుకుంటూ మాట్లాడుతున్నారు. దీంతో కాశిరెడ్డి ఆలోచన ఏమిటన్న అనుమానాలు మొదలయ్యాయి.

సేవతోపాటు, రాజకీయపరమైన కార్యక్రమాలనూ పెంచిన ఉగ్ర

కాంగ్రెస్ శాసనసభ్యుడిగా ఉండి గత ఎన్నికల్లో కనిగిరి నుంచి అదే పార్టీ తరపున బరిలోకి దిగిన ఉగ్ర నరసింహారెడ్డి చివరి నిమిషంలో తప్పుకున్నారు. ఎన్నికల అనంతరం డీసీసీ అధ్యక్షుడిగా పని చేశారు. ఆ తర్వాత క్రమేపీ వ్యాపారంపై దృష్టి సారించారు. గుంటూరులో ఆయన నిర్వహిస్తున్న అమరావతి వైద్యశాలను అభివృద్ధి చేయడంలో సఫలీకృతులయ్యారు. అయితే క్రమేపీ ఆయన కాంగ్రెస్‌కు దూరమై ఉగ్ర సేన పేరుతో నియోజకవర్గ ప్రజలకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అందుబాటులో ఉంటున్నారు. ఇటీవల కనిగిరిలో శరవేగంగా సొంత కార్యాలయాన్ని కూడా నిర్మించి ఎక్కువగా అక్కడ ఉంటున్నారు. వైద్య శిబిరాల నిర్వహణతోపాటు, సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇచ్చే ఆయన ఇటీవల రాజకీయ అవసరాలకు అనుగుణమైన కార్యక్రమాలను పెంపొందించారు. దీనికితోడు ఆయన టీడీపీలో చేరతారన్న ప్రచారం ముమ్మరంగా జరిగింది. సినీ నటుడు బాలకృష్ణ మద్దతు ఉన్న ఎమ్మెల్యే కదిరి బాబూరావు అందుకు బ్రేక్ వేశారని చెప్పుకుంటున్నప్పటికీ నియోజకవర్గంలో ఉగ్ర సేన పేరుతో కార్యక్రమాలు పెంపొందడం, ఇటీవల ఉగ్ర ముఖ్యమంత్రితోపాటు, ఒకరిద్దరు మంత్రులను కలవడం చర్చనీయాంశమైంది. ఇంకో వైపు అవకాశం వస్తే వైసీపీ, కాకుంటే ఉగ్ర సేన తరపునైనా ఆయన రంగంలోకి వస్తారన్న ప్రచారం ప్రారంభమైంది. దీంతో ఈ నలుగురి రాజకీయ వ్యవహారాలు చర్చనీయాంశంగా మారాయి.

జిల్లాలో ఉన్న మాజీ ప్రజాప్రతినిధుల్లో మార్కాపురం, పూర్వపు కంభం మాజీ శాసనసభ్యులు కె.పి. కొండారెడ్డి, ఉడుముల శ్రీనివాసులరెడ్డి వైసీపీలో చురుగ్గా ఉన్నారు. దర్శి మాజీ శాసనసభ్యుడు డాక్టర్ శివప్రసాద్‌రెడ్డి ఆ నియోజకవర్గానికి వైసీపీ ఇన్‌చార్జిగా కొనసాగుతున్నారు. మార్కాపురం, సంతనూతలపాడు మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి, బి.ఎన్. విజయ్‌కుమార్ ఆయా నియోజకవర్గాలకు టీడీపీ ఇన్‌చార్జిలుగా కొనసాగుతున్నారు. గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు ఇటీవల టీడీపీకి రాజీనామా చేయగా, కందుకూరు మాజీ ఎమ్మెల్యే దివి శివరాం టీడీపీలో చురుగ్గా ఉన్నారు.

పా'లేటు'పల్లి



కనిగిరి : కనిగిరి ప్రాంతంలోని మెట్ట ప్రాంత రైతులు శతాబ్దకాలంగా ఎదురుచూస్తున్న పాలేటిపల్లి రిజర్వాయర్ నిర్మాణ పనులు నత్తతో పోటీ పడుతున్నాయి. 1914 నుంచి ప్రతిపాదనల మధ్య నలుగుతూ రెండేళ్ల క్రితం రిజర్వాయర్ నిర్మాణం ప్రారంభం కాగా పనుల్లో తీవ్ర జాప్యం జరుగుతోంది. రిజర్వాయర్‌కు ప్రధానమైన కుడి ఎడమ కాల్వల నిర్మాణాలకు ఇంత వరకూ సర్వే కూడా పూర్తి కాలేదు. నాలుగు నెలలు క్రితం ప్రభుత్వం రూ. 9 కోట్లు నిధులు కేటాయించినప్పటికీ కాలువ పనులు, భూసేకరణ ప్రక్రియ ఇప్పటి వరకూ ప్రారంభం కాకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది.

కనిగిరి, పి.సి.పల్లి మండలాల్లోని ముద్దపాడు, పాలేటిపల్లి, బట్టుపల్లి, రాచగుండ్లపాడు,లింగోజిపురం గ్రామాల పరిధిలోని 15వందల ఎకరాల మెట్టభూమికి సాగునీటి సౌకర్యం కల్పించేందుకు పాలేటిపల్లి రిజర్వాయర్ నిర్మాణం చేపట్టారు. 2013 ఏప్రిల్‌లో జనరల్ ఫండ్ రూ. 17.88 కోట్లను ప్రభుత్వం మంజూరు చేయడంతో పనులు ప్రారంభమయ్యాయి. ఇందులో రూ. 12.88 కోట్లను మాత్రమే విడుదల చేసింది. వీటిలో రిజర్వాయర్ కట్ట, అలుగు నిర్మాణానికి రూ. 7.58 కోట్లు ఖర్చు చేశారు. విద్యుత్ స్తంభాల తొలగింపునకు మరో రూ. కోటి వెచ్చించారు. మిగిలిన నిధులను ప్రభుత్వం ఇవ్వక పోవడంతో పనులు నిలిచి పోయాయి. రిజర్వాయర్ కుడి, ఎడమ కాలువలను 11.7 కి.మీ మేర నిర్మించాల్సి ఉండగా నిధులు లేక భూసేకరణ జరక్కపోవడంతో ఆ పనులకు అధికారులు టెండర్లు పిలవలేకపోయారు. రిజర్వాయర్ తొట్టి నిర్మాణ పనులకు మాత్రమే 350 ఎకరాలు భూసేకరణ చేశారు. కుడి, ఎడమ కాలువలకు 60 ఎకరాలు భూసేకరణ చేయాల్సి ఉంది.

నాలుగు నెలల క్రితం రూ. 9కోట్లు మంజూరు

నాలుగు నెలల క్రితం పాలేటిపల్లి రిజర్వాయర్ కాలువల నిర్మాణం భూసేకరణకు ప్రభుత్వం రూ. 9 కోట్లు మంజూరు చేసింది. అప్పటికే రిజర్వాయర్ పనులు నిలిచిపోయి మూడేళ్లు దాటింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం మంజూరు చేసిన రూ. 9 కోట్లలో రూ. 5 కోట్లు భూ సేకరణకు, రూ. 2 కోట్లు కాలువల నిర్మాణం, మరో రూ. 2 కోట్లు కాలువల్లో కల్వర్టులు, లైనింగ్‌కు కేటాయించారు. అయితే నిధులకు అవసరమైన సాంకేతిక అనుమతులు లభించలేదు. సాంకేతిక అనుమతులు లేనిదే టెండర్ల ప్రక్రియ చేపట్టే అవకాశం లేక పోవడంతో పనులు ప్రారంభం కాని పరిస్థితి ఏర్పడింది. మరోవైపు భూసేకరణ ప్రక్రియ కూడా ముందుకు సాగడం లేదు.

మెట్ట పంటలే రైతులకు దిక్కు

పాలేటిపల్లి వాగుపై రిజర్వాయర్ నిర్మాణం మొదలై మూడొంతులు పూర్తయి మూడేళ్లు దాటినా ఆయకట్టుభూములు సాగుకు నోచుకోవటం లేదు. వర్షాకాలంలో వచ్చిన నీరు వృథాగా పోవటం మినహా రైతులకు ఏమాత్రం ఉపయోగపడటం లేదు. దీంతో రైతులు సజ్జ, జొన్న, కంది, పొద్దుతిరుగుడు వంటి మెట్టపంటలనే సాగు చేస్తున్నారు.



పనులు వెంటనే ప్రారంభించాలి

పాలేటిపల్లి రిజర్వాయర్ నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలి. దశాబ్దాలుగా దీని కోసం ఎదురుచూస్తున్నాం. ప్రభుత్వాలు మారుతున్నా ప్రాజెక్టు పనులు ముందుకుసాగటం లేదు. నాలుగు నెలల క్రితం కాలువలకు నిధులు మంజూరైనా పనులు ముందుకు సాగలేదు. వెంటనే అధికారులు స్పందించాలి.

\- వీరపనేని చెన్నయ్య, పీసీపల్లి

అనుమతులు వచ్చిన వెంటనే టెండర్లు

పనులు మంజూరుకు అవసరమైన టెక్నికల్ అనుమతి కోసం ప్రతిపాదనలు పంపాం. అనుమతి వచ్చిన వెంటనే టెండర్లు పిలుస్తాం. పెండింగ్ పనులకు రూ. 9కోట్లు నిధులు మంజూరు కాగా రూ. 5 కోట్లు భూ సేకరణకు, రూ. 4కోట్లు కాలువ పనులకు కేటాయించాం. భూసేకరణ రెవెన్యూ పరిధిలో ఉంటుంది.

\- కె. వేణుగోపాల్, డీఈ ఇరిగేషన్, కనిగిరి



రేపు కేంద్ర మంత్రి సుజనా రాక

ఒంగోలు, ఆంధ్రజ్యోతి : కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖా మంత్రి వై. సుజనాచౌదరి సోమవారం ఒంగోలు రానున్నారు. కేంద్ర ప్రభుత్వానికి సంబంధించి అధికారికంగా ఇక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొంటారు. 2022 నాటికి భారత్ స్థానంపై దేశవ్యాప్తంగా విభిన్న వర్గాల వారితో చర్చకు కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఆయా ప్రాంతాలలో అందుకోసం ప్రత్యేకంగా వర్క్‌షాపును నిర్వహించాలని సంకల్పించింది. క్షేత్రస్థాయిలో సర్పంచ్ నుంచి రాష్ట్ర మంత్రి వరకు అలాగే ఉద్యోగులు, యువకులు, విద్యార్థులు ఇతరత్రా వివిధ వర్గాల వారిని ఆ వర్క్‌షాపులకు ఆహ్వానించి వారితో చర్చించనున్నారు. ఐదేళ్లలో భారత్ భవిష్యత్, కేంద్ర ప్రభుత్వ లక్ష్యాలను వివరించడంతోపాటు ఆ విషయంలో వివిధ వర్గాల అభిప్రాయాల సేకరణ లక్ష్యంగా ఈ తరహా వర్క్‌షాపులను ఏర్పాటు చేస్తున్నట్లు సమాచారం. అందులో భాగంగా ఈనెల 21న ఒంగోలులో జరిగే వర్క్‌షాపునకు కేంద్ర ప్రభుత్వం తరపున సుజనా చౌదరి హాజరు కానున్నారు. నగరంలోని గుంటూరు బైపాస్ రోడ్డులో ఉన్న ఎ-1 కన్వెన్షన్ హాలులో సోమవారం ఉదయం పదిన్నరకు వర్క్‌షాపును సుజనా చౌదరి ప్రారంభిస్తారు. పంచాయతీరాజ్ శాఖ పర్యవేక్షణలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని కేంద్రం సూచించింది. తదనుగుణంగా జిల్లా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లా పరిషత్, డ్వామా, డీఆర్‌డీఏ, పంచాయతీ,పీఆర్, గ్రామీణ నీటి సరఫరాలు తదితర జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ వినయ్‌చంద్ చర్చించి వర్క్‌షాపు ఏర్పాట్లకు ఆదేశించారు.

నిరుద్యోగులపై 'బోగస్'ల వల

- పుట్టగొడుగుల్లా వెలుస్తున్న సంస్థలు
- ఉద్యోగాలు ఇప్పిస్తామని బీఎస్‌వీ గ్లోబల్ సొల్యుషన్స్ మోసం
- ఎస్పీకి బాధితుల ఫిర్యాదు



ఒంగోలులో బోర్డు తిప్పేసిన బీఎస్‌వీ కార్యాలయం


నిర్వాహకులు ఇచ్చిన రసీదులను చూపిస్తున్న బాధితులు

ఒంగోలు క్రైం: నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ జిల్లాలో బోగస్‌సంస్థలు ఏర్పాటు చేసి డబ్బులు గుంజి బోర్డు తిప్పేస్తున్నారు. ఇలా ఒకటి కాదు.. రెండు కాదు.. అనేక ఉదంతాలు వెలుగు చూశాయి. గతలో త్రిబుల్‌ఎస్.. మదర్ ఇండియా ఇలా అనేక రకాల పేర్లతో సంస్థలను ఏర్పాటు చేసి నిరుద్యోగులకు వల పన్ని పెద్దమొత్తంలో డబ్బులు వసూలు చేసి బోర్డు తిప్పి వెళ్ళి పోవడం పరిపాటిగా మారింది. ఇంజనీరింగ్‌లు, పోస్టుగ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన నిరుద్యోగులు బోగస్ సంస్థల వలలో పడి విలవిలాడి పోతున్నారు.

తాజాగా ఒంగోలులో మరో ఉదంతం వెలుగులోకి వచ్చింది. గుప్తాస్ స్క్వేర్‌లో మూడో అంతస్తులో బీఎస్‌వీ గ్లోబల్ సొల్యుషన్స్ పేరుతో నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇప్పిస్తామని పత్రికలలో ప్రకటన వేశారు. నెలరోజులు క్రితం సివిల్ ఇంజనీరింగ్ చదివిన వారికి సర్వేయర్ల పోస్టులు ఇప్పిస్తామని ఆ ప్రకటన సారాంశం. అయితే ఆ ప్రకటనకు ఆకర్షితులైన చీరాలకు చెందిన ఇంజనీరింగ్ పట్టభద్రులు సతీష్, అమీర్‌బాషాలు ఒంగోలులో ఉన్న బీఎస్‌వీ గ్లోబల్ సొల్యుషన్స్ ను సంప్రదించారు. ఉద్యోగం రావాలంటే తొలుత రూ.500 ఇచ్చి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అక్కడ సిబ్బంది చెప్పారు. దీంతో వారు ఆ డబ్బును ఇచ్చి వారు తమ పేర్లు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. వారం రోజుల తరువాత ఒక్కొకరు రూ.8వేలు చెల్లించి ఉద్యోగాలలో చేరవచ్చని ఫోన్ సమాచారం అందింది. వెంటనే వారు ఇరువురు ఆ మొత్తం చెల్లించారు. వారం తరువాత ఉద్యోగాలలో చేరవచ్చని అక్కడ సిబ్బంది తెలిపారు. అయితే నెలరోజులు గడిచినా వారికి ఉద్యోగం రాలేదు. ఈలోపు ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన నిరుద్యోగులు ఆశలు వదులుకున్నారు. అయితే సతీష్, అమీర్‌బాషాలు గ్లోబల్ సొల్యుషన్స్ వద్దకు వెళ్లి అక్కడ సిబ్బందిని నిలదీశారు. తమకు ఉద్యోగాలు ఇప్పించండి లేకుంటే తాము ఇచ్చిన డబ్బును తిరిగి చెల్లించాలని నిలదీశారు. అయితే అక్కడ ఉన్న సిబ్బంది మీకు చేతనైనది చేసుకోండి.. అంటూ ఇరువురు నిరుద్యోగులను బెదిరించారు. దీంతో ఇరువురు నిరుద్యోగులు చేసేది ఏమిలేక ఒంగోలు తాలూకా పోలీసులను ఆశ్రయించారు. అయితే వారు చీరాల వెళ్లి అక్కడ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు ఇవ్వాలని ఉచిత సలహా ఇచ్చారు. అక్కడ నుంచి చీరాల వెళితే మీరు ఒంగోలులో ఫిర్యాదు చేయాలని వారు సూచించారు. దీంతో దిక్కుతోచని బాధితులు ఒంగోలులో ఐ-క్లిక్ నుంచి ఈనెల 17న ఒంగోలు తాలూకా పోలీసుస్టేషన్‌కు ఫిర్యాదు చేశారు.

ఎస్పీకి ఫిర్యాదు

ఎంతకీ న్యాయం జరకగపోవడంతో సతీష్, అమీర్‌బాషాలు శనివారం ఒంగోలులో ఎస్పీ సత్యఏసుబాబుకు ఫిర్యాదు చేశారు. తాము మోసపోయామని, న్యాయం కోసం పోలీస్‌స్టేషన్ల చుట్టూ ప్రదక్షిణలు చేసినప్పటికి కనీసం కేసు నమోదు చేయలేదని వాపోయారు. దీంతో ఎస్పీ వెంటనే తాలూకా పోలీస్‌స్టేషన్‌కు వెళ్లాలని చెప్పారు. ఇలా నిరుద్యోగులు జీవితాలతో ఆడుకుంటున్న బోగస్ సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు. ఇంకా అనేకమంది బయటకు చెప్పుకోలేక ఇలాంటి సమస్యతో సతమతమౌతున్నారు.

22న బ్యాంకు ఉద్యోగుల సమ్మె

- సన్నాహాలలో ఉద్యోగ సంఘాల నేతలు
- బెఫి ప్రతినిధులతో రాష్ట్ర అధ్యక్షుడు శోభన్‌బాబు భేటి
- తొమ్మిది ఉద్యోగ సంఘాల ఐక్య ఆందోళన
- బ్యాంకుల పరిరక్షణ, ఎఫ్ఆర్‌డీఐ బిల్లుకు అడ్డుకోవడమే ప్రధానాంశాలు



సమావేశంలో మాట్లాడుతున్న బెఫి రాష్ట్ర అధ్యక్షుడు చిడితోటి శోభన్‌బాబు

ఒంగోలు, ఆంధ్రజ్యోతి: బ్యాంకు ఉద్యోగులు మరోసారి దేశ వ్యాప్తంగా ఒకరోజు సమ్మెకు సన్నద్ధం అవుతున్నారు. వివిధ బ్యాంకులకు చెందిన విభిన్న జెండాలు, అజెండాలతో నడిచే అన్ని యూనియన్లు ఏకంగా ఈనెల 22న సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చాయి. దేశంలోని అన్ని ప్రభుత్వ రంగ బ్యాంకుల ఉద్యోగులు ఈ సమ్మెలో పాల్గొనాలని యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంకు యూనియన్స్(యూఎఫ్‌బీయూ) పిలుపునిచ్చింది. ఉద్యోగుల జీతభత్యాలు వంటి ఆర్థిక అంశాలు కాకుండా ప్రధాన అజెండగా ఈ సమ్మెకు ఉద్యోగ సంఘాలు పిలుపునిచ్చాయి. జిల్లాలోని ప్రధాన బ్యాంకులకు చెందిన వేలాది మంది ఉద్యోగులు ఆరోజున సమ్మెలో పాల్గొనున్నారు. దాదాపు 400 బ్యాంకుల బ్రాంచిలు మూతపడనున్నాయి. బ్యాంకులలో సంస్కరణల పేరుతో కేంద్ర ప్రభుత్వం మొత్తం బ్యాంకింగ్ రంగ మనుగడనే ముప్పు తెచ్చే చర్యలను చేపట్టిందని బ్యాంకు ఉద్యోగ సంఘాలు ధ్వజమెత్తుతున్నాయి. అందులో భాగంగానే ఎఫ్ఆర్‌డీఐ-2017 బిల్లును వచ్చే నెలలో పార్లమెంట్ ఆమోదానికి కేంద్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నదని, ఆ చట్టం అమలులోకి వస్తే బ్యాంకింగ్ రంగం మనుగడే ప్రశ్నార్థకం అవుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏదైనా బ్యాంకు దివాళా తీసినా ఇప్పటి వరకు ఖాతాదారుల డిపాజిట్లకు భద్రత ఉందని, తాజాగా తెస్తున్న బిల్లు అమలులోకి వస్తే ఆ భద్రత కూడా ఉం డదని ఉద్యోగ సంఘ నేతలు చెప్తున్నారు. అంతేకాక బ్యాంకుల విలీనం, కుదింపు, ఉద్యోగుల తగ్గింపు వంటి చర్యలు వేగవంతం చేసే వెసులుబాటును ఆ బిల్లులో పెడుతున్నారని ఆరోపిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో ఆ బిల్లును అడ్డుకోవడం బ్యాంకు ఉద్యోగులకే కాక మొత్తం ప్రజానీకానికి కూడా కలిసి రావాలని ప్రచారం చేస్తున్నారు. అలాగే బ్యాంకులకు గుదిబండగా మారిన ఎన్‌పీఎంలు వసూలు ప్రత్యేకించి కోట్ల రూపాయాలు తీసుకొని ఎగనామం పెడుతున్న కార్పొరేట్ సంస్థలపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించి వసూలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. బ్యాంకింగ్ రంగ పరిరక్షణ ప్రధాన ఎజెండాగా ఈనెల 22న దేశ వ్యాప్తంగా బ్యాంకు ఉద్యోగ సంఘాలు ఐక్యంగా సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చాయి. వివిధ ప్రభుత్వ రంగ బ్యాంకులలో పనిచేసే అటెండర్ నుంచి క్లాస్-3 మేనేజర్ వరకు అన్ని స్థాయిల్లోని ఉద్యోగులు సమ్మెలో పాల్గొంటుండటంతో ఆ రోజున బ్యాంకులు అన్ని మూతపడే అవకాశం ఉంది. కాగా సమ్మె విజయవంతానికి జిల్లాలో వివిధ బ్యాంకు ఉద్యోగ సంఘాలు ఒక వైపు విడివిడిగా ఏ సంఘానికి ఆ సంఘం, మరో వైపు ఉమ్మడిగా సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటికే రెండు విడతలుగా బ్యాంకుల వద్ద మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసనలు, ఎర్రబ్యాడ్జిలతో విధులకు హాజరు, జనరల్‌బాడీ సమావేశాలు నిర్వహించారు. సమ్మె మరో మూడు రోజుల్లో జరగనుండగా ఆయా ఉద్యోగ సంఘాల ముఖ్యనేతలు ఎక్కడిక్కడ సమావేశమై ఏర్పాట్లు సమీక్షిస్తున్నారు.

అందులో భాగంగా శనివారం ఒంగోలులోని యూనియన్ బ్యాంకు ఆవరణలో బెఫి జిల్లా ప్రతినిధుల సమావేశం జరిగింది. ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చిడితోటి శోభన్‌బాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్కరణల ముసుగులో ప్రభుత్వం బ్యాంకింగ్ రంగంపై తీవ్రంగా దాడి చేస్తున్నదని, దానిని ఎదుర్కొని ఈ రంగాన్ని పరిరక్షించుకునేందుకు ఉద్యోగులు ముందుండాలన్నారు. అలాగే మొత్తం బ్యాంకింగ్ వ్యవస్థకే గొడ్డలిపెట్టువంటిదైన ఎఫ్ఆర్‌డీఐ-2017 బిల్లును ప్రజల మద్దతును కూడా గట్టి అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. బ్యాంకుల నుంచి కోట్లాది రూపాయాలు పొంది ఎన్‌పీఏలు చేసిన బడా కార్పొరేట్ కంపెనీల నుంచి ఆ మొత్తం వసూలుకు ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బెఫి జిల్లా అధ్యక్షుడు సురేంద్రకుమార్, ఏపీజీబీ రీజినల్ కార్యదర్శి నాగరాజు, సిండికేట్ బ్యాంకు ఉద్యోగుల సంఘం నాయకుడు టీఎల్.ప్రసాద్, బెఫి ప్రతినిధులు సత్యనారాయణ, రాజేంద్ర, మహేష్, విద్యప్రియ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఏఐడీఈఏ ఇతర బ్యాంకు ఉద్యోగ సంఘాల నేతలు కూడా సమ్మెకు సన్నాహాలు చేస్తున్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్


మాట్లాడుతున్న కలెక్టర్ వినయ్‌చంద్

ఒంగోలు కలెక్టరేట్ : జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వినయ్‌చంద్ ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ నుంచి శనివారం సాయంత్రం ఎంపీడీవోలు, తహసీల్దార్లు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సెప్టెంబర్ 10వతేదీ వరకు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామ పంచాయతీలు, మునిసిపాలిటీల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని, పంచాయతీల్లో సాధారణ, ఆర్థిక సంఘం నిధులతో ఫాంగింగ్ మిషన్లు కొనుగోలు చేయాలని చెప్పారు. గత ఆరు నెలలుగా దర్శి, చీమకుర్తి మండలాల్లో డెంగ్యూ, మలేరియా కేసులు ఎక్కువగా నమోదు అవుతున్నాయని, నియోజకవర్గ ప్రత్యేకాధికారులు ఆయా శాఖలతో సమన్వయం చేసుకొని ప్రజానీకం వ్యాధుల బారిన పడకుండా చూడాల్సిన అవసరం ఉందన్నారు. అందుకోసం ప్రత్యేక కార్యచరణ రూపొందించుకొని అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మండల స్థాయి అదికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి అక్కడ పరిస్థితులను తెలుసుకుని పారిశుధ్య కార్యక్రమాలను చేపట్టాలన్నారు. కాలువల్లోని మురుగు తొలగించడంతో పాటు చెరువులపై కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ వినయ్‌చంద్ సూచించారు. ఈ కాన్ఫరెన్స్‌లో డీఎంహెచ్‌వో డాక్టర్ యాస్మిన్, ఏపీవీపీ కో ఆర్డినేటర్ డాక్టర్ ఉషా, అడిషనల్ డీఎంహెచ్‌ఓ డాక్టర్ పద్మావతి, డాక్టర్ రవి తదితరులు పాల్గొన్నారు.

నేడు గ్రంథావిష్కరణలు

ఒంగోలు కల్చరల్: నగరంలో ఆదివారం ఉదయం 10 గంటలకు ముస్లిం రచయితల సంఘం ఆధ్వర్యంలో జై జవాన్, అమ్మకువందనం గ్రంథాల ఆవిష్కరణ జరుగనుంది. ప్రకాశం జిల్లా రచయితల సమాఖ్య ఆధ్వర్యంలో జి.వి.పూర్ణ చందు రచించిన ఆహారం ఆరోగ్యం గ్రంథావిష్కరణ సాయంత్రం 5 గంటలకు జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జరగనుంది.

చినుకుపడితే చిత్తడే

నగరంలో శనివారం కురిసిన వర్షంతో రోడ్లు చిత్తడిగా మారాయి. ఆయా ప్రాంతాలలో రాకపోకలకు వాహనదారులు, ప్రజలు అవస్థలు పడ్డారు. అందుకు నిదర్శనం ఈ చిత్రాలు.


పీవీఆర్ మైదానం...


ఆర్‌పీ రోడ్డులో వర్షం నీరు


త్రోవగుంట ఆటోనగర్‌లో చిత్తడిగా మారిన రోడ్డు


వర్షపు నీటితో బురదగా కొత్త కూరగాయల మార్కెట్ స్థలం


త్రోవగుంట ఆటోనగర్


సమతానగర్ రోడ్డులో...


మంగమ్మ కళాశాల జంక్షన్ వద్ద రోడ్డుపై నీరు

పర్యావరణ సైకత గణపతి విగ్రహ ఏర్పాటు

ఒంగోలు కలెక్టరేట్ : ఒంగోలు నగరంలో పర్యావరణ పరిరక్షణ కోసం రానున్న వినాయక చవితి సందర్భంగా పర్యావరణ హిత సైకత గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్లు వలంటీర్ ఎన్విరాన్‌మెంట్ ఆర్గనైజేషన్ ఛైర్మన్ జి.వీరభద్రాచారి తెలిపారు. స్థానిక బీసీ సంక్షేమ సాధన సమితి కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రంగారాయుడు చెరువు ప్రాంగణంలో 15 అడుగుల పొడవు, నాలుగు అడుగుల వెడల్పుగల సైకత గణపతి ఇసుకతో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈనెల 25 నుంచి 31వ తేదీ వరకు ప్రతిరోజు పూజా కార్యక్రమాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు మద్దులూరి శ్రీనివాసరావు, పిల్లుట్ల సుధాకర్, సిహెచ్.సుబ్బారావు, ఎస్.శ్రీనివాసరావు, ఈశ్వరరావు, మోహన్, విమోచన స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు రావిపాటి హనుమంతరావు, బి.ఎం.బి.శర్మ, అజయ్‌భువన, అమన్‌సాయి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

గ్రామసభలలో అర్జీలు

ఒంగోలు రూరల్ : ఒంగోలు మండలంలో శనివారం కార్యదర్శులు, వీఆర్వోలు గ్రామసభలు నిర్వహించారు. త్రోవగంటలో వీఆర్వో సూర్యనారాయణ, యరజర్లలో ప్రవీణ్, ముక్తినూతలపాడులో పద్మజనాయుడు, కొప్పోలులో కె.జయలక్ష్మి, సర్వేరెడ్డిపాలెం, వెంగముక్కపాలెంలో సురేష్, బోద్దులూరివారిపాలెంలో రామకృష్ణ, చేజర్లలో నాంచార్లు గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు అర్జీలు అందజేశారు.

విస్తృతంగా మొక్కలు నాటాలి

ఒంగలు రూరల్: వర్షాలు కరుస్తున్నందున నియోజకవర్గంలో మొక్కలు నాటే కార్యక్రమం విస్తృతంగా చేపట్టాలని ప్రత్యేక అధికారి బి.అన్నపూర్ణ అన్నారు. ఒంగోలు మండల పరిషత్ కార్యాలయంలో శనివారం సాయంత్రం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలలో మొక్కలు నాటేముందుగా కుంటలు తీసుకోవాలన్నారు. ప్రతినెలా రెండు కి.మీ సీసీ రోడ్లు వేసి పూర్తి చేయాలన్నారు. ఉపాధి కూలీలకు గతంలో రావాల్సిన కూలి డబ్బులు బ్యాంకుల్లో పడే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎం.వెంకటేశ్వరరావు, కొత్తపట్నం ఎంపీడీవో ఇందురేఖ, ఒంగోలు మండల ప్రత్యేకాధికారి రవికుమార్, ఈవోఆర్‌డీ ఎ.బాలచెన్నయ్య, పీఆర్‌ఏఈ శివప్రసాదు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ఎస్.సతీష్‌చంద్ర, ఏపీవో కె.విజయకుమారి, ఏపీవో కె.నాగరాజు వివిధ మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

ఏసీబీ డీఎస్పీ శంకరరెడ్డికి సన్మానం

ఒంగోలు క్రైం : ఇండియన్ పోలీసు మెడల్‌కు ఎంపికైన తిరుపతి ఏసీబీ డీఎస్పీ ఎ.శంకరరెడ్డిని శనివారం రాత్రి స్థానిక హైదరీక్లబ్‌లో సన్మానించారు. ఈ కార్యక్రమానికి నెహ్రూ యువ కేంద్ర మాజీ కోఆర్డినేటర్ చంద్రమోహన్‌రెడ్డి అధ్యక్షత వహించారు. జిల్లా క్యారమ్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా, హైదరీ క్లబ్ సభ్యులుగా పనిచేస్తున్న శంకరరెడ్డికి ఆత్మీయ సత్కారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఒంగోలు డీఎస్పీ జి.శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శంకరరెడ్డి జిల్లాకు చిరపరిచుతుడని, ప్రజలతో మమేకమై పనిచేసి పోలీసు శాఖకు మంచి గుర్తింపు తెచ్చారని అన్నారు. ఎస్సైగా, సీఐగా జిల్లాలో అనేక ప్రాంతాలలో పనిచేసి ప్రజల మన్ననలు పొందారన్నారు. అనంతరం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో హైదరీ క్లబ్ కార్యదర్శి వెంకట్రావు, సీనియర్ జర్నలిస్టు రామకృష్ణ, మీడియా కెమెరామెన్ అధ్యక్షుడు ఇఫ్తేకర్‌బాషాలు పాల్గొన్నారు.



శంకరరెడ్డిని సత్కరిస్తున్న డీఎస్పీ శ్రీనివాసరావు

ఆటోలో బ్యాగ్ వదిలివెళ్లిన మహిళ

డ్రైవరు నుంచి బంగారం, పట్టు చీరలు రికవరీ

ఒంగోలు క్రైం : ఆటోలో ప్రయాణిస్తున్న ఓ మహిళ బ్యాగ్ వదిలి వెళ్లింది. అయితే ఆటోడ్రైవర్ ఐదురోజులుగా బ్యాగ్‌లో ఉన్న బంగారం, పట్టు చీరలను దాచి పెట్టి బయటకు పొక్కకుండా జాగ్రత్త పడ్డాడు. ఈ ఘటన ఈనెల 14న నగరంలోని సత్యనారాయణ పురంలో జరిగింది. చావలి భువనేశ్వరి సెంట్రల్ పార్కులో తన బంధువుల శుభకార్యానికి వెళ్లి తిరిగి ఇంటికి వెళ్లేందుకు ఆటో ఎక్కింది. సత్యనారాయణ పురం నాల్గో లైనులో బంగారు ఆభరణాలు, పట్టుచీరలు ఉన్న బ్యాగ్‌ను మరిచిపోయి దిగి వెళ్లింది. ఈ మేరకు తాలూకా పోలీసుస్టేషన్‌లో శనివారం ఫిర్యాదు చేశారు. అయితే పోలీసులు, బాధితులు ఆటోడ్రైవర్ ఆచూకీ తెలుసుకుని బంగారపు ఆభరణాలు, పట్టుచీరలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది.

24న స్వయం ఉపాధి రుణాలకు ఇంటర్వ్యూలు

ఒంగోలు రూరల్: ఒంగోలు మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 24న ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, మైనార్టీ నిరుద్యోగ యువతకు బ్యాంకు రుణాలకు ఇంటర్వ్యూలు జరుగుతాయని ఎంపీడీవో ఎం.వెంకటేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు ఆయా వర్గాల యువకుల నుంచి 234 అర్జీలు వచ్చినట్లు తెలిపారు. 28వ తేదీన ఎస్సీలకు 319 మందికి బ్యాంకు రుణాలకు ఇంటర్వ్యూలు జరుగుతాయని చెప్పారు.

రేపు తపాలా శాఖ జీడీఎస్ ఉద్యోగుల భారీ ర్యాలీ, ప్రదర్శన

ఒంగోలు వ్యవసాయం: అఖిల భారత గ్రామీణ డాక్ సేవక్‌ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 21వ తేదీన జిల్లాలోని డాక్ సేవకులు కర్నూల్ రోడ్డులోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద నుంచి భాగ్యనగర్‌లోని సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీసు కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు జీడీఎస్ ఉద్యోగుల సంఘ నాయకులు తెలిపారు. దేశవ్యాప్తంగా జీడీఎస్ ఉద్యోగులు చేపట్టిన సమ్మె నాల్గో రోజుకు చేరుకుంది. స్థానిక ప్రధాన తపాలా కార్యాలయ ఎదుట చేపట్టిన ధర్నా కార్యక్రమంలో వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రెసిడెంట్ ఎన్.శ్రీనివాస్‌కుమార్, సంఘ నాయకులు కె.బి.మీరావలి, ఎన్.బసవయ్య, సత్యనారాయణ, రఫీ, పూర్ణచంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

మిరపలో అధిక దిగుబడులు సాధించాలి

ఒంగోలు వ్యవసాయం: మిరప పంటలో విచక్షణా రహితంగా ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి సంప్రదాయ పద్ధతిలో సాగు చేసి అధిక దిగుబడుల సాధించాలని విశ్రాంత వ్యవసాయసాయ శాస్త్రవేత్త డి.సత్యనారాయణరెడ్డి అన్నారు. ప్రాంతీయ ఉద్యాన శిక్షణ సంస్థ ఆవరణలో జిల్లా మిరప రైతులకు సంస్థ ప్రిన్సిపాల్ ఈదర వెంకటేశ్వర్లు అధ్యక్షతన శనివారం శిక్షణ తరగతులు జరిగాయి. సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ మిరప రైతులు సమగ్ర సాగు వ్యవసాయ పద్ధతులు పాటించి ఖర్చులు తగ్గించుకోవాలన్నారు. శిక్షణ తరగతులలో ఉద్యాన సహాయ సంచాలకులు ఎం.హరిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

కోదండరాముడికి పంచామృతాభిషేకం

ఒంగోలు రూరల్: మండలంలోని వలేటివారిపాలెం గ్రామంలో కోదండరామస్వామి దేవాలయంలో శ్రావణ మాస, పునర్వసు నక్షత్రం, ఆఖరి శనివారం సందర్భంగా సీతారామలక్ష్మణ స్వాములకు పంచామృతాలతో అభిషేక కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం నూత న వస్త్రాలు, పూలతో అలంకరించారు.



నేడు మాగుంట రాక

ఒంగోలు కలెక్టరేట్ : ఎమ్మెల్సీ, టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఆది, సోమవారాల్లో ఒంగోలులో జరిగే పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఆదివారం సాయంత్రం రామనగర్‌లోని కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. సోమవారం ఉదయం పదిన్నర గంటలకు ఎ1 కన్వెన్షన్ హాలులో కేంద్ర మంత్రి సుజనా చౌదరి ఆధ్వర్యంలో జరిగే ఇండియా సోల్డ్ బి ఇన్ 20222 చర్చావేదికలో పాల్గొంటారు. సాయంత్రం నాలుగు గంటలకు నగరంలో జరిగే పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు.

మందబైలు భూమిని ఆక్రమిస్తే చర్యలు : తహసీల్దార్

బల్లికురవ: బల్లికురవ మండలం కొణిదెన గ్రామంలో ఉన్న మందబైలు ప్రభుత్వ భూమిని ఎవరైనా ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ సుధాకర్ శనివారం హెచ్చరించారు. కొణిదెన గ్రామం సర్వే నెంబరు 179లో ఉన్న మందబైలు భూమిని కొందరు ఆక్రమించుకునేందుకు దున్నారని వస్తున్న సమాచారంతో తహసీల్దార్ స్థానిక పోలీసుస్టేషన్‌కు సమాచారం అందించారు. మందబైలు భూమి ఆక్రమణ చట్టరీత్యా నేరమని తహసీల్దార్ వివరించారు.

అర్హులందరికీ ఇళ్లు మంజూరు

● బేస్‌మెంట్ వేసుకున్న వారందరికీ ఎన్టీఆర్ గృహాలు
● ఎమ్మెల్యే రవికుమార్

అద్దంకి: అర్హులందరికీ ఇళ్లు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే రవికుమార్ పేర్కొన్నారు. శనివారం అద్దంకి ఎంపీడీవో కార్యాలయంలో హౌసింగ్ పీడీ ఎం.శ్రీనివాసరావుతో కలిసి నియోజకవర్గంలోని అన్ని మండలాల హౌసింగ్ అధికారులతో గృహనిర్మాణ పురోగతిపై ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. గ్రామాల వారీగా మంజూరైన ఇళ్లు, వివిధ దశల్లో ఉన్న నిర్మాణాలపై క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి జాబితా తయారు చేయాలన్నారు. ఇళ్లు మంజూరై నిర్మించుకునేందుకు సిద్ధంగా లేకపోతే వారిచేత లిఖిత పూర్వకంగా రాయించి వారి స్థానంలో మరో లబ్ధిదారుని ఎంపిక చేయాలని ఎమ్మెల్యే చెప్పారు. కొత్తగా ఇళ్లు నిర్మించుకోవాలనుకునే వారు ఫౌండేషన్ వేసుకుంటే మంజూరు చేస్తామన్నారు. అద్దంకి నియోజకవర్గంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ చూపి ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం కింద 4500 ఇళ్లు, పీఎంఏవైపై కింద మరో 245 ఇళ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇప్పటికే మంజూరు పత్రాలు ఇచ్చిన ఇళ్లు కాక మరో 1500 వరకు ఇళ్లు మంజూరు చేసే అవకాశం ఉందని తెలిపారు. ముంపు గ్రామాల పునరావాస కాలనీల్లో ఇళ్ల మంజూరు విషయం ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళతానని చెప్పారు. బిల్లుల చెల్లింపు, ఇళ్ల మంజూరు తదితర అంశాలలో లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని కోరారు. గతంలో ఇళ్ల నిర్మాణం చేసుకొని నిలిచిపోయిన బిల్లుల చెల్లింపుతోపాటు ఒక్కో లబ్ధిదారునికి అదనంగా రూ.25 వేల చొప్పున ప్రభుత్వం చెల్లింపు చేస్తుందని తెలిపారు.


అద్దంకి కొండ వద్ద స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రవికుమార్, అధికారులు

అపార్టుమెంట్‌ల నిర్మాణానికి స్థల పరిశీలన

అద్దంకి పట్టణంలోని ఇళ్లు లేనివారికి హౌసింగ్ ఫర్ ఆల్ పథకం ద్వారా ఇళ్లు మంజూరు కోసం అద్దంకి కొండ వద్ద 13.20 ఎకరాల స్థలాన్ని కేటాయించిన నేపథ్యంలో శనివారం అధికారులతో కలిసి ఎమ్మెల్యే రవికుమార్ పరిశీలించారు. 1520 ప్లాట్‌లతో జి ప్లస్ 3 అపార్టుమెంట్‌లను అన్ని మౌళిక వసతులతో నిర్మించడం జరుగుతుందన్నారు. 430, 365, 300 చదరపు అడుగుల విస్తీర్ణాలతో అపార్టుమెంట్‌లను నిర్మిస్తామని, అపార్టుమెంట్‌ల నిర్మాణం కోసం ఒక్కో లబ్ధిదారునికి ప్రభుత్వం రూ.3లక్షల సబ్సిడీ అందజేస్తుందని, మిగిలిన దానిలో కొంత మొత్తాన్ని బ్యాంక్ ద్వారా రుణం మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే అద్దంకి పట్టణంలో అపార్టుమెంట్‌లలో ప్లాట్ల కోసం 1510 మంది జాబితాతో ఆమోదం కోసం పంపామని, మరో 610 మంది ఇటీవల దరఖాస్తు చేసుకున్నారని కమిషనర్ నారాయణరావు వివరించారు. అవసరమైతే మరికొన్ని అపార్టుమెంట్‌లను అదనంగా మంజూరు చేయిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఆర్డీవో శ్రీనివాసరావు, హౌసింగ్ పీడీ ఎం.శ్రీనివాసరావు, ఏపీ టిట్కో ఈఈ వేణుగోపాలరావు, ఈఈ నాగేశ్వరరావు, డీఈ వెంకటస్వామి, తహసీల్దార్ బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు అన్నగారి సంతలో ఆర్టీసీ ఆధ్వర్యంలో వనిత, క్యాట్ కార్డుల మేళా

అద్దంకిటౌన్: ఆర్టీసీ వనిత కార్డ్ పథకంలో భాగంగా ఆదివారం అద్దంకి వ్యవసాయ మార్కెట్ యార్డులో జరిగే అన్నగారి సంతలో ప్రజలకు వనిత, క్యాట్ కార్డుల విక్రయ కేంద్రాన్ని నిర్వాహిస్తున్నామని డిపో మేనేజర్ బెల్లం రామ్మోహనరావు శనివారం ప్రకటనలో తెలిపారు. వనిత, క్యాట్‌కార్డు కావాల్సిన వారు ఫొటో, తెల్ల రేషన్ కార్డు జిరాక్స్ తెచ్చుకోవాన్నారు. ఈ నెల 17 నుంచి 31వ తేదీ వరకు ఈ కార్డులను బస్టాండ్‌లో కూడా విక్రయించడం జరుగుతుందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

పుస్తకాలు, పెన్నుల పంపిణీ

మేదరమెట్ల: రావినూతల ఎస్టీకాలనీలో ఉన్న ఆదిఆంధ్ర పాఠశాలలో 60 మంది విద్యార్థులకు శనివారం రావినూతలలో పాఠశాల పూర్వ విద్యార్థి చాట్ల మనోహరర్ సుమారు రూ.7 వేలు వెచ్చించి పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు భాగ్యరాణి, ఎస్ఎంసీ చైర్మన్ కొలకలూరి మహేష్, కొలకలూరి కుమారి పాల్గొన్నారు.

150మందికి వైద్య పరీక్షలు

బల్లికురవ: గొర్రెపాడు గ్రామంలో ఒంగోలు కిమ్స్ వైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం జరిగింది. డాక్టర్ నందకిశోర్ 150మంది రోగులకు పరీక్షలు జరిపి మందులను పంపిణీ చేశారు. వైద్యశాల ప్రతినిధి మహేష్, సర్పంచ్ ముండ్రు వెంకటరత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి పాఠశాలకు గ్యాస్ పొయ్యిలు

సంతమాగులూరు: సంతమాగులూరు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు గ్యాస్ కనెక్షన్ ఇవ్వటం జరుగుతుందని ఎంఈవో కోటేశ్వరరావు తెలిపారు. శనివారం స్థానిక మండల విద్యావనరుల కేంద్రంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల హెచ్ఎంలతో సమావేశం నిర్వహించారు. పాఠశాలలోని కుకింగ్ ఏజెన్సీల వివరాలు, వారి బ్యాంకుఖాతాల వివరాలను వెంటనే అందజేయాలని ఎంఈవో సూచించారు.

ఎమ్మెల్యే నివాళి

పంగులూరు: ముప్పవరం గ్రామానికి చెందిన ఉదయగిరి ఆంజనేయులు(42) శనివారం మృతి చెందగా ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ సందర్శించి నివాళులర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించారు. కుక్కపల్లి ఏడుకొండలు, రావూరి రమేష్, రౌతు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఆస్తి విషయమై ఘర్షణ

అద్దంకి: ఆస్తి విషయమై రెండు కుటుంబాల మధ్య ఘర్షణ చోటు చేసుకొని ఇరు వర్గీయులు పోలీసులను ఆశ్రయించారు. వివరాల్లోకి వెళితే అద్దంకి మండలంలోని బొమ్మనంపాడుకు చెందిన రెండు కుటుంబాల మధ్య ఆస్తి విషయంలో వివాదం కొనసాగుతుంది. దీంతో అద్దంకి పట్టణంలోని కాకానిపాలెంలో ఇంటి నిర్మాణానికి ఓ కుటుంబం ఇటీవల శంకుస్థాపన చేసుకున్నారు. ఆ స్థలాన్ని మరో కుటుంబానికి చెందిన వ్యక్తులు శనివారం సెల్‌ఫోన్‌తో ఫొటోలు తీశారు. దీంతో రెండు కుటుంబాల సభ్యులు మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. బొమ్మనంపాడులో ఇరు వర్గీయుల మధ్య పచ్చిగడ్డి వేస్తే బగ్గుమనే పరిస్థితి ఉండగా రెండు కుటుంబాలు చెరో వర్గానికి చెందిన ప్రముఖ నాయకులు కావడంతో వివాదం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇరు వర్గీయులు సమస్యను పోలీసుల దృష్టికి తీసుకుపోయారు. స్థలానికి సంబంధించిన సమస్య కావడంతో తమ పరిధిలోకి రాదని ఎస్ఐ సుబ్బరాజు ఇరు వర్గీయులకు వివరించారు

ఘనంగా పోలేరమ్మ పొంగళ్లు

అద్దంకిటౌన్ : అద్దంకి పట్టణంలోని వడియరాజుల పోలేరమ్మ పొంగళ్ల కార్యక్రమం శనివారం ప్రారంభమైయ్యాయి. ఈ సందర్భంగా అమ్మవారికి పులగాపన కార్యక్రమంలో భాగంగా నీరు పోశారు. ఆదివారం ఉదయం పొంగళ్లు జరుగుతాయిని సాయంత్రం స్థానిక కళామందిర్ హాల్ సమీపం నుంచి అమ్మవారి గుడి వరకు సంబరం జరుగుతుందని వడియరాజులు తెలిపారు.

ఉపాధ్యాయులకు సన్మానం

పంగులూరు: ఎనిమిదేళ్లపాటు ఉత్తమ విద్యా బోధనతో విస్తృత సేవలు అందించిన ఉపాధ్యాయులను కల్లంవారిపాలెం గ్రామస్తులు శనివారం రాత్రి ఘనంగా సత్కరించారు. బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు జ్యోతిర్మయిబాబు, మస్తాన్‌వలి, సీతారామాంజనేయులను గ్రామస్తులు శాలువాలతో సత్కరించి వారి సేవలను కొనియాడారు. ఉప సర్పంచ్ గుడిపాటి మల్లారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భవనం నాగిరెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు పి. వెంకటలక్ష్మి, ఎస్ఎంసీ చైర్మన్ జొన్న హరిబాబు హెచ్ఎం సూర్యకుమారి, భవనం హనుమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు

అద్దంకి: ఇసుక లోడింగ్, రవాణా కోసం ప్రభుత్వం నిర్దేశించిన ధరల మేరకే వసూలు చేయాలని మైనింగ్ అసిస్టెంట్ జియాలజిస్టు నాగేశ్వరరావు అన్నారు. ఇసుక ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందన్నారు. ఇసుక రవాణాలో అధిక మొత్తంలో వసూలు చేయకుండా ఉండేందుకు ప్రభుత్వం ధరలను నిర్దేశించిందని ఆయన చెప్పారు. జిల్లాలో ఎక్కడ నుంచి ఎక్కడికైనా ఇసుకను తరలించుకోవచ్చని తెలిపారు. ట్రాక్టర్‌కు ఇసుక లోడింగ్ చేసినందుకు రూ.300, 5 కి.మీ వరకు రవాణాకు రూ.400, 10 కి.మీ వరకు రూ.600 మాత్రమే చెల్లించాలన్నారు. 10 కిమీ దాటిన తరువాత ప్రతి కి.మీనకు రూ.35 చొప్పున చెల్లించాలన్నారు. అద్దంకి ప్రాంతంలో రామాయపాలెం వద్ద ఒక రీచ్, చక్రాయపాలెం వద్ద రెండు రీచ్‌లు గుర్తించడం జరిగిందన్నారు. రీచ్‌ల వద్ద ఇసుక లోడింగ్‌కు యంత్రాలను వినియోగించకూడదని, నిబంధనలు ఉల్లంఘించి ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. తహసీల్దార్ బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఇసుక రీచ్‌లను పరిశీలించారు. రీచ్‌ల హద్దులను గుర్తించారు.


అద్దంకి తహసీల్దార్ కార్యాలయం వద్ద ఇసుక లోడింగ్ రవాణా చార్జీలను తెలిపే ఫ్లెక్సీని పరిశీలిస్తున్న జియాలజిస్టు నాగేశ్వరరావు, తహసీల్దార్ బ్రహ్మయ్య

పర్యావరణ పరిరక్షణ కోసం యువత నడుం బిగించాలి

● హైకోర్టు న్యాయమూర్తి ఎ.రామలింగేశ్వరరావు

అద్దంకి: పర్యావరణ పరిరక్షణకోసం యువత నడుం బిగించాలని హైకోర్టు న్యాయమూర్తి ఎ.రామలింగేశ్వరరావు అన్నారు. వనం-మనం కార్యక్రమంలో భాగంగా శనివారం సాయంత్రం రోటరీ క్లబ్ ఆఫ్ శింగరకొండ, గ్రామభారతి ట్రస్టుల ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణపై అద్దంకి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన హైకోర్టు న్యాయమూర్తి రామలింగేశ్వరరావు మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువత చేతిలో ఉన్నందున పర్యావరణ పరిరక్షణపై వారికి అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రస్తుతం సూర్యరశ్మి నుంచి పొందే విటమిన్ డిని కూడా కొనుగోలు చేయాల్సిన దుస్థితి నెలకొందన్నారు. ముంబై లాంటి నగరాల్లో ఆక్సిజన్‌ను కూడా కొనుగోలు చేయాల్సి వస్తుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. భూమికొరత ఏర్పడటంతో పాటు చెట్ల నరికివేత పెరిగిపోవడంతో వాతావరణ సమతుల్యత లోపిస్తుందన్నారు. మనిషికి మనిషే శత్రువుగా మారారన్నారు. యువత సన్మార్గంలో నడిచి దేశాభివృద్ధికి తోడ్పాటునందించాలని సూచించారు. ముందుగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాదుల అసోసియేషన్ అధ్యక్షుడు ధనుంజయరావు, కార్యదర్శి బాచిన హనుమంతరావు, ఒంగోలు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బొడ్డు భాస్కరరావు, అద్దంకి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రామకృష్ణ, రోటరీ క్లబ్ ఆఫ్ శింగరకొండ అధ్యక్షురాలు నర్రా శ్రీలక్ష్మి, గ్రామ భారతి ట్రస్టు అధ్యక్షుడు గంటా రామారావు, రమేష్, ఉదయభాస్కర్, వీరవల్లి రుద్రయ్య, నరసింహారావు, బాషా, రఫీ, జ్యోతి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.


మొక్కను నాటుతున్న జడ్జి రామలింగేశ్వరరావు

సినిమాగైడ్

అద్దంకి

కళామందిర్ - జయ జానికీ నాయక
శ్రీరామ - ఆనందో బ్రహ్మ
వీఎన్ఎస్- నేనేరాజు-నేనేమంత్రి
మినీవీఎన్ఎస్ - లై

మేదరమెట్ల

నారాయణ
చిత్రాలయ - జయ జానికీ నాయక

నేడు అవగాహన సదస్సు

చీరాలఅర్బన్ : పేరాల గోలి సదాశివరావు కళ్యాణమండపంలో ఆదివారం ఉదయం యాదవజీవితచరిత్ర-దేశభక్తియుత వీరోచిత పాత్రపై అవగాహన సదస్సు జరుగుతుందని యాదవ రచయితల సంఘం చీరాల ఏరియా కన్వీనర్ ఎం.సాంబశివరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మాజీమంత్రి డాక్టర్ పాలేటి రామారావు, మాజీ ఎంపీ చిమటా సాంబు, బాపట్ల మున్సిపల్ ఛైర్‌పర్సన్ తోట మల్లేశ్వరి, ఎంపీపీ గవిని శ్రీనివాసరావు, జానపదసాహిత్య పరిశోధకులు ప్రొ. జయధీర్ తిరుమలరావు తదితరులు హాజరవుతారన్నారు.

మట్టి గణపయ్యే ముద్దు!

- చవితికి సిద్ధమవుతున్న వినాయక ప్రతిమలు
- పర్యావరణ హితంగా ఉంటేనే మేలు..

వేటపాలెం: వినాయకచవితి సంబరాలు ప్రారంభం కానున్నాయి. చవితి పండిళ్ల, సందళ్లతో ఊరూవాడ మారుమ్రోగనున్నాయి. పెద్దలతో పాటు చిన్నారులు సైతం పోటీపడి వీధికో గణపయ్య ప్రతిమలను నిలిపి సందడి చేయనున్నారు. అయితే వేడుకల అనంతరం ప్రకృతిలో లీనమయ్యే వినాయకుడి ప్రతిమ పర్యావరణ హితంగా ఉండేలా చూసుకోవాలని ప్రకృతి ప్రేమికులు సూచిస్తున్నారు. పర్యావరణానికి హానికలిగించే ప్రతిమలు వద్దని, మట్టి బొమ్మలు పూజలు అందుకునేలా చూడాలని వారు కోరుతున్నారు. నియోజకవర్గంలో మారుమూల పల్లెల్లో కూడా ఏటా వినాయక చవితి సంబరాలు ఉత్సాహంగా నిర్వహిస్తారు. సమయం దగ్గర పడుతుండడంతో ఇప్పటికే చాలా చోట్ల గణపయ్యను కొలువుదీర్చేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఏటా వందల సంఖ్యలో చవితి మండపాలు ఏర్పాటవుతుంటాయి. ఈ నేపథ్యంలో కొన్నిచోట్ల చిన్న ప్రతిమల నుంచి భారీ పరిణామంలో అనేక రూపాల్లో ఉన్న వినాయక విగ్రహాలు విక్రయానికి సిద్ధంగా ఉంచారు. అయితే బొజ్జ గణపయ్యను ఎంత పవిత్రంగా పూజిస్తారో అంతే పవిత్రతతో నిమజ్జనం చేయాలి. పర్యావరణ హితంగా తయారైన మట్టి గణపయ్యలతోనే ఇది సాధ్యమని పెద్దలు చెబుతున్నారు. చెరువు మట్టితో తయారు చేసిన ప్రతిమ మళ్లీ చెరువులో కలిపినపుడు అందులో ఐక్యమవుతుంది. ఆ విగ్రహానికి అంటిన పూజాద్రవ్యాలు, జలచరాలకు ప్రసాదం అవుతాయి. ఇలా ప్రకృతి నుంచి ప్రకృతికి భక్తి ముడిపడుతుంది. కాగా భారీ ప్రతిమలనూ మట్టి, కొబ్బరిపీచును ఉపయోగించి తయారు చేయవచ్చని నిపుణుల చెబుతున్నారు.

ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వద్దు..

ప్లాస్టర్ ఆఫ్ పారిస్(పీఓపీ)తో తయారు చేసిన విగ్రహాలు చూడముచ్చటగా ఉన్నా నిమజ్జన వేళల్లో అవి నీటి మీద తేలుతాయి. నీటిలోనూ కరగవు. ఆయా విగ్రహాలకు అద్దిన రసాయన రంగులు నీటిని కలుషితం చేయడమే కాకుండా జలచరాలకు ప్రాణాంతకంగా మారుతాయి. అందువల్ల ప్రకృతి పర్యరక్షణ భాగంగా మట్టి వినాయక విగ్రహాలను పూజించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.


చీరాల-ఒంగోలు రోడ్డు పక్కన కేపాల్ వద్ద విక్రయానికి ఉంచిన గణపయ్య ప్రతిమలు

వివాహితపై అత్తింటివారు దాడి

చీరాలటౌన్ : భార్యపై భర్త, అత్త, ఆడపడుచులు దాడిచేసి గాయపరిచిన సంఘటన చీరాల మండలం తోటవారిపాలెం గ్రామపంచాయతీ పరిధిలోని బండారు నాగేశ్వరరావు కాలనీలో శనివారం జరిగింది. చీరాలఅవుట్ పోస్ట్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బండారు నాగేశ్వరరావు కాలనీకి చెందిన శ్రీనివాసరావుతో చినగంజాం బ్రహ్మణబజారుకు చెందిన లక్ష్మికి ఆరు సంవత్సరాలక్రితం వివాహం అయ్యింది. పెళ్ళైన ఆరు నెలలకే లక్ష్మి పుట్టింటికి చేరి అప్పటి నుంచి అక్కడే నివసిస్తోంది. శనివారం బండారునాగేశ్వరరావు కాలనీలో జరిగిన వేడుకకు ఆమె హాజరై భర్త ఇంటి ముందు నుంచి పోతుండగా గొడవ జరిగింది. తన జీవితాన్ని సర్వనాశనం చేశావని భర్త దుర్భాషలు ఆడటమేకాక అత్త లీలావతి, ఆడపడుచు నాగలక్ష్మి తనపై దాడి చేసి గాయపరిచినట్లు ఆమె చీరాల ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతూ అవుట్‌పోలీసులకు ఫిర్యాదు చేశారు.

విద్యార్థికి సీఈసీ యాజమాన్యం ఆర్థికసాయం

చీరాలటౌన్ : కష్టాల్లో ఉన్న తమ కళాశాల విద్యార్థికి చీరాల ఇంజినీరింగ్ కళాశాల ప్రతినిధులు ఆర్థికసాయంతో ఆదుకున్నారు. కళాశాలలో విద్యార్థులకు చేయూతనిచ్చే ఉద్దేశ్యంతో ప్రిన్సిపాల్ నేతృత్వంలో హెల్పింగ్ హ్యాండ్ విభాగం ఏర్పడింది. ఇటీవల కళాశాల మెకానికల్ విద్యార్థి సాంబశివరెడ్డి గృహం అగ్నిప్రమాదంలో దగ్ధమైంది. ఇంట్లో వస్తువులన్నీ కాలిపోయి కట్టుబట్టలతో మిగిలారు. హెల్పింగ్‌హ్యాండ్ ఆధ్వర్యంలో కళాశాల అధ్యాపకులు, నిర్వాహకులు, విద్యార్థుల నుంచి రూ.20వేలు సేకరించి విద్యార్థి తండ్రి శ్రీనివాసరెడ్డికి శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సంయుక్త కార్యదర్శి తేళ్ల అశోక్‌కుమార్, ప్రిన్సిపాల్ సయ్యద్ కమాలుద్దీన్, మెకానికల్ విభాగాధిపతి డాక్టర్ సుకేష్, అసిస్టెంట్ ప్రొఫెసర్ తేళ్ల లక్ష్మీరాకేష్, విద్యార్థులు పాల్గొన్నారు.


ఆర్థికసాయం అందజేస్తున్న తేళ్ల అశోక్‌కుమార్

కమలేష్‌చంద్ర సిఫార్సులను అమలు జరపాలి

చీరాలటౌన్ : కేంద్రప్రభుత్వం కమలేష్‌చంద్ర కమిటీ సిఫార్సులను వెంటనే అమలు జరిపి గ్రామీణ తపాలా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఏఐజీడీఎస్‌యూ ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈ నెల 16వ తేదీ నుంచి సమ్మె చేస్తున్నప్పటికి ఇంతవరకు స్పందించకపోవటం దారుణమన్నారు. శనివారం జరిగిన సమ్మెలో యూనియన్ నాయకులు టి.రమేష్‌బాబు, శ్రీనివాసరెడ్డి, రమణమూర్తి, రామాంజనేయులు, ప్రసాద్, శ్రీను, మీరాజాన్, ఏడుకొండలు, మోహన్‌రావు, మధు, చక్రవర్తి, ఆచారి, అంకయ్య అనీల్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం

చీరాలఅర్బన్ : ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని చీరాలలో ఫొటోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత పట్టణంలో సద్భావనా ర్యాలీ నిర్వహించి గడియారస్తంభం సెంటర్‌కు చేరుకుని అక్కడ మానవహారం ఏర్పాటు చేశారు. ఫొటోగ్రాఫర్ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు పోతురాజు, శేఖర్, షణ్ముఖసాయిబాబు, అరవింద్, కిషోర్, అబూబకర్, బాషా, దిలీప్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.


మానవహారంగా ఏర్పడిన ఫొటోగ్రాఫర్లు



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాసరావు

కార్మికుల హక్కుల కోసం నిరంతర పోరాటం

చీరాలటౌన్ : కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం నిరంతర పోరాటం చేస్తామని సీఐటీయూ జిల్లా ప్రధానకార్యదర్శి చీకటి శ్రీనివాసరావు పేర్కొన్నారు. చీరాల సుందరయ్యభవన్‌లో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ షెడ్యూల్ పరిశ్రమల్లో గత 15సంవత్సరాలుగా వేతన సవరణ చేయకపోవటం దుర్మార్గమన్నారు. పురపాలకసంఘాలకు సంబంధించిన జీవో 279కి వ్యతిరేకంగా త్వరలో ఛలో విజయవాడ కార్యక్రమాన్ని చేపడతున్నామని చెప్పారు. కిండర్‌గ్రీన్, అన్నఅమృతహస్తం అంగన్‌వాడీ సిబ్బందికి తలకు మించిన భారమవుతుందన్నారు. గ్రామపంచాయతీల్లో కార్మికులకు నెలల తరబడి జీతాలు ఆగిపోయి వారి కుటుంబ పరిస్థితులు దుర్భరంగా తయారయ్యాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో వసంతరావు, ఎన్.బాబూరావు, రమణ, గంగయ్య, శ్రీనివాసరావు, సింగయ్య, సుబ్బారావు, ఇజ్రాయేల్, శివరాజు, దావీదు, సుధాకర్, కాలేషా తదితరులు పాల్గొన్నారు.

చీరాలలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలి

చీరాలటౌన్ : చీరాలపట్టణంలో గోవులు రోడ్లపై సంచరిస్తూ ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్నా పురపాలక అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాయని సమాజ్‌వాదిపార్టీ జిల్లా అధ్యక్షుడు సయ్యద్‌బాబు శనివారం ప్రకటనలో విమర్శించారు. గోశాలలో సురక్షితంగా ఉండాల్సిన గోవులు ఆలనాపాలనా లేక అవస్థలు పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలో ప్రధాన వీధులపైనే కాక రైల్వేస్టేషన్, బస్టాండ్‌లలోకి సైతం ప్రవేశించటంతో ప్రయాణికులకు ఇబ్బందిగా మారిందన్నారు. అధికారులు తక్షణం సమస్య పరిష్కరించాలని కోరారు.

కౌన్సెలింగ్ పేరుతో రూ.20వేలకు కుచ్చుటోపీ

చీరాలటౌన్ : ఫ్యామిలీ కౌన్సెలింగ్ ద్వారా భార్యాభర్తల వివాదాన్ని పరిష్కరిస్తానని నమ్మబలికి చీరాల కొత్తపేటకు చెందిన ఒక వ్యక్తి రూ.20వేలకు కుచ్చుటోపీ పెట్టిన ఉదంతమిది. చీరాల టూటౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పర్చూరు మండలం నాగులపాలెంకు చెందిన జాన్‌రసూల్ కుటుంబ సమస్యలలో చిక్కుకుని పర్చూరు కోర్టులో ఫ్యామిలీ కౌన్సెలింగ్ ద్వారా తన సమస్య పరిష్కరించుకునేందుకు ఇటీవల కోర్టుకు వచ్చి పోతున్నాడు. చీరాల కొత్తపేటకు చెందిన మహేష్ అనే వ్యక్తి ఇది గమనించాడు. పోలీస్‌శాఖలో తనకు బాగా పరిచయమని, వెంటనే సమస్యను పరిష్కరిస్తానని నమ్మబలికాడు. తన సమస్య తీరుతుందని ఆశపడిన రసూల్ ఇటీవల కొత్తపేటలోని మహేష్ ఇంటికి వచ్చి రూ.20వేలు సమర్పించుకున్నాడు.

ఆ తరువాత అతని జాడ లేకపోయేసరికి మోసపోయానని గ్రహించిన ఆయన శనివారం స్థానిక చీరాల టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు ఎస్ఐ వెంకటకృష్ణయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

చీరాలలో సినిమాలు

థియేటర్	సినిమా
మోహన్	జయ జానకి నాయకా
సంగం	లై
సాయిప్యాలెస్	ఆనందో బ్రహ్మ
శాంతి	నేనే రాజు-నేనే మంత్రి

వైభవంగా శిడిమహోత్సవం

వేటపాలెం: పందిళ్లపల్లి గ్రామం శివారులో వేంచేసి ఉన్న పందిళ్లమ్మతల్లి శిడి మహోత్సవం శనివారం వైభవంగా నిర్వహించారు. గ్రామంలోని పోతురాజు శిల వద్ద నుంచి బయలుదేరి శిడిమాను బండి గ్రామంలో ఊరేగింపుగా అమ్మవారి దేవస్థానం వద్దకు చేరుకుంది. అనంతరం శిడిపోతును ఆలయం చుట్టు ప్రదక్షణ చేశారు. ఆదివారం అమ్మవారికి పొంగళ్ల కార్యక్రమం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.


దేవస్థానం వద్ద శిడిమహోత్సవం బండి

దివ్యాంగులకు పరికరాల పంపిణీ

చీరాలఅర్బన్ : చీరాల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎల్‌సీడీడీసీ ఆధ్వర్యంలో శనివారం దివ్యాంగులకు పరికరాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ గవిని శ్రీనివాసరావు, ఎంపీడీవో కె.కోటేశ్వరరావు, ఈవోఆర్డీ వి.వెంకటేశ్వరరావులు లబ్ధిదారులైన ఎ.శ్రావణికి ట్రైసైకిల్ను, ఎం.తేస్సానికుమార్‌కు హియరింగ్‌మిషన్‌ను అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు సూరగాని నరసింహరావు, పులి వెంకటేశ్వర్లు, కాసాని రాము, ఎల్‌సీడీడీపీ సంస్థ ప్రతినిధులు జి.భాగ్యలక్ష్మి, ఎ.రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


వీల్‌చైర్‌ను అందజేస్తున్న ఎంపీపీ శ్రీనివాసరావు తదితరులు

సంపూర్ణ అక్షరాస్యతను సాధించాలి : ఎంపీపీ

చీరాలఅర్బన్ : సంపూర్ణ అక్షరాస్యత సాధనే లక్ష్యంగా సాక్షరభారత్ గ్రామ కో ఆర్డినేటర్లు కృషి చేయాలని ఎంపీపీ గవిని శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం చీరాల మండల పరిషత్ సమావేశపు హాలులో సాక్షరభారత్ మండల కో ఆర్డినేటర్ జగన్మోహన్‌రావు అధ్యక్షతన జరిగిన సమీక్షలో ఎంపీడీవో కోటేశ్వరరావు మాట్లాడుతూ గ్రామాల్లో వ్యక్తిగత మరుగుదొడ్లు లేని వారి వివరాలు అందజేసేందుకు గ్రామ కో ఆర్డినేటర్లు సహకరించాలన్నారు. గ్రామాల్లో నూరుశాతం అక్షరాస్యత సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. సమావేశంలో సూపరింటెండెంట్ ఆర్.వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ పిన్నిబోయిన రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహానికి బ్రేక్

తాళ్లూరు : బాల్య వివాహానికి అధికారులు బ్రేక్ వేశారు. ఈ సంఘటన తాళ్లూరు ఎస్సీ కాలనీలో జరిగింది. తాళ్లూరుకు చెందిన మైనర్ బాలికకు లక్కవరం గ్రామ యువకుడికి ఈ నెల 23న వివాహం చేయడానికి ఏర్పాట్లు చేశారు. దీనిపై అధికారులు శనివారం సమాచారం అందడంతో వారు తాళ్లూరుకు చేరుకొని బాలిక తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. 14 ఏళ్ల వయస్సు గల చిన్నారికి వివాహం చేస్తే ఆరోగ్య సమస్యలు ఏర్పడతాయని సీడీపీవో కేవీవీ రాజకుమారి తెలిపారు. 18 ఏళ్ల నిండే వరకు వివాహం చేయడం చట్టరీత్యా నేరమని ఎస్ఐ మహేష్ తెలిపారు. కాదని వివాహం చేస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. దీంతో వివాహానికి బ్రేక్ పడింది.

ఇంటర్వ్యూ



వై. చాడిరెడ్డి, దర్శి నియోజకవర్గం వయోజన విద్య సూపర్‌వైజర్

చురుగ్గా అక్షరాస్యత కార్యక్రమాలు

ప్ర : వయోజన విద్య ద్వారా అక్షరాస్యత కార్యక్రమాల నిర్వహణ ఎలా ఉంది? నియోజకవర్గంలో ఇంతవరకూ ఎంతమందిని విద్యావంతులుగా తీర్చిదిద్దారు?

జ : దర్శి నియోజకవర్గంలో వయోజన విద్య కేంద్రాల ద్వారా అక్షరాస్యత కార్యక్రమాలను చురుగ్గా నిర్వహిస్తున్నాం. ఏడో విడత అక్షరాస్యత కార్యక్రమం కింద 5,640 మందిని అక్షరాస్యులుగా మార్చాం. మార్చిలో 3,532 మందికి ఎన్ఐవోఎస్ పరీక్షలు నిర్వహించాం.

ప్ర : మిగిలిన వారికి పరీక్షలు ఎప్పుడు నిర్వహిస్తారు?

జ : ప్రస్తుతం 2108 మందికి ఆదివారం పరీక్ష నిర్వహిస్తున్నాం. గత మార్చిలో జరిగిన పరీక్షలో సి గ్రేడ్ పొందిన వారికి, పరీక్షలకు హాజరు కాని వారికి ఎ పరీక్షలు నిర్వహిస్తున్నాం.

ప్ర : దీనివల్ల కలిగే ప్రయోజనం ఏమిటి?

జ : ఎన్ఐవోఎస్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించినవారిని అక్షరాస్యులుగా గుర్తించి సర్టిఫికెట్లు అందజేస్తాం.

ప్ర : ఏయే అంశాలపై పరీక్షలు నిర్వహిస్తారు?

జ : చదవడం, రాయడం, అంకగణితంలో 150 మార్కులకు పరీక్ష నిర్వహిస్తాం. ప్రతి విభాగంలోనూ 20కి తగ్గకుండా మార్కులు సాధించిన వారిని ఉత్తీర్ణులుగా పరిగణిస్తాం. - దర్శి

సాగు వివరాలు సేకరించండి

వ్యవసాయ సిబ్బందికి జేడీ మురళీకృష్ణ సూచనలు

దర్శి : ఆయకట్టు భూముల్లో సాగు పూర్తి చేసేం దుకు వ్యవసాయాధికారులు కృషి చేయాలని జేడీఏ జె. మురళీకృష్ణ సూచించారు. స్థానిక వ్యవసాయపరిశోధన స్థానంలో శనివారం జరిగిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సాగు వివరాలను ఎప్పటికప్పుడు సేకరించాలని సూచించారు. సూక్ష్మపోషకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సలహా ఇచ్చారు. వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ సునీల్‌కుమార్ మాట్లాడుతూ చిరుధాన్యాల సాగులో రైతులు అధునాతన సాంకేతిక పద్ధతులు పాటించాలని సూచించారు. ప్రస్తుతం కురిసిన వర్షాలకు కంది, పత్తి పైర్లకు ఎండుతెగుళ్ళు సోకే అవకాశం ఉందన్నారు. వాటి నివారణకు కార్బండైజం 2గ్రాముల మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలని సూచించారు. కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ డాక్టర్ సీహెచ్ వరప్రసాదరావు, ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త రమేష్, ఆత్మ డీపీడీ వజ్రశ్రీ, భూసంరక్షణ ఏడీఏ మురళీకృష్ణ, వ్యవసాయ శాస్త్రవేత్తలు వినయ్‌లక్ష్మి, శ్రావణి, రవి వెంకన్నబాబు పాల్గొన్నారు.



బంతితోటను పరిశీలిస్తున్న జేడీ మురళీకృష్ణ తదితరులు

ఇండ్లచెరువులో బోరు పూడ్చివేత

దొనకొండ : ఇండ్లచెరువులో నిరుపయోగంగా ఉన్న బోరును తహసీల్దార్ కావేటి వెంకటేశ్వర్లు శనివారం తన సిబ్బందితో పూడ్చివేయించారు. గ్రామంలో తాగునీటి అవసరాల కోసం తవ్విన బోరులో నీరు పడకపోవడంతో దానిని నిరుపయోగంగా వదిలేశారు. దానివల్ల ఏదైనా ఊహించని ప్రమాదం ఎదురవుతుందన్న ఉద్దేశంతో దానిని పూడ్చివేశారు.ఆయన వెంట ఆర్ఐ రాజేష్, సర్వేయర్ సీహెచ్ వెంకటరావు, దర్శి ఏఎంసీ డైరెక్టర్ దుగ్గెంపూడి చెంచయ్య, వీఆర్వో మహబూబ్ ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షిస్తాం

ముండ్లమూరు : ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు ఏపీటీఎఫ్ కృషి చేస్తోందని యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు వాకా జనార్దన్‌రెడ్డి చెప్పారు. మండల విద్యావనరుల కేంద్రంలో శనివారం ఏపీటీఎఫ్ సబ్ కమిటీ సమావేశం జరిగింది. లేవీప్రసాద్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే సీపీఎఫ్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. సమావేశంలో ప్రధాన కార్యదర్శి డి. హనుమంతరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ మస్తాన్‌వలి, డీవీ రమణారెడ్డి, గడ్డం మస్తాన్‌వలి, పాల్గొన్నారు.

నిరక్షరాస్యత నిర్మూలనకు కృషి

దొనకొండ : గ్రామాల్లో నిరక్షరాస్యత నిర్మూలనకు ఏర్పాటు చేసిన సాక్షర భారత్ కేంద్రాలను అందరూ వినియోగించు కోవాలని ఎంపీడీవో అనుమల్ల రాజేందర్ సూచించారు. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూల్స్ నిర్వహించనున్న పరీక్ష లకు సంబంధించిన మెటీరియల్‌ను కోఆర్డినేటర్లకు శనివారం ఆయన పంపిణీ చేశారు. 325 మంది అభ్యాసకులకు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో తెలిపారు. కార్యక్రమంలో మండల టీడీపీ మాజీ అధ్యక్షుడు నాగులపాటి శివకోటేశ్వరరావు, సాక్షరభారత్ మండల కోఆర్డినేటర్ పి.రమేష్, నాయకులు కొమ్మతోటి సుబ్బారావు పాల్గొన్నారు.



బదిలీపై వెళ్తున్న హెచ్ఎంను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

అంకిత భావంతోనే గుర్తింపు

దొనకొండ : అంకితభావంతో పనిచేసే వారికి గుర్తింపు ఉంటుందని ఎంఈవో ఎన్.సాంబశివరావు అన్నారు. ఆరవళ్లిపాడు ప్రాథమికోన్నత పాఠశాల హెచ్ఎం టి.రాజశేఖర్ గంగదేవిపల్లె బదిలీ అయిన సందర్భంగా ఘనంగా సత్కరించారు. పాఠశాల ఆవరణలో శనివారం ఏర్పాటు చేసిన వీడ్కోలు సభలో ఎంఈవో మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి రాజశేఖర్ అందించిన సేవలు స్ఫూర్తిదాయకమన్నారు. నేటి తరానికి రాజశేఖర్ స్ఫూర్తిదాతని చెప్పారు. గ్రామ ఉపసర్పంచ్ చెంచురామానాయుడు, పాఠశాల చైర్మన్ తిరుపతయ్య, యూటీఎఫ్ ప్రతినిధులు కటారు వెంకటేశ్వర్లు, ఆదిమూలపు ప్రభుదాస్, నూతన హెచ్ఎం ఆదాం పాల్గొన్నారు.

కో ఆర్డినేటర్ సుచేంద్రకు సత్కారం

దొనకొండ : అవార్డులతో బాధ్యతలను గుర్తు చేస్తాయని వెలుగు ఏపీఎం మాణిక్యరావు అన్నారు. ఉత్తమ పురస్కారం అందుకున్న కమ్యూనిటీ కో ఆర్డినేటర్ ఈవీ సుచేంద్రను శనివారం వెలుగు సిబ్బంది ఘనంగా సన్మానించారు. సుచేంద్ర బాధ్యతగా పనిచేశారని ఏపీఎం కొనియాడారు. కార్యక్రమంలో కురిచేడు మండల ఏపీఎం గోపాలకృష్ణ పాల్గొన్నారు.

విత్తన పథకంతో రైతుకు చేయూత

తాళ్లూరు : గ్రామ విత్తన పథకం ద్వారా రైతులకు ప్రభుత్వం చేయూత ఇస్తోందని ఒంగోలు రైతు శిక్షణా కేంద్రం ఉపసంచాలకులు ఎం పూర్ణచంద్రరావు తెలిపారు. దీనిని మూడుదశల్లో నిర్వహిస్తామన్నారు. మొదటి దశలో నారు నాటే ముందు తీసుకోవాల్సి ఉందన్నారు. రెండో దశలో విత్తనంనాటే ముందు విత్తనాలను సూడోన్‌తో విత్తనశుద్ధి చేసుకోవాలని సలహా ఇచ్చారు. చివరి దశలో నారు చివరలను తుంచి నాటాలన్నారు. ఒకేసారి ముదురు నారు నాటాల్సి వస్తే కుదురుకు ఎక్కువ మొక్కలు ఉండేలా నాటుకోవాలని సలహా ఇచ్చారు. వ్యవసాయాధికారి పి శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతులు సాగు వివరాలను ఈ క్రాప్ బుకింగ్ చేసుకోవాలని సూచించారు. రైతులకు ప్రభుత్వ 100 వాతం సబ్సిడీపై అందిస్తున్న సూక్ష్మపోషకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఎంపీ ఈవో డీఎస్ రాజు, ఎస్ఈ అజారుద్దీన్,టి వెంకట్రాజు పాల్గొన్నారు.

జ్వర పీడితులకు వైద్య సేవలు

తాళ్లూరు : జ్వరాలు తీవ్రంగా వున్న తురకపాలెం, తోటవెంగనపాలెం, అయ్యలపాలెంలో వైద్య విభాగం శిబిరాలను ఏర్పాటు చేసింది. రోగులకు వైద్య సలహాలు అందించింది. ఇంటింటికీ వెళ్లి జ్వరపీడితులకు మందులను అందజేశారు. జ్వరాలు తీవ్రంగా వున్న వారి నుంచి రక్తనమూనాలను సేకరించారు. డాక్టర్లు బి సుధామణి, శివరామప్రసాద్, హెచ్‌వీ రేచల్‌కు మారి. హెచ్ఎస్ జె శ్రీనివాసరావు పాల్గొన్నారు.



తురకపాలెంలో ఏర్పాటు చేసిన వైద్యశిబిరం

నంద్యాలలో దర్శి నేతల ప్రచారం



నంద్యాలలో మంత్రి శిద్దాతోపాటు దర్శి టీడీపీ నాయకులు

దర్శి : నంద్యాల ఉప ఎన్నికల ప్రచారంలో దర్శి టీడీపీ నాయకులు శనివారం పాల్గొన్నారు. రాష్ట్ర మంత్రి శిద్దా రాఘవరావుతో కలిసి జిల్లా ఆర్యవైశ్య సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొగ్గవరపు సుబ్బారావు, ఆర్యవైశ్య సంఘం నాయకులు అచ్యుత ప్రకాష్, మాజీ జెడ్పీటీసీ మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి, టీడీపీ నాయకులు కాలేషావలి, ఫణిదపు వెంకట్రావు తదితరులు ప్రచారాన్ని నిర్వహించారు.

దొనకొండ : నంద్యాల ఉప ఎన్నికల ప్రచారంలో రాష్ట్ర మంత్రి శిద్దా రాఘవరావుతో పాటు మండల టీడీపీ నాయకులు శనివారం పాల్గొన్నారు. మండల టీడీపీ అధ్యక్షుడు మోడి వెంకటేశ్వర్లుయాదవ్, జిల్లా రిమ్స్ మెంబర్ డాక్టర్ మల్లిఖార్జునశర్మ మరికొందరు నంద్యాలలోని నూనెపల్లి వద్ద మంత్రి శిద్దా రాఘవరావుతో కలిసి ప్రచారాన్ని చేపట్టారు. నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి గెలుపు ఖాయమని మండల పార్టీ అధ్యక్షుడు మోడి వెంకటేశ్వర్లు జోస్యం చెప్పారు.

తాళ్లూరు : నంద్యాలలో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి తరుపున జిల్లా టీడీపీ ముస్లిం సీనియర్ నేత షేక్ పెదకాలేషావలి అక్కడ ఎన్నిక ప్రచారం నిర్వహించారు. మండలంలోని ముస్లిం పెద్దలతో నంద్యాల వెళ్లి భూమా గెలుపు కోరుతూ ప్రచారం నిర్వహించారు. ముస్లింల సంక్షేమానికి చంద్రబాబు ఎంతో కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా నంద్యాల ఓటర్లకు ఆయన తెలిపారు. నంద్యాలలో ప్రచారం నిర్వహించిన వారిలో షేక్ కాశింసైదా, మన్నేపల్లి సమర పిన్నిక రమేష్, నవులూరి విద్యాసాగర్, నుసుం ఆదినారాయణరెడ్డి, పాలం అంజిరెడ్డి తదితరులు ఉన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

దొనకొండ : స్థానిక బస్టాండ్ సెంటర్‌లో మండల నాయి బ్రాహ్మణ సంఘం నూతన కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా బొమ్మలాపురం వెంకటయ్య, కార్యదర్శిగా గుడిపాటి శ్రీను మరికొందరిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. సమస్యల పరిష్కారానికి సమష్టి కృషి అవసరమని నూతన కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలపై అందరికీ అవగాహన కల్పించాలని నిర్ణయించారు. కార్యక్రమంలో మండలంలోని పలు గ్రామాలకు చెందిన నాయిబ్రాహ్మణులు పాల్గొన్నారు.

దర్శి సినిమాలు

వెంకటేశ్వర	ఫిదా
శ్రీనివాస	లై
శివశంకర్	జయ జానికి నాయక
భాస్కర్	నేనే రాజు నేనే మంత్రి

నీరు పడని బోర్లను పూడ్చివేయాలి

దర్శి : మండలంలో నీరు పడని బోర్లను వెంటనే మూసివేయాలని దర్శి తహసీల్దార్ బి. సత్యనారాయణ సూచించారు. గృహాల వద్ద, పొలాల్లో తవ్విన బోర్లలో నీరు పడకపోతే వాటిని వదిలివేయడంతో చాలా ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఖాళీగా ఉన్న బోర్లలో చాలామంది చిన్నారులు పడి మృత్యువాత పడుతున్నారని ఆయన చెప్పారు. ఈ విషయాన్ని గుర్తించి నీరు పడని బోర్లను తక్షణం మూసివేయాలని కోరారు. బోర్లు వేసిన రైతుల వివరాలను తక్షణమే సేకరించి తనకు నివేదించాలని రెవెన్యూ సిబ్బందికి ఆయన నిర్దేశించారు. నీరు పడని బోర్లను పూడ్చకపోతే చర్యలు తప్పవని వాటి తవ్వకందారులకు ఆయన హెచ్చరించారు.

ట్రయల్ రన్ విజయవంతం

తారక రామారావు ఎత్తిపోతల పథకం ప్రారంభానికి శ్రీకారం :1559 ఎకరాలకు సాగునీరు అందుతుందని అంచనా



సంపు ద్వారా తొట్టెలోకి వస్తున్న నీటిని పరిశీలిస్తున్న రైతులు

ముండ్లమూరు : మక్కెనవారిపాలెంలో గుండ్లకమ్మనదిపై నిర్మించిన తారక రామారావు ఎత్తిపోతల పథకానికి శనివారం ట్రయల్ రన్ వేశారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ మందలపు వెంకట్రావు శ్రీకారం చుట్టారు. ట్రయల్ రన్ విజయవంతం కావడంతో మక్కెనవారిపాలెం, జమ్మలమడక, మారెళ్ళ, గుంటూరు జిల్లా నూజెండ్ల మండలం కొండాల రాయునిపాలెం రైతులు సంబరపడ్డారు. గత ఏడాది తారక రామారావు ఎత్తిపోతల పథకానికి రాష్ట్ర మంత్రి శిద్దా రాఘవరావు తనయుడు యువ పారిశ్రామికవేత్త శిద్దా సుధీర్‌కుమార్ భూమి పూజ చేశారు. ఇటీవల వర్షాలు కురవడంతో గుండ్లకమ్మలో అధిక స్థాయిలో వరద వచ్చి చేరింది. కాగా, గుండ్లకమ్మ నది నుంచి ప్రధాన డీసీ వరకు అంటే ఐదున్నర కిలోమీటర్ వరకూ 14 సబ్‌డీసీలు ఏర్పాటుచేశారు. 2 మోటార్ల నుంచి భారీగా నీరు తరలి రావడంతో సాగు భూములకు నీటి కొరత ఉండబోదని ఎంపీపీ, ఐడీసీ డీఈ నరహరి, ఏఈ హనుమంతు నాయక్ అంచనా వేశారు. రూ.17కోట్లతో చేపట్టిన ఈ పథకం ద్వారా 1559 ఎకరాలకు సాగునీరు అందించనున్నారు.

త్వరలో ప్రారంభిస్తాం

ఎంపీపీ మందలపు వెంకట్రావు



ఎత్తిపోతల పథకం ట్రయల్ రన్ విజయవంతం అయింది. గుండ్లకమ్మలో పుష్కలంగా నీరున్న రోజున మంత్రులు దేవినేని ఉమామహేశ్వరరావు, రాఘవరావు చేతుల మీదుగా పథకాన్ని ప్రారంభింపజేస్తాం.

సంబరపడ్డాం

జంపని శ్రీనివాసరావు, రైతు



ట్రయల్ రన్ వేయడంతో 22 డీసీలకు చేరిన నీటినిచూసి సంబరపడ్డాం. మా గ్రామంతోపాటు మరో 3 గ్రామాల రైతుల బీడుభూములు సాగునీరు అందుతుంది. ఆ భూముల్లో సిరులు పండనున్నాయి.

ఫలితం దక్కింది

నరహరి, ఐడీసీ డీఈ



రూ.17 కోట్లతో నిర్మించిన తారక రామారావు ఎత్తిపోతల పథకం ట్రయల్ రన్ విజయవంతమైంది. మొత్తం 20 కిలోమీటర్ల పైపు లైన్లతోపాటు 23 డీసీలకు లీకులు లేకపోవడంతో మేము పడిన కష్టానికి ఫలితం దక్కింది.

తపాలా ఉద్యోగుల సమ్మె

ముండ్లమూరు : ముండ్లమూరు సబ్ పోస్ట్ ఆఫీస్ వద్ద తపాలా ఉద్యోగులు శనివారం సమ్మె చేశారు. తమ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని పట్టుబట్టారు. సమస్యలు పరిష్కారమయ్యే వరకూ సమ్మె కొనసాగుతుందని జీడీఎస్ యూనియన్ అధ్యక్షుడు వెంకటయ్య అన్నారు. తాము చేపడుతున్న ఉద్యమానికి అందరూ మద్దతు పలకాలని ఆయన కోరారు. కార్యక్రమంలో వివిధ మండలాల జీడీఎస్ ఉద్యోగులు పాల్గొన్నారు.



మక్కెనవారిపాలెంలో పర్యటించిన ఎంపీపీ వెంకట్రావు

ఎస్సీ, ఎస్టీ కాలనీలకు నిధులు

ముండ్లమూరు ఎంపీపీ వెంకట్రావు

ముండ్లమూరు : మండలంలోని ఎస్సీ, ఎస్టీ కాలనీలకు మౌలికవసతులు కల్పించేందుకు మంత్రి శిద్దా రాఘవరావు సబ్‌ప్లాన్ నిధులు విడుదల చేయించారని ఎంపీపీ మందలపు వెంకట్రావు చెప్పారు. జమ్మలమడక పంచాయతీ మక్కెనవారిపాలెం ఎస్సీ కాలనీని శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనకు కాలనీలో పర్యటించారు. ఎంపీపీ వెంకట్రావు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ కాలనీలో ఉన్న అంతర్గత రహదారులను అభివృద్ధి పరచడంతోపాటు పేదలకు పక్కాగృహాలు మంజూరు చేస్తామన్నారు. అర్హులైన వారికి పింఛన్లు మంజూరు చేస్తామని చెప్పారు. ఎస్సీ కాలనీలను మోడల్ కాలనీలగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఎంపీటీసీ సభ్యులు జంపని రామా శ్రీనివాసరావు, నిడమానూరి కాజారావు, నాగినేని నాగేశ్వరరావు, జక్కం సుబ్బారెడ్డి, చెంచిరెడ్డి, మేడికొండ చిన నారాయణస్వామి, సుంకిరెడ్డి పాల్గొన్నారు.

కందుకూరు ఆర్డీవోకు అభినందనలు

దర్శి : స్వాతంత్ర్య దినోత్సవం రోజున ఉత్త మ పురస్కారం అందుకున్న కందుకూరు ఆర్డీవో మల్లికార్జునను దర్శి తహసీల్దార్ బి. సత్యనారాయణ, రెవెన్యూ ఇన్ స్పెక్టర్ వల్లీకుమార్ శనివారం కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను రెవెన్యూ అధికారులు పూలమాలలతో సత్కరించారు.

రేపు లబ్ధిదారుల ఎంపికపై అవగాహన సదస్సు

తాళ్లూరు : సబ్సిడీ రుణాలకు లబ్ధిదారుల ఎంపికపై స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఈనెల 21వ తేదీ ఉదయం11 గంటలకు అవగాహన సదస్సు నిర్వహించనున్నట్టు ఎంపీడీవో సత్యం తెలిపారు. ఈ సదస్సు కు మండలంలోని ఆంధ్రాబ్యాంకు, ఆంధ్రా ప్రగతి గ్రామీణ బ్యాంక్, సిండికేట్ బ్యాంక్‌లకు చెందిన బ్రాంచ్ మేనేజర్లు, రుణాల కమిటీ సభ్యులు హాజరుకావాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం, మైనార్టీ, కాపు కార్పొరేషన్ రుణాలకు లబ్ధిదారుల ఎంపిక విధానాన్ని వివరిస్తామన్నారు.

వివాదాలకు తావివ్వొద్దు



బట్టువారిపల్లి వాసులతో మాట్లాడుతున్న ఎస్‌ఐ సుబ్రహ్మణ్యం

దర్శి : అనవసర గొడవలకు పాల్పడి శాంతి భద్రతలకు భంగం కలిగించవద్దని దర్శి ఎస్ఐ ఎం. సుబ్రహ్మణ్యం సూచించారు. బట్టువారిపల్లి గ్రామస్థులకు శనివారం ఆయన కౌన్సెలింగ్ ఇచ్చారు. రెండు రోజుల క్రితం కురిసిన వర్షపు నీరు బయటకు వెళ్ళే విషయంలో ఇరువర్గాలు గొడవలకు పాల్పడడంతో కేసులు నమోదు చేసిన విషయం తెలిసిందే. భవిష్యత్‌లో మళ్లీ గొడవలు పెట్టుకోకుండా కఠినమైన చర్యలు తీసుకుండామని ఎస్ఐ సుబ్రహ్మణ్యం హెచ్చరించారు. ప్రతి చిన్న విషయానికి తగదాలు పెట్టుకోవడం మంచి పద్ధతి కాదన్నారు. పలుసార్లు కేసులు నమోదు అయితే యువత జీవితాలు నాశనమవుతాయని హెచ్చరించారు. సమస్యలను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవాలని సూచించారు.అనంతరం గతంలో మద్యం విక్రయించిన పాత బెల్టు షాపులను ఆయన తనిఖీ చేశారు. ఎక్కడైనా అక్రమ మద్యం విక్రయాలు చేస్తే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

తేనె టీగల పెంపకంతో లాభాలు

రైతులకు జేడీఏ మురళీకృష్ణ సలహా




తేనెటీగల దినోత్సవ ంలో మాట్లాడుతున్న జేడీఎ జె. మురళీకృష్ణ

దర్శి : తేనెటీగల పెంపకంతో రైతులు అధిక లాభాలు సాధించవచ్చునని జిల్లా జేడీఏ జె. మురళీకృష్ణ సలహా ఇచ్చారు. స్థానిక కృషి విజ్ఞాన కేంద్రంలో శనివారం ప్రపంచ తేనెటీగల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జెడీఏ మాట్లాడుతూ రైతులు వ్యవసాయ అనుబంధ రంగాలపై దృష్టి సారించాలని సూచించారు. సహజసిద్ధంగా లభించే తేనెలో పోషకవిలువలు ఎక్కువగా ఉంటాయని చెప్పారు.తేనె ఆరోగ్య ప్రదాయని అని వివరించారు. తక్కువ ఖర్చుతో తేనెటీగల పెంపకాన్ని చేపట్టి అధిక లాభాలు సాధించవచ్చునన్నారు. కృషి విజ్ఞాన కేంద్రం ప్రొగ్రాం కో-ఆర్డినేటర్ డాక్టర్ సీహెచ్ వరప్రసాదరావు మాట్లాడుతూ తేనెటీగలు పెంపకం చేపట్టే రైతులు ముందుగా రాణి ఈగను ఎంపిక చేసుకొని చక్కెర ద్రావణం తయారు చేసి ఉంచిన పెట్టెలలో ఉంచాలని సూచించారు. రాణి ఈగ గుడ్లు పెట్టి ఈగల స వ ఎా హా న్ని తయారు చేస్తుందన్నారు. ఈగలు చ ం ట్టు ప క్క ల పూలపై మకరందాన్ని స్వీకరించి తేనెగా మార్చుతాయని చెప్పారు. రైతులు తేనెటీగల పెం ప కం లో సాంకేతిక పద్ధతులను అవలంబించాలని సూచించారు. అందుకోసం కృషి విజ్ఞాన కేంద్రాన్ని సందర్శించ వచ్చునన్నారు.కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన అధికారి డాక్టర్ సునీల్‌కుమార్, ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త రమేష్, ఆత్మ డీపీడీ వజ్రశ్రీ, భూసంరక్షణ ఏడీఏ మురళీకృష్ణ, వ్యవసాయ శాస్త్రవేత్తలు వినయ్‌లక్ష్మి, శ్రావణి, రవి వెంకన్నబాబు పాల్గొన్నారు.

విద్యార్థినికి అభినందనలు

కందుకూరు : పట్టణంలోని శ్రీగౌతమి హైస్కూల్ విద్యార్థిని దగ్గుమాటి సుస్మితకు ట్రిపుల్‌లో సీటు వచ్చినట్టు కరస్పాండెంట్ మద్దిరాల మాలకొండయ్య ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో సుస్మితను ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం గోపిరెడ్డి శ్రీనివాసులు, డైరక్టర్ పాలడుగు శ్రీనివాసులు పాల్గొన్నారు.

బురదమయం


చిత్తడిగా ఉన్న మాలకొండరాయునిపాలెం రహదారి

అధ్వానంగా మాలకొండరాయునిపాలెం రహదారి

రాకపోకలకు ఇక్కట్లు, వాహనదారుల అవస్థలు

లింగసముద్రం : మండలంలోని తిమ్మారెడ్డిపాలెం ఎస్సీ కాలనీ నుంచి మాలకొండరాయునిపాలెం మీదుగా సత్యనారాయణపురం గ్రామం వరకు ఉన్న గ్రావెల్ రోడ్డు అస్తవ్యస్తంగా తయారైంది. ఇటీవల కురుస్తున్న వర్షాలకు పలు చోట్ల గుంతలు పడ్డాయి. అంతేగాక వర్షపునీటి నిల్వ వల్ల బురదమయమై వాహనాల రాకపోకలకు తీవ్రం ఆటంకం ఏర్పడుతుంది. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు బురద వల్ల జారిపడి గాయాలపాలవుతున్నారు. వారం రోజుల క్రితం కందుకూరు డిపో ఆర్టీసీ బస్సు సత్యనారాయణపురం గ్రామ సమీపంలో రోడ్డుపై జారిపోయి విద్యుత్ స్తంభం సమీపంలో నిలిచిపోయింది. దీంతో పెను ప్రమాదం తప్పింది. అనేక సంవత్సరాల నుంచి ఈ రోడ్డును బాగుచేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. ఉన్నతాధికారులు స్పందించి తారురోడ్డుగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

మాలకొండ ఆదాయం రూ. 6,26,820

వలేటివారిపాలెం : మండలంలోని మాలకొండ లక్ష్మీనరసింహస్వామికి శనివారం ఆదాయం రూ. 6,26,820 వచ్చినట్టు దేవస్థాన ఛైర్మన్ చెరువుపల్లి మాల్యాద్రి, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు సంయుక్త ప్రకటనలో తెలిపారు. గుంటూరు జిల్లా నరసారావు పేటకు చెందిన గద్దాల వెంకటేశ్వరరావు, పుష్పలత దంపతులు అన్నదానానికి రూ. లక్ష విరాళం అందజేసినట్లు చెప్పారు.

స్వచ్ఛందంగా గ్రావెల్ చదును

వలేటివారిపాలెం : మండలంలోని చెర్లోపాలెం ఎస్సీ కాలనీలో ఎంపీపీ స్కూలు ముందు ఉపాధి హామీ పథకం కింద గ్రావెల్ తోలారు. గ్రావెల్‌ను చదును చేయకుండా అలాగే వదిలేశారు. దీంతో వర్షాకాలంలో విద్యార్థులు తీ వ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామ స్థులు స్వచ్ఛదంగా ముందుకు వచ్చి ప్రొక్లెయిన్‌తో చదును చేయించారు.

నడికుడి -శ్రీకాళహస్తి రైల్వే లైనుకు

భూసేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేయాలి


మాట్లాడుతున్న ఆర్డీవో మల్లిఖార్జునరావు

• ఆర్డీవో మల్లిఖార్జునరావు

కందుకూరు : నడికుడి - శ్రీకాళహస్తి రైల్వే లైనుకి సంబంధించిన భూ సేకరణ ప్రక్రియను త్వరితగతిన పూరిచేసేందుకు తహసీల్దార్లు చర్యలు తీసుకోవాలని ఆర్డీవో జి.మల్లిఖార్జునరావు కోరారు. శనివారం సాయంత్రం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో నడికుడి - శ్రీకాళహాస్తి రైల్వేలైను కందుకూరు డివిజన్‌లో వెళ్లే ప్రాంతాల తహసీల్దార్‌లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కురిచేడు, ముండ్లమూరు, కనిగిరి, పామూరు, కొనమిట్ల, దర్శి మండలాల తహసీల్దార్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ మండలాల వారీగా భూ సేకరణ ప్రక్రియ ఏ దశలో ఉందో అడిగి తెలుసుకున్నారు. రైల్వే లైను నిర్మాణానికి ఆయా మండలాల్లోని ఎన్ని గ్రామాల్లో భూ సేకరణ అవసరమవుతోంది, ఎంత మంది రైతుల భూమిని, ఎంత విస్తీర్ణం సేకరించాలి తదితర వివరాలతో పాటు భూసేకరణ ప్రక్రియకు అవసరమైన చర్యలను తక్షణం పూర్తి చేయాల్సిన ఆవశ్యకతను వివరించారు. మండలాల భూసేకరణకు సంబంధించి లక్ష్యాలను నిర్దేశించి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

ఉపాధి హామీ పనుల వద్ద

బోర్డులు ఏర్పాటు చేయాలి

లింగసముద్రం : ఉపాధి హామీ పనులు చేసే చోట తప్పని సరిగా బోర్డులు ఏర్పాటు చేయాలని ఏపీడీ ఎస్కే మస్తాన్‌రావు ఆదేశించారు. స్థానిక ఉపాధి హామీ కార్యాలయంలో శనివారం ఆయన పలు రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో జరిగే ఉపాధి హామీ పనులను కేంద్ర ప్రభుత్వ అధికారులు తనిఖీలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా ఫీల్డ్ అసిస్టెంట్లు నిర్వహిస్తున్న 7 రికార్డులు సక్రమంగా ఉన్నాయో లేవోనని పరిశీలించినట్టు తెలిపారు. కార్యక్రమంలో ఏపీవో నాగరాజు ఉన్నారు.

రోటరీ ద్వారా మరిన్ని సేవలు

• కందుకూరు రోటరీ క్లబ్ అధ్యక్షుడు శ్రీకాంత్


సీఎం చంద్రబాబుకు అవార్డులు చూపిస్తున్న తానా అధ్యక్షుడు సతీష్ వేమన, శ్రీకాంత్ తదితరులు

కందుకూరు : రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో భవిష్యత్తులో విస్తృత్త సేవా కార్యక్రమాలు చేపడతామని కందుకూరు రోటరీ క్లబ్ అధ్యక్షుడు కంచర్ల శ్రీకాంత్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తానా అధ్యక్షుడు సతీష్ వేమన, తిరుపతి రోటరీ అధ్యక్షుడు దామోదరం జయమాలతో కలిసి శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబుని కలిసినట్లు ఆయన చెప్పారు. తిరుపతి రోటరీ క్లబ్, మహాప్రస్థానం సేవా సమితిల ఆధ్వర్యంలో తిరుపతి పట్టణంలో రూ. 3 కోట్లలో శ్మశానాల అభివృద్ధికి శ్రీకారం చుడుతున్న విషయాన్ని ముఖ్యమంత్రికి వివరించగా అభినందించారని తెలిపారు. ఈ సందర్భంగా కందుకూరులో రోటరీ క్లబ్ ద్వారా చేపడుతున్న కార్యక్రమాలను కూడా ఆయన దృష్టి తీసుకెళ్లినట్టు చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధికి కృషి చేయాల్సిందిగా ఆయన సూచించారన్నారు. తిరుపతిలో మహాప్రస్థానాల అభివృద్ధికి తానా అధ్యక్షుడు రూ. 30 లక్షల రూపాయలు ప్రకటించగా కందుకూరు ప్రాంతంలోనూ కార్యక్రమాలకు సహకారం అందించాలని కోరినట్టు పేర్కొన్నారు.

ఫేస్‌బుక్‌లో అసభ్యకరమైన పోస్టులు చేసిన యువకుడిపై ఫిర్యాదు

లింగసముద్రం : లింగసముద్రంలోని ఆర్యవైశ్య కులానికి చెందిన యువతులకు సంబంధించిన ఫేస్‌బుక్‌లో అదే గ్రామానికి చెందిన ఓ యువకుడు అసభ్యకరమైన పోస్టులు చేయడంతో ఆర్యవైశ్య సంఘ నాయకులు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. శనివారం ఆర్యవైశ్య యువకులు, పెద్దలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ సుమారు 50 మందికి పైగా స్థానిక పోలీస్‌స్టేషన్‌కు చేరుకొని యువకుడిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసినట్లు ఆర్యవైశ్య ప్రతినిధులు తెలియజేశారు.

నోట్ పుస్తకాల పంపిణీ

కందుకూరు : శ్రీవారి సేవాసమి తి, రత్నగిరి సేవా సంఘాల ఆ ధ్వర్యంలో మండలంలోని మాచవరం ఎస్‌టీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో ని విద్యార్థులకు శనివారం నోట్ పుస్తకాలు, పలకల పంపిణీ చేశారు. పాఠశాల ప్రదానోపాధ్యాయుడు జి.నాగభూషణం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఈవో ఎంఎస్ రాంబాబు ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ విద్య మనిషికి మూడ వ నేత్రం లాంటిదని, చదవుతోనే మనిషి సమాజంలో ఉన్నత స్థితికి ఎదగగలడని పేర్కొన్నారు. కా ర్యక్రమంలో సేవా సొసైటీ వ్యవస్థాపకుడు పోట్లూరి వెంకటరావు, శ్రీవారి సేవా సమితి వ్య వస్థాపకుడు ఏవీఆర్ మూర్తి, ఉపాధ్యాయులు ఎస్.విప్రనారాయణ, పొన్నగంటి వెంకటేశ్వర్లు, ఇం కొల్లు మస్తానయ్య, సేవా సమితి ప్రతినిధులు పోట్లూరి కృష్ణాంజనేయులు, కొమరగిరి నారాయణ, శ్రీను, రత్నకుమారి, ఆనందపురం శ్రీను, గోపిచంద్, రాంబాబు, జగన్నాథం వైకుంఠం తదితరులు పాల్గొన్నారు.

పేదలకు చేయూత


నిత్యావసరాలను అందజేస్తున్న ఎంపీడీవో హనుమంతరావు తదితరులు

కందుకూరు : షాలోమ్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్థానిక జనార్ధన కాలనీలోని పేద కుటుంబాలకు శనివారం బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీడీవో జి.హనుమంతరావు మాట్లాడుతూ షాలోమ్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ నిరుపేదలకు చేస్తున్న సహాయ కార్యక్రమాలు అభినందనీయమన్నారు. సంస్థ ప్రధాన కార్యదర్శి ఎస్ బీ పాల్ మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా 50 నిరుపేద కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి 20 కిలోల బియ్యం, చీర, చాపలు పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

మాజీ సైనికుల సంక్షేమమే ధ్యేయం

గిద్దలూరు : మాజీ సైనికుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నట్టు జిల్లా సంక్షేమ అధికారి ఎం.రజనీకుమారి తెలిపారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో శనివారం జరిగిన మాజీ సైనికుల అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ ఎలాంటి పింఛన్ లేని మాజీ సైనికులకు నెలకు రూ. 400 చొప్పున 5 ఏళ్లపాటు ఇస్తామన్నారు. రెండవ ప్రపంచ యుద్ధవీరులకు, మాజీ సైనికులకు, వితంతువులకు రూ. 5 వేల పింఛన్ అందజేస్తామన్నారు.

చెన్నకేశవ స్వామికి ప్రత్యేక పూజలు

మార్కాపురం వన్‌టౌన్ : పట్టణంలో శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆ లయంలో శనివారం స్వామి వారు, రా జ్యలక్ష్మి వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు శ్రీపతి అ ప్పనాచార్యులు, నంద్యాల తిరుమలాచార్యులు చెన్నకేశవ స్వామి మూలవిరాట్‌కు సుప్రభాతసేవ, విశేష పూజలు, అలంకరణ చేశారు. మహా నైవేద్యం స మర్పించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి, అమ్మవార్లను దర్శించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ ట్రస్ట్ బో ర్డు ఛైర్మన్ యక్కలి కాశి విశ్వనాథం, ధ ర్మకర్తల ఆధ్వర్యంలో సిబ్బంది భక్తులకు సౌకర్యాలు కల్పించారు.

• సినిమాలు

కందుకూరు

రాజ్	- ఫిదా
యువరాజ్	- గౌతమ్‌నంద
ప్రశాంతి	- నక్షత్రం
కోటేశ్వర	- నేనే రాజు నేనే మంత్రి
రాఘవ స్క్రీన్1	- జయ జానకి నాయక
రాఘవ స్క్రీన్2	- లై

నేడు సాహితీ స్రవంతి

కందుకూరు : మహతి సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం 5 గంటలకు స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో సాహితీ స్రవంతి కార్యక్రమం నిర్వహించనున్నట్టు ఆ సంస్థ అధ్యక్షుడు తన్నీరు బాలాజీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జంధ్యాల పాపయ్య శాస్త్రి కవితా ధోరణులపై గుడ్లూరు వెంకన్నకవి ప్రసంగిస్తారని, జీవీ రాఘవరావుచే పుస్తక సమీక్ష, పలువురు కవులచే కవితాగానాల కార్యక్రమాలు ఉంటాయని చెప్పారు. సాహిత్య, భాషాభిమానులు పాల్గొని, జయప్రదం చేయాలని కోరారు.

తాగునీటి సమస్యను తీర్చండి

• ఎమ్మెల్యేను కోరిన మూడు గ్రామాల ప్రజలు

గుడ్లూరు : మండలంలోని దారకానిపాడు, చినలాటరపి, నాయుడుపాలెం గ్రామాల ప్రజలు తాగునీటి సమస్యను తీర్చాలని ఎమ్మెల్యే పోతుల రామారావును కోరారు. శనివారం ఆయా గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలు పలు సమస్యలను ఆయన దృష్టికి తెచ్చారు. తొలుత దారకానిపాడులో పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ కాకర్ల బసవయ్య అధ్యక్షతన ప్రజా సమస్యలపై సదస్సు జరిగింది. నాలుగు నెలలుగా తాగునీరు అందక అవస్థలు పడుతున్నామని మహిళలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. రక్షిత మంచినీటి పథకం నుంచి నాలుగు రోజులకొకసారి వదిలే తాగునీరు కొన్ని ప్రాంతాలకే పరిమితం అవతుందని, ఎస్సీ కాలనీకి సరఫరా కావడం లేదని వివరించారు. మరుగుదొడ్లు నిర్మించుకొని నెలలు గడిచిపోయినా బిల్లులు రాలేదన్నారు. చినలాటరపి, నాయుడుపాలెం గ్రామాల్లో కూడా తాగునీరందక అలా ల్లడుతున్నామని ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి ఆదుకోవాలని గ్రామస్థులు కోరారు. పింఛన్లు, రేషన్‌కార్డులు, మరుగుదొడ్లు మంజూరు చేయించాలన్నారు.



ప్రజల నుంచి అర్జీలను స్వీకరిస్తున్న ఎమ్మెల్యే పోతుల రామారావు

స్పందించిన ఎమ్మెల్యే సమస్యలను త్వరలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కసుకుర్తి ఆదెన్న, పోతుల ప్రసాద్ టీడీపీ నాయకులు వలేటి వెంకటనరసింహం, టీడీపీ మండల అధ్యక్షుడు జనిగర్ల నాగరాజు, ఎంపీడీవో శ్రీనివాసులు, తహసీల్దార్ ఇందిరాదేవి, పీఆర్‌జేఈ జయరావు, విద్యుత్ ఏఈ పఠాన్ రఫీ, ఏపీఎం కృష్ణారావు, ఏపీవో వాక్యావతి, ఏవో గీతాప్రకాష్, ఎంఈవో సి.కల్లయ్య, హౌసింగ్ ఏఈ సుబ్బారావు, ఎస్సై ఉన్నం వేమన, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణమే సీఎం ధ్యేయం

మాజీ ఎమ్మెల్యే దివి శివరాం

కందుకూరు : పేదరికం లేని స్వర్ణాంధ్రప్రదేశ్‌ని నిర్మించడం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేస్తున్న మహాయజ్ఞంలో పాలుపంచుకోవడం ద్వారా రాష్ట్రాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ తమవంతు పాత్ర పోషించాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దివి శివరాం పేర్కొన్నారు. స్థానిక ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాలలోని తెలుగు విజయం ప్రాంగణంలో నిర్వహిస్తున్న మూడు జిల్లాల స్థాయి టీడీపీ నాయకత్వ శిక్షణ శిబిరం 112వ బ్యాచ్ ముగింపు కార్యక్రమం శనివారం జరిగింది. శివరాం ముఖ్య అతిథిగా పాల్గొని శిక్షణ పూర్తి చేసుకున్న నాయకులు, కార్యకర్తలకు సర్టిఫికెట్లు అందజేశారు. శిక్షణలో తెలుసుకున్న అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లటం ద్వారా మంచి నాయకుడిగా ఎదగాలన్నారు. తద్వారా చంద్రబాబు తిరిగి ముఖ్యమంత్రి అయ్యేందుకు దోహదపడాలని కోరారు. కార్యక్రమంలో శిక్షణ శిబిరం కో ఆరినేటర్ కాకర్ల మల్లిఖార్జున, శిక్షకులు పసుపులేటి పాపారావు, జె.చైతన్య, కృష్ణభరత్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శుల పనితీరుపై సర్వత్రా విమర్శలు

అందుబాటులో ఉండడం లేదంటూ ప్రజల ఆందోళన

లింగసముద్రం : మండలంలోని పంచాయతీ కార్యదర్శుల పనితీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వారు గ్రామాల్లోగానీ, లింగసముద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గానీ అందుబాటులో ఉండకపోవడంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలపై కార్యదర్శులకు పెద్దగా అవగాహన లేకపోవడంపై అధికారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే.

ఇటీవల ఆర్డీవో మల్లిఖార్జునరావు ఎంపీడీవో కార్యాలయంలో వివిధ శాఖలపై సమీక్ష నిర్వహించిన సమయంలో మరుగుదొడ్లు, సిమెంటు రోడ్ల నిర్మాణాలు, ఇతర అభివృద్ధి పనుల గురించి పంచాయతీ కార్యదర్శులను ప్రశ్నించగా వారు సరైన సమాధానం ఇవ్వకపోవడంతో ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన విషయం విధితమే. అలాగే గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాల విషయంలో కూడా సక్రమంగా విధులు నిర్వహించడం లేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వీరు కేవలం ప్రతి నెల 1వ తేదీ నుంచి 8వ తేదీ వరకు గ్రామాల్లో పింఛన్లు పంపిణీ చేసి తరువాత కనిపించకుండా పోతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. మిగిలిన రోజుల్లో ఎంపీడీవో కార్యాలయానికి చుట్టపుచూపుగా వచ్చి వెళుతున్నారు. అలాగే జనన మరణ ధ్రువీకరణ పత్రాలకు కూడా రూ. 500 నుంచి రూ. 1500 వరకు వసూలు చేస్తున్నట్లుగా ఆరోపణలు ఉన్నాయి. ఇటీవల చినపవని ఎస్టీ కాలనీలో ఇంటి పన్నుకు రూ. వెయ్యి రూపాయల వసూలు చేసి రూ. 400 నుంచి రూ. 600 ఇంటి పన్ను చెల్లించి రశీదులు ఇచ్చినట్లు కాలనీవాసులు గ్రామ ఎంపీటీసీ సభ్యుడు నరసింహరావు దృష్టికి తెచ్చారు. ఇంటి పన్ను రశీదులు కూడా ఊరూ పేరు లేకుండా ఇచ్చారని వారు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పంచాయతీ కార్యదర్శుల పనితీరును మెరుగుపరిచి ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాల్సి నఅవసర ఉంది.

ఊరుపేరు లేకుండా ఓ కార్యదర్శి ఇంటి యజమానికి అందజేసిన ఇంటి పన్ను రశీదు →



37 రశీదు 14 0 5 2 0
గ్రామ పంచాయితీ కార్యాలయం
2017

నెం.	వివరములు	గత బకాయిలు	ప్రస్తుత సం. పన్ను
1.	ఇంటి పన్ను		637/-
2.	లైబ్రరీ పన్ను		
3.	లైటింగ్ పన్ను		
4.	నీటి పన్ను		
5.	డ్రైనేజి పన్ను		
6.	కొళాయి డిపాజిట్		
7.	కొళాయి రుసుము		
8.	లైసెన్సు ఫీజు		

ఆక్స్‌ఫర్డ్ పాఠశాలలో గ్రీన్‌కలర్ డే



వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

కందుకూరు : పట్టణం లోని పామూరు రోడ్డులో ఉన్న ఆక్స్‌ఫర్డ్ పాఠశాలలో శని వారం గ్రీన్‌కలర్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులు ఆకుపచ్చని దుస్తులు ధరించి, ఆకు పచ్చని పండ్లు చేతబట్టుకుని వచ్చి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరక్టర్ బాలభాస్కర్ మాట్లాడుతూ వివిధ వర్ణాల ప్రాముఖ్యత, ప్రాధాన్యతను చిన్నప్పటి నుంచే విద్యార్థులకు తెలియజేయాలన్న లక్ష్యంతో కలర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఆకుపచ్చని రంగు సమృద్ధికి, నమ్మకానికి, త్యాగానికి నిదర్శనమన్నారు. పచ్చని చెట్లు మానవుని ప్రగతికి, జీవన గమనానికి ఉపయోగపడతాయని వివరించారు. ఆకుపచ్చకు ఉన్న ప్రాధాన్యాన్ని గుర్తించి చెట్లు పెంచటాన్ని ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాలని సూచించారు. ఆకుపచ్చని పండ్లు, ఆకుకూరలు ఆహారంగా కూడా ఎంతో శ్రేష్ఠమైనవని, మానవ జీవనంలో ఆకు పచ్చకున్న ప్రాధాన్యం ఎనలేనిదని వివరించారు.

ఆటో బోల్తా.. 8 మందికి గాయాలు

కంభం : వేగంగా వస్తున్న ఆటో ముందు టైర్ పేలడం తో అదుపుతప్పి బోల్తాపడిన సంఘటనలో ఆటోలో ప్రయాణిస్తున్న 8మందికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని రావిపాడు విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలో జరిగింది. బాధితుల కథనం ప్రకారం బేస్తవారిపేట మండలం పెద్ద ఓబినేనిపల్లి గ్రామానికి చెందినవారు కంభం వచ్చేందుకు ఆటోలో బయలుదేరారు. కంభం మండలం రావిపాడు విద్యుత్‌సబ్‌స్టేషన్ సమీపంలోకి రాగానే టైర్‌పేలడంతో డ్రైవర్ ఆటోను కంట్రోల్ చేయలేకపోవడంతో ఈ ప్రమాదం జరిగింది. రెట్లపల్లి గ్రామానికి చెందిన నాలిపెద్దన్నకు కాలు విరగా, పెద్దఓబినేనిపల్లి గ్రామానికి చెందిన నాగం మహాలక్ష్మమ్మకు తల, నడుముకు గాయాలయ్యాయి. రోలుగుంపాడుకు చెందిన సూరబోయిన రామయ్య, మాధవరావు, కనుమర్ల కాశయ్య, తిరుపాలు, ఆవులక్క, బాలకోటయ్య, చిన్నసుబ్బయ్యకు గాయాలు కాగా 108లో క్షతగాత్రులను కంభం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కంభం ఎస్‌ఐ రామానాయక్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పాడి రైతులకు క్యాన్ల పంపిణీ

కందుకూరు : మండలంలోని కోవూరు గ్రామంలో హెరిటేజ్ రైతు సంక్షేమ నిధి ద్వారా పాడి రైతులకు స్టీలు క్యాన్ల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా హెరిటేజ్ డెయిరీ మేనేజరు దామచర్ల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ హెరిటేజ్ పాల కేంద్రాల్లో పాలు పోసే ప్రతి రైతుకీ ప్రమాద బీమా సౌకర్యం కల్పించామని, పశువుల దాణా, పశుగ్రాస విత్తనాలు సబ్సిడీ రేట్లకు పంపిణీ చేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో సూపర్‌వైజరు, వెటర్నరీ అసిస్టెంట్ పి. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



క్యాన్‌లు పంపిణీ చేస్తున్న హెరిటేజ్ ప్రతినిధులు

ఉపాధ్యాయులకు సన్మానం

వలేటివారిపాలెం : మండలంలోని నందలపూరు ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసి, బదిలీపై వెళ్లిన ఆరుగురు ఉపాధ్యాయులకు శనివారం ఘనంగా సన్మానించారు. హైస్కూలు, ఎంపీపీ స్కూలు, హరిజనపాలెంలోని ఎంపీపీ స్కూలులో విధులు నిర్వహించిన శ్రీనివాసదీక్షితులు, చిరంజీవి, పద్మ, భాస్కర్, పద్మావతి, వెంకటేశ్వర్లుకు ఉపధ్యాయులు దుశ్శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం నరసింహమూర్తి గ్రామస్థులు కృష్ణ, రంగస్వామి, తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

ఆంధ్రజ్యోతి
కొండపి
12
ప్రకాశం • ఆదివారం 20 ఆగస్టు 2017
కొండపి | టంగుటూరు | జరుగుమల్లి | సింగరాయకొండ | పొన్నలూరు | మర్రిపూడి

అక్షరాస్యత పెంపొందించాలి

జరుగుమల్లి : సాక్షరభారతి కేంద్రాల ద్వారా గ్రామాల్లో అక్షరాస్యత పెంపొందించాలని మండల కోఆర్డినేటర్ బెల్లం ప్రవీణ్ సూచించారు. శనివారం గ్రామ కోఆర్డినేటర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కోఆర్డినేటర్లకు ఎన్ఐఓఎస్ ప్రశ్నాపత్రాలు పంపిణీ చేశారు. ఈ సదర్భంగా ఆదివారం ఉదయం 10 గంటల నుంచి పంచాయతీ కార్యాలయాల వద్ద 7వ పేజ్ అక్షరాస్యులైన అభ్యాసకులకు పరీక్షలు నిర్వహించాలని సూచించారు. పరీక్షా పత్రాలను ఎంతఈవో కార్యాలయానికి అందజేయాలని సూచించారు.

ఒకే ఆసుపత్రి.. ఒకే వైద్యుడు!



టంగుటూరు ప్రభుత్వ వైద్యశాల

టంగుటూరు : 204 చదరపు కిలో మీటర్ల పరిధిలోని సువిశాల మండలం. 18 పంచాయతీలు, 28 గ్రామాలు వెరసి సుమారు 65వేల జనాభా. ఇంత విశాలమైన టంగుటూరు మండలానికి ఒకే ఒక ప్రభుత్వ ఆసుపత్రి, అందులో ఒకే ఒక్క వైద్యాధికారి. ఈవిచిత్ర పరిస్థితి చూస్తున్న చూస్తున్న జనం ఇదెక్కడి చోద్యం అని ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ నిబంధనల ప్రకారం ప్రతి 30 వేల జనాభాకు ఒక ప్రభుత్వ ఆసుపత్రి, అందులో ఇద్దరు వైద్యులు ఉండాలి. ఇది ఇప్పటికిప్పుడు ప్రభుత్వం విధించిన నిబంధన కాదు. మనం డబ్ల్యూహెచ్‌వో ఏర్పాటు చేసుకున్నప్పుడే ఈనిబంధన అమలులోకి వచ్చింది. దాని ప్రకారమే ప్రభుత్వ ఆసుపత్రులు ఏర్పాటయ్యాయి. మండల వ్యవస్థ ఏర్పడ్డ తర్వాత ప్రతి మండలంలో అప్పటికే ఉన్న ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఒక దానిని ప్రభుత్వ మండల ఆసుపత్రిగా మార్చారు. ఇదే ఆసుపత్రి నుంచి మండలంలోని అన్ని గ్రామాలకు వైద్య సేవల నిర్వహణ కొనసాగుతుంది. మండల ఆసు పత్రితోపాటుగా అదనంగా ఉండే ఆసుప త్రుల ద్వారా ఆయా ఆసుపత్రుల పరిధిలోని ప్రజలకు వైద్యసేవలు అందిస్తుంటారు.

టంగుటూరు మండలానికి చుట్టుపక్కల మండలాలన్నింటికీ రెండేసి ప్రభుత్వ ఆసుపత్రులున్నాయి. ఈమండలాల జనాభా సుమారు 50 వేలు మాత్రమే. జరుగుమల్లి మండలంలో జరుగుమల్లితోపాటుగా కామేపల్లిలోనూ ఆసుపత్రి ఉంది. కొత్తపట్నం మండలంలో కొత్తపట్నంతోపాటుగా ఈతముక్కలలోనూ ఆసుపత్రి ఉంది. పైగా ఈరెండు మండలాల్లోని 4 ఆసుపత్రులలో ఒక్కో ఆసుపత్రికి ఇద్దరు వైద్యాధికారులు ఉన్నారు. వీటిలో మండల కేంద్రాలు జరుగుమల్లి, కొత్తపట్నంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు కేవలం ఉదయం 9గం..ల నుంచి సాయంత్ర 4గం..ల వరకే పని చేయగా ఇదే మండలాల్లో కామేపల్లి, ఈతముక్కల ఆసుపత్రులు 24 గంటలు పని చేస్తున్నాయి. మరోవైపు కొండపి, సింగరాయకొండల్లో ఏకంగా 24 గంటలు పని చేసే 36 బెడ్ల ఆసుపత్రులు ఉన్నాయి. వీటికి భిన్నంగా జనాభా ఎక్కువగల టంగుటూరు మండలానికి మాత్రం ఒకే ఆసుపత్రి..ఒకే వైద్యుడు ఉండడం, అదీ కేవలం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు మాత్రమే సేవలందించడంపట్ల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అందరితో సమానంగా వైద్యం అందివ్వరా!

అందరి ప్రజలతో సమానంగా టంగుటూరు మండల ప్రజలకు ప్రభుత్వ వైద్య సేవలు అందివ్వరా, ఎందుకు ఈమండలాన్ని


రోగులను పరీక్షిస్తున్న డాక్టర్

వైద్య సేవల్లో నిర్లక్ష్యం చేస్తున్నారని అందరూ ప్రశ్నిస్తున్నారు. డబ్ల్యూహెచ్‌వో నిబంధనలు అన్ని చోట్లా అమలు చేస్తూ ఇక్కడెందుకు వదలిలేస్తున్నారు. ఈవిషయం ఎవ్వరికీ అంతు బట్టడం లేదు. పూర్వం నుంచి పరిస్థితి ఎలా ఉన్నా కనీసం మండల వ్యవస్థ ప్రా రంభం అయ్యాక అయినా ఈవిషయంపై ఎవ్వరూ దృష్టి సారించక పోవడం పట్ల అందరూ తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఇక్కడ కేవలం ఒక పూట మాత్రమే పని చేసే ఆసుపత్రి వలన ప్రజలకు ఎలాంటి ప్రయోజనం లేదు. పురిటి నొప్పులు లాంటి ఇతర అత్యవసర వైద్య సేవలు అందే పరిస్థితి లేదు. దీంతో నిరుపేద సైతం ప్రైవేటు ఆసుపత్రికి పరుగు తీయాల్సిందే.

ఉన్న ఒక వైద్యునికి సవాలక్ష విధులు

టంగుటూరు పీహెచ్‌సీలో ఉండే వైద్యాధికారికి అందరితోలాగానే సవాలక్ష విధులుంటాయి. వారంలో ప్రతి బుధ, శనివారాలు గ్రామాల్లో జరిగే వాక్సినేషన్ కార్యక్రమాన్ని పరిశీలించాలి. ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్ల విద్యార్థులకు వైద్య పరీక్షలు చేయాలి. వీటికి తోడుగా తరచూ ప్రభుత్వం ఆరోగ్యశాఖ ద్వారా అమలు చేసే వ్యాక్సిన్ పర్యవేక్షణ బాధ్యత వీరిదే. ఇక అత్యవసర సమావేశాలకూ జిల్లా కేంద్రాని పరుగుతీయాల్సిందే. ఇవన్నీ చూసుకుంటూనే ఆసుపత్రిలో రోగులకు వైద్య సేవలు అందివ్వాలి. అంటే వారంలో ప్రతి రోజు వైద్యం అందించే అవకాశం లేదు. పైగా ఈ ఆసుపత్రులు ఆదివారం ఒక పూటకే పరిమితం అవుతాయి. మండలంలోని కొన్ని గ్రామాలు 25 కిమీ దూరంలో ఉన్నాయి. ఆగ్రామాలు వెళ్లిన వైద్యుడు తిరిగి ఇక ఆసుపత్రికి వచ్చే అవకాశం లేదు. అక్కడ పని చూసుకొని ఇక అటు నుంచి అటు ఇంటికి వెళ్తారు. రెండవ వైద్యాధికారి పోస్టే ఖాళీ. దీంతో 24 గంటల సేవలు అందే పరిస్థితి లేదు.

పాలకులపై తీవ్ర విమర్శలు

టంగుటూరు సాధారణ మండలం కాదు. ఇక్కడ కుబేరులకు కొదువ లేదు. పలుకుబడి ఉన్న నేతలకు తక్కువేం లేదు. గతంలో ఈమండలం సంతనూతలపాడు నియోజకవర్గంలో ఉన్నా, ఇప్పుడు కొండపి నియోజకవర్గంలో ఉన్నా రెండు పార్టీల్లో ఎమ్మెల్యే టికెట్లను ఇప్పించగల సమర్థులు ఇక్కడివారు కావడం విశేషం. స్వయానా వ్యాపారవేత్తలైన వీరు రాజకీయ పార్టీ అధినాయకులతోనూ సన్నిహిత సంబంధాలున్నవారే. ఇంతటి పలుకుబడి ఉన్న నేత లు పేదల ప్రభుత్వ ఆసుపత్రి వైపు దృష్టి సా రించకపోవడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. ఈ పెద్దలు ఇటు వైపు దృష్టి సారించి మండలంలో ప్రభుత్వ వైద్య సేవలు మెరుగు పరచాలని ప్రజలు కోరుతున్నారు. రెండు ప్రభుత్వ ఆసుపత్రులు, నలుగురు వైద్యాధికారులు ఉండేలా కృషి చేస్తారని ఆశిద్దాం.

రెండవ వైద్యాధికారి పోస్టు ఇవ్వాలి



టంగుటూరులోని ప్రాథమిక ఆరోగ్యం కేంద్రా నికి రెండవ వైద్యాధికారి పోస్టు ఇవ్వాలని ఇదే ఆ సుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ పత్తిపాటి రవీంద్రనాథ్ కోరారు.ఇక్కడ ఒక్కడే వైద్యుడు కా వడంతో వైద్య సేవలు కుంటుపడుతున్నాయని,కనీసం కు టుంబ ని యంత్రణ ఆపరేషన్లు నిర్వహించలేకపోతున్నారని ఆవేదన చెందారు. ఆసుపత్రికి అన్ని వసతులు కల్పించినా వైద్యుల కొరత వల న ప్ర జలకు సరైన వైద్యసేవలు అందడం లేదన్నారు.

- డాక్టర్ పత్తిపాటి రవీంద్రనాథ్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్

ఉన్నత పాఠశాలలకు కుర్చీల బహూకరణ


కుర్చీలు బహూకరిస్తున్న దాత సురేష్

పొన్నలూరు: మండలంలోని ముప్పాళ్ళ పాఠశాలకు గ్రామానికి చెందిన పాఠశాల పూర్వ విద్యార్థి కె సురేష్ వారి తండ్రి వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం 2వేల రూపాయలు ఖరీదు చేసే మూడు కుర్చీలను శనివారం బహూకరించారు. ఈ సందర్భంగా దాత సురేష్ మాట్లాడుతూ గ్రామంలోని పాఠశాల అభివృద్ధికి తన వంతు సహాయం ఎల్లప్పుడు ఉంటుందన్నారు. ఈ సం దర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దాతల సహకారం వలనే పాఠశాలలు అభివృద్ధి చెందుతాయన్నారు. దాత సురేష్‌కు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలలో నాణ్యమైన విద్య

సింగరాయకొండ : ప్రభుత్వ కళాశాలల్లో నాణ్యమైన విద్య లభిస్తుందని ఏఆర్‌సీ జీవీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఇంకొల్లు వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. కళాశాలలో ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఆహ్వానం పలుకుతూ శనివారం మనంగా ఫ్రెషర్‌డే కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత కళాశాల క్రీడా ప్రాంగణంలోని సరస్వతిదేవి, సర్వేపల్లి రాధాకృష్ణమూర్తి విగ్రహాలకు పూలమాలలు వేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సీఐ భీమా నాయక్ మాట్లాడుతూ విద్యార్థులకు ఇంటర్ దశ కీలకమైనదని జీవితంలో ఉన్నత స్థితికి ఎదిగేందుకు ఇదే కీలకమన్నారు. విద్యార్థులకు వ్యసనాలకు లోనుకాకుండా క్రమశిక్షణతో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రతిభ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయురాళ్లు భారతి, జ్ఞానప్రసూనాంబ, వైద్యులు డా.స్వర్ణ వెంకటేశ్వర్లు, పాదర్తి సత్యనారాయణ, ఎస్ఐ హజరత్తయ్య, కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

సీపీడబ్ల్యు స్కీంల పర్యవేక్షణకు కమిటీలు

కొండపి: నియోజకవర్గంలోని ఐదు సమగ్ర రక్షిత మంచి నీటి పథకాల (సీపీ డబ్ల్యు స్కీం) పర్యవేక్షణ ఇకపై కమిటీల జరుగుతుందని జడ్పీ చైర్మన్ ఈదర హరిబాబు అన్నారు.

శనివారం కొండపిలోని మండల పరిషత్ సమావేశం హాలులో జరిగిన సీపీ డబ్ల్యు స్కీం గ్రామాల సర్పంచ్‌లు, ఆయా మండలాల జడ్పీటీసీ సభ్యులు, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులతో సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలోని మర్రిపూడి, జంగాలపల్లె, జరుగుమల్లి మండలంలోని వర్దినేనిపాలెం, పొన్నలూరు మండలంలోని కొత్తపాలెం, టంగుటూరు మండలంలోని అనంతవరం పథకాలకు కమిటీలు ఏర్పాటు చేశారు. పథకాలను కాంట్రాక్టర్లే నిర్వహించినా పథకాల పర్యవేక్షణకు తాను అధ్యక్షుడిగా, వైస్ చైర్మన్‌గా ఆ మండల జడ్పీటీసీ సభ్యుడు, మెంబర్లుగా ఆయా గ్రామాల సర్పంచ్‌లు ఉంటారన్నారు. పథకాలను సక్రమంగా నిర్వహించేందుకు కమిటీలు కృషి చేయాలని సూచించారు.


సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ ఈదర హరిబాబు, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు

కార్య క్రమంలో జరుగుమల్లి జడ్పీటీసీ సభ్యురాలు జి. పద్మావతి, టంగుటూరు జడ్పీటీసీ సభ్య రాలు పి. కోటేశ్వరమ్మ, ఆర్‌డబ్ల్యుఎస్ ఈఈ మర్దన్ ఆలీ, ఆర్‌డబ్ల్యుఎస్ సింగరాయకొండ డీఈ ఎం శ్రీనివాసులు, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈలు పి. కిషోర్‌బాబు, సిహెచ్ వెంకటేశ్వర్లు, షేక్ ఖాజా నాయబ్ రసూల్, 29 గ్రామ పం చాయతీల సర్పంచ్‌లు పాల్గొన్నారు.

ఆరోగ్యకర పోటీ ఉండాలి

సింగరాయకొండ: విద్యార్థుల మధ్య ఆరోగ్యకరమైన పోటీ ఉన్నప్పుడే నైపుణ్య త వెలికి తీయొచ్చని అమృత డిగ్రీ, పీజీ కళాశాల కరస్పాండెంట్ కేశవరపు జాలిరెడ్డి పేర్కొన్నారు. స్థానిక డిగ్రీ, పీజీ కళాశాలల్లోని ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థులు ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఆహ్వానం పలుకుతూ శనివారం మనంగా ఫ్రెషర్స్‌డే వేడుక నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలన్నారు. లక్ష్యాన్ని నిర్దేశించుకొని వాటి సాధన దిశగా కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వివి ప్రసాద్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి 13 కొండపి
ప్రకాశం ● ఆదివారం 20 ఆగస్టు 2017
కొండపి । టంగుటూరు । జరుగుమల్లి । సింగరాయకొండ । పొన్నలూరు । మర్రిపూడి

రేషన్‌కార్డుదారులకు సెల్‌ఫోన్‌లు పంపిణీ

పొన్నలూరు: కె.అగ్రహారం గ్రామ రేషన్‌షాపులో నగదు రహిత లావాదేవీలు నిర్వహించిన రేషన్‌కార్డుదారులకు తహసీల్దార్ అహ్మద్ హుస్సేన్ సెల్‌ఫోన్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ సరుకులను నగదు రహిత లావాదేవీల ద్వారా ప్రతి నెలా తీసుకుపోయిన కార్డుదారులను ప్రోత్సహిస్తూ రేషన్‌షాపు పరిధిలోని లబ్ధిదారులకు ప్రభుత్వం సెల్‌ఫోన్‌లను బహుమతిగా అందజేసిందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ నాయబ్‌రసూల్, రేషన్‌డీలరు, లబ్ధిదారులు పాల్గొన్నారు.


స్తంభానికి బదులు మెయిన్‌లైన్‌కు ఏర్పాటు చేసిన బొంగు

ఇక్కడ వెదురు బొంగే విద్యుత్ స్తంభం

ముప్పవరం (కొండపి): మండలంలోని ముప్పవరం గ్రామంలో ఓ వెదురు బొంగు విద్యుత్ స్తంభం పాత్ర పోషిస్తున్నది. ముప్పవరం గ్రామానికి, ఎస్సీ కాలనీకి మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాన్ని మూడు నెలల క్రితం కారు ప్రమాద వశాత్తు ఢీకొట్టింది. ప్రమాదంలో కారులోని మనుషులకు ఏమీ కాలేదు కాని విద్యుత్ స్తంభం విరిగిపడిపోయింది. గ్రామం నుంచి ఎస్సీ కాలనీకి వెళ్లే మెయిన్‌లైను కావడంతో గ్రామస్తులు వెదురు బొంగు ఒకటి తాత్కాలికంగా స్తంభం మాదిరిగా ఏర్పాటు చేసి దానికి మెయిన్‌లైన్ కట్టారు. అయితే ఇటీవల వీస్తున్న గాలులు, వర్షాల కారణంగా ఈ బొంగు ఎక్కడ విరిగిపడి ప్రమాదం జరుగుతుందోనని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ శాఖ అధికారులను వెదురు బొంగు స్థానంలో విద్యుత్ స్తంభం ఏర్పాటు చేయాలని కోరినా అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు విమర్శిస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి విద్యుత్ స్తంభం ఏర్పాటు చేయాలని గ్రామస్తులు అధికారులను కోరుతున్నారు.

పంచాయతీరాజ్ భవనాన్ని పరిశీలించిన ఈదర

సింగరాయకొండ: శిథిలావస్థకు స్థానిక పంచాయతీరాజ్ (పీఐయు), ఆర్‌డబ్ల్యూఎస్ భవనాలను శనివారం జిల్లా పరిషత్ చైర్మన్ ఈదర హరిబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్ భవనంలోని గదులన్నీ పెచ్చులూడి వర్షాకాలంలో నీరుకారుతుందని దీని వలన తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నామని పంచాయతీరాజ్ అధికారులు జడ్పీఛైర్మన్ దృష్టికి తీసుకొచ్చారు. ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయం కూడా శిథిలావస్థకు చేరిందని వర్షాకాలంలో ఇబ్బందులు పడుతున్నట్లు ఆయనకు తెలియజేశారు. దీంతో ఆయన గదులన్నీ పరిశీలించారు. దీనిపై తనకు నివేదిక ఇవ్వాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ మర్దనాలి, డిఈ శ్రీనివాసరెడ్డి, ఏఈలు నవకిషోర్, వెంకటేశ్వర్లు, రసూల్, కిషోర్‌లు ఆయన వెంట ఉన్నారు.

చంద్రన్న బీమాలో చేరండి

సింగరాయకొండ: ప్రతి నిరుపేద చంద్రన్న భీమా పథకంలో చేరాలని బీమా మిత్ర శైలజ పేర్కొన్నారు. మండలంలోని బింగినపల్లి పంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీలో నివాసముంటున్న కత్తి వెంగలమ్మ అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతిచెందింది. మట్టి ఖర్చుల నిమిత్తం మృతురాలి కుటుంబ సభ్యులకు రూ.5వేల అందజేశారు.

వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలి

జెడ్పీటీసీ నరసింహారావు

మర్రిపూడి : రైతులు వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలని జెడ్పీటసీ సభ్యులు తుళ్ళూరి నరసింహారావు అన్నారు. శనివారం స్థానిక వ్యవసాయ అధికారి కార్యాలయంలో రైతులకు ఉచితంగా జింకు, బోరాన్, సూక్ష్మధాతు ఎరువులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ వ్యవసాయ అధికారుల సూచనలకు అనుగుణంగా వ్యవసాయాన్ని చేపట్టాలని సూచించారు. ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం పెద ఎత్తున్న వ్యవ్రసాయ పనిముట్లను, విత్తనాలు, ఎరువులను సబ్సిడీపై అందజేస్తుందని చెప్పారు. భూమి స్వభావానికి అనుగుణంగా ఎరువులు వినియోగించాలని కోరారు. భూసార పరీక్షాలతో భూమి స్వభావం గుర్తించవచ్చునని చెప్పారు. సూక్ష్మ ధాతు పోషకాలను భూమికి అం దించాలని అందువల్ల నాణ్యమైన పంట దిగుబడి సాధించవచ్చన్నారు.

వీలైనంత వరకు రసాయనిక ఎరువుల వినియోగాన్ని తగ్గించుకోవాలని సూచించారు. సేంద్రియ ఎరువుల వినియోగంపై రైతులు ఆసక్తి చూపాలని కోరారు. ప్రభుత్వం అందజేస్తున్న ప్రోత్సహలను సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధి సా ధించాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి పి. మధుబాబు, విస్తరణాధికారి విజయసారథి, టీడీపీ నాయకులు ఆర్. వెంకటేశ్వర్లు, వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.


జింకు ప్యాకెట్లను పంపిణీ చేస్తున్న నరసింహారావు

గ్రామాల్లో ప్రబలుతున్న విషజ్వరాలు

- **లోపించిన పారిశుధ్యం**
- **సీజనల్ వ్యాధులతో ప్రజలు బెంబేలు**
- **పట్టించుకోని అధికారులు**

సింగరాయకొండ రూరల్: గ్రామీణ ప్రాంతాలలో ఇటీవల కురిసిన తొలకరి వర్షంతో పారిశుధ్యం లోపించడంతో విషజ్వరాలు ప్రబలుతున్నాయి. పారిశుధ్యం మెరుగుకు అధికారులు చర్యలు తీసుకోవడం లేదని పల్లెప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాలలో ఎక్కడ చూసినా చెత్తకుప్పలు మురుగునీరు నిల్వలు ఉండడంతో వర్షాకాలం రోగాలకు నిలయంగా మారుతుందని ఇప్పటికీ విషజ్వరాలు ప్రబలి ఉండడంతో గ్రామీణ ప్రాంత ప్రజలు హడలెత్తిపోతున్నారు. మండలంలోని 10 పంచాయతీలలో 46 గ్రామాలున్నాయి. మండలంలోని 19,450 నివాసగృహాలలో 64,700ల మంది జనాభా నివసిస్తున్నారు. పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా ప్రజలు వైద్యసేవలు పొందుతున్నారు. పాతసింగరాయకొండ పరిధిలోని గవదగట్లపాలెంలో మురుగునీరు వెళ్లేందుకు కాలువలు లేకపోవడంతో ఇళ్ళ పరిసరాలలో నిల్వ ఉండే మురుగునీటితో పాటు పారిశుధ్యం లోపంతో గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ఉత్పన్నమౌతున్నాయి. రెండు నెలల క్రితం డెంగ్యూ వ్యాధితో మాలపల్లిలో మరణించిన సంఘటన జరిగింది. బింగినపల్లి గ్రామంలో ప్రజలు విషజ్వరాలతో మంచాన పడ్డారు. గ్రామాలలో ఎక్కువగా చేతిపంపులు, బోర్ల వద్ద నీరు నిల్వ ఉండడంతో వాటి పరిసర ప్రాంతాలలో చెత్తకుప్పలు, పేడదిబ్బలు ఉండడమే విషజ్వరాల రాకకు కారణమౌతున్నాయి.

గ్రామాలలో చెత్త నిల్వ లేకుండా చేయడానికి ప్రభుత్వం నాడెప్ తొట్లు, చెత్తనుంచి సంపద తయారీ కేంద్రాల వంటి పథకాలు ప్రవేశపెట్టి నిధులు మంజూరు చేస్తున్నప్పటికీ స్థానిక నాయకులు అధికారులు వాటి నిర్మాణాలు నిర్వహణపై శ్రద్ధ చూపకపోవడంతో ఆ పథకాలు అరకొరగా ముందుకు సాగుతున్నాయి. ఎ ఆయా గ్రామాల ప్రజలు విషజ్వరాల బారీన పడకుండా అధికారులు, ప్రజాప్రతినిదులు ఇప్పటికైనా స్పందించి పారిశుధ్యాన్ని మెరుగుపరిచి సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలి.

మురుగు కాలువలు ఏర్పాటు చేయాలి

మా గ్రామంలోని ఇళ్ళలో మురుగునీరు వెళ్లేందుకు కాలువ వసతులు లేకపోవడంతో ఇళ్ళ ముందు గుంటలు ఏర్పాటు చేసుకొని నీరు నిల్వ చేస్తున్నారు. దీంతో దోమలు, ఈగల బెడద ఎక్కువైంది. దోమల ఉత్పత్తి ద్వారా ప్రజలు రోగాలబారిన పడుతున్నారు. కాల్వలు నిర్మించాలి.

- అశోక్, గవదగట్లపాలెం

కార్మిక వ్యతిరేక విధానాలపై పోరు

సింగరాయకొండ: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై కార్మిక సంఘాలన్నీ ఉమ్మడిగా పోరుకు సిద్ధం కావాలని సీఐటీయూ డివిజన్ జిల్లా కార్యదర్శి జి శ్రీనివాసులు పేర్కొన్నారు. స్థానిక ఓవీ రోడ్డులో శనివారం సీఐటీయూ మండల శాఖ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక వర్గాలను ప్రోత్సహిస్తూ కార్పొరేట్ సంస్థల ముందు మోకరిల్లుతున్నాయన్నారు. కార్మిక చట్టాలను కఠినతరం చేయాలని కార్మిక సంక్షేమ పథకాలను పాదరక్షకంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా నవంబర్ 9,10,11 తేదీలలో దేశరాజధానిలో ధర్నా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో సిటు కొండపి డివిజన్ అధ్యక్షుడు టంగుటూరి రాము, కా ర్యదర్శి జి వందనం, మండల నాయకులు బుజ్జయ్య, శ్రీనివాసులు, అంగన్‌వాడీ నాయకులు గడ్డం విజ యమ్మ, యూటిఎఫ్ నాయకులు ఎ.కేశవరాజు, బి.లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

గ్రామాల్లో కానరాని పారిశుధ్య చర్యలు

- **వెదజల్లుతున్న దుర్గంధం**
- **అడుగడుగునా చెత్తకుప్పలు**
- **కాలువలలో కదలని మురుగు**
- **పగలు, రాత్రి దోమల దాడి**
- **ప్రజలకు వ్యాధుల భయం**


కూనిపాలెంలో రోడ్లపై ప్రవహిస్తున్న మురుగు నీరు

వలేటివారిపాలెం: వలేటివారిపాలెం మండలంలో 21 పంచాయతీలు ఉన్నాయి. ప్రతి గ్రామంలో పారిశుధ్య మెరుగుకు 2017-18 ఆర్థిక సంవత్సరానికి ఈ ఏడాది ఏప్రిల్‌లో పంచాయతీకి రూ.10వేలు చొప్పున ఎన్ ఆర్ హెచ్ నిధులు మంజూరయ్యాయి. ఈ నిధులతో పంచాయతీ అధికారులు ఆరోగ్య సిబ్బంది పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టి వీధుల్లో చెత్త నిల్వలు లేకుండా చూడాల్సి ఉంది. డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరచి దుర్గంధం వెద జల్లకుండా మురుగు కాలువల వద్ద వీధులలో బ్లీచింగ్ చల్లాల్సి ఉంది. అవసరాన్ని బట్టి దోమల నివారణ మందు పిచికారీ చేయాలి. అయితే ఆ నిబంధనలను గాలికొదిలేయడంతో గ్రామీణ ప్రాంతాలలో పారిశుధ్యం పడకేసింది. ఎక్కడికక్కడే చెత్త పేరుకుపోయింది.

డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. దీంతో దుర్గంధం వెదజల్లు తుండడంతో ప్రజలు ముక్కుపుటాలు అదురుతున్నాయి. ఎక్కడికక్కడే దోమలు ఉత్పత్తి కేంద్రాలుగా మారి రేయింబవళ్ళు ప్రజలపై దాడి చేస్తున్నాయి. ఈ క్రమంలో ఎక్కడ రోగాలు సంభవిస్తాయోనని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. పంచాయతీలలో పారిశుధ్య నివారణకు మంజూరైన ఎన్‌హెచ్‌ఆర్ నిధులు బ్యాంకుల్లో మూలుగుతున్నాయి. వర్షాలు కురుస్తుండడంతో కాల్వల్లో పేరుకుపోయిన చెత్త కుప్పలతో మురుగు నీరు పోయే దారిలేక దోమలు, ఈగలకు ఆవాసం మారుతోంది. దీంతో ఏం రోగాలు ముంచుకొస్తాయోనని ప్రజలు భయపడుతున్నారు. పంచాయతీ సర్పంచ్, ఏఎన్‌ఎంలు బ్యాంకు జాయింట్ ఖాతాలో జమయ్యే ఎన్‌ఆర్‌హెచ్ నిధులను వారిద్దరి సంతకంతో డ్రా చేయాలి. ఆ నిధులను వారిద్దరి పర్యవేక్షణలో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలి. అయితే కొన్ని పంచాయతీలలో ఎన్‌హెచ్‌ఆర్ నిధులు పైసా కూడా ఖర్చు చేయలేదు. కొన్ని పంచాయతీలలో మొక్కుబడిగా చేసి మమ అనిపించారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ నిధులపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేని కారణంగా దుర్వినియోగమవుతున్నాయనే సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మేజరు పంచాయతీ అయిన వలేటివారిపాలెంలో పలు చోట్ల చెత్తచెదారం నిల్వ చేరి దుర్గంధం వెదజల్లుతుంది. ప్రధాన రహదారులైన పామూరు, కందుకూరు, లింగసముద్రం, అంకభూపాలపురం రహదారుల పక్కన, పంచాయతీ కార్యాలయం ముందు ఎక్కడపడితే అక్కడ చెత్త పేరుకుపోయింది. మండలంలోని పోలినేనిపాలెం, చిన్నఅమ్మపాలెం, బంగారక్కపాలెం, కూనిపాలెం తదితర గ్రామాలలో డ్రైనేజీల వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. దీంతో వైరల్ జ్వరాలు ప్రబలుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గ్రామాలలో పారిశుధ్య నివారణ కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఆంధ్రజ్యోతి
4
కనిగిరి
ప్రకాశం • ఆదివారం 20 ఆగస్టు 2017
కనిగిరి | హనుమంతునిపాడు | వెలిగండ్ల | సీఎస్‌పురం | పామూరు | పీసీపల్లి

22న చలో విజయవాడ

కనిగిరి టౌన్ : మున్సిపల్ కార్మికోసం రూపొందించిన 279 జీవోను రద్దుచేయాలని కోరుతూ ఈనెల 22న చేపట్టనున్న చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీఐటీయూ నాయకులు పీసీ కేశవరావు శనివారం కోరారు. మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి సీఐటీయూ ఉంటుందని తెలిపారు.మున్సిపల్ కార్మికుల జీవితాలను 279జీవో అతలాకుతలం చేస్తోందని ఆరోపించారు. ఇప్పటికైనా వారి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ శానిటేషన్ అధికారికి వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

కాల్వలకు మరమ్మతులు

పామూరు : పామూరులో శిథిలమైన కాల్వలను, వంతెనల మరమ్మతులకు పంచాయతీ సిబ్బంది శనివారం శ్రీకారం చుట్టారు. కాల్వల్లో పేరుకుపోయిన మురుగును పారిశుధ్య కార్మికులు తొలగించారు. అదే సమయంలో చిన్న చిన్న వంతెనలకు మరమ్మతులు చేసినట్టు సర్పంచ్ డీవీ మనోహర్ తెలిపారు. డ్రమ్ముల్లోనే చెత్తను వేసి సంపూర్ణ పారిశుధ్యానికి అందరూ సహకరించాలని ఆయన కోరారు.

నేడు గంధ మహోత్సవం

పామూరు : ఇనిమెర్లలో సయ్యద్ అబ్దుల్‌ఖాదర్ జిలాని నాగూర్ మీరావలి స్వామి వారి గంధమహోత్సవం ఆదివారం నిర్వహించనున్నట్టు దర్గా కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్సవాన్ని అందరూ విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. గంధ మహోత్సవానికి వచ్చే భక్తులకు దర్గా కమిటీ భోజన సదుపాయం కల్పిస్తోందని నిర్వాహకులు తెలిపారు.

పౌష్టికాహారం అందించండి

మొగుళ్ళూరు(వెలిగండ్ల) : అంగన్‌వాడీ కేంద్రాలద్వారా చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పార్వతి సూచించారు. మొగుళ్ళూరు ఎస్సీ పాలెం, బూడిదపాలెం కేంద్రాల్లో 80 మంది పిల్లల ఎత్తు, బరువులను ఆమె పరిశీలించారు. ఆమె వెంట అంగన్‌వాడీ కార్యకర్తలు పార్వతి, సహనాబేగం, మరియమ్మ ఉన్నారు.

ఉపాధి పనులపై ఆరా

వెలిగండ్ల : వెదళ్ళచెరువు, మరపగుంట్ల, బల్లవరం గ్రామాల్లో చేపట్టిన ఉపాధి పనులపై ఏపీవో నాగ ప్రసాద్ ఆరా తీశారు. జూన్ 2016 నుంచి మే 2017 వరకు పనుల వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. అభ్యంతరాలుంటే తెలియజేయాలని గ్రామస్తులకు ఏపీవో సూచించారు. కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి,పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

బదిలీ టీచర్లకు సత్కారం

ముండ్లమూరు : వివిధ ప్రాంతాలకు బదిలీ అయిన ఉపాధ్యాయులు ఎన్ఎస్ దీక్షితులు, శివశంకరరావు, మందలపు శ్రీనివాసరావుల సేవలు స్ఫూర్తిదాకమని మండల విద్యాశాఖ అధికారి ఇండ్లా శ్రీనివాసరావు అన్నారు.సింగనపాలెం ప్రాథమికోన్నత పాఠశాల నుంచి వేరే చోటకు బదిలీ అయిన వారిని శనివారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ బదిలీ అయిన ముగ్గురు ఉపాధ్యాయులు గ్రామస్తుల ఆదరాభిమానులను చూరగొన్నారని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ మానం నరసింహారావు, రిటైర్డ్ పోస్ట్‌మాస్టర్ కె. సత్యనారాయణ, ఉపాధ్యాయులు లింగారావు, చిరంజీవి, రమేష్, జి. ఫిలిప్‌రెడ్డి, స్కూల్ కాంప్లెక్స్ ఛైర్మన్ శ్రీరామచంద్రమూర్తి, కందిమళ్ళ రోశయ్య, ఎస్ఎంసీ ఛైర్మన్ నారాయణ పాల్గొన్నారు.

సినిమాలు

కనిగిరి

శ్రీనివాస : జయ జానకి నాయక

అరకొర సర్వీసులతో అగచాట్లు



కనిగిరి : కనిగిరి నుంచి ఒంగోలుకు ఆర్టీసీ యంత్రాంగం అరకొర సర్వీసులు నడపడంతో పలు సమస్యలు ఏర్పడుతున్నాయి. ఎక్స్‌ప్రెస్ సర్వీసులు లేకపోవడంతో ప్రయాణికులు మరికొన్ని ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కనిగిరి ఆర్టీసీ డిపోలో 96 సర్వీస్సులతో 110 బస్సులు ప్రయాణికులకు సేవలు అందిస్తున్నాయి. గతంలో కనిగిరి డిపో నుంచి ఒంగోలుకు సింగిల్ స్టాప్‌లు, డబుల్ స్టాప్‌ల పేరుతో ఒంగోలులోని కలెక్టరేట్ వరకు ప్రత్యేక సర్వీసులు నడిపేవారు. గత ఆరునెల ల వాటిని రద్దు చేయడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కనిగిరి ఆర్టీసీ డిపో నుంచి విజయవాడ వెళ్ళే ఎక్స్‌ప్రెస్ సర్వీసులు మినహా ప్రీమియం సర్వీసులు లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ప్రయాణికుల ఇబ్బందులు

కనిగిరి నుంచి ఒంగోలుకు ప్రతిరోజు వందలాది మంది రాకపోకలు సాగిస్తారు. ఒంగోలులోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లోని పనులు, వివిధ ఆస్పత్రులు, వ్యాపార కొనుగోళ్ల కోసం కనిగిరి పరిసర ప్రాంతాల ప్రజలు వెళ్తుంటారు. కనిగిరి డిపో నుంచి ఒంగోలుకు ప్రత్యేక ప్రీమియం సర్వీసులు లేకపోవడంతో వారు సకాలంలో గమ్యస్థానాలకు చేరలేకపోతున్నారు. ఇప్పటికైనా సింగిల్ స్టాప్ వంటి సర్వీసులను నడపాలని పలువురు కోరుతున్నారు.

సీట్లు దొరక్క ఇక్కట్లు



బచ్చలి లక్ష్మణరావు, టీచర్

కనిగిరి నుంచి ఒంగోలుకు వెళ్లడానికి రెండున్నర గంటల సమయం పడుతోంది. కొన్నిసార్లు బస్సుల్లో సీట్లు దొరకక కిటకిటలాడి వెళ్లవలసి వస్తోంది. గతంలో సింగిల్, డబుల్ స్టాప్‌లు ఉన్న సమయంలో రెండు గంటల లోపు ఒంగోలుకు చేరుకునేవారం. ఇపుడు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. ప్రత్యేక సర్వీసులు నడపడం ఉత్తమం.

ఎక్స్‌ప్రెస్‌లు పునరుద్ధరించండి



సైకం మాలకొండారెడ్డి, సర్పంచ్, పేరంగుడిపల్లి

గతంలో మాదిరిగా కనిగిరి ఆర్టీసీ డిపో నుంచి ఒంగోలుకు నేరుగా ఎక్స్‌ప్రెస్ సర్వీసులు నడపాలి. ఆర్టీసీ అధికారులు కొత్త సర్వీస్సులు నడకపోగా, ఉన్న సర్వీసులను తొలగించి ప్రజలను ఇబ్బందిపెట్టడం అన్యాయం. ఒంగోలుకు ప్రత్యేక సర్వీసులు నడపాలి.

గ్యాస్ కనెక్షన్ల పంపిణీ



గ్యాస్ కనెక్షన్లు అందజేస్తున్న ఎంపీడీవో శ్రీనివాసులు

సీఎస్‌పురం(పామూరు) : ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం తయారీకి ఇక నుంచి గ్యాస్ సిలిండర్లనే ఉపయోగించాలని ఎంపీడీవో కె. శ్రీనివాసులు సూచించారు. ప్రభుత్వప్రాథమిక పాఠశాలలకు డబుల్ గ్యాస్ సిలిండర్లను శనివారం ఆయన పంపిణీ చేశారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రతి పాఠశాలల్లో కట్టెల పొయ్యిలకు బదులు గ్యాస్ సిలిండర్లపైనే వంటావార్పు నిర్వహించి విద్యార్థులకు రుచికరమైన భోజనాన్ని అందించాలని సూచించారు. చెట్లను నరకడం వలన కాలుష్యం పెరుగుతుందన్నారు. అందువల్లే ప్రభుత్వ పాఠశాలలకు గ్యాస్ కనెక్షన్లు సరఫరా చేస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు బొప్పూరి రమేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉపాధి పనులను వేగవంతం చేయండి

సీఎస్‌పురం(పామూరు) : ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా ఉపాధి హామీ పనులు వేగవంతంగా చేపట్టాలని ఏపీవో జి. రాంబాబు సూచించారు.ఉపాధి హామీ సిబ్బందితో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. 2017-18లో నిర్దేశించిన బడ్జెట్ ప్రకారం ఉపాధి పనులను చేపట్టాలని క్షేత్రస్థాయి సిబ్బందికి సూచించారు.

నిబంధనల ప్రకారం పనులుచేస్తే కూలీ గిట్టుబాటు అవుతుందన్నారు. పనిచేసే ప్రదేశాలలో సదుపాయాలు కల్పించాలన్నారు. సమావేశంలో టీఏలు, ఎఫ్ఏలు,మేట్లు పాల్గొన్నారు.

సీడ్ బాల్ తయారీపై అవగాహన



విద్యార్థులతో ఏవో దీప

కనిగిరి టౌన్ : సీడ్‌బాల్ తయారీపై ఆల్ఫా స్కూల్ విద్యార్థులకు శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏవో ఏ. దీప మాట్లాడుతూ జపాన్ నీటి సాంద్రత, భూసారంలేని ప్రాంతమని, అక్కడ మొక్కలను పెంచి పర్యావరణాన్ని కాపాడేందుకు అప్పటి శాస్త్రవేత్తలు 1940లో సీడ్ బాల్స్ తయారీ విధానాన్ని ఆవిష్కరించినట్టు వివరించారు. ప్రకాశం జిల్లాలోని పశ్చిమప్రాంతంలో భూగర్భ జలాలు అడుగంటిపోతున్న తరుణంలో సీడ్‌బాల్స్ వినియోగం ఎంతో అవసరమన్నారు. ఎర్ర మట్టి జీవామృతం, కంపోస్టు ఎరువుల సమ్మేళనంతో సీడ్‌బాల్స్ తయారీ విధానాన్ని ఈ సందర్భంగా విద్యార్థులకు వివరించారు. కొండ ప్రాంతాల్లో కూడా విత్తన బత్తులను (సీడ్‌బాల్స్) వేసి పర్యావరణాన్ని సమతుల్యతను కాపాడ వచ్చునన్నారు. కార్యక్రమంలో ఆల్ఫా విద్యాసంస్థల అధినేత జి. మాలకొండారెడ్డి, ప్రిన్సిపాల్ సీహెచ్‌వీ ప్రసాద్, అంజనేయులు, బాజ్జి తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన వేషధారణలు పలువురిని ఆకట్టుకున్నాయి.



పట్టణంలో ర్యాలీ చేస్తున్న తపాలా ఉద్యోగులు

నాలుగో రోజుకు చేరిన సమ్మె

పామూరు : గ్రామీణ తపాలా ఉద్యోగుల సమస్యల పరిష్కరించాలని కోరుతూ ఆలిండియా గ్రామీణ డాక్ సేవక్ యూనియన్ చేపట్టిన సమ్మె శనివారం నాటికి నాలుగో రోజుకు చేరింది. స్థానిక పోస్టాఫీసు కార్యాలయం నుంచి పట్టణ ప్రధాన వీధుల్లో ప్రదర్శన చేపట్టారు. జీడీఎస్‌ల సమ్మెకు ఏఐటీయూసీ, సీఐటీయూ లాంటి జాతీయ యూనియన్లు పూర్తి మద్దతు ప్రకటించాయి. ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ పోస్టల్ డిపార్ట్‌మెంట్ భారీ కుదింపులు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతుందని, ఈ చర్యలను జీడీఎస్‌లంతా సంఘటితంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. జీడీఎస్‌లకు 8 గంటలు పనికల్పించాలని, వారి సర్వీసులను క్రమబద్ధీకరించి పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ, సీఐటీయూ నాయకులు ఎస్డీ మౌలాలి, ఎస్. నాయబ్‌రసూల్, వజ్రాల సుబ్బారావు, కె. ఓబులురెడ్డి, షేక్ అల్లాబక్ష్, జీడీఎస్‌లు కె. రామయ్య, ఎస్.తిరుపతిరెడ్డి, షేక్ మీరావలి, ఎస్. ప్రకాష్, నారాయణ, మహేష్ పాల్గొన్నారు.

ఘనంగా వెంకన్న కల్యాణం

కనిగిరి : కోదండరామాస్వామి దేవస్థానంలో శనివారం వెంకటేశ్వరస్వామి కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గణపతి పూజ, శ్రీసూక్తం, లలితసహస్రనామాన్ని చేపట్టారు. అనంతరం పూజా కార్యక్రమ విశిష్టతను వివరించారు. కార్యక్రమంలో దేవస్థాన కమిటీ అధ్యక్షుడు బసిరెడ్డి పిచ్చిరెడ్డి, వీపీఆర్ మనోహరరావు, తమ్మినేని చిన రామిరెడ్డి, పండు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో మొక్కల పెంపకం

కనిగిరి టౌన్ : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు నడుంబిగించాలని నగర పంచాయతీ ఛైర్మన్ షేక్ చినమస్తాన్ పిలుపునిచ్చారు. ఏబీఆర్ ఇంజనీరింగ్ విద్యార్థుల ఆధ్వర్యంలో శనివారం ఆయన స్థానిక గ్రంథాలయ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ వర్షాలు లేకపోవడంతో కొండ ప్రాంతాల్లో భూగర్భ జలాలు అడుగంటుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ తరుణంలో మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించడం శుభపరిణామన్నారు. ఏబీఆర్ ఇంజనీరింగ్ విద్యార్థులు ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం స్ఫూర్తిదాయకమన్నారు. కమిషనర్ కె.వి పద్మావతి, కౌన్సిలర్ ఫయాజ్, గ్రంథపాలకుడు అహమ్మద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ షేక్ రహంతుల్లా పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న ఛైర్మన్ చినమస్తాన్

జామాయిల్ రైతుల సమైక్య కమిటీ ఏర్పాటు

పామూరు : ప్రకాశం, నెల్లూరు జిల్లాలో జామాయిల్ తోటలు వేసే రైతులతో స్థానిక ఎన్జీవో కాలనీ 3వ లైన్‌లో తాత్కాలిక కమిటీని ఏర్పాటు చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో జామాయిల్ రైతులను దళారులు దోపిడీకి గురిచేస్తున్నారని పలువురు వాపోయారు. మధ్యవర్తుల నుంచి రక్షణ పొందడానికి రైతు సమైక్యను ఏర్పాటు చేసినట్టు నాయకులు తెలిపారు. జామాయిల్ తోటలు పెంచే రైతులు మాత్రమే ఈ సమైక్యలో సభ్యులుగా ఉంటారని చెప్పారు. ప్రకాశం, నెల్లూరు జిల్లాల రైతులకు సంబంధించిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని ఈ సందర్భంగా పలువురు రైతు నాయకులు చెప్పారు.

సబ్సిడీ బియ్యం స్వాహా!

డీలర్లు, దళార్లు కుమ్మక్కు: డిపోల్లోనే రేషన్ విక్రయిస్తున్న పేదలు

ప్రజా పంపిణీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైంది. సబ్సిడీ బియ్యం సరిహద్దులు దాటుతున్నాయి. పట్టుకోవల్సిన అధికారులు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారు. పేదల బియ్యం పొరుగు రాష్ట్రాలకు తరలిపోతుంది. ప్రభుత్వ లక్ష్యం నీరుగారిపోతోంది. పక్కదారి పడుతున్న రేషన్ బియ్యంపై ప్రత్యేక కథనం.



అధికారులు పట్టుకున్న బియ్యం లారీ(ఫైల్)

కనిగిరి : రేషన్ షాపులకు కేటాయించిన బియ్యంలో 60 శాతం వరకూ బ్లాక్ మార్కెట్‌కు తరలిపోతున్నా అధికార యంత్రాంగం పట్టించుకోవడం లేదు. పేదల ఆకలి మంటలు తీర్చే చౌకబియ్యం అక్రమార్కుల జేబులు నింపుతున్నాయి. చౌక బియ్యాన్ని మరింత పాలిష్ పట్టించి రూపాయికి పదింతల అక్రమార్జనకు పాల్పడుతున్నారు. రేషన్ డీలర్లు కార్డుదారులు నుంచే కారుచౌకగా బియ్యం కొనుగోలు చేసి నగదుకు బదులుగా పచారీ సామాన్లు అంటగడుతున్నారు. జిలాల్లో 2200 రేషన్ షాపులు ఉండగా, రేషన్ కార్డుల సంఖ్య 9.9 లక్షలు ఉన్నాయి. నెలకు 12.5 వేల టన్నుల సబ్సిడీ బియ్యం అందజేస్తారు. కనిగిరి నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో 217 రేషన్ షాపులుండగా 62 వేల రేషన్ కార్డులు ఉన్నాయి.ప్రతినెలా కార్డుదారులకు మొదటి వారంలో బియ్యం సరఫరా పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్దేశించిడంతో కొంతవరకూ అక్రమాలకు అవకాశాలు ఏర్పడుతున్నాయి. ఆ సమయంలో చాలామంది దగ్గర డబ్బు లేకపోవడంతో రేషన్ విడిపించుకోలేక డీలర్‌కే అధిక మొత్తానికి విక్రయిస్తున్నారు.

రేషన్ కార్డులో పేరున్న ప్రతి సభ్యుడికి ఐదు కిలోలు చొప్పున బియాన్ని రాయితీపై అందజేస్తున్నారు. 25 కిలోలు వరకు పరిమితి ఉండగా రూ.25లు చెల్లించాలి. కుటుంబ సభ్యులు రేషన్ దుకాణానికి వెళ్ళి బయోమెట్రిక్‌పై వేలిముద్రలు వేసి బియ్యం తీసుకోవాలి. అయితే ఇక్కడ నుంచే అవినీతి ప్రారంభం అవుతుంది. రేషన్ బియ్యం నాణ్యత లేకపోవడంతో వాటిని తినేందుకు చాలామంది ఇష్టపడడం లేదు. ఈ మేరకు వారు డీలర్లకు వాటిని విక్రయిస్తున్నారు. ప్రభుత్వం కిలో రూ.1కి అందిస్తున్న బియ్యాన్ని డీలర్లకే కార్డుదారులకు రూ.6 నుంచి 8లకు అందజేస్తున్నారు. కనిగిరి రేషన్‌షాపుల్లో డబ్బులు ఇవ్వకుండా నిరుపేదలకు అవసరమైన కారం, పసుపు, చింతపండు, ఇతర సమాన్లు అందజేస్తున్నారు. ఇలా ఒక్కోరేషన్ దుకాణం నుంచి 60 శాతం బియ్యం అక్రమార్కుల చేతిల్లోకి వెళ్లిపోతుంది. డీలర్లతోపాటు ప్రైవేట్ వ్యాపారులు ఈ వ్యాపారంలోకి దిగారు. డీలర్లు వద్ద నుంచి అక్రమార్కులు కిలో రూ12 నుంచి రూ13లకు కొనుగోలు చేసి మిల్లర్లకు కిలో రూ.17లకు విక్రయిస్తున్నారు.మిల్లర్లు ఈ బియ్యాన్ని తిరిగి పాలిష్‌వేసి మంచి బియ్యంలో కలిపి కిలో రూ.35లు నుంచి రూ.40లకు విక్రయిస్తున్నారు.

బియ్యం తరలింపు కథా కమామిషు :

రేషన్ షాపులు నుంచి దళారులు కొనుగోలు చేసిన బియ్యాన్ని రాత్రిపూట కావలి, చినపవని తరలిస్తున్నారు. అక్కడ నుంచి సూళ్ళూరుపేట మీదుగా చెన్నై తరలిస్తున్నట్టు తెలిసింది. గతఏడాది రేషన్ బియ్యం పలుచోట్ల పట్టుబడ్డాయి. కనిగిరి ప్రాంతానికి చెందిన రేషన్ బియ్యం 300 బస్తాలు లారీలో అక్రమంగా తరలిస్తుండగా పొన్నలూరు వద్ద పట్టుబడ్డాయి. కొత్తపేట కాశీనాయన దేవస్థానం వద్ద 30 బస్తాలు రేషన్ బియ్యం పట్టుకున్నారు. తాజాగా సెయింట్ జోసఫ్ స్కూల్ వద్ద 80 బస్తాల బియాన్ని పట్టకున్నారు. ఏదిఏమైనా సబ్సిడీ బియ్యం సరిహద్దులు దాటుతున్నాయి.



వృక్షాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న నరసింహారావు

చెట్ల సంరక్షణకు చేయూత

ఫారెస్టు రేంజర్ నరసింహారావు

పీసీపల్లి : చెట్ల సంరక్షణకు అందరూ చేయత ఇవ్వాలనిఅటవీశాఖ రేంజర్ అధికారి బి. నరసింహారావు పిలుపు నిచ్చారు. వనం-మనం కార్యక్రమంలో భాగంగా శనివారం లక్ష్మక్కపల్లి అడవిలో విశ్వశాంతి పాఠశాల విద్యార్థులతో కలిసి అడవిచెట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా అడవిలోని వివిధ జాతుల వృక్షాల ప్రయోజనాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మావవాళి మనుగడకు వృక్షాలు దోహదపడతాయన్నారు. వృక్షాలు పెంపకం ద్వారా కాలుష్య నివారణతోపాటు స్వచ్ఛతమైన హైడ్రోజన్(గాలి) పొందవచ్చునని ఆయన సలహా ఇచ్చారు. అధికంగా వృక్షాలు పెంచడం ద్వారా సకాలంలో వర్షాలు పడతాయన్నారు. తల్లిదండ్రులకు మొక్కల పెపంకం వల్ల కలిగే ఉపయోగాలపై అవగాహన కల్పించాలని విద్యార్థులకు సూచించారు. ప్రతి విద్యార్థి ఇంట్లో రెండేసి మొక్కలు నాటాలన్నారు. సైన్స్ టీచర్ మొక్కల పెరుగుదల, ఉపయోగాలను వివరించారు. కార్యక్రమంలో వీఆర్వో విక్రమార్క్,ఎఫ్‌డీవో కె. హనుమంతరావు, ఏవీ రమణ తదితరులు పాల్గొన్నారు.

ఫొటోగ్రఫీ దినోత్సవంపై ర్యాలీ



ర్యాలీ చేస్తున్న ఫొటో గ్రాఫర్లు

కనిగిరి : ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా కనిగిరి తాలుకా ఫొటో గ్రాఫర్లు, వీడియో గ్రాఫర్ల ఆధ్వర్యంలో శనివారం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. బదిరులు, అంధులకు భోజన సదుపాయం కల్పించారు. ఈ సందర్భంగా ఫొటోగ్రాఫర్ల అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ సజీవ రూపాలకు ఫొటోలు ప్రతిరూపం, ప్రాచీన జీవనశైలికి ప్రత్యక్ష దర్పణమని సూచించారు. ఫొటోగ్రఫీ ప్రయోజనాలపై పలువురికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పట్టణంలో ప్లకార్డులు ప్రదర్శించి ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ఫొటోగ్రాఫర్ల అసోసియేషన్ నేతలు చందన షరీఫ్, రవి, నాయబా, శ్రీను, కార్తీక్, చెన్నయ్య, దుర్గారావు, కృష్ణ, ఆచారి, నేతాజీ, రమేష్, రంగనాయకులు, ప్రసాద్, మైకేల్, సాగర్, మహేష్, సందాని, వెంకటేశ్వర్లు, హరి, సూర్య తదితరులు పాల్గొన్నారు.

మల్లేశ్వరస్వామి ఆలయంలో శని త్రయోదశి పూజలు

పీసీపల్లి : శనిత్రయోదశి సందర్భం గా మండలంలోని పెద యిర్లపాడు మల్లేశ్వరస్వామి ఆలయంలో అర్చకులు పలుకూరి సుబ్బారావు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనిత్రయోదశి సందర్భంగా శనీశ్వరుని తీలాభిషేకం, శని పూజా, ఆష్టోత్తర పూజా, శనిదానాల పూజలు చేపట్టారు. అనంతరం రుద్రాభిషేకం, భ్రమరాంబదేవికి కుంకుమార్చనలు నిర్వహించారు. ఈ పూజల్లో భక్తులు విరివిరిగా పాల్గొన్నారు. భక్తులకు తీర్థప్రసాదాలు భక్తులకు అందజేశారు.



నంద్యాల ఎన్నికల ప్రచార సభలో మాట్లాడుతున్న ఎరిక్షన్‌బాబు

నంద్యాలలో ఎరిక్షన్‌బాబు ప్రచారం

కనిగిరి : నంద్యాల నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మనందరెడ్డి మద్దత్తుగా లిడ్‌క్యాప్ చైర్మన్ గూడూరి ఎరిక్షన్‌బాబు శనివారం ప్రచారం నిర్వహించారు. నంద్యాలలోని ఫాస్టర్స్ నివాస ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రచార సభలో ఆయన టీడీపీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. పేదల సంక్షేమానికి చంద్రబాబు ఎంతో కృషి చేస్తున్నారని చెప్పారు. ఈ సందర్భంగా టీడీపీ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. నంద్యాలలో పరిస్థితి టీడీపీకి పూర్తి అనుకూలంగా ఉందని, అక్కడ అభ్యర్థి మెజార్టీతో విజయం సాధిస్తాడని ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే డేవిడ్‌రాజు, కోడిపిల్ల అంజనేయులు ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్నారు.

తిమ్మరాజుపాలెంలో మానవత్వ దినోత్సవం

సీఎస్‌పురం(పామూరు) : సేవా దృక్పథంపై విద్యార్థులకు అవగాహన కలిగి ఉండాలని ఉపాధ్యాయులు సూచించారు. తిమ్మరాజుపాలెం మండల ప్రాథమిక పాఠశాలలో ప్రపంచ మానవత్వ దినోత్సవాన్న శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం జె. వెంకట్రావు మాట్లాడుతూ ఇతర వ్యక్తుల పట్ల ప్రేమా, కరుణతో ఉండాలని. అప్పుడే భేదాభిప్రాయాలు లేని సమా జం ఏర్పడుతుందన్నారు.ఈ సందర్భంగా మాన వతా విలువులపై అవగా హన కల్పించారు. హెచ్ఎం వెంకట్రావు, ఉపాధ్యాయులు, జీవి సురేష్, సుజాతారామ్ పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న టీచర్లు

విద్యుత్‌శాఖ ఆకస్మిక తనిఖీలు

పర్చూరు: విద్యుత్‌శాఖ ఏడీఈ పి.వి బాస్కర్‌రావు ఆధ్వర్యంలో శనివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అధిక లోడును వినియోగించుకొంటున్న 24సర్వీసులను గుర్తించి రూ.72వేల జరిమాన విధించారు. అదేవిధంగా విద్యుత్ మీటరు లేకుండా నేరుగా ప్రభుత్వ సర్వీసు నుంచి విద్యుత్‌ను వినియోగించుకొంటున్న వారి నుంచి రూ.2వేల జరిమానా విధించారు. ఈ కార్యక్రమంలో ఏఈ శ్రీనివాసరావు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఆదేశాలు బేఖాతరు

నీటి కోసం బోర్లు వేయాలని సూచన
పెడచెవిన పెట్టిన పంచాయతీ అధికారులు
ట్యాంకర్లపేరుతో ఇప్పటికి రూ. 6 లక్షల వ్యయం
ప్రజాధనం దుర్వినియోగం

మార్టూరు: ప్రజలకు తాగునీటి ఎద్దడి లేకుండా బోర్లు వేసి నీటిని సరఫరా చేయాలని ఎమ్మెల్యే సూచించినా స్థానిక పంచాయతీ పెడచెవిన పెట్టింది. పైగా ప్రైవేటు వ్యక్తులకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తూ ఇప్పటికి రూ.6 లక్షలు వ్యయం చేసింది. మూడు లక్షల రూపాయలతో బోర్లు, మోటార్లతో నీటిని సరఫరా చేసే అవకాశం ఉన్నా పంచాయతీ ఆ వైపుగా చర్యలు తీసుకోకుండా ప్రైవేట్ ట్యాంకర్ల యజమానులకు లబ్ధి చేకూరేలా వ్యవహరించడంపై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. మార్టూరులోని మంచినీటి చెరువు రెండు నెలల క్రితం పూర్తిగా ఎండిపోయింది. దీంతో ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడకుండా గ్రామ పంచాయతీ ప్రత్యామ్నాయ చర్యలను చేపట్టింది. ప్రైవేట్ వ్యక్తుల ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తూ పంచాయతీ ఇప్పటికి రూ.6 లక్షల దాకా ఖర్చు చేసింది. రోజూ గ్రామ పంచాయతీకి 10 వేల రూపాయలు నీటి కోసం ఖర్చు అవుతోంది. నెల రోజులకు పైగా ట్యాంకర్లతో నీటిని సరఫరా చేస్తుండటంతో ఆ ఖర్చు తడిసి మోపెడవుతోంది. అందుకు ప్రత్యామ్నాయంగా మంచి నీటి పంప్‌హౌస్ , మండల కాంప్లెక్సు వద్ద గల ఓవర్‌హెడ్ ట్యాంకు వద్ద బోర్లు ఏర్పాటు చేయాలని, తద్వారా నీటిని ఓవర్‌హెడ్ ట్యాంకులకు పంపించి గ్రామానికి నీటిని సరఫరా చేయాలని పర్చూరు శాసన సభ్యుడు ఏలూరి సాంబశివరావు అధికారులకు, ప్రజా ప్రతినిధులకు ఆదేశాలు జారీ చేశారు. అందుకు 3 లక్షల రూపాయలు ఖర్చు చేస్తే మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించేది. కానీ, ఎమ్మెల్యే ఏలూరి ఆదేశాలు ఇంత వరకు అమలు కాలేదు. ఇది జరిగి 15 రోజులు పైగానే అయినప్పటికి సమస్య పరిష్కారం దిశగా పాలక వర్గం పనులు చేపట్టలేదు. దీంతో ఇప్పటికి రూ. 6 లక్షలు దాకా మంచినీటి కోసం ప్రైవేటు ట్యాంకర్లకు ఖర్చు చేశారు. ట్యాంకర్ల యజమానులకు లాభదాయకంగా ఉండాలనే ఉద్దేశంతో అధికారులు లోపాయకారిగా ఒప్పందం చేసుకున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.


ఎండిపోయిన పర్చూరు చెరువు (ఇన్‌సెట్లో) నీటి కోసం ఎదురుచూపులు

5 బోర్లు వేశాం

-ఎం. శ్రీనివాసరావు, ఈవో, గ్రామ పంచాయతీ, మార్టూరు

మండల కాంప్లెక్సు వద్ద ఉన్న ఓవర్ హెడ్ ట్యాంకు వద్ద 2 బోర్లు, చెరువు సమీపంలో సంపు వద్ద 3 బోర్లు వేశాం. వాటిలో 2 బోర్లు ఫెయిల్ అయ్యాయి. త్వరలో మిగిలిన బోర్లకు మోటార్లు బిగిస్తాం. ట్యాంకర్ల ద్వారా నీటిని ఆపి, మంచినీటి పైపు లైన్ ద్వారా ప్రజలకు మంచినీరు అందిస్తాం.

ఇంకొల్లు బస్టాండ్‌లో అభివృద్ధి పనుల ప్రారంభం

ఇంకొల్లు : స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో సిమెంట్ కాంక్రీట్‌తో ప్లాట్‌ఫారం అభివృద్ధి పనులు శనివారం మొదలు పెట్టారు. సుమారు రూ.18లక్షల నిధులతో 1500చదరపు మీటర్ల సిమెంటు కాంక్రీటుకు నిధులు మంజూరయ్యాయి. ఇంకొల్లు బస్టాండ్ ఆవరణలో చిన్నపాటి వర్షానికే నీరు నిలబడి కాలుతీసి కాలు పెట్టలేని పరిస్థితి నెలకొంది. దీంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో స్థానిక నాయకులు ఎమ్మెల్యే సాంబశివరావుకు సమస్య వివరించారు. ఎమ్మెల్యే వినతి మేరకు రెండు నెలల క్రితం ఆర్టీసీ ఎండీ మాలకొండయ్య ఇంకొల్లు బస్టాండ్‌ను పరిశీలించి రూ.18లక్షలు మంజూరు చేశారు. కాంట్రాక్టర్ ఎస్.సాంబశివరావు ఆ మేరకు పనులు ప్రారంభించారు. ఎమ్మెల్యే చొరవతో బస్టాండ్ అభివృద్ధిపనులు ప్రారంభం కావటం పట్ల ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.


వికలాంగుల పాఠశాలలో కేక్‌కట్ చేస్తున్న శ్రీనివాసరావు దంపతులు

మానసిక వికలాంగులకు పండ్లు పంపిణీ

పర్చూరు: పర్చూరులోని సెయింట్ పిలిప్స్ పాఠశాలలోని మానసిక వికలాంగులకు జె.పంగులూరు స్టేట్‌బ్యాంక్‌లో అసిస్టెంట్ మేనేజర్‌గా పనిచేస్తున్న ఎం.శ్రీనివాసరావు, కల్పన దంపతుల కుమారుడు మోక్షిత్ జన్మదినం సందర్భంగా మిఠాయిలు, పండ్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా పాఠశాలలో కేక్‌ను ఏర్పాటు చేసి వికలాంగ చిన్నారులతో కలసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. అనంతరం విద్యార్థులకు భోజన వసతి ఏర్పాటు చేశారు. సంస్థ ప్రతినిధి కొండపాటూరి సుబ్బారావు, సిబ్బంది పాల్గొన్నారు.


ఫొటోగ్రాఫర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

సీనియర్ ఫొటోగ్రాఫర్ బ్రహ్మయ్యకు సన్మానం

మార్టూరు: ప్రపంచ చాయా చిత్ర దినోత్సవం సందర్భంగా శనివారం మార్టూరులో సీనియర్ ఫొటో గ్రాఫర్ వంకాయలపాటి బ్రహ్మయ్యను ఫొటో గ్రాఫర్లు ఘనంగా సత్కరించారు. మండలంలోని ఫొటో గ్రాఫర్ల సమావేశం నిర్వహించారు. ఫొటోగ్రాఫ్‌డే సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం బ్రహ్మయ్యను శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పోలూరి సింగయ్య, బాబు, నాగు, విజయ్, సుబ్బారావు, రఫీ తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీ రుణాల కోసం 23 నుంచి ఇంటర్వ్యూలు

మార్టూరు: మండలంలోని వివిధ కార్పొరేషన్‌ల ద్వారా లబ్ధిదారులకు సబ్సిడీ రుణాల కోసం ఈ నెల 23 నుంచి మండల పరిషత్ కార్యాలయం వద్ద ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని ఎంపీడీవో బి. శింగయ్య శనివారం తెలిపారు. ఈ నెల 23న ఎస్‌టీ కార్పొరేషన్ ద్వారా రుణం కోసం దరఖాస్తు చేసుకున్న వలపర్ల, రాజుపాలెం, నాగరాజుపల్లి, ద్రోణాదుల, మార్టూరు గ్రామాల వారు ఇంటర్వ్యూకు హాజరు కావాలన్నారు. 24న ఉదయం బీసీ కార్పొరేషన్, మధ్యాహ్నం కాపు కార్పొరేషన్, 28న ఎస్సీ కార్పొరేషన్‌కు దరఖాస్తు చేసుకున్న అన్ని గ్రామాల లబ్ధిదారులు హాజరు కావాలన్నారు. అందుకు సంబంధించి శనివారం ఎంపీడీవో కార్యాలయంలో మండలంలోని వివిధ బ్యాంకుల ప్రతినిధులతో ఎంపీడీవో బి. సింగయ్య సమావేశమై చర్చించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు.


బ్యాంకుల ప్రతినిధులతో చర్చిస్తున్న ఎంపీడీవో సింగయ్య

మంత్రి ఆదినారాయణ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

ఇంకొల్లు :స్థానిక స్తూపం సెంటర్ వద్ద శనివారం దళితసంఘాల ఆధ్వర్యంలో మంత్రి ఆదినారాయణరెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. అధికార అహంతో దళితులపై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా నినాదాలు చేశారు. మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంటరానితన నిర్మూలనా పోరాటసమితి జిల్లా అధ్యక్షుడు అంజనేయప్రసాదు, జూపూడి నాగరాజు, పావులూరి రఘుచంద్ర, కాకి అశోక్, నాగార్జున, కె.వసంతరావు, డి.సుబ్బారావు, భీమవరం అంబేద్కర్‌యూత్, సురేష్, కట్టా గణేష్, పలువురు దళిత నాయకులు పాల్గొన్నారు.

నిలిచిపోయిన గృహాలకు అదనపు నిధుల మంజూరు

చినగంజాం : మండల పరిధిలో 2014 సంవత్సరం వరకు మంజూరై నిలిచిపోయిన గృహాలకు అదనంగా రూ.25వేలు మంజూరైనట్లు గృహనిర్మాణశాఖ ఏఈ ఎం.వి.దుర్గారమేష్ తెలిపారు. గృహనిర్మాణశాఖ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గతంలో మండలానికి 85ఇళ్ల మం జూరు అయ్యి అవి వివిధ దశలలో ఆగిపోయినట్లు తెలిపారు. ఆగిపోయిన ఆయా ఇళ్లకు ప్రభుత్వం అదనంగా రూ.25వేలు మంజూరు చేసినట్లు తెలిపారు. చినగంజాంకు -23, కొత్తపాలెంకు -5, మోటుపల్లికి -16, మున్నంవారిపాలెంకు -6, పల్లెపాలెం-5, పెద గంజాం-14, రాజుబంగారుపాలెం-4, గొనసపూడి-1, నీలాయిపాలెం-1, సంతరావూరు-4 గృహాలు వివిధ దశలలో నిర్మాణాలు ఆగిపోయినట్లు తెలిపారు. గతంలో మంజూరైన ఓసీ, బీసీల గృహాలకు రూ.75వేలు,ఎస్సీలకు రూ. 1లక్ష, ఎస్టీలకు రూ.1.05లక్షలుతోపాటు మరో రూ. 25వేలు లబ్ధిదారులకు ఇవ్వనున్నట్లు తెలిపారు. నిర్మాణదశలలో ఉండి నిలిచి పోయిన గృహాలకు కూడా బిల్లులు చెల్లించనున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలకు గృహనిర్మాణశాఖ కార్యాలయంలో సంప్రదించాలని ఏఈ తెలిపారు.

రేడియో ప్రసారాలను వినిపించాలి

పర్చూరు: ఈనెల 21నుంచి రేడియో ప్రసారాల్లో విందాం నేర్చుకొందాం కార్యక్రమాన్ని ప్రాథమిక పాఠశాలల్లోని విద్యార్థులకు తప్పక వినిపించాల్సిన బాధ్యత ప్రధానోపాధ్యాయుడిదేనని ఎంఈవో దామా నాగేశ్వరరావు ఉపాధ్యాయులకు సూచించారు. సోమవారం నుంచి శుక్రవారం వరకు ఉదయం 11.30 గంటల నుంచి 12.గంటల వరకు కార్యక్రమాలు ప్రసారం అవుతాయన్నారు.

విధులకు ఆటంకం

యద్దనపూడి : మండల పరిధిలోని అనంతవరంలో ఓవర్‌హెడ్‌ట్యాంకు ఏర్పాటుకు సంబంధించి పంచాయతీ ఏఈ రసూల్ కొలతలు తీస్తుండగా అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి అడ్డుకున్నాడు. దీంతో స్థానిక పోలీసులు వచ్చి వివాదాన్ని తహసీల్దార్ ద్వారా పరిష్కరించుకోవాలని సూచన చేయటంతో వారి మధ్య గొడవ సద్దుమణిగింది.

పాఠశాలలకు ఆటవస్తువుల పంపిణీ

యద్దనపూడి : మండల పరిధిలోని 24ప్రాథమిక పాఠశాలలు, 9ఉన్నత పాఠశాలలకు ఎంఈఓ సుబ్రహ్మణ్యేశ్వరరావు శనివారం క్రీడాసామగ్రి పంపిణీ చేశారు. కాలనిర్ణయం ప్రకారం విద్యార్థులతో ఆటలు ఆడించాలని, మానసిక, శారీరక దారుఢ్యానికి క్రీడలు దోహదపడతాయని ఎంఈఓ సూచించారు.

రేపు ఒంగోలులో విజన్ 2022 సమావేశం

మార్టూరు: విజన్ 2022 అనే అంశంపై సోమవారం ఒంగోలులో జరిగే సమావేశానికి ఎంపీపీ, జడ్పీటీసీ సభ్యులు, మండలంలోని డేగరమూడి, రాజుగారిపాలెం, జొన్నతాళి, కోనంకి, ద్రోణాదుల సర్పంచ్‌లు హాజరు కావాలని ఎంపీడీవో బి. శింగయ్య, శనివారం ఒక ప్రకటనలో కోరారు.

ఆంధ్రజ్యోతి

12

ఒంగోలు

ప్రకాశం ● ఆదివారం 20 ఆగస్టు 2017

నేడు తరిమెల నాగిరెడ్డి భవన్ ప్రారంభం

ఒంగోలు కల్చరల్: మార్కిస్టు లెనినిస్టు నాయకుడు తరిమెల నాగిరెడ్డి భవన్ ప్రారంభో త్సవ కార్యక్రమం ఆదివారం ఉదయం 10 గంటలకు జరుగుతుందని నిర్మాణ కమిటీ ప్రతిని ధులు పంగులూరి గోవింద య్య, ఎస్.లలితకుమారి ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఒంగోలు ఈమనిపాలెంలో నిర్మించిన ఈ భవనాన్ని ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం అధ్య క్షుడు సింహాద్రి ఝాన్సీ ప్రారంభిస్తారని చెప్పారు.

న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి

● హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎం.రామలింగేశ్వరరావు

ఒంగోలు లీగల్: కోర్టుల్లో న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలను జిల్లా ప్రధాన న్యాయ మూర్తి దృష్టికి తీసుకెళితే అవి పరి ష్కరించటానికి తాము కృషి చేస్తా మని హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా పరిపాల నా న్యాయమూర్తి జస్టిస్ ఎం.రామలింగేశ్వరరావు పేర్కొన్నారు. జిల్లా కోర్టు ఆవరణలోని బార్ అసో సియేషన్ హాలులో శనివారం జరిగి న కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతి థిగా విచ్చేసిన అయన మాట్లాడు తూ గతంలో బార్ అసోసియేషన్ వారు తమ దృష్టికి తీసుకొచ్చిన సమ స్యలను న్యాయవాదులు సహకారంతో పరిష్క రించామని తెలిపారు. ఈ సందర్భంగా సీని



సమావేశంలో మాట్లాడుతున్న రామలింగేశ్వరరావు

యర్ న్యాయవాది హనుమారెడ్డి కోర్టులలో తెలుగులో కూడా వ్యాఖ్యాలను వేసేందుకు చ ర్యలు చేపట్టాలని కోరగా దాని కి హైకోర్టు జడ్జి స్పందిస్తూ దిగువ కోర్టుల్లో తెలుగులో పాలనకు వ్యాఖ్యాల అమలుకు ఎటువంటి ఇబ్బందిలేదని, తెలుగును రక్షించుకుందామని తెలిపారు.

మరో సీనియర్ న్యాయవాది పంగులూరి గోవిందయ్య మాట్లాడుతూ కింది కోర్టులలో కేసులు త్వరగా పరిష్కారం అయి తీర్పులు వస్తున్నాయని, కానీ హైకోర్టులో కేసులు పరి ష్కారానికి ఎక్కువ జాప్యం జరుగుతుందని తెలపగా హైకోర్టు న్యాయ మూర్తి స్పందిస్తూ దేశ వ్యాప్తంగా హైకోర్టు లలో 40 శాతానికి మించి న్యాయమూర్తులు లేరని దీనివలనే జాప్యం జరుగుతుందని తెలి పారు. దీనిపై రాజకీయంగా నిర్ణయం తీసుకో వాల్సిందేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బొడ్డు భాస్క రరావు అధ్యక్షత వహించగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.జి.ప్రియదర్శిని, ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి కోటు వెంకట్రావు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎస్.శివరామకృష్ణ ప్రసాదు, ప్రభుత్వ న్యాయవాది ఎం.అజయ్‌బాబు, అద నపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు కె.వాసుదేవరావు, ఎ.కొండారెడ్డి, జె.రాజు, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి.వి.శివరామకృష్ణ, జాయిం ట్ సెక్రటరీ షేక్ ఉస్మాన్ సాహెబ్, న్యాయవా దులు పాల్గొన్నారు.

కారంచేడు నుంచి దివ్యదర్శనం యాత్ర

ఒంగోలు కల్చరల్: దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో 24వ విడత దివ్యదర్శనం యాత్ర ప్రకాశం జిల్లా కారంచేడు మండలం నుంచి 22వ తేదీ ప్రారంభమవుతుందని దేవాదాయ శాఖ సహాయ కమిషనరు వెండిదండి శ్రీనివాసరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు నాలుగురోజుల పాటు సాగే ఈ యాత్ర లో రాష్ట్రంలోని వివిధ పుణ్యక్షేత్రాలను ఉచితంగా దర్శించే అవకాశం ఉంటుం దని తెలియజేశారు.

దళితులను కించపరచటం తగదు

ఒంగోలు కలెక్టరేట్ : దళితులను కించే పర్చే విధంగా మాట్లాడిన మంత్రి ఆదినారాయణరెడ్డిని ఆ పదవి నుంచి వెంటనే తొలగించాలని అఖిల భారత దళిత సంక్షేమ సంఘ్ రాష్ట్ర ఉపాధ్యక్షు డు మేకం శ్రీనివాసరావు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ ఓట్లతో గెలిచి మంత్రి అయిన ఆయన వారినే శత్రంగా ఉండరని మాట్లాడటం దారు ణంగా ఉందన్నారు. మంత్రిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసును నమోదు చేసి కఠి నంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

అంగన్‌వాడీలపై కక్ష సాధింపు చర్యలు

ఒంగోలు కలెక్టరేట్ : అంగన్‌వాడీ ఉద్యోగులపై కక్షసాధింపు చర్యలను ఉప సంహరించుకోవాలని యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదర అన్నపూర్ణ కోరారు. స్థానిక సంఘ కార్యాలయంలో శనివారం ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా సమావేశానికి జిల్లా ఉపాధ్యక్షురాలు కె.వి.సుబ్బమ్మ అధ్యక్షత వహించారు. సమావేశంలో అన్నపూర్ణ మాట్లాడుతూ అంగన్‌వాడీలపై పని భారాన్ని మోపి మానసిక వత్తిడికి గురిచేస్తున్నారని ఈ విధానాన్ని ప్రభుత్వం ఉపసంహరించు కోవాలని కోరారు. పనిగంటల సమయం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఉండటంతో పాటు 25 రకాల రికార్డులను రాయాల్సి న పరిస్థితి ఏర్పడిందన్నారు. అందువల్ల అంగన్‌వాడీలపై పనిభారం లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

కరవది పీహెచ్‌సీ నిర్మాణం జరిగేనా?

స్థలం అప్పగించటంలో రెవెన్యూ నిర్లక్ష్యం



పెంకుటింటిలో కొనసాగుతున్న కరవది పీహెచ్‌సీ

ఒంగోలు రూరల్: ఒంగోలు మండలం కరవది ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి సొంత భవనం లేకపోవడంతో సరైన వైద్య సదుపా యాలు ప్రజలకు అందే పరిస్థితి లేకుండా పోయింది. ఆరోగ్యకేంద్రం ప్రస్తుతం పెంకుటింటిలో కునారిల్లు తుంది. చిన్నపాటి శస్త్రచికిత్స అయి నా డాక్టర్ చేయాలంటే ఎలాంటి వసతి సౌకర్యాలు లేకపోవడంతో పేదప్రజలు ఒంగోలు ప్రైవేటు వైద్యశాలలకు పోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. చిన్నపిల్లలకు వ్యాక్సిన్ నిల్వ చేసుకునే పరిస్థితి లేదు. దాంతో ఏఎన్‌ఎంలు అసహనానికి గురవుతున్నారు. ఇక్కడ కుటుంబ ని యంత్రణ ఆపరేషన్‌లు చేయడా నికి సౌకర్యాలు లేవు. పేద మహి ళలు ప్రధానంగా ట్యూబెక్టమీ ఆపరే షన్‌లకు ఒంగోలు పోయి చేయిం చుకోవాల్సిందే. దాంతో ఆర్థిక భారం పడుతుందని పేద మహిళలు తెలుపుతున్నారు. ఈ ఆరోగ్య కేం ద్రం పరిధిలో ఉలిచి, కరవది, దేవ రంపాడు, త్రోవగుంట, ముక్తినూత లపాడు, చెరువుకొమ్ముపాలెం, కొ ప్పోలు ఉన్నాయి. మొత్తం జనాభా 51 వేల మంది ఉన్నారు. ఈ ఆరో గ్య కేంద్రం పరిధిలో ఒక డాక్టర్, ఒక హెచ్ఈవో, ఇద్దరు పురుష సూపర్‌వైజర్లు, ఇద్దరు మహిళా సూపర్‌వైజర్లు, 15 మంది ఏఎన్ఎం లు, ఏడుగురు పురుష ఆరోగ్యకార్య కర్తలు పనిచేస్తున్నారు.

రెవెన్యూ నిర్లక్ష్యం

కరవది ఆరోగ్య కేంద్రంకు స్థలం కూడా కేటాయించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం కోటి రూపాయలు నిధులు మంజూరు చేశారు. అ యితే ప్రధానంగా మండల రెవె న్యూ అధికారులు స్థలం పరిశీలించి జిల్లావైద్యఆరోగ్యశాఖ అధికారులకు అధికార పూర్వకంగా ఇవ్వాల్సి ఉంది. మండల రెవెన్యూ అధికారు లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు స్పష్టంగా తెలుస్తుంది. దీనిపై జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం వెంటనే నిర్మా ణం జరిగేటట్లు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

సేవా కార్యక్రమాలు హర్షణీయం

ఒంగోలు కలెక్టరేట్ : నిరంతరం విధి నిర్వహణలో ఉండే ఫొటో గ్రాఫ ర్లు రక్తదానం చేసి పలువురికి స్ఫూర్తిగా నిలిచారని శ్రీ హర్షిణీ విద్యాసంస్థ ల అధినేత గోరంట్ల రవికుమార్ అన్నారు. ప్రపంచ ఫొటో గ్రాఫీ దినోత్సవం సందర్భంగా శనివారం స్థానిక ఎంసీపీ భవన్‌లో మీడియా కెమెరామన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని రవికుమార్ ప్రారంభించి మాట్లాడారు. ఫొటోగ్రాఫర్లు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియో గించుకొని మరింత ముందుకు పోవాలని ఆకాంక్షించారు. అనంత రం రక్తదాన శిబిరాన్ని వారు ప్రారంభించారు. బ్లడ్ బ్యాంకు ఇన్‌చార్జి డాక్టర్ సునీత, డాక్టర్ సుధా ఆధ్వర్యంలో రక్త దానాన్ని సేకరించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌బజారు ఛైర్మన్ తాతాప్రసాద్, కెమెరామెన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు షేక్ ఇస్తేకర్ బాషా అసోసియేషన్ నాయకులు కిరణ్, ప్రసాద్, కె.సుబ్బారావు, ఎ.రాజశేఖర్, కె.శ్రీనివాసులు, అశోక్, ప్రతాప్‌రెడ్డి, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.



రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న హర్షిణీ అధినేత రవికుమార్

అంధుల పాఠశాలకు నిత్యావసరాల పంపిణీ

ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫొటో అండ్ వీడి యో గ్రాఫర్స్ వెల్ఫేర్ డెవలప్‌మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం భాగ్యనగర్‌లోని లూయిస్ బ్రెయిలీ అంధుల పాఠశాలలో పెడస్టల్ ఫ్యాన్లు, నిత్యావసర వస్తువులను అందజేశారు. అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కందికట్టు మాధవరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మట్టా సత్యం, నారా రామారావు, నీలంరాజు రాఘవరావు, శ్రీలేఖ అజయ్, లీ స్టూడియో శ్రీకాంత్, అఖిల్ స్టూడియో బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

నేడు మెగాఫ్యాన్స్ ఆధ్వర్యంలో వైద్య, రక్తదాన శిబిరాలు

ఒంగోలు కల్చరల్: సినీ నటుడు చిరంజీవి 62వ పుట్టిన రోజు సందర్భ ంగా ప్రకాశం జిల్లా చిరంజీవి యువత ఆధ్వర్యంలో మెగా వైద్య, రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు జిల్లా అధ్యక్షుడు చనపతి రాంబాబు తెలిపారు. ఆదివారం ఉదయం 9 గంటల నుంచి ఒంగోలు ఎన్జీవో కాలనీలోని సరస్వ తి శిశు మందిర్‌లో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. షుగరు, బీపీ, ఈసీజీ తదతర పరీక్షలు ఉచితంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన కరపత్రాలను శనివారం కార్యాలయంలో ఆవిష్క రించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ షైది యుగంధర్, చిరంజీవి యువత పట్టణ అధ్యక్షుడు పిల్లి రాజేష్ పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ ఆఫ్ ఒంగోలు ఆధ్వర్యంలో..

రోటరీ క్లబ్ ఆఫ్ ఒంగోలు సెంట్రల్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 9 గంటల నుంచి రామ్‌నగర్ 2వ లైనులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లలో ఉచిత మెగా మల్టీ స్పెషాలిటీ వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు క్లబ్ అధ్య క్షుడు జి.రాజేంద్రరావు తెలిపారు. ఒంగోలు నగరపాలక కమిషనరు సంక్రాంతి వెంకటకృష్ణ ముఖ్యఅతిథిగా, జిల్లా విద్యాశాఖాధికారి బి.విజ య భాస్కర్ పాల్గొంటారని చెప్పారు. నగర ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయో గించుకోవాలని కోరారు.

ఉగ్రవాదుల దాడికి ఖండన

ఒంగోలు కలెక్టరేట్ : స్పెయిన్‌లోని బార్సిలోన పట్టణంలో ఉగ్రవాదులు చేసిన దాడిని ముస్లిం హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు ఎండి ఆయూబ్ ఒక ప్రకట నలో ఖండించారు. అమాయక ప్రజలను వ్యాన్‌తో తొక్కించి చంపడం దారుణంగా ఉందన్నారు. ఈ దాడిలో 13 మంది చని పోగా మరో 50 మంది గాయపడటం దుర దృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. నిజ మైన ముస్లిం ఎవ్వరికీ హాని చేయరని, కానీ, ఐఎస్ఐఎస్, లష్కర్ ఏ తోయిబా లాంటి ఉగ్రవాద సంస్థలు తమ ఆధిపత్యం కోసం తీవ్రవాదాన్ని ఇస్లాంలో చేర్చి శాంతి మార్గ మైన ఇస్లాం ధర్మాన్ని అవమాన పరుస్తున్నా రని ఆరోపించారు. ముస్లింలందరూ ఈ దాడిని ముక్తకంఠంతో ఖండించాలని ఆయన కోరారు.

పేదలకు భూ పంపిణీతోనే ఆర్థిక సమానత్వం

ఒంగోలు కలెక్టరేట్ : రాష్ట్రంలో భూమి కొంతమంది వ్యక్తు ల చేతుల్లోనే కేంద్రీకృతమైందని, భూమిని పేద ప్రజలకు పంపిణీ చేసినప్పుడే ఆర్థిక సమానత్వం వస్తుందని బహుజన రాజ్యం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు నక్కల వీరాంజనేయులు పేర్కొ న్నారు. ఆర్అండ్‌బీ అతిథిగృహంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో భూమిలేని నిరుపేద కుటుంబానికి రెండు ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేయాలని డిమాండ్‌చేశారు. పేద లకు భూమిని పంపిణీ చేసేందుకు ఏ పార్టీ ముందుకు వస్తాయో ఆ పార్టీలతో కలిసి భవిష్యత్‌లో కలిసి పనిచేస్తాం దని పేర్కొన్నారు. సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ ఖాసీం, జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ సత్తార్, జిల్లా అధ్య క్షుడు బందెల అనిల్‌కుమార్, ప్రభాకర్, షైదా లక్ష్మీనారాయణ, కాకి కిషోర్, షేక్ మగ్బుల్ ఆలీ తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

థియేటర్	సినిమా
సత్యం	ఫిదా
రత్నమహల్	ఆనందోబ్రహ్మ
గోపి	జయజానకి నాయక
సాయిసరోజ్	లై
తులసీరాం	జయ జానకి నాయక
జయరాం	నిన్నుకోరి
గోరంట్ల సినిమాస్ స్క్రీన్‌లలో	నక్షత్రం, గౌతమ్‌నంద, జయజానకి నాయక, నేనే రాజు నేనేమంత్రి,